ఓం

శ్రీ సద్గురు వేనమః

శ్రీ మద్రామడ్గు శివరామ దీక్షితులవారిచే

రచియింపబడిన

శ్రీ శివరామదీక్షితీయ్యామను బృహద్వాసిష్ఠం

అ చ ల బో ధ సి ద్ధాం త ము

షోడశిభావం
స్వప్నదృష్టాంతములు

భ్రాం తి ర హి త ప్ర క ర ణ ము

మూడవ భాగం.

అమలానంద త్రైదల కుమారయ్యాగారిచే

పరిచ్ఛేదములుగా విభజింపబడి

ఏతత్ పీఠసాంప్రదాయక భక్తమండలివారి ప్రేరేపణచే

శ్రీ ద యా నం ద

జ యో గి గా రి వ ల న

...ర్పు (౧౦౦౦) ప్రతులు

...క్షరశాలయందు ముద్రింపబడియె,

...కం దా బా ద్.

రిజిష్టరు కాపీ రైటు. 1956 వెల 4-0-0

ఓం
శ్రీ సద్గురవేనమః

శ్రీ శివరామదీక్షితీయ్యామను

బృహద్వాసిష్ఠం

అచలబోధసిద్ధాంతం

షోడశి భావం స్వప్న దృష్టాంతం

భ్రాంతిరహిత ప్రకరణము.

మూడవ భాగం.

ఇయ్యది

శ్రీమద్బృహద్వాషిష్ట అచలబోధ సిద్ధాంతులన

శ్రీ మద్రావడ్డు శివరామ దీక్షితులవారిచే

రచియింపబడి

అమలానంద తైదల కుమారయ్యగారిచే

పరిచ్ఛేదములుగా విభజింపబడి

ఏకన్ పీఠసాంప్రదాయక భక్తమండలివారి ప్రేరేపణచే

అచలఋషి పమానంద రాజయోగిగారి వలన

రెండవకూర్పు (౧౦౦౦) ప్రతులు

శ్రీ దత్త ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె,
శికింద్రాబాద్.

రిజిష్టరు కాపీ రైటు. 1956 వెల 4-0-0.

అచల పరిపూర్ణబోధ సిద్ధాంతగురుపీఠ

సాంప్రదాయిక గ్రంథముల వివరము.

శ్రీశివరామ దీక్షితీయము. చలాచల వాక్యములు సదృష్టాంతములు	మొదటి భాగము	2-8-0
శ్రీశివరామదీక్షితీయము ద్వాదశీ భావము.	రెండవ భాగము	2-8-0
బృహద్వాశిష్టము షోడశీభావము స్వప్న దృష్టాంతములు	మూడవ భాగము	4-0-0
బృహద్వాశిష్టము అచలబోధ దృష్టాంతములు	నాల్గవ భాగము	3-0-0
అచల పరిపూర్ణ రాజయోగయము నిజప్రబోధ విధానము		8 0-0
రాజయోగీయ పరిపూర్ణ రాజయోగములు		3 0-0
ప్రబోధ చూడామణియను శక్తిద్వయ నిరాసకంబైన శుద్ధనిర్గుణ తత్వ కందార్థదర్వులు, కందపద్యములు		5-0-0
పరిపూర్ణబోధ సిద్ధాంత శిరోమణి		4-0-0
పరతత్వసుధాబ్ధి చంద్రోదయమను అచలబోధ శిఖామణి పూర్వోత్తర భాగములు		3-0 0
అభినవ దీక్షితీయము ఉపాసనాకాండః		3-0-0
వేంకటేశ్వరావధూత వాక్యత్రయము పరిపూర్ణ బోధామృతమను మహాఅద్వైత సిద్ధాంత పరతత్వ కందార్థములు సద్గురుభక్తిశతకము సాంఖ్యతత్వములు		3-0-0
శుద్ధనిర్గుణ పరతత్వ బోధామృత కందార దర్వులు నిజానంద తత్వములు కందపద్యములు		2-0-0
సుజ్ఞానదీపమను గురుగీత తాత్పర్య సహితము		1-8-0
భూమానంద వాక్యత్రయము		1-8-0
భద్రాద్రిరామశతకము విశేషార్థ సహితము		1-8-0
భక్తజనముక్తావళి అను సద్గురు సంకీర్తనలు		1-0-0
శ్రీశివరామదీక్షిత గురుపీఠ అనుష్ఠానవిధి		1-0-0
పరిపూర్ణబోధ సిద్ధాంత ప్రకాశిక		0-8-0
శ్రీ శివరామ దీక్షిత గురుపీఠ రాజయోగాశ్రమ నియమావళి		0-8-0

ఈ గ్రంథములు వలయువారు :—

పొన్నాల రాజయోగి అచలగురుపీఠము

నెం. 2362. కంజరిగూడెం, సికింద్రాబాదు అని వ్రాయవలయును.

శ్రీ శివరామ దీక్షిత అచలగురుపీఠ

భక్తమణి

అబ్బూరి వెంకటరామమ్మ

అవతారిక

శ్రీమదద్వైత వేదాంత కీర్తులును, ఆత్మైక్య శరీరహితులును, జనన మరణభ్రాంతి రహిత రాజపూర్ణ బృహద్వాశిష్ట సిద్ధాంత నిర్ధారణులును. శ్రీమదచల పరిపూర్ణబోధ ప్రతిష్టాపనా చార్యులునగు శ్రీమద్రామడ్గు శ్రీ శివరామదీక్షితాచల పరిపూర్ణస్వామివారు నైజాంయిలాక నల్లగొండ తాలూకాలో చేరిన నారాయణపురంబను గ్రామంబులో నివసించుచు తమ నిజగురువులగు శ్రీ శ్రీ ఫణిస్వామివారు, ఆనతిచ్చిన అఖండజ్ఞాన పూర్ణ భావమును సకలభక్తశ్రేణులకు బహుళదూరారము హస్తామలకమగునటుల నాంఘ్రపదములతో శ్రీశివరామదీక్షితీయమును చలాచల వాక్యములు మొదటిభాగముగాను. శ్రీశివరామ దీక్షితీయము ద్వాదశిభావము ద్వాదశ ప్రకరణములు రెండవ భాగముగాను,

శ్రీశివరామ దీక్షితీయ బృహద్వాశిష్టము షోడశి భావం స్వప్న దృష్టాంతములు షోడశ ప్రకరణములు మూడవ భాగముగాను,

శ్రీశివరామ దీక్షితీయము అచలబోధ ద్రాష్టాంతము, పంచదశ ప్రకరణములు నాల్గవ భాగముగాను, రచియుంచిన యీ పురాతన గ్రంథము శ్రీ సచ్చిదానంద వెంకటేశ్వర అవధూత స్వాములవారిచే సంపాదింపబడి శ్రీ భూమానంద మంతెప్పల హనుమంత రాజయోగి శిష్యుండగు పైదల కుమారయ్యగారిచే ముముక్షువులకు సులభోపాయముగా తెలియునటుల పరిచ్ఛేదములుగా విభజింపబడి ఏతత్ భక్తమండలివారి ప్రేరేపణచే హైదరాబాద రాజధానిలో చేరిన సికింద్రాబాద వాస్తవ్యులును శాండిల్య సగోత్రోద్భవులును బ్రహ్మశ్రీ రావులపాటి హనుమంతరావు ధర్మపత్ని యగు అక్కలక్ష్మమ్మగారి గర్భమౌక్తికమును తెనాలి గ్రామవాస్తవ్యులును హారిత సగోత్రోద్భవులగు అబ్బూరి సుబ్బారావు పంతులుగారి కొమారుడగు వెంకటరామయ్యగారి ధర్మపత్నియగు అబ్బూరి వెంకటరామమ్మ తన పూర్వజన్మ పుణ్యవిశేషముచే శ్రీ శివరామదీక్షిత అచలగురుపీఠాధిపతులగు అచలఋషి దయానంద పొన్నాలరాజయోగిగారిని ఆశ్రయించి అచల పరిపూర్ణ బోధవడసి జనన మరణ భ్రాంతిరహిత పరిపూర్ణ స్థితిజెంది కృతార్థులయిరి అదేప్రకారము సకల ముముక్షువులు కృతార్థులగుటకు యీ గ్రంథరాజమును తమ ద్రవ్యసహాయమున ముద్రింపచేసిరి.

ఇట్లు, పీ ఠా ధి ప తి.

శ్రీ సద్గురుభ్యోనమః

అనుష్ఠానవిధిః

---

౧. గురుపరంపరాధ్యానం.

ఓంనమోబ్రహ్మాదిభ్యో । బ్రహ్మవిద్యాసాంప్రదాయకర్తృభ్యో । వంశఋషిభ్యో । మహద్భ్యో । నమోగురుభ్యః॥ సర్వోపప్లవరహితః ప్రజ్ఞానఘన ప్రత్యగర్థో । బ్రహ్మైవాహమస్మిఅహంపదార్థ రహితః॥

శ్లో॥ ఓంకారపీఠసిద్ధాంత । బ్రహ్మవిద్యోపదేశిక
శ్రీమన్నారాయణంసూర్యం । సద్గురుభ్యో నమోనమః॥

శ్లో॥ యాజ్ఞవల్క్యంచ జనకం । శుకసాందీప మీశ్వరమ్
కృష్ణమర్జునసంయుక్తం । ఉద్ధవంచ నమోనమః॥

శ్లో॥ శ్రీధరస్వామియోగీంద్రం । శివరామాఖ్యదీక్షితం
కంబాలూరిఅప్పబ్రహ్మం । సద్గురుభ్యోనమోనమః॥

శ్లో॥ పరశురామసీతారామ । భాగవతకృష్ణయోగినః
ఖీలుఖానలక్ష్మణార్య । సద్గురుభ్యోనమోనమః॥

శ్లో॥ బృహద్వాసిష్ఠసిద్ధాంత । పూర్ణబోధోపదేశిక
వేంకటేశ్వరయోగీంద్ర । సద్గురుభ్యోనమోనమః॥

శ్లో॥ వేంకటేశ్వరపాదార । విందామృతరసాయనం ।
పిబన్మత్త మనోభృంగం । హనుమంతం గురుంభజే॥

శ్లో॥ వేదశాస్త్ర విధిఖ్యాతం । పూర్ణబోధోప దేశికమ్ ।
సుగుణాకరం దయానందం । రాజయార్య గురుంభజే॥

శ్లో॥ అస్మద్గురుసమారంభాం । కృష్ణసాందీపమధ్యమామ్
ఓంకారపీఠపర్యంతాం । వందేగురుపరంపరామ్॥

౨. లఘుపూజ.

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం । కేవలం జ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం । తత్త్వమస్యాదిలక్ష్యం
ఏకం నిత్యం విమలమచలం । సర్వధీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం । సద్గురుం తం నమామి॥

శ్లో॥ ధ్యాన మావాహనం సింహా । సనం పాద్యంతథైవచ
అర్ఘ్యమాచమనీయ్యంచ । స్నానం పంచామృతై స్సహా॥
శ్లో॥ శుద్ధోదకం వస్త్రయుగ్మం ।యజ్ఞసూత్రం విభూషణం
విలేపనం చాక్షతాంశ్చ । పుష్పం స్వర్ణవినిర్మితః॥
శ్లో॥ ధూపందీపంచ నైవేద్యం । పానీయ్యం ఫలమేవచ
తాంబూలం దక్షిణా ర్త్రిక్యం । మంత్రంపుష్పం ప్రదక్షిణం॥
శ్లో॥ నమస్కారం దేశికేంద్ర । మయాతుభ్యం నివేదితమ్
కృపయాగృహ్య తాంస్వామిన్ । న్యూనాధిక్యం నచింతయ॥
శ్లో॥ లఘుపూజా విధింభాగ । వతకృష్ణ ద్విజన్మనా
రచితంశ్లోత్ర వక్త్రాణా ॥ మిదంమోక్ష కరంపరం॥

3. పరిపూర్ణ అచలధ్యానం.

శ్లో॥ పూర్ణమేవ నిరాలంబం । ఆగ్నేయే నిర్గుణంతథా
దక్షిణేనిత్య శుద్ధంచ । నైరృత్యే నిరుపద్రవం॥
శ్లో॥ పశ్చిమే నిష్కళంచైవ । వాయవ్యేచ నిరంజనం
ఉత్తరేచ నిరాకాశ । మీశాన్యే నిర్మలోభవేత్॥
శ్లో॥ ఊర్ధ్వమేవ నిరాకారం । అధశ్చ సర్వకారకః॥
అంతర్బహిశ్చ సర్వత్ర । అచలోయం సనాతనః॥

పరాపూజ.

శ్లో॥ పూర్ణస్యా వాహనంకుత్ర । సర్వాధారస్య చాసనం
స్వచ్ఛస్య పాద్యమర్ఘ్యంచ । శుద్ధస్యాచ మనంకుతః॥
శ్లో॥ నిర్మలస్య కుతస్స్నానం । వస్త్రం విశ్వోదరస్యచ
నిరాలంబ స్యోపవీతం । రామస్యాభరణం కుతః॥
శ్లో॥ నిర్లేపస్య కుతోగంధః । పుష్పం నిర్వాసనస్యచ
నిర్గంధస్య కుతోధూప । స్స్వప్రకాశస్య దీపకః॥
శ్లో॥ నిత్యతృప్తస్య నైవేద్యం । నిష్కామస్య ఫలంకుతః
తాంబూలంచ విభోఃకుత్ర । నిత్యానందస్య దక్షిణా॥
శ్లో॥ స్వయం ప్రకాశమానస్య । కుతోనీరాజనాదికం
ప్రదక్షిణ మనంతస్య । అద్వితీయస్య కాస్తుతిః॥

శ్లో॥ అంతర్బహిశ్చ పూర్ణస్య । కథము ద్వాసనం భవేత్
ఇయమేవ పరాపూజా । సర్వావస్థాసు సర్వదా॥

శ్లో॥ ప్రేమబుద్ధ్యాతు సర్వేశే । మనోదేవే నివేశయేత్
ఏషా మజ్ఞానజీవానాం సమస్తారిష్ట శాంతయే ।
యద్యద్బోధవ్య మఖిలం । తత్తద్భక్త్యా బ్రవీమ్యహం

ద్వా ద శా క్ష రి.

అస్యశ్రీద్వాదశాక్షరీ మహామంత్రస్య । అచలఋషిః । అపినాశి ఛందః । అభవో దేవతా । అమృతం బీజం । అప్రమేయూశక్తిః । అనుమాత్మా తత్వమస్యాది జ్ఞానరహిత కీలకం । అఖిల శాస్త్రేషు పరిస్ఫుష్ట మస్తి । మాయాసహిత మేతత్ప్రపంచం నాస్తీతి నిశ్చయ సిద్ధ్యర్థంతాం ద్వాదశాక్షరీ మహామంత్రజపం కరిష్యే॥

అ థ క ర న్యా సః.

ఏతన్మిథ్యా=అంగుష్ఠాభ్యాంనమః । శుద్ధవియత్=తర్జనీభ్యాంనమః । కించిన్నాస్తి=మధ్యమాభ్యాంనమః । ఏతన్మిథ్యా=అనామికాభ్యాంనమః । శుద్ధవియత్=కనిష్ఠికాభ్యాంనమః । కించిన్నాస్తి=కరతలకరపృష్ఠాభ్యాం నమః॥

అథహృదయాదిన్యాసః.

ఏతన్మిథ్యా=హృదయాయనమః । శుద్ధవియత్=శిరసేస్వాహా । కించిన్నాస్తి=శిఖాయైవషట్ । ఏతన్మిథ్యా=కవచాయహుం । శుద్ధవియత్=నేత్రత్రయాయ వౌషట్ । కించిన్నాస్తి=అస్త్రాయఫట్॥ ద్రష్ట దర్శన దృశ్యాదిసహిత । అహంపదార్థరహితః భూర్భువస్సువరోమితి దిగ్విమోకః దిగ్బంధః॥

అ థ ధ్యా న ం.

శ్లో॥ అచలమఖిలం వ్యాప్య । సర్వలోకేషు పూర్ణం
సర్వాతీతం । స్వానుభూతావగమ్యం
సర్వాబాధ్యం । సర్వకర్తృత్వశూన్యం
సర్వావేద్యం । సర్వరహితం నమామి॥

శ్లో॥ అవాచ్యం హ్యఖండం । హ్యలక్ష్యం హ్యబాధ్యం
హ్యసంగ్యం హ్యవేద్యం । హ్యచింత్యం హ్యరూపం

హ్యసాధ్యం హ్యనాద్యం । హ్యతీతం హ్యనంతం
హ్యశుద్ధంహ్యబుద్ధం । హ్యనామం నమామి॥

శ్లో॥ మృత్యుజన్మ భయదుఃఖవర్జితం
సర్వదృశ్య దృగ్దృష్ట్ర నాశనం
అప్రతర్క్య మమలం నిరామయం
అనుపమాన మచలం నమామ్యహం॥

శ్లో॥ నిత్య పూర్ణాయ సత్యాయ । నిశ్చలాయ నిరీహిణే
నిర్మలాత్మ స్వరూపాయ । నిర్గుణాయ నమోనమః॥

శ్లో॥ ఏతన్మిథ్యా శుద్ధవియత్ । కించిన్నాస్తీతి తేమయా
కృపయా పరమం ప్రోక్తం । భజేద్గే ద్వాదశాక్షరం॥

అథమనుః.

ఏతత్	మిథ్యా	శుద్ధ	వియత్	కించి	న్నాస్తి
ఈ	వృత్త	బట్ట	బయలు	ఏమి	లేదు.

షోడశాక్షరి.

అస్యశ్రీషోడశాక్షరీ మహామంత్రస్య । నిరంజనఋషిః । నిరహంకారఃఛందః । నిరామయనిరాకారో దేవతా । నిరావరణబీజం । నిస్త్రిగుణాశక్తిః । నిర్గుణప్రజ్ఞానరహితంకీలకం । నిఖిలకాలేషుమాయా సహిత భూతపంచకనిర్మిత, దశేంద్రియ, పంచప్రాణ మనోబుద్ధిసహిత, సూక్ష్మశరీర రహిత, సిద్ధ్యర్థం, షోడశాక్షరీ మహామంత్రజపం కరిష్యే॥

అథకరన్యాసః.

నిర్మూలం-అంగుష్ఠాభ్యాంనమః । ఏతత్-తర్జనీభ్యాంనమః । జ్ఞానాచ్ఛరీరం - మధ్యమాభ్యాంనమః । నాస్తి - అనామికాభ్యాంనమః । కేవలం కనిష్ఠికాభ్యాంనమః॥ నిర్మూలమేతజ్జ్ఞానాచ్ఛరీరంనాస్తి కేవలం-కరతల కరపృష్ఠాభ్యాంనమః॥

అథహృదయాదిన్యాసః.

నిర్మూలం - హృదయాయనమః । ఏతత్-శిరసేస్వాహా । జ్ఞానచ్ఛరీరం - శిఖాయైవషట్ । నాస్తి - కవచాయహుం । కేవలం - నేత్రత్రయాయవౌషట్॥ నిర్మూలమేతజ్జ్ఞానాచ్ఛరీరంనాస్తి కేవలం - హస్త్రా

యుఫట్॥ సమస్తసిరోస్మిహాయ, త్రైకాలేషు, మద్రహింత, నిశ్చయో భూర్భువస్సువరోమితిదశదిగ్బంధం॥

అథధ్యానము.

శ్లో॥ సర్వనిగమగుహ్యం । శాశ్వతం సార్వకాలం
సకలదివిజవంద్యం । సర్వదిహ్వార్ణమచలం
సకలభయనివారం । సర్వలోకాంతరస్థం
సకలమునిహృదిస్థం । సర్వదేశప్రశస్తం॥

శ్లో॥ నక్షాతంపరవస్తురూపరహితం । నిస్తేజమమృతంసదా
నిశ్శబ్దం నిరుపాసనం నిరుపమం । నిర్దేశపూర్ణస్థితం
నిత్యాభ్యాసవివర్జితం విహితప । ద్వ్యాపారశూన్యంసదా
నిస్సంగం నిరుపాదికం నిరవయం । నిత్యంహృదింభావయే॥

శ్లో॥ ఆపంతరహితోస్మి నిత్యమచలం । నిర్ఘాతనిర్ఘోతనిరింద్రియత్వం
నిరోస్మిహానిర్ద్వంద్వంనిరూపసత్యం।మహద్గురుంనిత్యమహాంనమామి॥

శ్లో॥ నిత్కాలంబాయనిత్యాయ । నిర్మలాయనిరంజన
నిత్యశుద్ధాయబుద్ధాయ । వస్తుమద్రిహితం నమః॥

శ్లో॥ నిహ్మలమేతదాజ్ఞానా । చ్ఛరీరంనాస్తి కేవలం
షోడశాకురితత్ సిద్ధ । మిదంవస్త్వనిశంభజే॥

అథమనుః.

నిహ్మల మేతదా, జ్ఞాన, శ్చరీరం నాస్తి కేవలం.
మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు.

దృష్టదాష్టాంతం.

శ్లో॥ స్వప్నే ప్రతీయమానాని రూపాణిచ యథాతథా
కర్పూరదీపసంయోగం జ్యోతిరూపంయథాతథా॥

దృ॥ కలలోదోచిన శరీరములు యేలాగో ఆలాగే.

ద్రా॥ కర్పూరము కళ్ళికి కూడితే యేలాగో అలాగే.

శ్లో॥ ఇతి మంత్రిసమూన్యైన । సాందీపగురుర్వగ్రిణి
కృష్ణస్యమస్త కేనస్య । హస్తంతూష్ణీంబభూవహ॥

శ్రీసద్గురుచరణార విందార్పణమస్తు.

శ్రీ శివరామ దీక్షిత అచలగురు పీఠాధిపతులు

అచలర్షి

శ్రీ దయానంద పాన్నాల రాజయోగి

శ్రీ గురుభ్యోనమః

శ్రీ శివరామ దీక్షితీయ్యమను బృహద్వాసిష్ఠం షోడశి భావం స్వప్నదృష్టాంతములు.

౧॥ వేదాంత ప్రకరణము.

ప్రథమ కల.

శ్లో॥ అశరీరంసర్వదాస్తి । శరీరంరహితంసదా
అయమేవసదాముక్తి । అన్యదాభ్రమకారణం॥

గురు॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు అనే శిద్ధాంతమేశిద్ధాంతము. మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే సర్వం నావలన పుట్టియున్నది అని తనవంటివారితో చెప్పితే నమ్మినున్నారు.

పుట్టని చావనిది మొదలుకొనలేనిది గనుక అచలం యేమి అనలేదు. చలించక సార్వకాలం వకటీరుగానే యున్నది.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే సకల అబద్ధాలు ఆడింది. యీ గుర్తెరిగే శరీరమే చలం.

యిటువంటి చంచలస్వభావం గలది యేమిచెప్పిన చెలించి పొయ్యేవే కాని వకటైన పుట్టని చావని అచలం కావు.

చంచలం చెప్పినది స్థిరమని నమ్మేమాత్రమేకాని యీ గుర్తెరిగే శరీరంతోకూడా పోవాలి.

యీ గుర్తెరిగే శరీరం చెప్పినది. యిటువంటి గుర్తెరిగే శరీరాలె నమ్ముచావిగాని.

పుట్టన్ని చావని అచలం వినదు, చూడదు, అడుగదు, యెరుగదు, యెన్నటికి చలించదు.

యీ గుర్తెరిగే శరీరమే సకల వినోదాలు చేసి యేమిలేక పోచుంది.

తనకు తానే స్వతస్సిద్ధం అయివున్న అచలానకు యే జోలిలేదు.

మధ్య వచ్చి మధ్య పొయ్యేది యీ గుర్తెరిగే శరీరమే సకల వినోదాలు చేశి యేమిలేక పోచుంది.

అచలానకు చంచలమైన శరీరానకు కొంచమైన సంబంధంలేదు.

సమస్తమైన మహత్తు యీ గుర్తెరిగే శరీరానికేగాని

పుట్టని చావని అచలానకు వకటైన మహత్తులేదు.

అచలం గనుక రాకడలేదు, పోకడలేదు, సార్వకాలం వకటీరె.

యీ గుర్తెరిగే శరీరంతో సంబంధం యీషత్తులేదు.

దానికి అదే.

దీనికి యిదేకాని,

యీ గుర్తెరిగే శరీరానకు పుట్టని చావని అచలానకు సమ్మంధంలేనిదే సమ్మంధం వున్నదని మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే అన్నది.

సర్వకాలం వకటీరుగావున్న అచలం యేమి అనక వకటీరుగానే వున్నది. యిందుకు అనుమానం యెవ్వారికి లేదు.

పుట్టని చావని అచలం యేమిచెయ్యాదు అని అందరికి సమాధానమే.

యీ పుట్టి చచ్చే శరీరానకు అచలం మూలం అని అనరాదు. అదిగాక మరివకటి అటువంటిది వున్నదని అనరాదు.

అందరు మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే చేసిన శాస్త్రాలు వేదాలు నమ్మి అదే యిది యిదే అది అని అనుకున్నారు.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే నానా మార్గాలు చేశి నాకు మూలంలేదని వకవేళ కనుక్కుందురని వేదాలు, శాస్త్రాలు, స్మృతులు, సూత్రాలు, పురాణాలు, యితిహాసాలు అనేక కథలు చేశి యెవ్వరికి యీ మూలం తెలియకుండ కాదుబడ[illegible]శి తాను చేశినని

తనంత వారికి చూపుకుంచు యన్నటికి భ్రాంతి తీరకుండ తానే ముందరబడి అచలాన్ని స్మరించక చలమె స్థిరమని మరికొందరు నమ్మక పోయేరని శరీర మబద్ధం నేను నిబద్ధిఅని కల్పించి మరివక వేరుప్రకారం నేను శరీరం వకటే అని కొందరితో అని నేను వేరే నాకంటె వేరు యీశ్వరుడు వున్నాడని తాను చేసిన శృతులు ముందరపెట్టుకొని కీచులాడు కుంచు యిది నిబద్ధి అది అబద్ధం అనుకొంచు సార్వకాలం యీ గుర్తెరిగే శరీరం నేను అనుకొంచు వివేకం అవివేకం అని నిబంధన చేసు కుంచు గురువు దేవుడు నేను వకటే అని తెల్సుకుంచు యిది యేలాగంటే మహాకఠినం మహారహస్యం అనుకుంచు.

నేను యీ గుర్తెరిగే శరీరమే

దేవతా యీ గుర్తెరిగే శరీరమే

నీవు యీ గుర్తెరిగే శరీరమే అని చమత్కారాలు చేసి చూపి

మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే చేసిన గ్రంధాలు పుస్తకాలు వినుపిస్తు అన్యోన్య సంతోషపడుకుంచు కొన్నాళ్ళకు తాను దేవతా యేమి లేకపోతె అపుడు గాఢనిద్రలో మునిగిపోయినట్టు పోచాడు. యింతేగాని వున్నది వున్నట్టు పడకపాయ.

మూలంలేనిది యిదియని తెలియకుండ అందరు గుర్తెరిగే శరీరానకు కారణం వున్నది అని భాష్యాలు చేసినారు. గనుక పుట్టని చావని అచలం వారుకారు. మంది కాకుండాకూడ మధ్యన అరికట్టినారు.

భాష్యాలనే తాళ్లతో యీ గుర్తెరిగే శరీరాన్ని కట్టివేసినారు.

తనకు యెపుడు సమాధానం అయితే అపుడే తాళ్ళతోగూడ మునిగి కొంతసేపటికి మరి తేలుచుండి మరిమరి సకలమైన చమత్కారాలు చేస్తుంది. యింతేకాని,

గురువు కావలెనని కోరదు.

తన మతం తనకే సమ్మతంకాని యే మతం నమ్మదు.

భూమండలములో శరీరము లేనివారు వున్నారని యెవ్వరు యెరుగరు. చెప్పిన నమ్మరు. తనకు శఖ్యమేకాదు.

అందుకే భ్రాంతిలేని గురువు దుర్లభం. అందరివలె నుంటాడు. గనుక నమ్మిక వుండదు.

విడిచినవారు, దొడ్డవారు, చేసినవారు, మరిదొడ్డవారు.

అందరివలె వుంటే అందఱివంటివాడే అనిపిస్తుందిగాని శరీరంలేని వారు అని అనిపించదు.

అత్యంత గురు సాంప్రదాయము లేనివారుగనుక యీ గుహ్యం అద్వైత సిద్ధాంతం వంటిదికాదు. యదేకారణంటే యే సిద్ధాంతానకు మూలంలేదు.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరము సకల సిద్ధాంతాలకు మూలం.

యీ గుర్తెరిగే శరీరం వున్నంతసేపు సమస్తమైన లీలలు అనుభవింపబడుచావి.

రెండోదానిచేత అనుభవింపబడదు.

అనుభవించేవాడు వక్కడేగనుక అంతబ్రహ్మానుభవమే.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వక్కటేగనుక అనుభవం చేతనే అనుభవింపబడుచావి. గనుక అంతబ్రహ్మానుభవమే.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వున్నంతసేపు అనుభవము.

యీ గుర్తెరిగే శరీరం యేమి లేదు అని యెపుడు వింటే అపుడే పుట్టని చావని అచలం స్వతస్సిద్ధమై సకల దేశాలయందు సమస్తమైన వస్తువులయందు సర్వకాలాలయందు జ్ఞానకర్మాలు యెరుగిక తనకుతానే వున్నది. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు అను సంతోషం సర్వకాలం అభ్యాసము చేసిన వక్కటైనా బాధవుండదు. వున్నదే వున్నది.

గద్య

ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే
వేదాంతప్రకరణం ప్రథమోధ్యాయః

శ్రీ గురుభ్యోనమః

ద్వితీయ కల

-౨ ప్రకృతిపురుష సంయోగ నిరసన ప్రకరణము.

శ్లో॥ త్యజధర్మమధర్మంచ । ఉభే సత్యానృతంత్యజేత్
ఉభే సత్యానృతేత్యక్త్వా । ఏవంత్యజదితంత్యజేత్ ॥

గురు॥ మూలంలేని యీ గుర్రెరిగె శరీరం యేమిలేదుఅని విచారించుతే అచలం స్వతస్సిద్ధమైయున్నది. నీకు యేమికావలె.

శిష్య॥ రాకడ పోకడలేనిది సార్వకాలం వొక్కతీరుగా వున్నది. మొదలు కొన లేనిది పుట్టని చావనిది సకల దేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు చలించక తనకు తానే స్వతస్సిద్ధమైయున్నది సూచన కావలె.

గురు॥ సూచన చేస్తాగాని మళ్లి అడుగవుగదా ?

శిష్య॥ మళ్లా అడుగ. నే నేమైన చదువుకున్న మగవాన్నే. నాకు యిదిమాత్రం సూచన అయితే సరి.

గురు॥ నీవు యేమి ?

శిష్య॥ మూలంలేని యీ గుర్రెరిగే శరీరం నేను,

గురు॥ యిపుడు యేతీరుగా అడిగినావో ఆతీరు వున్నదో లేదో అని సంశయము లేదుకదా ?

శిష్య॥ కోటిమార్లకు వున్నది.

గురు॥ అట్లైతే అటువంటి దానియందే నీవు వున్నావు ?

శిష్య॥ సరే సరే వట్టుగావున్నది.

గురు॥ కోటిమార్లకు వున్నదిగదా ?

శిష్య॥ కోటిమార్లకు వున్నది. నాకు యేమి విచారంవున్న యేమి లేదు కొనకు యేమిలేదు.

గురు॥ అలాగే కాదు. యిపుడు కలలో వచ్చిన యేనుగులు మేలుకుంటే యేలాగో ఆలాగు యిపుడైతే సర్వకాలం వున్నది. అది లేక సముద్రమువలె వక్కతీరుగా వుండవలె.

శిష్యు॥ యేమి అయితే అది యేమి లేదు. కేవలం అచలమే. సార్వకాలం వకటీరే. వ్యవహారం యాలాగు యవరికి యేమి అన్న ఆశ్చర్యం యిది?

గురు॥ ఆశ్చరియమే యేమిలేదనేటందుకు యేమిలేకపాయ.

శిష్యు॥ యిక యాలాగు అన్న యిది అంత ఆశ్చరియం. యిది గురుస్వామికే తెలియవలె. అనరాదుగాని వారికి శక్యం కాదు. బహు కఠినం.

గురు॥ అటువంటివారితో కూడ వుండి చూడవలె

శిష్యు॥ చూచిన శక్యం కానట్టె వున్నవి అన్న అందుకే బ్రిహ్మ విద్య అతిసులభం. అతికఠినం స్వామి నాకు స్వభావమైన శరీరం అనే ప్రాయంవుండే.

గురు॥ కలలో యేనుగ మేలుకొంటే యాలాగు తనకు తానే యేమి లేదనే దృఢమో ఆలాగే.

శిష్యు॥ నీ సూచనచాత మూలంలేని యీ గుత్తెరిగే శరీరం ఆలాగు ఆయనా సార్వకాలం వకటీరే.

గురు॥ సరేకదా.

శిష్యు॥ సరే సరే.

గురు॥ శాభాసు చదువుకున్నవారికంటే నీవు దొడ్డదానవు. యీలాగు వుండవద్దా అమ్మా యిషువంటివారు యేలాగులుంటే ఆలాగు నడువరుకదా. యిది ప్రమాణమని నడువరుకదా.

శిష్యు॥ అయ్యా యెన్నటికి యేది మూలమో అదే కలలో యేనుగ మేలుకొంటె యేమిలేదని తనకుతాను దృఢంవున్నట్టు మూలం లేని యీ గుత్తెరిగే శరీరం యేమిలేదు అని దృఢం ఆయ యేదివున్నదో అదే వుండే యిక ముచ్చట వద్దు చాలుచాలు యెకట వ ముచ్చట. అదే అందుకు మూలం యేమిలేదుఅని శిగ్గువుండవలె వ్వారికే అదే వున్నది. అంటె వుండిపాయె. వున్నది వున్నట్టు సూచన అయినవారికి ముఖం చెల్లదు. మునుపటివలె చెళావణిలేదు. చెల్లని రూపాయవలెనే రాగిరూపాయిసాటిదికాదు యిందుకు అనుమానం లేదు అన్ని అబద్ధాల

పుస్తకములవలె అలాగుకాదు. యిది ఆపాటిదికాదు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరానకు బదులులేదు. పుట్టని చావనిదానికి బదులు లేదు. యీలాగు వృంతవలె గురు సాంప్రదాయం

ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే
ప్రకృతి పురుషసంయోగ నిరసన ప్రకరణము
ద్వితీయోధ్యాయః

శ్రీ సద్గురువేనమః

తృతీయకల

3. శివశక్త్యాది ద్వయదోషరహిత ప్రకరణము

శ్లో॥ సర్వశూన్యంమయారూపం । జన్మశూన్యఃస్వభావతః
జన్మభావేనమృత్యుశ్చ । పరిపూర్ణస్వభావతః॥

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు. ఆ సిద్ధాంతమే సిద్ధాంతము. కలలో వక స్త్రీ వచ్చి మీరు యెవ్వరు అని అడిగె యెవ్వరయితే యేమిఅనె.

శిష్యు॥ యేమిలేదుగాని అయ్యా నేను యేమిలేదుఅనె.

గురు॥ అందుకే మూలంలేని యీ గుర్తెరిగె శరీరంయేమిచేసినా అవ్వి యేమిలేదు.

సార్వకాలం మొదలు కొనలేని అచలం వున్నదిగదా దానికి వుత్పత్తి లేదు స్థితిలేదు లయంలేదు సర్వకాలం వకటీరె. యిది నమ్మినవారికి భ్రాంతి యెన్నటికిలేదు. యెవ్వరికి అనుమానంలేదు. నిబద్ధి అను వారులేరు అబద్ధం అనేవారులేరు. శూన్యం కాదు వోయి శిష్యుడా కలలో యేనుగ వచ్చి కొంతసేపు వుండి మేలుకొంటె యేమిలేదుగదా.

శిష్యు॥ నిబద్ధే యేమిలేదు.

గురు॥ అలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వచ్చింది. కొన్నాళ్ళువుండి కొనకు యేనుగవలెనే యేమిలేదు.

పుట్టని చావని అచలం మొదలుకొనలేక సకలదేశాలయందు సా కాలాలయందు సమస్తమైన వస్తువులయందు తనకుతానే స్వతసిద్ధమైయు దిగనుక ప్రయత్నము యేమిలేదు. అదే అచలం చలించనిది గనుక గు వాక్యం మరువకు.

శిష్యు॥ యేది గురువాక్యం?

గురు॥ మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు.

శిష్యు॥ యిందుకు సందేహంలేదు. యిదే కోటిమార్లకు సత్యం నాకు వకటైన సాధనం చెయ్యండే తనకుతానె స్వతస్సిద్ధమయివున్న దాన్ని సూచన చెయ్యండి అనె. యింత అనగానే నూరు దొమ్మరగడ యెత్తు యెనుగ చౌడోలతోగూడవచ్చె. దానిమీదనే పెద్ద చెరువు రా గుర్రాలు అనేక పిరంగులు తోపులు తుపాకులు అనేకమయిన ఆడవాండ్లు దానిమీద చిన్నచిన్న యేనుగులు దానిమీదనే వంటలు భోజనాలు నిత్యం నూరువేలపుట్ల శనగలు పదివేలమంది ఆడవాండ్లు లెస్సకాళ్లు లేకుండచేసి పెద్దగానె పట్టాపరచి ముందరపోస్తె మూడు ఘడియలకు ఫలహారంచేశేది. చేశినతరువాత తూర్పు సముద్రంవద్దికి తోలుకపోతె వకబొట్టు లేకుండ పీల్చేది. మళ్లి తోలుకవచ్చి పదివేలమంది యినుపగొలుసులతో కట్టివేసి లక్ష చెరుకు మోపులు వేస్తె తినుకుంచు వుండేది. యీ గురువుగాబర అయ్యి చూస్తువుండే. వుండంగానే ఆడది వచ్చి అయ్యా శీఘ్రంగా పుట్టని చావనిది మొదలుకొనలేనిది సార్వకాలం వకటీరుగా వున్నది. నాకు శీఘ్రంగ సూచన చెయ్యండి అనె.

గురు॥ చేస్తె యేమి అనె.

శిష్యు॥ దాన్ని వుండజూచి సకలభ్రమలకు మూలమైన యీ గుర్తెరిగె శరీరాన్ని విడిస్తె శరీరంలేని అచలమే వుంచుందిఅనె.

గురు॥ అంటె యేలాగు విడుస్తావు అనె.

శిష్యు॥ అది వున్నది అని నమ్మిక అయితే సరే. యిది తనకు తానే లేకపోచుంది.

షోడశి భావం స్వప్నదృష్టాంతములు.

గురు॥ నీకు నమ్మికలేకుంటె యాలాగు అనె.

శిష్యు॥ అది పుట్టని చావనిది అయితె యిటువంటి మూఢులకు సంశయంవుండదు.

గురు॥ విను పుట్టని చావనిది సకలదేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు చలించక సార్వకాలం వక్కతీరుగానె మూలంలేని యీ గుర్తెరిగె శరీరం రాకమునుపు వున్నదియేమి.

శిష్యు॥ యేమి అప్పైతే కనుక్కొంటి.

గురు। కనుక్కొంటె మళ్లీ సూచన చెయ్యుమా.

శిష్యు॥ యిటువంటి మూలంలేని యీ గుర్తెరిగె శరీరాలు అనేకకోట్లు రాని పోని దానికి యేమి భారంలేదు అదే.

గురు॥ అంతే.

శిష్యు॥ సార్వకాలం అచలమే.

గురు॥ అప్పైతే సరే.

శిష్యు॥ అయ్యా మీరు యంతవారు అని అంటె.

గురు॥ నేనేమి నాకంటె యధికం యీ యేనుగ చూడు అనె. అంచువుండగానె అనేక యుద్ధం ఆయ. అయితె యక్కడిది అక్కడనే అడ్డంపడె.

శిష్యు॥ అయ్యా మీరు సూచన చేసిన అచలం వక్కతీరుగానె వున్నది గద అయ్యా పుట్టని చావనిది సకల దేశాలయందు సార్యకాలాలయందు సమస్తమయిన వస్తువులయందు చలించక ఘట్టిగా వున్నది అనె.

గురు॥ అట్లైతె సరేకాని వక్క కార్యం వున్నది అనె.

శిష్యు॥ చెప్పండి అనె.

గురు॥ మూలంలేని యీ గుర్తెరిగె శరీరం యేమిలేదు అనె అంటే.

శిష్యు॥ యిందుకు సమాధానపడి సత్యం సత్యం అనె. తపుకులకోటి నాల్గుకోట్ల మొహరీలు తెచ్చి ముందరపెట్టంగానె యీ గురువు మేలుకొనె. మేలుకొంటె ఆ యేనుగ యేమిలేదు ఆడది యేమిలేదు.

మొహారీలు యేమిలేవ్వు యప్పటి అచలమనె గురువుపుండె ఆయనా పుట్టని చావని అచలం గనుక యాలాగు వుండవద్దా. ఆడది అయినాగాని శాబాసు ఘుట్టిదానవు. ఆవ్వేస్వది గొలుసు అయినాలేదు. ఆ లద్ది అయినాలేదు. తిన్న శనగలు యేమాయెనో తాగిన నీళ్లేమాయనో అదివున్న స్థలమైన చూతామంటే యేమిలేదు. అలాగే మూలంలేని యీా గుర్తెరిగే శరీరం యేమిలేదు అని రాద్ధాంతం. రాద్ధాంతమే సిద్ధాంతం.

ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే
శివశక్త్యాది ద్వయదోషరహిత ప్రకరణము
తృతీయాధ్యాయః

శ్రీ గురుభ్యోనమః

చతుర్ధకల

౪. విద్యా విద్యాది ద్వయదోషరహిత ప్రకరణము.

శ్లో॥ వ్యాప్యవ్యాపకతా మిథ్యా । సర్వమాత్మేతిశాసనాత్
ఇతిసిద్ధాదితంశృత్వా । బృహదారణ్యసంస్థయా॥

మూలంలేని యీా గుర్తెరిగే శరీరం యేమిలేదు, ఆ శిద్ధాంతమే శిద్ధాంతము.

కలలో వక్క స్త్రీ వచ్చె వచ్చి మీారు యెవ్వరు అని అడిగితె,

గురు॥ యెవ్వరైతె నేమిఅనె,

శిషు॥ యేమిలేదుగాని అయ్యా యక్కడజూచిన యేమిలేదు మీారు వక్కరేవున్నారు యేమి అని నాకు సంశయం అనె

గురు॥ నాకు యేమి శంక నీవు వున్నావుగదా అనె.

శిష్య॥ నేను యిపుడు వస్తి నేను రాకమునుపు వక్కరు యాలాగు వున్నారో అని నాకు సంశయం అనె.

గురు॥ పుట్టినదానికల్లా భయం కద్దు అనె.

శిష్యు॥ అలాగైతే పుట్టని చావనిది వున్నదా అనె.

గురు॥ అది వుండగానే భయంలేకవున్న నేను సకల దేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు చలించక సార్వకాలం వకటేతీరుగావున్న.

శిష్యు॥ అలాగైతే అది నాకు సూచన చెయ్యండి అనె.

గురు॥ అది నమ్మేవారు దుర్లభం యవ్వరు పుట్టని చావనిది వున్న దంటే నమ్మరు.

శిషు॥ యిషువంటి మూలంలేని శరీరం నమ్మకుంటె లేకపోదు గదా.

గురు॥ వుండగానే యేమి మీవంటివారికి సూచన చెయ్యంగానే నమ్మిక కద్దు యీ పుట్టనిచావని అచలం యెవ్వరికి కావలె.

శిష్యు॥ శీఘ్రంగా చెయ్యండి అనె.

గురు॥ అలాగైతే విను నీవు యేమిఅనె.

శిష్యు॥ నేను యీ మూలంలేని గుర్తెరిగే శరీరాన్ని అనె.

గురు॥ నీ నిర్ణయం మొదలు చెప్పనా పుట్టని చావనిదాని నిర్ణయం మొదలు చెప్పనా అనె.

శిష్యు॥ నా నిర్ణయం నేను యెరుగుదు. నేను అనేక నిర్ణయాలు చేసిన మీరు కావలిస్తే చూడండి అని కృష్ణావద్దనుంచి గోదావరి దాక యంత వెళుపో అంత వెళుపుది తాటికమ్మల పుస్తకం తెచ్చి ముందర పెట్టి విడిచిచూస్తే ముత్యాలవంటి అక్షరాలు నూరేశి పంక్తులు వకటైన అబద్ధంలేదు. స్త్రీలింగాలు పుల్లింగాలు నపుంసకలింగాలు తప్పకుండా విశేష్యము యెలాగో అలాగే విశేషణము తప్పకుండ వున్నవి. యిది అబద్ధంలేని ప్రతి అంతది శ్రీ తాళపు ఆకులది రెండవది తెచ్చి ముందర పెట్టి విడిచిచూస్తె అక్షరాలు లెస్సలేవు. అంత అబద్ధాలతడక స్త్రీలింగందగ్గర పుల్లింగం, పుల్లింగందగ్గర నపుంసకలింగం యేమీ లెస్సలేదు భూతుల తడక.

గురు॥ సరే చూస్తె వక పుస్తకంలోని బద్ధులు రెండో పుస్తకంలో

అన్ని అబద్ధాలు లెస్స అదే రెండు నీవే వ్రాశినావు. ఒక పుస్తకములో అబద్ధాలు యేమి రెండో పుస్తకంలో నిబద్ధాలు యేమి.

శిష్యు॥ నాకే మూలంలేదు. వాటికేమి మూలము అనె.

గురు॥ సరే అప్రమాణికురాలవే.

శిష్యు॥ నేను వున్నంతసేపు ప్రమాణం రెండూ కద్దు. మీవలె పుట్టనిచావని జాడ తెలిస్తె రెండోది యేమిలేదు అనుకొందు. నేను మూలంలేని యీ గుర్తెరిగే శరీరం అయివున్న పుట్టని చావనిదిగనుక మీరు శరీరంలేనివారు నాకు మూడుతిప్పలు అని కొందరు నావంటి మూలంలేని యీ గుర్తెరిగే శరీరం అయివున్నారు. కాని నాకు రెండు తిప్పలువుంటె వుండేది లేకుంటె యేమిలేదు. అదేలాగు వచ్చినా వున్న కొనకు యేమిలేదు. అందుకే కలలోవచ్చి కొంతసేపువుండి మేలుకుంటె యేమిలేదు. అందుకే రాకడా యెక్కడనుంచో అది యెవ్వరికి తెలియదు మూలములేని యీ గుర్తెరిగే శరీరం కొన్నాళ్ళువుండి కొనకు చూడంగానే యేమిలేదు. స్వప్నంలో శరీరం మేలుకుంటే యెలాగో అలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు. అందుకే పుట్టని చావనిది మొదలుకొన లేనిది సకల దేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువుల యందు సార్వకాలం చలించక వక్కటీరుగానే వున్నది నాకు సూచన చెయ్యవయ్యా.

గురు॥ నీవు అందులోనేవున్నావు.

శిష్యు॥ యేమి నేను అందులోనేవున్న యిదేమయ్యా ఆశ్చర్యము. అటైతె మళ్లా చెప్పండి.

గురు॥ పుట్టని చావనిది మొదలుకొనలేనిది సకలదేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు చలించక సార్వకాలం ఒక్కటీరుగానే వున్నది.

శిష్యు॥ యింతేకదా యిది అవునోకాదో అని గాడిదవంటి మనిషికి అయిన సంశయం వుండదు. అది లేదు లేదు అని కోటిమాళ్లు అన్నా లేకపోదు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వున్నది వున్నది

అన్నా యేమిలేదు. కలలో యేనుగ మేలుకుంటె యేమిలేదని తనకు తాను యేలాగు నిశ్చయమో అలాగే పుట్టని చావని అచలాన్ని సూచన చేశి మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు అని చెప్పితె భ్రాంతిరహితం అయిపోయ. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదుఅని దృఢం వుండడమే. విచారనకు ఫలం మూలంలేని యీ గుర్తెరిగే శరీరంతోటి కావలెననుకొన్న యేమిలేదు. సార్వకాలం శరీరం లేకపోవడమే విచారమునకు ఫలం. మాటిమాటికి కలలో శరీరం మేలుకొంటే యేలాగో ఆలాగే దృష్టాంతం వుండవలె. అదియిది వక్కసారే వచ్చి అది యేమిలేకపోతే ఇది వెనకచిక్కి పెండ్లాడి సంసారి అనుకుంచు వున్నది. దానికంటే ఇది మరీ మాయలది దీనికి ఆసరా లేకవున్నది. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం రాను యేమిలేదు. లేకపోను యేమిలేదు. యిన్నియేల మూలములేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు. అని అనుకుంటే చాలు. యే ప్రయత్నం పట్టదుగనుక స్వతస్సిద్ధమె సార్వకాలం వక్కటీగే యిటువంటి గురుసాంప్రదాయమే భ్రాంతిరహితమైనది. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వున్నది కాదు లేకపోయినదికాదు. అందుకే భ్రాంతి వున్న దానికి యేమిలేదు. అంటే వక్కటైనా వుండదు. కలవచ్చిన శరీరానకు అనేక భ్రాంతులు వుంది. మేలుకుంటె యేమిలేదు. కొన్ని వుండి కొన్ని పోయినవిగావు. ఆలాగే యీ మూలములేని గుర్తెరిగే శరీరం యేమిలేదుగనుక అంతకంటె యెక్కువలేదు.

గురు॥ మా గురు సాంప్రదాయం అటువంటిది.

శిష్యు॥ సరే కాని మూలంలేని యీ గుర్తెరిగే శరీరంకు శీఘ్రంగా వుత్పత్తి స్థితి లయం లేనిదానిజాడ చెప్పండి అనె.

గురు॥ అనంగానే నీకంటె నాకు మరి తీవరంవున్నది నిను నీవు పుట్టని చావనిది మొదలుకొనలేనిది సకల దేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు చలించక వున్నదానియందును వున్నావు.

శిష్యు॥ అట్లైతె సరే యివి వున్నదో లేదో అని నాకు అను

మాసం లేదు. నేను వున్నది అన్నా వున్నది నేను లేదు నేను అన్న వున్నది. యిగ నాకు ముందరి ముచ్చట చెప్పండి.

గురు॥ కలలో యేన్న మేలుకుంటే యేలాగో ఆలాగే మూలంలేని యీా గుత్తెరిగే శరీరం యేమిలేదు.

శిష్యు॥ యిసు చెప్పకుండి నేను మరున మరివకటి నాకు పట్టదు.

గురు॥ యింతేచాలు నీకు సమాధానమైతే మళ్లి సూచన చెయ్యనా.

శిష్యు॥ సూచనకు మూలంలేదు పరమార్థపు ముచ్చట వదిస్తె చాలు.

గురు॥ ఘటివాడవే శాబాసు నీవంటివాన్ని యెన్నడు చూడ లేదు. యీాలాగు వుండవలె.

శిష్యు॥ అట్లైతె సరే. మూలంలేని యీా గుత్తెరిగే శరీరంవచ్చె. మునుపటిదో మరొటిదో యేది అయితేనేమి మునుపటిదానికి మూలం యేమిలేదు, యిక కోట్లకొద్ది వచ్చినా మూలం యేమిలేదు మనకేమి భయం. శరీరంలేనిది మొదలుకొనలేక రాకడాపోకడలేక సకలదేశాల యందు సమస్తమైన వస్తువులయందు చలించకవున్నది. సార్వకాలం వక్కతీరే మూలంలేని యీా గుత్తెరిగే శరీరం వున్నా యేమిలేదు. చచ్చినా యేమిలేదు సార్వకాలం శరీరం లేకనేడున్నది చలించకవున్నది.

గురు॥ సరే శాబాసు యీాలాగు వుండవద్దా.

అయిదవకల

శిష్యు॥ మూలంలేని యీా గుత్తెరిగే శరీరంవచ్చి పుట్టని చావనిది పుట్టి చచ్చెదానిని లోపల వున్నదా బయటవున్నదా అని అడిగె.

గురు॥ నీవు చెప్పుమా.

శిష్యు॥ నాకు యెన్న తెలియదు. నాకు నేనేకాని పుట్టనిచావని దాసి జాడ యెరుగ.

గురు॥ నీవే పుట్టనిచావని వస్తువవు కావుగదా.

శిష్యు॥ నేను యెందుకు అవుచ నాకు మూలంలేని మీరే యెరుగుదురు.

గురు॥ శాద్ధాంతంగ వచ్చేది వున్నంత శేపు వుండేది కలలో పెద్దపులి వలెనే మేలుకుంటె యేమిలేదు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం పుట్టని చావనిదాని దరిశనం గురుమూలంగా సూచనకాంగానే యేమిలేదు యేనుగుకు సింహాం స్వప్నమందు వస్తె యేలాగు మరణమో అలాగే.

శిష్యు॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరానకు పుట్టని చావనిది యెక్కడవున్నదో యెటువంటిదో దాన్ని సూచన చెయ్యండి చెప్పినంతలో కనుకుంచ.

గురు॥ అట్లైతె కనుక్కో నీవుయేమి.

శిష్యు॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే నేను.

గురు॥ యింతేనా నీకు యేమయినా పేరు వున్నదా.

శిష్యు॥ యింతేకాని వెనుకటి ముచ్చట యేమి చెప్ప మీముందర యేమిచెపుకున్న మన్నించరు.

గురు॥ ఛీ అబద్ధాలలో యేమిలేదు చచ్చినటు విను.

శిష్యు॥ దయ చెయ్యండి అనే.

గురు॥ యిపుడు నీవు యెక్కడనుంచి వచ్చినావు.

శిష్యు॥ నాకు మూలం యేమిలేదు.

గురు॥ మరల యెక్కడకు పోచావు.

శిష్యు॥ యేమయినా వున్నంతసేపు నా ప్రభావంతోచినా యేమిలేదు. మధ్యవచ్చి యీలాగువున్న పుట్టని చావనిదాన్ని కనుకోవలెనని యిచ్చ పుట్టింది యిక మీకాళ్లు మొక్కుతా వెనకటి పుస్తకాల ముచ్చట తేకండి అవి నేనేచేసిన నాకే మరల ముచ్చట చెప్పితిరి అవ్వి ఆలాగే వుండనీ.

గురు॥ అట్లైతే సూచన చేతునా.

శిష్యు॥ చెయ్యండి.

గురు॥ పుట్టని చావనిది మొదలుకొనలేనిది సార్వకాలం వకటీరుగా వున్నది. సకల దేశాలయందు సమస్తమైన వస్తువులయందు చలించక వున్నది నీవు దానియందు కూర్చున్నావు అది నీవు కావు నీవు అది కావు నీకు దానికి కొంచమైన సంబంధంలేదు.

శిష్యు॥ సరేకాని యిఘు నా వర్తమానం యాలాగు.

గురు॥ కలలో వచ్చిన యేనుగు మేలుకుంటే యెలాగో అలాగే.

శిష్యు॥ నాకు లెస్స చెపుము సూచన చెయ్యంగానే తెలియవలె.

గురు॥ అయిన విను మేలుకుంటే కలలో చూచి గుర్తెరిగినావా లేదా.

శిష్యు॥ గుర్తెరిగినా.

గురు॥ ఆ యెరుక నిన్ను గుర్తెరిగిందా లేదా.

శిష్యు॥ గుర్తెరిగింది.

గురు॥ యిపుడు వున్నదా లేదా.

శిష్యు॥ యేమిలేదు మహా మొద్దువు అన్నావుసరే.

గురు॥ ఆలాగే గుర్తెరిగే శరీరం యేమిలేదు.

శిష్యు॥ యెక్కడపామెనో చూతామంటే.

షష్టమ కల

శిష్యు॥ మళ్లా మూలంలేని యీ గుర్తెరిగే శరీరం కలలోవచ్చి వచ్చి గురుస్వామి మీరు నాకుమూలంలేని యీ గుర్తెరిగ శరీరంలేకుండా శరీరం లేక సకలదేశాలయందు సమస్తమైన వస్తువులయందు చలించక వుండి మరల పుట్టుక చావు లేక మొదలుకొనలేక సార్వకాలం వకటీరుగా వుండేది సూచన చెయ్యండి చేస్తె నరకస్వర్గమనే శరీరాన్ని విడిచిపెట్టుతా అనె.

గురు॥ మునుపు నీవ్వ కావిలెనంటె వచ్చిందే.

శిష్యు॥ అయ్యా నేను యెన్నడూ అనుకోలేదు నడుమంత్రాన తనకుతానే వచ్చింది.

గురు॥ అట్టె విచారిస్తె యీ గుర్తెరిగె శరీరానకు మూలం యేమి.

శిష్యు॥ నేను యీ వచ్చిన నాటనుంచి యేదయిన వకచింత కాలేపయిన స్వస్తతలేదు వున్నంతసేపువుండి దరిజేరుదామంటె నాకు వచ్చేటపుడు మూలం యేమిలేదు. పోదామంటె వుండేటందుకు స్థానం యేమిలేదు. నాకు బ్రతుకువున్నంతసేపు చచ్చినట్టు పడివుండవలె లేని సమయంవస్తే నేను ఏమిలేదు. రెండోది ఏమిలేదు. కేవలంఅంధకారమే.

గురు॥ నీవు వున్నావుగనుక అంధాకారమని నీకేయెరుక నేను యేమి లేదు. నాకువెనుక యేమిలేదు. ముందర యేమిలేదు.

శిష్యు॥ నీవులేవు నీమాటయేమిగాని నాకు శాంతిలేదు. యేదయిన దండి ఆసరాదొరికితె నాకుస్వస్థత లేకుంటె భ్రాంతిపోదు.

గురు॥ అట్లైతె నీకు భ్రాంతివున్నదే నీవుయేమి.

శిష్యు॥ నేను మూలంలేని యీ గుర్తెరిగే శరీరంను.

గురు॥ నీకు యేమికావలె.

శిష్యు॥ యిటువంటి వనేకకోట్లువచ్చిన వున్న యేమిలేకపోయినా చలించక యుండేదికావలె.

గురు॥ సరె మంచిమాట నీవుకావలెనంటే సూచనచేస్త కనుక్కో-మూలంలేని యీ గుర్తెరిగె శరీరానకు మూలం యేమిలేదుగదా.

శిష్యు॥ యేమిలేదు.

గురు॥ మూలంలేని యీ గుర్తెరిగె శరీరం కొనకు యేమిలేదుగదా.

శిష్యు॥ యేమిలేదు.

గురు॥ యెక్కడపాయ.

శిష్యు॥ యేమిలేనిది యెక్కడనుంచివస్తుంది యెక్కడికి పోచుంది.

గురు॥ సరెసరె అట్లైతె నీవుయేమి.

శిష్యు॥ యేమిలేని యీ గుర్తెరిగే శరీరంను నేను.

గురు॥ సరె సూచనచేతు.

శిష్యు॥ చెయ్యండి.

గురు॥ పుట్టనిచావనిది మొదలుకొనలేనిది సకలదేశాలయందు సమస్తమైన వస్తువులయందు సార్వకాలాలయందు చలించక సార్వకాలం వక్కటీరుగానే యున్నది. యేమిలేని యీగుర్తెరిగే శరీరం అయివున్న నీకుదానికి యీఆపత్తు సంబంధంలేదు. నీజోలి దానికిపట్టదు. దానిజోలి మనకు అవశ్యంకావలె. అది మనస్సుకు పడకుంటె మనస్సుకు శాంతిలేదు. యిక సరేనా.

శిష్యు॥ యిఖనేను యేమిఅడుగ నేను అందులోనేవున్న దానికి బదులులేదు నావర్తమానం నాకేతెలుసు.

గురు॥ యేమితెలుసు.

శిష్యు॥ మునుపు నాతోచెప్పినట్టె మళ్లాచెప్పు.

గురు॥ మూలంలేని యీగుర్తెరిగె శరీరం యేమిలేదు. పుట్టని చావనిదేవున్నది. మూలంలేని యీగుర్తెరిగే శరీరం వున్నదాన్ని కనుక్కోనివుంటె బాధ. వున్నదానికి శరీరమేలేదు యేమిలేని యీగుర్తెరిగే శరీరం యేమిలేదు.

శిష్యు॥ బాధయెవ్వరికి బాధలేకపోవటం యెవ్వరికి.

గురు॥ శాబాసు కనుక్కోని వక్కదృష్టాంతంచెప్పు.

శిష్యు॥ నిద్రలో వెయ్యి యేనుగులువుండి మేలుకుంటే యేమి లేదు. ఆలాగే పుట్టనిచావనిది రాకడపోకడలేనిది మొదలుకొనలేనిది సకల దేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు చలించక సార్వకాలం పకతీరుగావున్నది. సూచనకాంగానే యేమిలేని యీగుర్తెరిగే శరీరం యేమిలేదు.

గురు॥ శాభాసు మరిదొడ్డవాడవు.

సప్తమకల

మళ్ళీకలలో వక్కసన్యాసివచ్చె వెంటనే పెద్దపట్టెనామల అయ్యవారు పుస్తకం చంకపెట్టుకునివచ్చె తరువాత అద్దకప్పు బట్టవేసున్న మనిషి వచ్చె అటువంటి ఆయనే ముసలి ఆయనవచ్చె పిలిచి చూతామని నైసు వక్కీరువచ్చె.

ప॥ పేరునల్గురు నాలుగువిధాల పెట్టుకొన్నారు.

ప॥ మీకు మీరేపెట్టుకున్నారా మీకు యెవ్వరయినా చెప్పినారా అని అనుచు విభూతి చెమటకు తడిసిపోయిందిగనుక అతను మనవాడె నున్నాడు. యీయన మన మతమువారె అనుకొని అనుకొని నెత్తి చూచె కొమ్ముచూచె చూచి మనసంబంధమే అనుకొని మీకులంయేమి అని అడిగె.

శం॥ నాకు కులంలేదు గోత్రంలేదు అనె.

ప॥ లేదని నీకేయెరుక నీకు మరివొకడు యెవ్వడయినా చెప్పినారా అని అనె.

శం॥ నాకు చెప్పేవారు యెవ్వరు నాకంటె వేరె యెరుకలేదు. నేనె అందరిలో వుండి యెరిగేవాణ్ని నేనే నేను సమస్తనిర్ణయాలకు కర్తను నేననేనె అనె.

ప॥ అయ్యవారిని నీవేమయ్యా అనె.

రా॥ వారలు నీవు యేమి నిర్ణయంచేశినావయ్యా అనె.

శం॥ నేను నిబద్ధి శరీరం అబద్ధం అంటే [లేదుఅనుట].

రా॥ అట్లైతే పుట్టిందినీవా శరీరమా.

శం॥ శరీరమే నాకు పుట్టుకాలేదు చావులేదు. సార్వకాలం వక్కతీరె.

ప॥ నీవు చెప్పవయ్యా అయ్యవారు.

రా॥ సరేకాని నేనువేరు శరీరంవేరు అన్నాడు.

శం॥ వారు మేము నేను శరీరంవక్కటే నన్నువిడిచి శరీరంవుండదు శరీరంనువిడిచి నేనువుండ నాలోకలసి శరీరంవున్నది. శరీరంలోకలిసి నేను

వున్న యింతేకాని రెండూకావు వకట్టికాదు. శిలాప్రతిమ యేలాగో అలాగే పకీర అయ్యవారుని అడుగుమా వ్యవహారంచేసేది శిలాప్రతిమా నా అడుగుమా.

రా॥ మాసిద్ధాంతం వొకటికాదు రెండుకావు విశిష్టం పకీరా వ్యవహారం అడిగితివి మీవార్ని అడుగు

ప॥ వారు మావారాయేమి.

రా॥ యేమయిన యెక్కువ తక్కువ జుట్టులేదు జంధ్యాలులేవు.

ప॥ అదియేమయ్యా అనె.

శం॥ వ్యవహారం నీవుచేస్తావా శరీరంచేస్తుందా అంటె.

రా॥ నేను యేమిచేస్త క్రియాశూన్యుడను అకర్తను అభోక్తను నేను యేమిచెయ్య అన్ని దేహధర్మాలె దేహమె చేస్తుందిఅనె అనంగానే.

ప॥ పకీరునవ్వె నవ్వి ఆదుకపుబట్టవంటి మనిషి నీవేమయ్యా అనె.

మ॥ ఛీ శరీరం యేమిచేస్తుంది సకలవ్యవహారాలకు కర్తను గుర్తెరిగేవారిని "జ్ఞాత్వాకర్మాణి కుర్వంతి" అని వున్నది. సమస్తమయిన వ్యవహారాలు నేనేకాని స్వతంత్రుణ్ణికాను.

ప॥ నీకంటెవేరు మరివకరువున్నారా.

మ॥ వున్నారు.

ప॥ గురువును యెరిగినవారా యెరుగనివారా.

మ॥ యింత మాసిద్ధాంతం.

ప॥ ముసలిమనిషి నీదేమయ్యా.

వే॥ నీవు నిబద్దె సరీరంనిబద్దె అనె.

రా॥ నేనునిబద్దె శరీరంనిబద్దె నేనులేనిది శరీరంచెయ్యదు శరీరం లేనిది నేనుచెయ్య గుర్తెరిగె నేను జ్ఞానం శరీరంచేశేది కర్మ జ్ఞానంనిబద్దె కర్మాలునిబద్దె ద్వైతంనిబద్దె అద్వైతంనిబద్దె అనె.

ప॥ పకీరువచ్చి మీరు యెక్కడికి పోతారు అనె.

వే॥ మేము నల్గురము నాలుగుబాటలవారం మాకు యేమిప్రయోజనంలేదు, సకలవిద్యాలు చదువుకున్నాము. చెప్పదామంటె చదువుకునే

వారులేరు. శ్రవణమయిన చేతామంటె వినెవారులేరు. యెవ్వరయిన వస్తరేమో వస్తె నలుగురము నాలుగుగ్రోవలు చేతామని యున్నాము.

ష॥ యెపక్కైన వచ్చేరు రావలెనని తపస్సుచెయ్యమని చెప్పిసాయె.

యీనలుగురు యెక్కడచూచినా యేమిలేదు అని వుండిది. వుండగా వుండగా అనేకమంది బూడిది పూసుకవచ్చిరి. అనేకమంది నామాలవారు వచ్చిరి. అనేకమంది నాలుగు విధాలవచ్చిరి. రాంగానే వినవలెనని యిచ్చ పుట్టె పుట్టంగానెవినిరి. మనము యీలాగే కొందరికి చెపుదామని పుస్తకాలు వారివారి సమధానంగా శాస్త్రాలు వ్రాసుకొనిరి వ్రాసుకొని చెపుకుంచూ చదువుకొనుచుండిరి. వుండగా వుండగా అనేక కోట్లకొద్ది స్త్రీలువచ్చిరి. అనేకఆభరణాలు అనేకవస్త్రాలు అనేకమయిన గుర్రాలు రథాలు అనేకమయిన బానిసవాండ్లు మంటితపుకలొయెక్కి అథాత్తువచ్చిరి. రాంగానే చదువులుచాలించి చెప్పెవారితోకూడా మోహపడి రతికర్మాలు చాయబట్టిరి. యీలాగు వుండగానె ఆవులు, బర్రెలు, మేకలు, అనేకకోళ్లు, గొర్రెలు కాచేవాండ్లతోకూడ వచ్చిరి వచ్చేవరకు యీమంటితపుకలో యెక్కడ చూచిన నమములు వంటిగడ్డి యెక్కడినుంచో పెద్దపులులువచ్చె అవ్వి రాంగానే యీమంటితపుకలో అనేకమయినగట్లు గుట్టలు గుహాలువచ్చె రాంగానే పులులు ప్రవేశించే. యీప్రకారాన అనేక దినాలుగడిచె. దాని మొదలు యెవ్వరికి తెలియదు. కొనతెలియదు యిది యెంతకతనం అందరికి తెల్వకుండ నలుగురు యీమూలంలేని గుర్తెరిగే శరీరానకు మూలంవున్నదని యీమూలంలేని గుర్తెరిగే శరీరం నేను అని నిశ్చయించెవారు. కొనకే మూలంలేని యీగుర్తెరిగే శరీరానకు ప్రవేశించేటందుకు స్థానంవున్నదని అన్నారు. మళ్ళావస్తుంది అని అన్నారు. మూలంలేని యీగుర్తెరిగే శరీరానకు మోక్షమని మురిపించినారు. మూలంలేని యీగుర్తెరిగే శరీరమే యిన్నిమార్గాలు చేసింది. చెప్పేవారికిచేటు అవుతె వినేవారికి గాగ్రత్తవుండవలె. అందరికి మూలంలేని యీగుర్తెరిగే శరీరం ప్రతిదినకుందు యేమిలేదు. కలలోవచ్చినవారిని ఘట్టిగా కట్టివేసుకున్నట్టు

మళ్ళామళ్ళా ఘట్టిగానన్నే కట్టివేసుకుంటారు. యీదుఃఖం నాకు యేమి
అని అందరు చూడగానే మూలంలేని యీగుర్తెరిగే శరీరం ప్రతిదినమంద
యేమిలేదు, కొనకుయేమిలేదు. యేమిలేని అపకీర్తి సుష్టి అని కల్పి
చినారు. కొనకుమరణమని కల్పించినారు. తల్లికి అలవాటు అయి
పిల్లకు తల్లి కొనకుచస్తె ఆపిల్ల అమ్మ అమ్మఅని యేడిస్తె నీళ్లకుపొయిం
జియ్యచేశారాను పొయింది అన్నట్టు మూలంలేని యీగుర్తెరిగే శరీ
స్వర్గానకుపొయింది నరకానకుపొయింది అని కల్పించినారు. నేను రా
రాను. నేనువస్తినా కాశ్శేపువుండి మీకు తెలిసేటట్టు మళ్లయేమిలే
అని నిశ్చయంఅయేటట్టు కలలోవచ్చి కాశ్శేపు మీతోకూడ వు
మీరు అటు మొకంకాగానే మీకునేను యేమిలేదు అని నిశ్చయ
అయిందో లేదో ఆలాగే మూలంలేని యీగుర్తెరిగే శరీరం పుట్
చావనిది మొదలు కొనలేనిది వకటయినా క్రియలేనిది శరీరంలే
సకలదేశాలయందు చలించక సార్వకాలం వకటీరుగావున్నది. సూ
కాంగానే మొదలు యేమిలేదు, కొనకు యేమిలేదు మధ్య కాశ్శే
వుండి మేలుకుంటె యేమిలేనట్టు మూలంలేని యీగుర్తెరిగే శరీ
ఆలాగువుంచుంది. శీఘ్రంగా మూలంలేని యీగుర్తెరిగే శరీరంలేని
స్వామిని వెతికి పుట్టనిచావనిజాడ సూచనచెయ్యండి అని అడగ
వారిదగ్గరవుండి లెస్సచూచి శాంతిపొందవలె అనంగానే తప్పూ
మూలంలేని యీగుర్తెరిగే శరీరంచేత సాధ్యంకాదు. స్వతసిద్ధమ
వున్నది గనుక కలలో రెండోదిలేదని ప్రసిద్ధికద్దు. కలతప్పవిడిచి రెం
అవస్థలేదు. యేదయినా వున్నప్పుడేగనుక మూలంలేని యీగుర్తెరిగె శ
వున్నంతశేపు వుండేది కొనకు యేమిలేదు. పుట్టనిచావని దాని వ
కాదు. యీలాగున వుండగా తప్పూన వక ఆడదివచ్చె.

శి॥ వస్తూనే నన్ను మీదగ్గర సర్వకాలం మొహతెగకుండా వు
కొండి అనె.

గురు॥ నీకు సమాధానంవుంటె వుండు నీకు సమాధానం కాక
నేను నిన్ను యేమిఅన.

శిష్యు॥ నాకు క్షణమయిన యెడతెగకుండ మీదగ్గర యుండవలెనని యున్నది.

గురు॥ వుంటేవుండు.

శిష్యు॥ నేను వున్నంతసేపు నీవునన్ను యేమనకుండా యెప్పుడు లేక పోతానో అపుడు శకుచెయ్యండిఅనె అంచనానే బట్టపరచుకొని అణ్గంపడె ఆరు నెలలకులేచె.

గురు॥ నాలుగుదినాలకు నేటిదాక యెక్కడికి పోయినావు అనె.

శిష్యు॥ మంది యేమనుకున్నారు అనె.

గురు॥ మందిమాటలుయేమి నీకు యేలాగు యెరుకవున్నాదో ఆలాగు చెప్పుమనె.

శిష్యు॥ మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమిలేదు. నేను వుంటనే నాకుయెరుక నేను యేమిలేకుంటే యేమిలేదు.

గురు॥ అట్లైతె నీకు మూలంవున్నదీ.

శిష్యు॥ నాకు మూలం యేమిలేదు. మందిసుషుప్తి అంటారు అపుడు మందిలేరు. నేనులేదు. నేనురాంగానే నాతోటివచ్చినారు వారు నావంటివారే కాశ్వేపువుండి కొనకు యేమిలేకపోయేది పుట్టనిచావని దాన్ని వారుయెరుగరు నేనుయెరుగ.

గురు॥ దాన్ని చెప్పెవారు వున్నారు.

శిష్యు॥ యెమొ శరీరంలేనివారు అయితెయెమొ మూలంలేని యీగుర్తెరిగే శరీరంచాత సాధ్యంకాదు.

గురు॥ నీకు యేమి యెరుక.

శిష్యు॥ అసాధ్యవస్తువని ప్రసిద్ధికద్దు యిఘు సూచనచెయ్యండి.

గురు॥ కద్దుకదా మూలంలేని యీగుర్తెరిగే శరీరంచాత పుట్టని చావనిదాన్ని మొదలు కొనలేనిదాన్ని రాకడపోకడ లేనిదాన్ని సర్వ కాలాలయందు సమస్తమయిన వస్తువులయందు చలించకవున్న దాన్ని వుండ జూచి కలలోయేనుగ మేలుకుంటే యేమాయ.

శిష్యు॥ యేమిలేక పాయనయ్యా.

గురు॥ మూలంలేని యీగు ర్తెరిగే శరీరం యేమిలేదు. అని నిశ్చయమే విచారణను ఫలము.

శిష్యు॥ సరే యిదియేమి ఆశ్చర్యం వున్నదివున్నట్టె చెప్పితిరి. అది కఠినంకాదు. అచలంవున్నది నిబద్ధె చలించేశరీరం యేమిలేదని నిబద్ధె యెక్కడచూచినా పరిపూర్ణమే చూపులేదు మేపులేదు.

గురు॥ కాని వూరికే మాట అది.

శిష్యు॥ అసాధ్యంనిబద్ధె అనాయాసంనిబద్ధె యిదె రాజమార్గం.

౫ ద్య

ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే
విద్యావిద్యోపాది ద్వయదోషరహిత ప్రకరణము
చతుర్థోధ్యాయః.

శ్రీ గురుభ్యోనమః

అష్టమకల

౫, సదసదుపాది ద్వయదోషరహిత ప్రకరణం.

శ్లో॥ యదాకాశో హృషీకేశో । నానోపాధిగతోవిభుః ।
తద్భేదాభిన్నవద్భాతి । తన్నాశో కేవలోభవేత్॥

మూలంలేని గుర్తెరిగె శరీరంయేమిలేదు అని నిశ్చయమే విచారణకు ఫలం కలలో అయోనిసంభవుడు వొకరాజు చతురంగబలాల తోడ నచ్చె వచ్చినసేనంత రాజువలెనె అయోనిసంభవులు వస్తూనే.

రాజు॥ అయ్యా నాకు మూలంయేమి అని అడిగె.

గురు॥ అడిగితె నీతోకూడ వచ్చినవారు అందరికి మూలమేదో అదే నీకు అనె.

రాజు॥ అయ్యా నాతోకూడ గుర్రాలు, యేనుగులు, లొటిపిట్టలు, కుక్కలు, గాడిదలు, పందులు, పిల్లులు, యెలుకలు, పెద్దపులులు, సింహ్మములు, అనేకమంది గుర్రాలు తోమేవాండ్లు అనేకంవున్నారు అనేకమయిన స్త్రీలు వున్నారు వారికినాకు వక టేమూలమా అనె.

గురు॥ అందరు అయోనిసంభవులు కారా అనె.

రాజు॥ సరేకాని నేనుమాత్రమే అనుకున్నా.

గురు॥ అదే భ్రాంతి అందరు మొదట యేమిలేకనే వచ్చినారు. నీకు తల్లిదండ్రి మూలాగులేనో ఆలాగే సమస్తమైనవారికి లేరు. నీవు అందరు సమానమైనాని నీవు వక్కడవు యెక్కువా.

రాజు॥ నేను మొదలు యేమిలేనివాడను అని యెరిగే నిన్న అడిగినాను. యెవ్వరికైన తెలుసునోలేదో అని అడిగినాను. నాకు యెరుకే స్వామి. నేనుతప్ప విడిచి యికయెవ్వరులేరు అనుకున్న. నావంటివారు అందరు అని యెరుగ. యిప్పుడు అందరివంటివాడని అని సంశయం వచ్చినాది. అందరికంటె యెక్కువవాడిని చెయ్యండి అయ్యా.

గురు॥ దాందేమి. పుట్టనిది వున్నది అది నీకు సూచన చెయ్యంగానే అదేకాని యొక్కటి నీకు భ్రాంతివుండదు.

రాజు॥ అది సూచన అయినతరువాత నేనేవుండ యెందుకు అందరితో సమానంగా ఛీ యిది నాకు పట్టదు. మూలంలేని యీ గుర్రెరిగే శరీరం యేమిలేదు అని తనకుతానే నిశ్చయం అయ్యేటట్టు సూచన చెయ్యండి అది నాకు సమాధానం అనె.

గురు॥ అట్లైతే విను నీవు నీతోకూడ నేన మొదలుకొనలేని దాసిలో వున్నారు. అది నీవు కావు నీకంటె వేరే.

రాజు॥ సరే అట్లైతే నీకు మొదలులేదు కొనలేదు నావంటిదా యేమి.

గురు॥ నీవంటిదికాదు. అట్లైతే నీవు యేమి.

రాజు॥ నేను మూలంలేని గుర్రెరిగే శరీరాన్ని అనే.

గురు॥ అంటె విూకు మొదలులేదు కొనలేదు. అది వున్నది.

రాజు॥ వుంటే.

గురు॥ నీకు యెమివున్నది తలకాయ మొదలు కాళ్ళు కొనయివ్వే.

రాజు॥ నేను దీనికి అనలేదు.

గురు॥ మరి దేనికి.

రాజు॥ యీ గుర్తెరిగే శరీరానకు మొదలు యెమిలేదు కొనకు యేమిలేదు అని అన్నారు అదే సరి నాకు చులకనే.

గురు॥ యిపుడు నీవు వున్నావాలేదా.

రాజు॥ నేను వున్నాను. మహా తిన్నగా సూచన చెయ్యండి. నాతో వచ్చినవారికి తెలియకుండా.

గురు॥ అలాగే మొదలు కొనలేనిది శరీరానకు మొదలు కొనవున్నది సమానంకాదు. యీ గుర్తెరిగే శరీరంకంటే అది వేరే. మొదలు కొనలేనిది రాకడ పోకడలేనిది పుట్టని చావనిది సకలదేశాలయందు సర్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు చెలించక తనకుతానే శరీరంలేక వున్నది.

రాజు॥ సరే.

గురు॥ యీ శరీరానకు మొదలు యేమిలేదు కొన యేమిలేదు.

రాజు॥ వున్నపుడు యేలాగు నిర్ణయం.

గురు॥ కలలో కోటి యేనుగలువుండే మేలుకుంటే నేమాయ.

రాజు॥ యేమిలేదు యింతేనా.

గురు॥ యింతే శరీరం యేమిలేదు అని తెలుసుగదా. వున్నపుడు మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదంటె తప్పా.

రాజు॥ యేమితప్పు యేమిలేదు. వున్నది యెన్నటికి లేకపోదు. లేనిది కాశ్నైపు వున్నా యేమిలేదు. చెలించేది యేమిలేదుగనుక అచలం వున్నది.

గురు॥ సరేకాని రాజా మూలంలేని యీ గుర్తెరిగే శరీరానకు మొదలు యేమిలేదు కొన యేమిలేదు అని నీకె యెరుక. యెవ్వరైన చెప్పినారా యిదేమి ఆశ్చర్యం. యిది అంతా కలలో యెక్కడినుంచి వచ్చె. యెక్కడవుండే తిరిగి చూడంగానె యెక్కడపాయె.

రాజు॥ యేమిలేదు.

గురు॥ ఆలాగేకాని పరిపూర్ణం వున్నదని సూచన మాత్రమే. దానికి అదే స్వభావం.

రాజు॥ యిదే ఆశ్చర్యం దానిలోపలవుండి దాన్ని యెరుగరు చాలు వున్నదే వున్నది.

గురు॥ మూలంలేని యీ గుర్తరిగే శరీరం యేమిలేదు అనంగానే అచలం స్వతస్సిద్ధం. మూలంలేని యీ గుర్తెరిగే శరీరాలకు మూలం యేమిలేదు. కొనకు యేమిలేదుగనుక వున్న కాశ్శేపు మూలంలేని యీ గుర్తరిగే శరీరం యేమిలేదు. యిది గురువాక్యం. యిది నమినవారికి బంధంలేదు, మోక్షంలేదు, సర్వకాలం పరిపూర్ణమే. యిటువంటివారే పుట్టని చావనివారు.

నవమ కల

రాజు॥ కలలో మరొక రాజువచ్చె. వస్తూనే నా నిర్ణయం నాకు తెలుసు. నాకు తెలియనిది యేమయినా యుండేనా నాకు తీవ్రంగా సూచన చెయ్యండి అనే.

గురు॥ పుట్టని చావనిది రాకడపోకడ లేనిది సార్వకాలం వక్కతీరుగా వున్నది మొదలు కొన లేనిది వున్నది అనే.

రాజు॥ స్వామి అటువంటిదాని జాడ నాకు యెవరయిన సూచన చేసేరాలని మహా ఆపేక్షత వున్నాను అయ్యా. అది యెక్కడవున్నదో నాకు శీఘ్రంగా సూచన చెయ్యండి.

గురు॥ చేస్తాగాని నా వర్తమానం నాకు తెలుసును అంటివి. నీవు నీ వర్తమానం కొంచెం చెప్పు అనే.

రాజు॥ నాకు మూలం యేమిలేదు. కొనకు స్థానం యేమిలేదు. నాకు నేనేవచ్చి కాశేపు వుండి వెంటనే శూన్యమయి పోచా.

గురు॥ శూన్యమంటే.

రాజు॥ యేమిలేదు.

గురు॥ యిగ నీకు యేమికావలె.

రాజు॥ యీ ప కారాన పాములు, కొంగలు, కాకులు, గద్ద గువ్వలు, పిట్టలు, చిలుకలు, గోరింకలు, నెమళ్ళు, బాతులు, హంస డేగలు, మొదట యేమిలేనిదే వచ్చి కాకేవుండి కొనకు శూన్యమా నేను వాటివలెనే అయితే నీ ధర్మాన పుట్టని చావనిది వున్నదని వింటి విన్నందుకు నాకు సూచన అయితే మాళ్ళా నాకు యీ దేహభ్రా పుట్టకపొయ్యే. కొనకు యేమిలేదని మీకే తెలుసు.

గురు॥ నీకేమికావలె.

రాజు॥ యీలాగు అన్ని జంతువులకు సమానమే. యిటువ రాజునయ్యి అన్నిటివంటివాణ్ని కావలేనా స్వామి. నాకు సార్థకంతే సూచన చెయ్యండి.

గురు॥ అట్లైతే నీవు శరీరం లేనిదానిలోనే వున్నావు.

రాజు॥ నేనా యేమి గురుస్వామి.

గురు॥ దానికి మొదలు లేదు కొనలేదు.

రాజు॥ సరే సూచన అయె.

గురు॥ యిక అదే పుట్టని చావనిది.

రాజు॥ సరే మరివకటి నేను యెందుకు అన.

గురు॥ అదే రాకడాపోకడా లేనిది. అదే మొదలు కొన లేనిది.

రాజు॥ మీవంటివారిని యెవరిని చూడలేదు స్వామి.

గురు॥ సరే శభాస్.

రాజు॥ నేను యేమి నమమంత్రపువాణ్ని. మొదలు యేమిలే కొనకు యేమిలేదు. సర్వకాలం వకటీరుగానే వున్నది. శరీరం లేనిది యెంత దొడ్డవాన్ని అయితే నేమి కొనకు యేమిలేదు.

గురు॥ నీవు సర్వకాలం వొకటీరుగా చలించక సకలదేశాలయం సర్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు గట్టిగా యున్నది. స యిందుకు అనుమానము వున్నదే.

రాజు॥ కోటిమాటలకు లేదు లేదు అన్నా అదేవున్నది. మా లేని యీ సుత్తెరిగే శరీరం యేమిలేదు అని అనంగానే స్వతసిద్ధ

అచలం తనకుతానే వున్నది. ప్రయత్నంచేత సాధ్యంకాదు. ప్రయత్నం చేసేది యేమిలేదు.

గురు॥ గనుక రాజా యీ శరీరం యేలాగులేదో వక్క దృష్టాంతం చెపుమా.

రాజు॥ యీకలలో కోటి యేనుగులుండే యిటు చూడంగానే యేమాయ. యేమిలేనిది అందరికి దృఢమే. నాకు వారికి వకటి యెక్కువ తక్కువా.

గురు॥ యేమి.

రాజు॥ మీరు సూచన చేసినదాన్ని వుండజూచి మళ్లా యీ వున్న శరీరం యేమిలేదు అని మునుపటి దృఢం వలెనే దృఢం కద్దు.

గురు॥ మునుపే వున్నదానికి సంశయంలేదు దృఢంలేదు సర్వకాలం వక్కతీరే.

దశమకల

వృ॥ యీ కలలో ముసలి వృద్ధు వచ్చె. వస్తూనే నా మూలం నాకు తెలియదు. యెంతవారికి తెలియదు యీ రహస్యం చెప్పండి అనె.

గురు॥ యిదియంత నీవు పుట్టని చావనిది మొదలు కొన లేనిది శరీరం లేనిది, రాకడ పోకడ లేనిది, సార్వకాలం వక్కతీరుగా వున్నది, క్రియాశూన్యమయింది, భోంచెయ్యనిది, వక్కటయినా భ్రాంతిలేనిది, సకలదేశాలయందు సమస్తమయిన వస్తువులయందు, చలించక వున్నదాని యందు నీవు వున్నావు.

వృ॥ యింత దొడ్డదానియందా.

గు॥ నీకు సూచన అయిందా లేదా.

వృ॥ నేను యెన్నడు వినంది, అత్యద్భుతమైంది, అధాత్తుగా శ్రవణం చేయిస్తిరి. యిటువంటిది నాకు యెవ్వరయినా సూచన చేశేరేమో అని నాకు యిచ్ఛవుంది.

గు॥ నీకు సూచన అయిందా యధార్థముగా.

వృ॥ వున్నది అని నాకు దృఢం అయింది అరిచేతులో వుశిరికాయ వున్నదో లేదో అని అనుమానం లేనట్టు తనకుతానే యథార్థంకావలె.

గు॥ అయితే నీకు అయిందా లేదా.

వృ॥ అయినట్టేకాని యింక వకసారి వినుపించండి.

గు॥ విను.

వృ॥ సరె సరే.

గు॥ లెస్స వింటివి మరి వున్నది యిష్టువంటిది.

వృ॥ లేదని యెంత మూఢునికీ, మూర్ఖునికి అనుమానంలేదు.

గు॥ అదే దృఢం.

వృ॥ అయినా మూలం చెప్పండి అనె.

గు॥ చెపుతాగాని నీకు సూచన అయినది పోదుకదా.

వృ॥ నాకు దానికియేమి సంబంధం నావంటివారలే కోట్లురాని, నీళ్ళలో పరపుబండవలె వున్నదానికి, యంతప్రవాహం వచ్చిన దానికి యేమికొదువ, యెక్కువ అయినా నీళ్లకేగాని దానికి సార్వకాలం వకటీరే.

గు॥ యిక నీ వర్తమానం విను నీకు తల్లిదండ్రి యెవ్వరయినా వున్నారా.

వృ॥ యీ మాట నేనెన్నడు వినలేదు, యీ పాపపుమాట నేడు వింటి.

గు॥ అదే.

వృ॥ మేము అయోనిసంభవులము.

గు॥ చూస్తే నీవు వక్కడవు. చాలామంది వునట్టు ముచ్చట ఆడుతావు.

యీలాగు వుండగానే గుర్రాలు, ఏనుగలు, మనుష్యులు, రథాలు అనేక జిల్లాలు మూడుపాళ్ల వుత్తదుర్గువాండ్లు, బూడిదగాండ్లు, నామాల వాండ్లు అనేకమంది గురాలిల దగ్గెరవాండ్లు అనేకకోట్లు వచ్చె.

గు॥ శాభాసు వృద్ధయ్య వీరంత అయోనిసంభవులు కారా.

వృ॥ సరె సరే,

గు॥ వృధా తల్లిదండ్రి) అననేరాము. శ్రు॥ "అనృతాత్ పాతకంపర" అని వున్నది. (అబద్ధంకంటె వేరే పాపంలేదు.) యీ వచ్చినవార్ల అడిగేరు సుమ్మా. తపున నెత్తికొట్టి పోతారు.

వృ॥ అట్లైతే నేను అడుగనే అడుగ, యీ దుఃఖం నాకు యెందుకు అయ్యా నాకు మూలంయేమి.

గు॥ నీకు యేది సూచన చేస్తినో అది కాదుగదా,

వృ॥ అది యెన్నటికి కాదు.

గు॥ అట్లైతే నీకు యెన్నటికి మూలం యేమిలేదు.

వృ॥ కొనకు యెక్కడికి పోచా అనె.

గు॥ నీకు యెరుకే.

వృ॥ నేను వున్నంతసేపు నాకు యెరుక.

గు॥ నీవు యెపుడూలేవు

వృ॥ నేనా యెపుడంటే అపుడే శూన్యం.

గు॥ శూన్యం అంటే.

వృ॥ యేమిలేదు.

గు॥ నీవు లేకపోయిందే నేను సూచనచేసింది లేకపోదుగదా.

వృ॥ అది రానూలేదు, పోనులేదు, వుండేదియేమి, లేకపొయ్యేది యేమి నాకు నేనే యేమిలేదు.

గు॥ అని దృఢమేకదా యిక నీకు యేమికావలె. పుట్టని చావనిది నేను కావలెననియు యిచ్చలేదుగదా. గాడిద గుర్రం యెన్నడు కాదు గదా.

వృ॥ నేనని మొదట యెన్నడు లేదు. కాసేపు వున్నపుడు యేమి లేదు. కొనకు యేమిలేదుగనుక యిషువంటిది నాకు కావలెనని యెన్నటికి యిచ్చలేదు. అయితినసే అబద్ధాలు పట్టవు. పుట్టని చావనిది వున్నది అని నమ్మికవుంది.

గు॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరానకు మొదలు యేమిలేదు కొనకు యేమిలేదు, నడుమ వున్నపుడు యేమిలేదుగనుక శరీరం వున్నపుడు శరీరం లేనిదానిని వుండచూచి సర్వకాలం శరీరం లేకుండేది. యిదే భ్రాంతి లేని మార్గం. యింతకంటె అధికంలేదు.

ఏకాదశకల

స్త్రీ॥ యీకలలో వక స్త్రీ వచ్చె. వస్తూనే నాకు మొదలు యేమిలేదు అని యెరుగుదు. వున్నపుడు నా వర్తమానం నాకే యెరుక. సార్వకాలం శరీరం లేకవున్నది. వున్నాదని విన్నా. దానిని సూచన చెయ్యండి.

గు॥ వున్నది.

స్త్రీ॥ యెక్కడున్నది, యెటువంటిది,

గు॥ అది పుట్టని చావనిది శరీరము వున్న శరీరాన్ని ముట్టనిది, రాకడలేనిది, క్రియాశూన్యమైంది, మొదలు కొన లేనిది సార్వకాలాల యందు సమస్తమయిన వస్తువులయందు చలించక అచలమనే ప్రసిద్ధి చేత వున్నది. యిటువంటిదానిలో నీవు వున్నావు.

స్త్రీ॥ యింతేగదా. సరె సరే స్వామి యిది వకవేళ తోచు.

గు॥ యేమని.

స్త్రీ॥ యిది యేమోఅనుకుందు. యిది పుట్టని చావనిది అని యెరుగ, యిపుడు తోస్తుంది. యిపుడు నాకు యింతకంటే ప్రకటము యిందే యేమిలేదు. కుండ ముందర వున్నట్టు వున్నది యిదే పుట్టని చావనిది అని తోచకపోవు. యిపుడయితే పాషాణాలకు, వృక్షాలకు వేరు అయినట్లు ఆయె.

గు॥ కోటి యుక్తులకయిన పుట్టని చావనిది మూలంలేని యీ గుర్తెరిగే శరీరం కాదు. యిది కలతలేని గురు సాంప్రదాయం కలవారి చేత సూచన యేలాగులవుతుంది. మీరు యిది చూచి భ్రాంతిరహితము

అయ్యేది. ఆయిన మళ్ళా మళ్ళా చూడండి, వ్రాసుకోండి. యిది గురూపదేశం లేనివారికి యెంతవారయిన జాడకాదు. చలం, అచలం యీ రెండేకాని మూడోది వివేకమయినా అవివేకమే. పుట్టని చావనిది మొదలు కొన లేనిది రాకడా పోకడా లేనిది సార్వకాలం వక్కతీరుగా వున్నది. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం రాకమునుపే సకలదేశాల యందు సమస్తమయిన వస్తువులయందు తనకు తానే స్వతస్సిద్ధమై యున్నది. యిటువంటిది యేమిచెయదుగదా.

స్త్రీ॥ యిటువంటిది యేమిచెయ్యదు.

గు॥ సకల నిర్ణయాలు యెవరు చేసిరి.

స్త్రీ॥ యీ పుట్టని చావని దానిలోనే మొదలు యేమిలేక కొనకూ యేమిలేక యీ కలలోనే తనకుతానే వచ్చి సమస్తమయిన నిర్ణయాలు, సకల వినోదాలు, అనేక భాష్యాలు, అనంతమయిన వేదాలు, శాస్త్రాలు, పురాణాలు, పట్టణాలు, పల్లెలు, సిద్ధాంతాలు తనకు మనసు వచ్చినట్టుగా తానే చేసి తనకుతానే కొనకు శూన్య మవుతుంది.

గు॥ శూన్యం అంటే.

స్త్రీ॥ యేమిలేదు.

గు॥ వున్నపుడు నీ పేరు యేమని అడిగేటందుకు యేమిలేదు. అది పోయినతరువాతను యేది చూచినా మన్నుపోసి అంబలి కాచినట్టె పెరుగు అంబలి తాగబోతె బురద మన్ను వున్నట్టే. నీవు యెక్కడ నుంచి వచ్చినావు మళ్లి యెక్కడకు పోతావు అని వక్కడయిన అడుగ లేదు. వచ్చినవాడల్లా రానూ, వచ్చి తన కార్యాలు చేసుకుపోను వున్న వాండ్లకు మనకు సుఖమయిన దుఃఖమయిన పుట్టని చావనిదానికి యేమి లేదు,

స్త్రీ॥ తనకు తానేవచ్చి నేను వున్నపుడు నీ పేరుయేమి అని వక్క నాడు అడిగిన. అడిగితే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం నేను అను కుంఛాను.

గు॥ దాండేమోయీ మనకే కలలో అనేకమయినవి కన్నులచూచి ఫలానిది ఫలానిది అది అని గుర్తెరుగుతామా లేదా. అవి మనలను యెరుగునా యెరుగవా? కలలో వచ్చిన దొరతోటి మనుష్యులతోటి మనము వ్యవహారంచేశినామా లేదా? పుట్టని చావని జాడవాండ్లు యెరుగరు. మనము యెరుగము. అటువంటివాండ్లమాట యేమి నిజద్ధోయి. ఛీ వారిని వారి మాటలను నమ్మినవాండ్లు చెడిపొయ్యేరు. అయినా మనము యిటువంటి ప్రకారంగానే యేమిలేదు. మనదే భ్రాంతి పుట్టని చావనిది యీ జోలి యెరుగదు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం రాకముందు వున్నపుడు కొనకు యేమిలేకపోయెనా సార్వకాలం వక్కటే. అందుకే సార్వకాలం శరీరంలేనివారు దొడ్డవారు. యిదే గురుసాంప్రదాయం. అదే అది సులభమా కఠినమా అనే.

స్త్రీ॥ నాకయితే కఠినంవలె వున్నది అనే.

గు॥ యింతకంటే సులభంలేదు అనే.

స్త్రీ॥ వక్క యుక్తి స్వామీ. పుట్టని చావనిది యెక్కడ వున్నది, అది యెటువంటిది, దానికి మొదలు కొన వున్నదా లేదా, దానికి రాకడ పోకడ వున్నదా లేదా. మీరు సూచని చేస్తూవుండగానే తాత్పర్యము చేసుకుంటా.

గు॥ సరేకాని నీవు యేమి యథార్థంగా చెప్పుమనే.

స్త్రీ॥ నాకు వచ్చేటందుకు మూలం యేమిలేదు. కొనకు ప్రవేశించేటందుకు స్థానం యేమిలేదు. నేను యేమని చెప్ప.

గు॥ పుట్టనిదానికి యేలాగు మొదలు కొన లేదో ఆలాగే నీవు.

స్త్రీ॥ ఆలాగుకాదు. నేను మూలంలేని యీ గుర్తెరిగే శరీరం గనుక శరీరమునకు మొదలు వున్నది, కొన వున్నది, విత్తనంలేని చెట్టువంటి వాణ్ణి.

గు॥ యీ శరీరం యెక్కడినుంచి వచ్చెనంటే యీ శరీరానికి మూలం వున్నది. యెవ్వరైనా అనిరా వారు కలలో యేనుగవలెవుండి దాని మీద కూర్చుండి వున్నది అని అన్నారని నమ్మితే మేలుకోగానే యేనుగ మీద ఆ మనిషివున్నాడు.

స్త్రీ॥ యేమిలేదు.

గు॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరానకు మొదలు వున్నది. కొనకు ప్రవేశించేటందుకు స్థానం వున్నాది అనేవారు అలాగే.

స్త్రీ॥ ఆలాగే.

గు॥ యేమి యెవ్వరు యీలాగు అనంగా వినలేదు.

స్త్రీ॥ అలైతే చులకనవలెనున్నది.

గు॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమైనా వున్నంతసేపు వున్నది అనేది లేదనేది పుట్టనిచావనిది వుండెనా అదియేమి అనలేదు. సకల వ్యవహారాలు యీ శరీరానికే అని గుర్తెరుగు యింతకంటే అధికంలేదు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరంకంటే నీచంలేదు. అధికం నీచం యిదే.

స్త్రీ॥ యేనుగ అధికం. యెలక నీచం. సింహం యెక్కువ. ఏనుగ తక్కువ. పిల్లి యెక్కువ. యెలక తక్కువ.

గు॥ అందరు మూలంలేని యీ గుర్తెరిగే శరమే కాని, కుక్కకు బ్రహ్మజ్ఞానం అని వాడిక, కోడికి కాలజ్ఞానమని వాడిక, చీమకు దివ్యజ్ఞానమనే వాడిక. అన్ని మూలంలేని యీ గుర్తెరిగే శరీరాలకే కనుక గుర్తెరిగింది వకటీలేదు. పుట్టని చావనిది సార్వకాలం వక్కటీరుగా వున్నది. దానికి మధ్యవచ్చి, మధ్య యేమిలేకపొయ్యేదానికి కొంచం సంబంధంలేదు. అది శాశ్వితమయినది. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం మెరుపువలె వున్నాననిపిస్తుంది. వెంటనే యేమిలేదు. ఆలాగే కలలో రాంగానే గుర్తెరుగుతాము. మనను అవి గుర్తెరుగు. వాళ్లు మనము పుట్టని చావనిదాంట్లో లేకవున్నాము. మొదలు కొన లేనిది సర్వకాలం వకటీరుగానే వున్నది. శరీరం లేనిది, క్రియాశూన్యమయినది, రాకడా పోకడాలేనిది, సకల దేశాలయందు, సార్వకాలాలయందు సమస్తమయిన వస్తువులయందు మూలంలేని యీ గుర్తెరిగే శరీరం రాక మునుపే చలించక తనకుతానే స్వతస్సిద్ధమయివున్నది.

ద్వాదశకల

శి॥ యీ కలలో వొక మనుష్యుడొచ్చే. వస్తూనే అయ్యా స్వతస్సిద్ధమై వున్నదాన్ని చెప్పండి అనే

గు॥ స్వతస్సిద్ధము ఐ యున్న దానియందు మీరు మేము వున్నాము అనే.

శి॥ అదిమాత్రమే వుండేటట్టు సూచన చేసేవారు కావలెనని చూస్తున్నాము. యీలాగు వుండగానే.

అయిదుగురు అంబారీలు యెక్కివచ్చిరి. వారివెంటనే అనేకమైన లష్కరు. వక్కరికి నూరుకోట్ల మంది శిష్యులు కోటిగుఱ్ఱాలమీద కాగిత పుస్తకాలు, కోటి యెడ్లమీద కమ్మాకు పుస్తకాలు, అనేకమయిన శ్రీ తాంబాలఆకు పుస్తకాలు, అనేకమయిన సంపటాలు, సర్వకాలం తీర్థంసాగినట్టే అనేకమంది రాకడాపోకడా, ఐదుగురు గురువులు, అందరు మధ్య వచ్చినవారే. అందులో శరీరంలేని ఆయన వున్నాడని ప్రశిద్ధి కద్దు. అది యేమోఅని ఆయననే చూడవత్తురు. వచ్చిచూస్తే అందరు కూర్చున్నట్టే కూర్చున్నారు. యిది యేమిఅన్నా అనుకుంటిమి. మనకు కావలిసినట్టిది యెవ్వరయినా సూచన చేస్తారేమో అడిగి చూతామనుకొనిరి. అయితే ఆయె కాకుంటే కాకపాయె. అడుగుదామని అడిగిరి. పొయ్యేటపుడు వారికి వారి లష్కరుకు సకల సమాగ్రి గడ్డి, కట్టెలతో కూడా తీసుకుపోయి యిచ్చి నమస్కారాలుచేసి స్వామి మొదలు యేమిలేదు కొనకు ప్రవేసించే టందుకు స్థానం యేమిలేదు. మాకు మేమే వస్తిమి సకల భాగ్యాలతో వుంటిమి. మాకు పుట్టని చావనిది మొదలు కొనలేనిది, సార్వకాలం వక్కతీరుగా యున్నది, శరీరం లేనిది, క్రియా శూన్యమయింది, సకల దేశాలయందు, సార్వకాలాలయందు, సమస్తమయిన వస్తువులయందు చలించక తనకు తానే స్వతస్సిద్ధమయి యున్నదానిని సూచన చెయ్యాంగా వెంటనే మేము యేమిలేకుండ మాకు సూచన చెయ్యాండి, సాధనం చెయ్యాందె మాకు స్వతస్సిద్ధం కావలె.

నవ్వీన బోధగురు॥ సరేకాని నీవు యేమని అడిగిరి.

శిష్యులు॥ నేనా నాకు మొదలు కొన యేమిలేదు. కొనకు యేమి లేదు. మధ్య వచ్చివున్న నేను మూలంలేని యీ గుర్తెరిగే శరీరంనే. నాకంటె అధికంలేదు, నాకంటే నీచంలేదు అనంగానే.

స॥ బో॥ గు॥ అందులో నక్క గురువు పక్కన నవ్వె.

బోధగురువులు ర॥ నవ్వంగానే ఆ నలుగురు చిన్నపోయిరి. పోయి ఆలోచనచేసిరి. దీనికి యేమి విచారం అనిరి.

స॥ బో॥ గు॥ దాందేమి మీదగ్గర విస్తారంగానే యున్నది. మా దగ్గర విస్తారంగానే వున్నది. పుస్తకాలు విడిచి విచారించండి అని నవ్విన గురువు అనే.

బో॥ గు॥ ర॥ నలుగురు అదే పనిమీదవుండిరి.

స॥ బో॥ గు॥ నవ్విన అయన యెప్పటివలె కూర్చున్నాడు.

శిష్యులు॥ అందులో కొందరు అయ్యా మేము అడిగినది సూచన చెయ్యకపోతిరి అనే.

బో॥ గు॥ వారిదగ్గిరకి పోయిరండి చూస్తువున్నారు అనే.

శిష్యులు॥ అక్కడికిపోయి భోంచేశి అందరు మళ్ళా నవ్విన ఆయన దగ్గరకు వచ్చిరి. అందరము మొద్దులముకాము. మమ్ము మేము యెరుగు దుము. మావంటివారు కోట్లకొద్ది వచ్చినా యెరుగుదుము. కారణంటే మాకు మొదలు యేమిలేదని గుర్తెరుగుతావూ. అలాగే మాకు ప్రవేసిం చేటందుకు యేమిలేదని గుర్తెరిగినామూ. మాకల్లా పుట్టినది చావనిది యెక్కడవున్నది అని ఆశ తగిలింది. అదిమాత్రం సూచన చెయ్యండి అనిరి.

స॥ బో॥ గు॥ అట్లైతే సరే.

శి॥ మాకు యేమి పట్టదు. మరివకటి శరీరంలేక కొందరు వున్నా రట అది యేలాగో అని రెండు ఆశలు వున్నవి. అట్లైతే శరీరం కొనకు యెక్కడకు పోచుంది అనె.

స॥ బో॥ గు॥ ముందు యేమిలేదు కొనకు యేమిలేదు యిది అంద రికి సమానమే. యిక యేమి.

శి॥ సార్వకాలం శరీరం లేకనే పక్కతీరుగా వుండవలె.

న॥ బో॥ గు॥ వుండేరు అనే.

బో॥ గు॥ ఆ నలుగురు నవ్వీన ఆయనదగ్గరకు వచ్చిరి. యే పుస్తకములోను అడివిమార్గమేకాని వారు అడిగినట్టు సమాధానం చేతామంటే దొర్కదు. మందర యెవ్వరు దగ్గిరవచ్చి దండమయిన యేలాగు పెట్టేరు. చేతుల్లో పుష్పం పుట్టదు. లేనిపోని అపకీర్తి యెన్నడు యీలాగు పిడుగుపడలేదు అనిరి.

న॥ బో॥ గు॥ పుస్తకాలు కట్టించండి పోదాము అనే అనంగానే.

శి॥ నేటిదాక నడిచినవాండ్లు చిన్నపోయి పోయ్యా అయ్యా అయ్యా సూచన చెయ్యమని అంటే చేయకపోవడము ధర్మమా అనిరి. అనంగానే.

న॥ బో॥ గు॥ పుట్టని చావనిదానిలోనే మీరు వున్నారు. మేము వున్నాము అనే.

శి॥ అనంగానే సరె సరే అనిరి.

(రెండో కూచి ఆయ)

గు॥ ప్రజల్లారా మీరు మేము యింతపర్యంతంకూడ వున్నాము గదా.

శి॥ వున్నాము వున్నాము.

గు॥ మమ్మోల మీరు యెరుగుదురు. మిమ్మోల మేము యెరుగుదుము. మేము మేలుకొంటే మాకు మీరు యేమిలేదుగదా.

శి॥ యేమిలేదు.

గు॥ మీరు మేలుకుంటే మీకు మేము యేమిలేదుగదా.

శి॥ యేమిలేదు.

గు॥ మీరు మేము యేమిలేదని తనకుతానే దృఢమా యేమైన కష్టపడవలెనా.

శి॥ యేమి కష్టంలేదు.

గు॥ పుట్టని చావనిది వున్నాది కదా.

శి॥ వున్నదే అది.

గు॥ మనవంటివారు కోటిమంది రానీ కోటిమంది పోనీ దానికి యేమికావలె.

శి॥ అవునయ్యా నీవే గురువుకు తగుదువు. అందుకే శరీరం లేనివారు వున్నారని యందురు.

[మూహో కూచి] కాంగానే యీ ప్రజలెల్ల మేలుకొనిరి. మేము మేలుకుంటే యెక్కడచూచుకొన్న యేమిలేదు. ఆ యేనుగు లడుసు లేదు. యేమి మహాశ్వర్యం యేమిలేదు. యేది వున్నదో అదే వున్నది. ఆ గురువు చెప్పెగదోయి మేము మేలుకుంటే మీరు యేమిలేదు. మీరు మేలుకుంటే మేము యేమిలేదు. యిక యేమోయీ యీలాగు చెప్పే గురువు యెక్కడున్నాడోయి. సరేకాని నలుగురు ఆ నలుగురే. వారి పుస్తకాలలో వన్నదే నమ్మికే.

గు॥ ఛీ ఆ నమ్మికే ఆ పుస్తకాలు యిప్పుడు యేమాయె.

శి॥ యేమిలేదు.

గు॥ ఆలాగు అవ్విచూచి చెప్పేవారేమైరి.

శి॥ వారు యేమిలేదు.

గు॥ అనేకమంది శిష్యులు యేమైరి.

శి॥ యేమిలేదు.

గు॥ యిన్ని గానలెనా మేలుకుంటే యేమిలేదు. అపుడు యెపుడు పుట్టని చావనిది, మొదలు కొన లేనిది, సర్వకాలం వక్కతీరుగావున్నది, శరీరం లేనిది, రాకడ పోకడ లేనిది, క్రియాశూన్యమయినది, సకల దేశాలయందు, సర్వకాలాలయందు చలించక, దేన్ని స్మరించక తనకు తానే స్వతస్సిద్ధమయియున్నది.

శి॥ యిటువంటిదాన్ని గురుస్వామివలన సూచన చేసినారు. చెయ్యగానే శృతి॥ "ఆకాశం గగనంశూన్యం" ఆలాగు యిక్కడ శూన్యంగాదు. కోటిమాట్లు వున్నదన్నా మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు. కోటిమాట్లకు లేదు లేదన్నా పుట్టని చావనిది లేకపోదు.

గు॥ యిదే సిద్ధాంతం. సిద్ధాంతమే రాద్ధాంతము.

శి॥ చాలు చాలు విసుకువస్తుంది.

గు॥ నీకు చాలుగదా.

శి॥ నాకు చాలు.

ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే
సద సదుపాది ద్వయదోషరహిత ప్రకరణము
పంచమోధ్యాయః

శ్రీ గురుభ్యోనమః

త్రయోదశకల

మాయ విద్యోపాధి ద్వయదోషరహిత ప్రకరణము

శ్లో॥ ఉల్కాహస్తో యథాలోకే । ద్రవ్యమాలోక్య తాంత్యజేత్
జ్ఞానేనజ్ఞేయమాలోక్య । పశ్చాజ్ఞ్ఞానంపరిత్యజేత్॥

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు అని సిద్ధాంతం. సిద్ధాంతమే రాద్ధాంతం.

యీ కలలో వకటి అబ్బ మనిషివచ్చె. వస్తూనే నేను వున్నంత సేపు వుండేది, యేమి లేకపొయ్యేది యీ రెండూ నాకు స్వభావమే నా జాడ తెలియక కొందరు సుషుప్తిఅని అనుకొన్నారు. కొందరు మరణము అని అనుకున్నారు. ఆ రెండు మందె అనంగ నేను దొరికించుకున్నా. నాకు సుషుప్తి యెరుకలేదు, మరణము యెరుకలేదు, తప్పున వచ్చేది, వుండేది, సుఖమైన, దుఃఖమైన అనుభవించేది. కొనకు అందరూ చూడంగ యేమిలేదు. నిత్యం కోటిమాట్లు వుండేది, యేమి లేక పొయ్యేది, నాకు స్వభావమే. మందికి ఆశ్చర్యం.

గు॥ అయితే నీవు యెకడినుంచి వచ్చినావు.

శి॥ నాకు మూలం యేమిలేదు. కొనకు ప్రవేశించేటందుకు స్థానం యేమిలేదు.

గు॥ నీవుయేమి.

శి॥ నేను మూలంలేని యీగుర్తెరిగే శరీరమును. నన్ను నేను యెరుగుదును. నేను వున్నంతసేపు కోట్లకొద్ది వచ్చినా యెరుగుదును యింతే.

గు॥ యిపుడునీకు యేమికావలె.

శి॥ రాకడ పోకడలేనిది సర్వకాలం వకటీరుగావున్నది మొదలు కొనలేనిది పుట్టనిచావనిది సకలదేశాలయందు సర్వకాలాలయందు సమస్త మయిన వస్తువులయందు తనకుతానే స్వతసిద్ధమయి యున్నది సూచన కావలె.

గు॥ సూచన చేస్తాకాని మళ్ళా అడగవుగదా.

శి॥ మళ్ళా అడుగ నేను యేమయిన చదువుతున్న మొగవాణ్నే నాకు యిదిమాత్రం సూచన అయితే సరి.

గు॥ నీవుయేమి.

శి॥ మూలంలేని యీగుతెరిగే శరీరమును.

గు॥ నీవు యిపుడు యేతీరుగా అడిగినావో ఆతీరు వున్నదోలేదో అని సంశయం లేదుగదా.

శి॥ కోటిమాట్లకు వున్నది.

గు॥ అటువంటిదానియందే నీవు వున్నావు.

శి॥ సరెసరె.

గు॥ గట్టిగా వున్నదిగదా.

శి॥ కోటిమాట్లకు వున్నది. నాకు యేమివిచారంవున్న యేమిలేదు కొనకు యేమిలేదు.

గు॥ ఆలాగేకాదు యిపుడు కలలోవచ్చిన యేనుగు యేలాగో ఆలాగే.

శి॥ యిపుడు అయితె సర్వకాలం వున్నది కేవలం అదిలేక సముద్రం వలె వకటీరుగా యుండవలె.

గు॥ అదియేమిలేదు యిదియెమిలేదు. కేవలం అచలమె సర్వకాలం వకటీరె ఆయితె వ్యవహారం యేలాగు యెవ్వరికి.

శి॥ యేమి అన్నా ఆశ్చర్యం.

శ్రీ శివరామ దీక్షితీయ్యమను బృహద్వాసిష్టం

గు॥ యిది ఆశ్చర్యమే.

శి॥ యేమిలేదనేటందుకు యేమిలేకపోవు యిక యేలాగు అన్నా యిది అంత ఆశ్చర్యము యిది గురుస్వామికే తెలియవలెను. అనరాదు గానీ వారికే శక్యముగాదు బహుకఠినం అటువంటివారితోకూడావుండి చూడవలెను చూచినా శక్యముకానట్టువున్నది.

గు॥ అందుకే బ్రహ్మవిద్య అతిసులభం అతికఠినం.

శి॥ స్వామీ నాకు స్వభావమే శరీరమనె ఆవరణంవుంటె.

గు॥ కలలో యేనుగ మేలుకుంటె యేలాగు తనకు యేమిలేదని దృఢమో ఆలాగే సూచనచేత మూలంలేని యీగుతేరిగే శరీరం యేమిలేదు.

శి॥ అయినా మూలంలేని యీగుతేరిగే శరీరం యేమిలేదు.

గు॥ యేమిలేకుంటె సర్వకాలం వక్కతీరె సరేనా.

శి॥ సరెసరె.

గు॥ శభాస్ చదువుకున్నవారికంటే నీవుదొడ్డదానవు యీలాగు వుండవద్దా అమ్మా.

శి॥ యిషువంటివారు యేలాగుఅంటె అలాగు నడువరుగదా, యెన్నటికి.

గు॥ యేదిమూలమో అదేకలలో యేనుగ మేలుకుంటె, యేమిలేదని తనకుతానే ధృడంవుండవలె.

శి॥ ధృడంఆయె ధృడంయేమిలేకపాయె.

గు॥ యేదివున్నదో అదేవుండె యిఖముచ్చటేవద్దు చాలుచాలు యెక్కువముచ్చట లాడేటందుకు మూలం యేమిలేదని సిగ్గువుండవలె వారికె అది వున్నదంటె వుండిపాయె వున్నది వున్నట్టుసూచన ఆమెనా వారికి ముఖంచెల్లదు మునువటివలెనె చెలామణిలేదు. చెల్లనిరూపాయి వలెనే రాగిరూపాయి పాటిగాదు యిందుకు అనుమానంలేదు.

శి॥ అన్నా మూలంలేని యీగుతేరిగే శరీరంయేమిలేదు. పుట్టచావని దానికి బదులులేదు.

గు॥ యీలాగు వుండవలెను గురుసాంప్రదాయం.

చతుర్ధశకల

యీ కలలోనే వెనుకటి అయిదుగురు వచ్చిరి. వచ్చినవారిలో వొకడు శరీరంలేనివారు అనిరి. ఆయనే గురువు. అదే భ్రాంతిలేని మార్గం. అటువంటిది మూడు కన్నులవాడయినా సూచన శాయలేడు. యిదె యిటువంటిది వచ్చి అడుగంగానే సూచన చేస్తువుండంగానే కనుకుంచాడు. యిదియేరాజమార్గం నాకు సూచనచాయండి,

గు॥ నేను యెటువంటిదని సూచన చేస్తానో అటువంటి దానియందే నీవు వున్నావు. నీకు సూచనచేసినట్లు మళ్లా అడుగవుగదా,

శి॥ అడుగకుండా అన్నం వడ్డిస్తే యెందుకు అడుగుతా.

గు॥ విను పుట్టనిచావనిది వొక్కదాన్నిఅయినా, ముట్టుకోసిది అనేకమంది సూచన చేస్తే అనేకమంది భ్రాంతిరహితులు అయినారు.

శి॥ సరే యిదే.

గు॥ యిదిగాక మరోదానిని యెప్పుడు సూచనచేసినా చేసినవి పడవు. యిటువంటి శరీరాలు కోట్లకొద్ది వచ్చినా అది అలాగే వున్నది. యీ గుర్తెరిగే శరీరానకు దానికి సంబంధంలేదు. దీనివంటిది అదికాదు. కలలో యేనుగు వచ్చింది. దానిమీద మనుష్యులు వున్నారు. వారు మనము కూడా మాట్లాడితిమి. వారిని మనము యెరుగుదుము, మనను వారు యెరుగుదురు. వారు మేలుకుంటే వారికి మేము యేమయినా వున్నామా. మనము మేలుకుంటే మనకు వారు యేమయిన వున్నారా.

శి॥ వారు మనము కూడా వున్నపుడు, లేనపుడు దానికి యెన్నటికి భయంలేదు.

గు॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరంవంటిది గాదుకదా.

శి॥ అదిగాక రెండోది యేమయిన వున్నదా. అదియే అది. నాలు వ్యవహారానకు మూలం యేమిలేదు.

గు॥ శాబాసు యెంతదొడ్డవాడవు మీకు సూచన చేసినంతా అందరికి అదే.

పంచదశకల

శి॥ యీ కలలోనే వొక మనిషివచ్చే. వస్తూనే నాకు యెనిమిది స్పష్టాంతరాలతో సూచన చెయ్యండి అనే అంటే.

గు॥ మా బాగు అనే. సరేకాని నీవు యేమిటీ అని అడిగే అడుగుతే,

శి॥ నేను మూలంలేని యీగుర్తెరిగే శరీరమును అనే.

గు॥ యీశరీరానకు యెవ్వడైనా దొరవున్నడా.

శి॥ నేను దొరను యెరుగ, దొరసాన్ని యెరుగ. నాకు మొదలు యేమిలేదని నాకు యెరుకే. నాతోకూడా వచ్చినవారే అతిప్రీతిచాత పడి వుండి తనవంటి ఆడదాన్ని తగిలి కొడుకులూ బిడ్డలూ కంచూ వున్నవారం, మాకు దుఃఖంపట్టదు. మేము రెండుమార్గాల వున్నాము. స్వదస్సిద్ధమై మాకు మేమే వస్తాము. వొకవేళ కష్టపులోవుండి వెళ్లివస్తాము. మాకు అనంతమయిన ప్రకారాలు అన్ని నిర్మాణాలు చేసినాము. మా కంటే అన్యం పుట్టని చావనిది దానికి మొదలు యెక్కడ వున్నాదో కొన యెక్కడవున్నాదో.

గు॥ దానికి రాకడాలేదు పోకడాలేదు సార్వకాలం వొక్కతీరే శరీరంయెన్నటికీలేదు. క్రియాసూన్యమైంది సకలదేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు చలించక తనకుతానే స్వతస్సిద్ధమై వున్నది. దానికివొక్కటైనా పేరులేదు. దానికి అదేకాని రెండోది బదులు లేదు. మూలంలేని యీగుర్తెరిగేశరీరానకు మర్యాదాలేదు యిన్నాళ్ళు వునికిఅని తన సమాధానమేకాని రెండోదాన్నిచూచి భయపడదు.

శి॥ రెండోది అంటే,

గు॥ పుట్టని చావనిది.

శి॥ అదే అంటే నాస్తానమేఅది నేను వుండేది దానియందు పుట్టనిది మాతో సంభాషణ చాయదు. మేము దాన్ని పుష్టిపెట్టి వ్యవహారం చాయము. మాకు అది మూలం కాదుగదా. మళ్ళా ప్రవేశించే

టందుకు స్థానం కాదుగదా. మా సుఖమేమో మా దుఃఖమేమో వున్నంతసేపూ వుండవలె. లేకుంటే యేమిలేదు. దానికీ మాకు సమ్మంధంవుంటే అదీయిదీ వొక్కటే అవును. యిది మధ్యవచ్చి మధ్యనే యేమీలేదు. అది సర్వకాలం వక్కటీరే. యిది యెప్పుడు విచారిస్తే అప్పుడే యేమిలేదు. అది విచారించినా విచారించకున్నా సార్వకాలం చెలించక తనకుతానే స్వతస్సిద్ధమైవున్నది.

గు॥ స్వతస్సిద్ధమై వున్నదిగనుకనే సాధనచాత సాధ్యంకాదు. అది నేను వక్కటేఅంటే యెవ్వరునమ్మరు. వొక్కటీసరిపోదు మూలంలేని యీగుర్తెరిగే శరీరం చంచలం అది క్రియాశూన్యమైంది. సకలక్రియలకూ మూలంలేని యీగుర్తెరిగే శరీరమే మూలం పుట్టని చావని దానియందే వున్నావు అంటివి అందరూ అనంగా అన్నావా నీకు ధృఢమా.

శి॥ అధిష్టానమని అనుకోంగా అన్నా.

గు॥ అధిష్టానము వుంటే నీకు మూలం వుండనేవుండే మళ్లా ప్రవేశించేటందుకు స్థానం అది కాదా యేమి.

శి॥ యేమీ ఛీ ఛీ అది యేమీలేదు,

గు॥ నాకు మూలం వున్నదనీఅంటే తలలుకొట్టించే కొనకు ప్రవేశించేటందుకు స్థానంవున్నది అని అంటే మెడలకు వుర్లుబోయించే. ఛీ ఛీ అటువంటి అధికమైన అబద్ధాలు వెనక యెందరుకూసినా యేమీ యెదురుగా నిలబడి అనుమను యెవ్వడులంటే వాడే పుట్టేవాడు కొనకు యేమీ లేకపోయ్యేవాడు. పుట్టని చావనిది సంభాషణచేస్తుందీఅని చచ్చిన శవాలు తినేవాండ్లుఅయినా అనరు. తలలు గొరిగేవాళ్ళు అయినా అనరు. బట్టలు వుతికేవాండ్లుఅయినా అనరు. పుట్టని చావనిదానికి వక్కటైనా వికారంలేదు. సార్వకాలం వొక్కటీరే.

శి॥ నేను దానియందే వున్నాగాని నాకు అధిష్టానం మరియాదా లేదు.

గు॥ యిఘు యేమీ.

శి॥ దానికీ నాకు యీషత్తుఅయినా సంబంధం లేకవున్నాము.

గు॥ యిది సరే. యిదీ అందరికీ సమాధానమే.

గు॥ నీకు యీలాగు కావలె.

శి॥ గురువాక్యం యెప్పుడు వింటే అప్పుడే వుండవలె. లేనిది యేమీ లేకపోవలె.

* మొదటి వుపమానం *

గు॥ మంచిది నీకు ఆలాగేఅయ్యె పుట్టనిచావనిది సూర్యుడు వున్నాడో లేడో అని అనుమానం లేనట్టువున్నది.

శి॥ అదియేమీ సాయంకాలానికీ యేమీలేదు యిది అచలం.

—♦ రెండవ వుపమానం ♦—

గు॥ చంద్రుడు వున్నాడో లేడో అని అనుమానం లేనట్టు రాకడ పోకడలేనిది వున్నది.

శి॥ అది యేమీ తెల్లవారీ యేమీలేదు యిది సార్వకాలం వొక్కతీరే.

—* మూడవ వుపమానం *—

గు॥ భూమి ప్రత్యక్షంగావున్నట్టు మొదలు కొనా లేనిదివున్నది.

శి॥ యీ భూమికి మొదలుకొనవున్నది. తనకుతానే స్వతశ్సిద్ధమై వున్నదానికీ మొదలు యెవ్వరూ చూడలేదు. కొన యెవ్వరూ చూడ లేదు. యీ శరీరం వంటివే యివి అన్ని.

[నాల్గవ వుపమానం]

గు॥ పుట్టని చావనిది నిప్పు ప్రత్యక్షంగా వున్నట్టువున్నది.

శి॥ ఆలాగే వున్నదిగాని కట్టె లేకున్నా పిడక లేకున్నా యేమీ లేదు పుట్టని చావనిదానికీ రెండోది యేమీలేదు.

—: ఐదవ వుపమానం :—

గు॥ పుట్టనిచావనిది శరీరం ప్రత్యక్షంగా వున్నట్టువున్నది.

శి॥ శరీరం వున్నప్పుడూ వుండదు శరీరం లేకుంటే లేకపోదు. సార్వ కాలం యేమీలేదు మూలంలేని యీగుర్తెరిగేశరీరం.

* ఆరవ వుపమానం *

గు॥ పుట్టనిచావనిది సార్వకాలం ముందర పెద్దఘట్టూవున్నట్టు వున్నది.

శి॥ ఘట్టూ యెక్కడవుంటే అక్కడనే వున్నది. పుట్టని చావనిది సకలదేశాలయందువున్నది.

* శ్రీభగవద్గీతా *

శ్లో॥ అవినాశితుతద్విద్ధి । యేనసర్వమిదంతతమ్
వినాశమవ్యయస్యాస్య । నకశ్చిత్కర్తుమర్హతి॥

తా॥ దేనిచేత ఈ సకలప్రపంచమును వ్యాపింపబడినదో అట్టి కేవలాత్మ నాశము లేనిదని తెలియుము. నాశములేని యీ కేవలాత్మకు నాశము గలిగించుట ఎవరికిని శక్యముగాదు. [యీ శ్లోకము బ్రహ్మ తత్వమును గూర్చినదని శంకరభాష్యము.]

[ఏడవ వుపమానం]

గు॥ యీ పుట్టని చావనిదీ పెద్దచెట్టూ వున్నట్టు వున్నది,

శి॥ చెట్టువంటిదికాదు, పుట్టని చావనిది; గొడ్డండ్లచేత ఛేదింపబడదు. నిప్పుచాత కాలంది, నీళ్ళచాత చీకంది, యెండచాత, ఘాలిచాతయెండిపోంది.

* శ్రీభగవద్గీతా *

శ్లో॥ నైనంఛిన్దన్తిశస్త్రాణి । నైనందహతిపావకః
నచైనంక్లేదయంత్యాపో । నశోషయతిమారుతః

తా॥ యీ కేవలాత్మను ఆయుధములు నరుకజాలవు. అగ్ని దహింపజాలదు. నీళ్లు తడుపజాలవు. వాయువు యెండింపజాలదు.

శ్లో॥ అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ । మక్లేద్యోఽశోష్యఏవచ
నిత్యస్సర్వగతస్థాణు । రచలోఽయంసనాతనః॥

తా॥ ఈ కేవలాత్మ ఛేదింప నలవిగానిది, దహింపనలవిగానిది, తడుప నలవిగానిది, ఎండింప నలవిగానిది, నాశములేనిది, అంతటను వ్యాపించియుండునది, స్థిరరూపమగునది, చలింపనిది, అనాదియైనది.

శ్లో॥ యఏనం వేత్తి హంతారం । యశ్చైనం మన్యతే హతం
ఉభౌ తౌ న విజానీతో । నాయం హంతి న హన్యతే॥

తా॥ యెవడీ కేవలాత్మను వధించుదానిగా దలంచుచున్నాడో, ఎవడు ఈ కేవలాత్మను వధింపబడుదానిగా డెలియుచున్నాడో, వారిద్దరును డెలియనివారలు. ఎందువల్లననగా నీ కేవలాత్మ వధించునదియును గాదు వధింపబడునదియునుగాదు కర్తృత్వ, కర్మత్వములు రెండును కేవలాత్మకు లేవు. అవివికారములుగాన పరబ్రంహ్మాకవి లేవు.

* యెనిమిదవ వుపమానం *

గు॥ ప్రత్యేకంగా స్త్రీ ముందరవున్నట్టూ పుట్టనిచావనిది, కండ్ల ముందర వున్నది.

శి॥ స్త్రీ వంటిది కాదు, కేవలం అపవిత్రవస్తువు మూత్రపురీషాల కంటె తక్కువ.

గు॥ మగవాడు ముందరవున్నట్టూ, కండ్లు యెత్తి చూడంగానే పుట్టనిచావనిది, రాకడ పోకడలేనిది, సకలదేశాలందు, సార్వకాలాలందు సమస్తమైన వస్తువులయందు, చెలించక తనకుతానే స్వతశిద్ధమైవున్నది. దానికి పేరులేదు ఆకారంలేదు శరీరం కొట్టుబడ్డా ఆ పుట్టని చావనిది కొట్టుబడదు.

శ్లో॥ నజాయతే మ్రియతే వా కదాచి । న్నాయంభూత్వా భవితా వా న భూయః । అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో । నహన్యతే హన్యమానే శరీరే॥

తా॥ ఈ కేవలాత్మ ఒకప్పుడు పుట్టదు. ఒకప్పుడు చావదు. ఒకప్పుడుండి మరల మరియొకప్పుడు ఉండనిదియుగాదు. మునుపులేక వెనుక వచ్చినదియునుగాదు. ఎందువల్లననగా నిది పుట్టుకలేనిది, మరణములేనిది, ఎల్లప్పుడు ఉండునది, అనాదియైనది. శరీరములు హతమైనను ఈ కేవలాత్మ హతముకాదు.

శి॥ యదార్థంగావున్నది వాకుచాలు కొనకూ వాక్యం దయచేయండి.

గు॥ "మూలంలేని యీాగు తెౕరిగేశరీరం యేమీాలేదు" మూలం లేని యీాగు తెౕరిగేశరీరం కలలో యేనుగ మేలుకొంటే యాలాగో ఆలాగే మూలంలేని యీాగు తైౕరిగేశరీరం యేనుగ.

మూలంలేని యీాగు తెౕగేశరీరం యేమీాలేకుంటే యాలాగువున్నదో ఆలాగే సార్వకాలం అదేపరిపూర్ణంగనుక యిది భ్రాంతిలేనిరాజమార్గం.

ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే వేదాంత విచారణే
మాయవిద్యోపాధిద్వయ దోషరహిత ప్రకరణం
షష్టాద్యాయః.

శ్రీగురుభ్యోనమః

౭. దేహదేహోపాది ద్వయదోషరహిత ప్రకరణం

శోడశకల

శ్లో॥ గురుణావరణత్యాగః । అనావరణ ఉత్తమం ।
పరిపూర్ణాణాం పూర్ణమేవా । పూర్ణాచల సముద్రవత్॥

మూలంలేని యీాగుత్తెరిగే శరీరం యేమిలేదు. అనే శిధాంతమే శిద్ధాంతము.

కలలో గుర్రముయెక్కి ఒకమనిషివచ్చె. గుర్రముయేమొ మనము మొదులోవున్నామో అదేపుట్టని చావనిది అనిచెప్పి. నేను యేమీాలేదు. యీాగుర్రం యేమిలేదు. నీవు యేమీాలేదు అని చెప్పిరి. మేలుకుంటె పుట్టనిచావనిది వున్నది. వారు యేమిలేదు.

గురు॥ శాభాసు సరెసరే యీాలాగు వుండవద్దా కలతప్పవిడిచి మరివక అవస్థలేదు. యంతసేపు యీాశరీరం మేలుకోక వుంచుందో అంతసేపు కలే కలతప్పితే యేమిలేదు. యీాశరీరం యేమిలేదు. సుషుప్తి అని మరణమని ప్రజలు కల్పించినారు. వున్నవేరెండు. కండ్లుమూశిన

యెరుకె కండ్లుతెరచినాయెరుకె, యెరుకలేకుంటె యేమిలేదు. సార్వకాలం శరీరంలేక వున్న దానికి యేమివున్నదని నిర్ణయంచాయు మరివకటి యేమి వున్నది.

మూలంలేని యీగుతేరిగె శరీరమే సకలనిర్ణయాలకు శరీరము ప్రమాణము, పుట్టనిచావనిది క్రియాశూన్యమైనది. గనుక పుట్టనిచావని దానికి యెరుకలేదు. కర్మాలు యెక్కడవున్నావి. ఛీ అందుకే మూలం లేని యీగుతేరిగేశరీరం వున్నదన్న పాపమే లేదన్న పాపమే యేమిలేదు అన్నా పాపమే తాను పుట్టనిచావని అచలంగనుక తాను నిర్ణయమనే పాపం తగలకుండా మొదలవలె నిర్ణయంచేశినా శరీరంలేనివారుకారు, యెం తవారికి అంతవారిని దంటశాయవలెను. నేను శరీరంలేనివాణ్ణి అని చెశినా పాపమే విడిచినా పాపమే యెమిలేదని చేశినా పాపమే.

శి॥ అట్లైతె యీలాగు.

గు॥ పుట్టనిచావనిది యేలాగువున్నదో మొదలుకొనలేనిది యీలా గువున్నదో రాకడపోకడలేనిది యీలాగువున్నదో శరీరంలేకయీలాగు వున్నదో సకలదేశాలయందు సర్వకాలాలయందు సమస్తమైన వస్తువుల యందు చలించక తనకుతానే స్వతస్సిద్ధంగా యీలాగువున్నదో సర్వకాలం యీలగువున్నదో ఆలాగే యావత్తునిర్ణయం అంతాఅదే రెండోదిలేదు.

శి॥ సిద్ధులు యీలాగు వుంచారు.

గు॥ ఛీ ఛీ మూలంలేని యీగుతేరిగే శరీరంచాత యెన్నటికి సాధ్యంలేదు గనుకనే సిద్ధి యెన్నటికిలేదు.

శి॥ వెనుకటివారు అందరు యేలాగు అయినారు.

గు॥ ఛీ ఛీ యెవ్వరుకాలేదు.

శి॥ కాకుంటె యెందుకు ప్రయత్నం చేస్తారు.

గు॥ అన్ని ప్రయత్నాలవలె యీ ప్రయత్నం అన్నియిచ్ఛలవలె యీయిచ్ఛ అన్నిచేసినట్టె యిదిచేస్తారు. మొదలుపెట్టిన నాటినుంచి చేస్తూనేవున్నారు. యిప్పటికి దరిలేదు. జ్ఞానంచేత సాధ్యంకాదు. కోటి యెందుకు చెప్పవలె మూలంలేని యీగుతేరిగేశరీరం చాతకాదు.

యీశరీరానకు మూలం లేదు. కొనకు ప్రవేసించేటందుకు స్థానం లేదు. పరిపూర్ణంవేరు. శరీరం వేరేవున్నదని యెషువంటి పశువులయినా అనదు పరిపూర్ణవస్తువు వకటేవున్నది. మూలంలేని యీగుతేరిగేశరీరం యేమి లేదు. అని రెప్పపాటంతసేపు మరువకవుండవలె. మూలంలేని యీగు తేరిగేశరీరం యేమిలేదు అని నిర్ణయంకాక తన్నుకుంచాడు. మూలం లేని యీగుతేరిగేశరీరం యేమిలేదు అని రెప్పపాటంతసేపు మరువక వుండవలె వుండకపాయనా యెంతప్రజ్ఞవంతుణ్ణి అయిన మోసపెడుచుంది. మూలంలేని యీగుతేరిగేశరీరమే విక్షేపశక్తి యీవిక్షేపశక్తే ఆవర్ణ శక్తి విక్షేపంలేకుంటె ఆవర్ణంపాయ ఆవరణంపోతే విక్షేపంపోదు విక్షేపశక్తి ఆవరణంకుమూలం విక్షేపంచేతనే అనేక ఆవరణాలు వస్తావి. అందుకే గురు సాంప్రదాయం కావలె.

సకలభ్రమలకు మూలం మూలంలేని యీగుతేరిగేశరీరమే అందుకే మూలంలేని యీగుతేరిగేశరీరం యేమిలేదు, యింతకంటె అధికంలేదు. యిదే గురువాక్యం పరిపూర్ణం పుట్టనిది చావనిది మొదలు కొన లేనిది రాకపోకడలేనిది సార్వకాలం క్రియాశూన్యమైనది. సకలదేశాల యందు సర్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు చలించక తనకు తానే స్వతసిద్ధమైయున్నది గనుక అందుల ప్రయత్నంలేదు. మూలంలేని యీగుతేరిగేశరీరం యేమిలేదు. అని యెన్నికోట్లుచేస్తె అంతదృఢం వున్నదానికి యిది విరోధిగనుక దీన్ని కూకుడువేళ్లతో తీసివెయ్యవలెను. యిది అభ్యాసం అయినాకొద్ది సుఖదుఃఖరహితం అవుచుంది యెప్పటి పరిపూర్ణం యెప్పటివలెనే వుంచుంది. పరిపూర్ణం యేతీరుగావున్నదో ఆతీరుగా కుదరవలె. మూలంలేని యీగుతేరిగేశరీరం యేమిలేదు అని సకలక్రియలుచేసినా అది క్రియాశూన్యంగాదు. విడచినా క్రియాసూన్యం గాదు. కొన్నివిడిచి కొన్నినడిచినా క్రియాశూన్యంకాదు. యిది పరమ గుహ్యం యిదేమహాగుహ్యం యెంతవారికి శఖ్యంకానట్టె యుంచుంది. దీనికి కలలో యేమగవచ్చి మేలుకుంటె కొంతవుండి కొంతలేకపోచుందా యేమిలేదా.

శి॥. యేమిలేదు.-

గు॥ ఆలాగే గురువాక్యంచాత ఆయ.

శి॥ యేమి ఆయ.

గు॥ మూలంలేని యీగుతేఁరిగేశరీరం యేనుగవలెనే జాడలేక పోయ.

శి॥ లేకపోతే.

గు॥ పుట్టనిచావని పరిపూర్ణమేవుండె మూలంలేని యీగుతేఁరిగే శరీరం మధ్యవచ్చె మధ్యపోయె వున్నదివున్నట్టెవుండె సర్వకాలం వక్కతీరె మూలంలేని యీగుత్తెరిగేశరీరం యేమిలేదు. యిదిలేకుంటె ప్రసంగాలు నిలిచె యిదిమహా గుహ్యం పుట్టనిచావనిది వ్యవహారంలేనిది యేలాగు వ్యవహారంచేస్తుంది, గురుకటాక్షం తప్పవిడచి మరివకటి భ్రాంతిలేని మార్గంలేదు. యెవ్వరు మూలంలేని యీగుతేఁరిగేశరీరాన్ని విడిపించక బోధిస్తారు. గనుక భ్రాంతి తిరుగదు.

పుట్టని చావని దానిజాడ తెలియదు. అందుకే స్త్రీ స్త్రీతోకూడ వుండి సంతోషపడట్టే పురుషుడు పురుషునితోకూడి సంతోషపడట్టె యెప్పుడు యెంతో అంతే సార్వకాలం యీ మూలంలేని గుతేఁరిగే శరీరమే అయ్యి భ్రాంతుడయ్యి వుంటాడు. దరవాజా తీశె గురువుకావలె దర్వాజతియ్యక మంత్రాలు, సాధనాలు, లక్ష్యాలు, మూలంలేని యీగుతేఁరిగే శరీరానకు చెప్పినా దర్వాజకుతాళం వేసినట్టె తాళంచెవి ఆగురువు దగ్గిరలేదు ఆగురువు వెయ్యమెరుగుగాని తియ్యనేరడు ఆగురువుకు మరియొకగురువు తాళంవేసి పోయినాడు, యిదిఅని జాడచూపలేదు.

యీలాగే హాంకరికిహాంకరు, హాంకరికిహాంకరు. తలుపుతీసి పుట్టనిచావనిది యిదియని జాడచూపి తలుపురెక్కలు విప్పివేసి యిదే రాజమార్గం అని వకసారి సూచనఅయితే మల్లావాడు యెవ్వరిని నమ్మడు. వానితలుపు తీసివేసినమార్గం వానికి దృఢంఅయితే వానికి వకటైన బాధలేదు. సార్వకాలం వక్కతీరె అందుకే శరీరంలేని గురు సాంప్రదాయం అరుదు.

మూలంలేని యీగుతేఁరిగేశరీరం యేమిలేదు. పుట్టనిచావనిది తనకుతానే స్వతసిద్ధమైయున్నది. దానికి ప్రయత్నంలేదు మూలంలేని

యీగుత్తేఁరిగేశరీరం యేమిలేదు. అని పరిహరిస్తెసరి సుఖంవున్నది తనకు తానే స్వతసిద్ధమైయున్నది. దానికి జ్ఞానంలేదు కర్మాలు లేవు, యీశరీరమే జ్ఞానకర్మస్వరూపం యీశరీరం లేకమునుపే మొదలు కొనలేక రాకడపోకడ లేక పుట్టనిచావనిది సకలదేశాలయందు సార్వకాలాలయందు సమస్తమయిన వస్తువులయందు సార్వకాలం చలించక వక్కతీరుగా దనకుతానే స్వతసిద్ధమై యెన్నటికి శరీరంలేకయున్నది.

అందులోనే మూలంలేని యీగుత్తేఁరినే శరీరంవున్నది యిది అదికాదు, అది యిదికాదు. పర్వతానకు ఆవగింజకు యెంతయెక్కువ తక్కువో అంతయెక్కువతక్కువ సరేకాని మూలంలేని యీగుత్తేఁరిగే శరీరానకు వున్నసామర్థ్యం పుట్టనిచావనిదానికిలేదు. చూడబోతె మొదలు యేమిలేదు కొనకుయేమిలేదు. వున్నంతసేపు ఆడది మొగవేషంవేశి మొగవాడనిపించుకున్నట్టు చేస్తుంది. మొగవాడువచ్చి విచారిస్తె యప్పటిఆడదె యిక్కడ గురుసాంప్రదాయం దొడ్డది. అయినా యీమూలంలేని గుత్తేఁరిగేశరీరం యేమిలేదు. కలలోయేనుగ మేలుకుంటె యెలాగో ఆలాగె మూలంలేని యీగుత్తేఁరిగేశరీరం వాదశూన్యమాయ యప్పటిపరిపూర్ణంవుండే దానికి శరీరం రానులేదు. పోనులేదు. సకలభ్రమలు శరీరంతోటి వచ్చినవి. శరీరంతోటెపాయ వున్నంతసేపు వకటితప్పదు. సర్వంవుంది సర్వంశరీరంతోటి పోతుంది శరీరంలేనిది వుండిలేదు లేకపోలేదు. సర్వకాలం వక్కతీరె కలలోయేనుగ యీశరీరంవొక్కటె లుది యేమిలేదు అదియేమిలేదు రెండులేకుంటె వున్నదేవున్నది శరీరంలేనిదేవున్నది.

శి॥ శాభాసు సరెసరే యేమితెలుసుకుని నీకుచెప్పుదును అన్నా యేమి గురుస్వామికి తెలియవలెగాని మల్లా పలికేటందుకు నాకుతోచదు నీవుయేది అయివున్నవో అదేనేను అన్నావు సరేకాని నాకే యెక్కడ తోచదు.

గు॥ నీవు సార్వకాలం వ్యవహారంచేస్తు వున్నావాలేదా.

శి॥ యేమి అనాకు లెస్స తెలియదు.

గు॥ అట్లైతే అనుమాన మెందుకు.

శి॥ మొదలుదొరకదు, కొనదొరకదు.

గు॥ నీవు యేలాగు తెలుసుకున్నావు.

శి॥ నేను తెలుసుకొన్నట్టు నాకుతోచదు.

గు॥ అట్లైతె యేలాగువున్నది. నీవు యేలాగు అయినావు.

శి॥ నేను యేలాగు అయినా నేను యేమికాలేదు.

గు॥ అట్లైతే నీవు యేమి.

శి॥ అన్నా నాకుతోచదు నాచేతకాదు. అందుకు బహుసమర్థులు కావలె చెప్పేదికాదు. చదువుకొనేదికాదు.

గు॥ రెండు మూలంలేని యీగుతెలిగెశరీరం చాతనేకాని పుట్టని చావని పరిపూర్ణంచెప్పదు వినదు యెరుగదు. అది శరీరాకారముకాదు. మూలంలేని యీగుతెలిగెశరీరం అదికాదు. అది శాశ్వితమైనది. యిది వున్నట్టు వుంచుంది అగ్ని హోత్రమువలె చూస్తుండగానే యేమిలేదు. సకలదేశాలయందు వున్నదానికి సార్వకాలం వకటీరే సార్వకాలాల యందు వున్నదిగనుక వకటయినా వికారంలేదు. సమస్తమయిన వస్తువులు అందు లేవుగనుక సర్వకాలం వకటీరే వస్తువులయందువుండేవి వస్తువుతోకూడా యేమిలేదు. అన్యవస్తువు పుట్టనేరదు. మొదలు యేమి లేదుగనుక కొనకుయేమిలేదు. మూలంలేని యీగుతెలిగెశరీరం అన్య వస్తువువలెవున్నది. నిప్పువంటిదిగనుక వున్నంతసేపు వున్నట్టై వుంచుంది కొనకుయేమిలేదు గనుక మూలంలేని యీగుతెలిగెశరీరం అన్యంకాదు. అదికాదు యేమిలేదు. దీనికి సామర్థ్యం విస్తారంగనుక అబ్బా అనిపించు కుంచుంది ధీరులకు కలలోయేనుగ మేలుకుంటె యేలాగో అలాగే సూచన చేసేటప్పుడు యేమిలేదు.

శి॥ ఆటుతరువాత.

గు॥ అంతా పపూర్ణమే యీశరీరం చిదగ్నిగనుక యెన్నటికి నమ్మ కూడదు. మహానమ్మించి చూస్తుండగానే యేమిలేకపొయ్యేది యిది వున్నది అనుకున్నా శక్యంగాదు. మూలంలేని యీగుతెలిగెశరీరం యేమిలేదు. అని అనుకున్నవాడే సకలభ్రాంతిరహితుడు అవుచాడు పరి

పూర్ణము స్వతసిద్ధమయివున్నది. దానికి యత్నంచేయటమే దీనికి విఘ్నం యత్నంచేసేదాన్ని తీసివేయడమే ప్రయత్నం.

శి॥ అదియేది.

గు॥ మహాగుహ్యాం మూలంలేని యీగుతేరిగేశరీరం ఏమిలేదు. యింతకంటె అధికములేదని యీగురువాక్యం.

శి॥ గురుపరంపరా ప్రాప్తిఅయింది. దీన్నినిల్పేవాడు నిల్పుకునే వారింతకంటే వేరేభ్రాంతికులులేరు. వారేవికారస్వరూపులు ఛీ ఛీ ఆవాక్యంమాకు యన్నటికిపట్టదు.

గు॥ మూలంలేని యీగుతేరిగేశరీరం యేమిలేదు మూడు కాలాలయందు కాలానకువెయ్యిచొప్పున ప్రతిదినమందు జపంచాయవలె చేస్తె కృతకృత్యులు అవుతాను యిదిగాక మరివకటితగిలెనా మునిగితేలదు యింతకంటె అధికంలేదు.

మొదలుకొనలేనిది, పుట్టనిచావనిది, రాకడపోకడలేనిది, సార్వ కాలం వక్కటీరుగాయున్నది. అచలంగనుక శరీరం యెన్నటికికాదు. కలలో అనేకశరీరాలు వస్తావి వాటికిమూలం యెన్నటికిలేదు. సకలదేశాల యందు వున్నది. యీశరీరానకు మూలంకాదు. సమస్తమయిన వస్తువుల యందువున్నది. యీశరీరానకు మూలంకాదు మూలంలేని యీగుతేరిగే శరీరమే అనేకకోటి బ్రహ్మాండాలువున్నవి అని భ్రాంతి పెడుచుంది. నాకు మూలంలేదని యవ్వరితోటిచెప్పదు. అందరు తానే అయివున్నది. యింత కంటె కౌతుకంలేదు. అందుకె చూచినగురువు అల్లాపనికిరాడు. యీశరీరా నకు మూలంయేమిలేదని చెప్పేగురువుకావలె వున్నపుడు వున్నట్టెవుంచుంది చూస్తువుండగానే యేమిలేదు.

మొదలు కొనలేనిది పుట్టనిచావనిదిగనుక సార్వకాలం వకటీరే అందుకే సకలదేశాలయందు సమస్తమయిన వస్తువులయందు తనకుతానే చలించక స్వతసిద్ధమయివున్నది. యెరుకలేనిదిగనుక కర్మాలులేవు. యెరుక వున్నా కర్మాలువుంటవిగనుక శరీరమేయెరుక యెరుకేశరీరం వేరే అని వెరిగివిడనండి శరీరం రాకమునుపే పుట్టనిచావనిది మొదలు కొనలేనిది రాకడపోకడలేనిది సకలదేశాలయందు, సార్వకాలాల

యందు సమస్తమైన వస్తువులయందు తనకుతానే స్వతసిద్ధమయి చలించక సర్వకాలం వక్కతీరుగానేయున్నది. గురువాక్యంచాత భ్రాంతిరహితం అయితె సరి.

మూలంలేని యీగు తైరిగేశరీరం యేమిలేదు యిదిలేకుంటె అది స్వతసిద్ధం వున్నదోలేదో అని దరిద్రంవిడవలేరు విడిసె చస్తామంటు విడవరు. వారివలె అనుమానంలేదు. పుట్టనిచావనిదాన్ని వుండజూచి మూలంలేని యీగు తైరిగేశరీరం యేమిలేదు అని నిశ్చయంవుంటె చాలు.

యేసాధనవద్దూ యేసాధనాచేసినా దేహమనేశరీరం విడవదు. మెరుకఅనే నిప్పుకాలుస్తువుంటుంది. మెరుకకంటె వేరేనిప్పులేదు. చిదగ్ని దేహాల సర్వకాలం చిత్తుఅనే చింత నిప్పువలె గాలుస్తుంది. సమస్తమయిన శరీరాలు మెరుకతోకూడ వచ్చినవి. మెరుకతోకూడా యేమిలేదు. సార్వకాలం అచలమేవున్నది. శరీరంలో కొంతనిబద్ధి కొంతఅబద్ధం అనేది అన్యాయం అందుకేగురువాక్యం మూలంలేని యీగు తైరిగేశరీరం యేమీలేదు. అని వాక్యంవచ్చింది. చలనములేకుంటె అచలమే స్వతసిద్ధం. చ చలం మూలంలేని యీగు తైరిగేశరీమేకాని మరి ఓటి లేదు. శరీరంరాశమునుప్పు వక్కటైనా వికారంలేదు. శరీరమే వికార స్వరూపం.

యిందులో చొల్లు ఒకతీరుగావున్నది. నోటినిండబొక్కలు చుట్టు వెంటుకలు లోపలనాలుక నోరు మాట్లాడుచున్నది. యీవికారాలు శరీరానకు ప్రత్యక్షంగావున్నవి. శరీరం యేవికారంలేనిది వక్కటైనా లేదు. కడుపులో వికారాలకు లెక్కలేదు. తలలోవికారాలు అనేకము. కొల్లలో వున్న నిప్పులు చెప్పశక్యంగాదు. యిన్నిఅయినా యీశరీరాన్ని మన్నించేటందుకు ఆదరువులేదు. గురువులనేసింహం మూలంలేని యీగుతైరిగేశరీరాన్ని యేమిలేదనిచెప్పి అచలము తెలిపితె వుండగానే స్వస్తఅయె అందుకే (నగురోరధికం) అని శాస్త్రం మొరపెట్టుచుంది. మూలంలేని యీగుతైరిగేశరీరం యేమిలేదు. యిదిలేకుంటె యేది

వున్నదో అదే అచలం కావలెనని యిచ్చనద్దు కాకపోతినని విచారంవద్దు అయితినని అబద్దాలు ఆడవద్దు సార్వకాలం గురువాక్యం మరువకుంటె చాలు.

శి॥ యెటువంటిది గురువాక్యం.

గు॥ మొదలు గురుస్వరూపమే లెస్సవుగ జూడవలె.

శి॥ గురుస్వరూపం యెటువంటిది.

గు॥ శరీరంలేంది; పుట్టనిచావనిది, మొదలుకొనలేనిది, రాకడపోకడ లేనిది, సకలదేశాలయందు చలించకవున్నది. సార్వకాలాలయందు జ్ఞాన ఖర్మాలుళేక వున్నది, తనకుతానే స్వతసిద్ధమయి చలించకయున్నది' గురు స్వరూపం అటువంటిది.

గురుస్వరూపములోనే మొదలు యేమిలేదు కొనకుయేమిలేదు. మధ్య తనకుతానే శరీరంవచ్చి యెక్కడతోచకవున్నది. వుండగానే వక్క మనిషివచ్చి యిదేగురుస్వరూపమనీ కండ్లుతెరచి చూడమనె.

శి॥చూచినతర్వాత విస్తారమయిన గురురూపము వున్నదిగదా అనె యెక్కడచూచిన అదేవున్నది అనె.

గు॥ మూలంలేని యీగుతెంరిగెశరీరం యేమ్మిలేదు. యీగురు వాక్యం సర్వకాలము మరువకవుంటెసరి. యీశరీరంచాత.. యీవాక్యం తప్పువిడిచి మరివకటి అభ్యాసంచాయకు సర్వకాలం వున్నదేవున్నది. నేను యేమిఅనె.

శి॥ వున్నది యేతీరుగావున్నదో ఆతీరుగావుంఛ సరీరం గురువు యెపుడు శ్రవణంచేసినాడో అపుడులేదు యేదివున్నదో అదేవున్నది.

గు॥ సర్వకాలంవక్కతీరు వున్నదానికి శరీరంరానూలేదు పోనూ లేదు. బాటతొలగివుండే బాటమళ్ళా రాజమార్గంఆయె దరవాజతీస్తె సరి దరవాజవేస్తె బాటదొరకదు దర్వాజతీసే గురువుకావలె శిష్యులు మూర్ఖులుకాకపోవలె యిద్దరు మంచివారు అయితె బట్టబయలు అయి పాయె యిక అతకదు. మూలంలేని యీగుతెంరిగెశరీరం రాజద్వారం యీదరువాజవేస్తె రాజదర్శనం కానేరదు. యీదరువాజతీస్తె రాజ్యం నిండారాజె ఈదరువాజ వేసేవారేకాని తీసేవారులేరు, దరువాజవేసుక

వున్నావారు అనేకకోట్లువున్నారు. యీదరువాజదాటేది మహాకఠినం సులభం గురుకటాక్షంలేక శక్యంకాదు. శాస్త్రిలు యీదరువాజకు అనంతమయిన తాలాలువేసి చేతులుదాచుకున్నారు. అన్ని తాలంచేతులు గురువుదగ్గిరవున్నవి. ఆయనా వెయ్యగలడు తియ్యగలడు.

మతాలవారు దరువాజకు పూజచేస్తువున్నారు. యెన్నటికయినా దాటేమని నమస్కారాలు చేస్తువున్నారు. దరువాజలోపల వున్నాడని కొందరికిఆశ చెక్కలోపల వున్నాడని కొందరికిఆశ గడపక్రింద వున్నాడని కొందరికిఆశ తాలంబుర్రలో వున్నాడని కొందరికిఆశ తినేవాడు స్వామిఅని కొందరికిఆశ ముంతచేతబట్టుకొని పొయ్యేవాడు స్వామిఅని కొందరికిఆశ.

ఛీ ఛీ అది మంచిదికాదు. దాహానికి పుచ్చుకొనేవాడుస్వామి, మూత్రంచేసేవాడుస్వామి అయితాడా ఛీ అది మంచిదికాదు.

మందికి యిటువంటి వెర్రివున్నది.

శి॥ నేను యేమియెరుగ అందుకే గురువాక్యంతోటి సమాసమయింది యేమిలేదు. మూలంలేని యీగుత్తెరిగేశరీరం యేమీలేదు. అని వినంగానే అచలం తనకుతానే స్వతసిద్ధమయియున్నది.

గు॥ యింకా యేమయిన ప్రయత్నం చేయవలెనా,

శి॥ యేమిలేదు శరీరం యేమిలేకుంటె ప్రియత్నం యేమిటి చేతచేయ స్వతసిద్ధమయి వున్నదానికి ప్రయత్నం యందుకుచాయ అది నేను అవుచానా నేనుఅది అవుచానా వున్నపరిపూర్ణంకాక నేను వేగే వున్నానేమొ అని అనుకున్న మూలంలేని యీగుర్తెరిగే శరీరమే నేను అనుకున్నట్టుకాక నాకంటెమునుపె తనకుతాన స్వతసిద్ధమయి చలించక యున్నది. అదినేనుయెరుగ నేను అందులోనేవున్నాను. అదినన్ను యెరుగదు నాకంటెవేరే.

గురు॥ మొదలుకొనలేక రాకడపోకడలేక పుట్టుచావులేక సకల దేశాలయందు, సార్వకాలాలయందు, సమస్తమయిన వస్తువులయందు, గుర్తెరుగుటం ఖర్మాలులేక తనకుతానే స్వతసిద్ధమయి చలించక సార్వకాలం వక్కతీరుగానేవున్నది. యీశరీరం వున్నట్టెవుంచుంది. చూస్తూ

వుండగానే యేమిలేదు. పుటనిచావనదది శాశ్వితంగ ఆలాగెవున్నది. శరీరం వున్నపుడు శరీరం నవ్వితేనవ్వదు. శరీరం మాట్లాడితె మాట్లాడదు. శరీరం వుంటేవున్నది. ఒకవేళ శరీరం యేమిలేదు. అది యెప్పటివలెనె వుంటాది. యీబట్టబయలు శరీరంవున్నా చచ్చినా వొక్కటీరుగా వుంచుందా వుండదా.

శిష్యు॥ శరీరానికి దానికి యేమిసంభంధం యిటువంటివి కోటిశరీరాలు వచ్చినావున్నా చచ్చిన యీబట్టబయలుకు యేమిచింతలేదు.

గురు॥ మూలంలేని యీగుతెంరిగేశరీరం దానసంమ్మంధం అయి నవికాదు. దానిప్రేత్యం యీపత్తులేదు. అది శాశ్వతమైన పదార్థం జ్ఞానఖర్మాలను యెరుగనే యెరుగదు. యీశరీరానకు మూలం యేమిలేదు. అగంతుకంగా తనకుతానే వచ్చింది. వుండేది వెంటనే యేమిలేదు. తనకు తానే స్వతసిద్ధమయవున్న అచలం వక్కటీరుగా వున్నది. దీంజోలి దానికి పట్టదు. దానిజోలి దీనికిపట్టదు. మూలంలేని యీగుతెంరిగేశరీరం యేమిలేదు కొనకు యేమిలేదు. మెర్పువలె మెరసి వెంటనే యేమిలేదు. మూలంలేని యీగుతెంరిగేశరీరం నేను అని వున్నవారికి సుఖదుఃఖంకద్దు. శరీరములేకనే తవస్తుతానే స్వతసిద్ధమయి వుంచుంది. వక్కటయినా భ్రాంతివుండదు. మొదలు కొనలేనిది బట్టబయలువున్నదా లేదా దీనికి అనుమానమా.

శి॥ యిది యెక్కడికి పోచుంది శాశ్వితంగా యెప్పటికి వుంచుంది. మూలంలేని యీగుతెంరిగేశరీరం యేమిలేదు. బట్టబయలు యెప్పటికి వున్నది. యిందుకు సంశయంలేదు.

గురు॥ యిక వకవాక్యం మహారహస్యం తలకొట్టిన వకరితో అంటాదు. తాను మరువకూడదు. దీనికంటె దొంవాక్యంలేదు. కలలో యెంతపెద్దయేనుగ అయినా కాని శాశ్వతంగా వుండదుగదా కలలో యెంత మంచి స్త్రీ వచ్చినా శాశ్వితముగ వుండదుగదా కలలో భూమండలము చూచినాము, ఆభూమండలము శాశ్వతంగా వుండదుగదా గట్టంత బంగారము చూసినాము అది శాశ్వితముగ వుండదుగదా కలలో మహా చదువుకొన్న మొగవాణ్ణి చూచినాము. ఆమొగవాడు ఆచదువు

శాశ్వతంగా వుండదుగదా వచ్చినవాటికి మూలం యేమి లేదుగదా వున్నంతసేపు యెవ్వరి ఆశ లేదుగదా మేలుకోంగానే అవి అన్ని ప్రవేశించే దానికి స్థానం యేమిలేదుగదా ఆలాగేమూలంలేసి యీగుత్రైాదిగే శరీరానకు మొదలు యేమిలేదు. కొనకు యేమిలేదు. వున్నపుడు యీశరీరానకు దిక్కు యెవ్వడూలేడు. తనకుతానే తిప్పలుపడవలె యీశరీరానకు కారకుడున్నంటె ధైర్యం వుండనేవుండదు దిక్కుమాలింది. యీశరీరానకు కలలోవచ్చిన యేనుగును యినుప గొలుసులతో కట్టివేసుకుంటె వుండనట్టె తండ్రి కొడుకును నమ్మ్రతాడు. తల్లి బిడ్డను నమ్మ్రచుంది. భార్య మొగణ్ణి నమ్మ్రచుంది. మొగడు భార్యను నమ్మ్రతాడు. వకణ్ణి వకరు నమ్మ్రకొని వున్నమాత్రమే కలలో మేలుకుంటె యేలాగు యేమీలేదో ఆలాగే.

యేదైన యొక రోగం మించివస్తె యీశరీరము యేమిలేదు. కలలోవచ్చిన శరీరం కొంతవుండి కొంతపోదుగదా ఆలాగే యీశరీరం కొంతవుండి కొంతపోదు. వచ్చేటపుడు యెంతవచ్చిందో అంత యేమి లేదు. స్వప్నంలోవచ్చిన శరీరం పుణ్యం పాపం చేసిందా లేదా అవ్వి అన్ని వ్రాసుకున్నవారు యెవ్వరు. ముందర విమర్శ చేసెవారెవ్వరు. అది వేరే యిదివేరేకాదు. వకటె వ్యాపారం మునికినక్కటిరె కొనకుయేమి లేదు. యీలాగు అన్ని శరీరాలకు సమానమే పుట్టినవి మళ్లిపుట్టవు. కలకు మరియాదచేసేవారు యెవ్వరులేరు. కల యెవ్వరిస్వాధీనంలేదు. అందుకే యీజగత్తుకు దిక్కులేదు. యెవ్వరికి యేలాగు అనుకూలం అవ్వుతె ఆలాగే యెవ్వరెవ్వరి నమ్మలమే మతంయేమరియాద నిలుపడు ఆదరువు లేనిదిగనుక.

న్యాయం నమ్మరాదు, అన్యాయం నమ్మరాదు.
ఆచారం నమ్మరాదు, అనాచారం నమ్మరాదు.
ధర్మం నమ్మరాదు, అధర్మం నమ్మరాదు.
కీర్తినమ్మరాదు, అపకీర్తినమ్మరాదు.

యీశరీరానకు మొదలు యేమివుండేది అని యెవ్వరువిచారించరు. తనకు తానేపుట్టి తనకుతానే కొనకు యేమిలేదు. యీలాగు

నిశ్చయంవుంటె వున్నపుడు వ్యవహారానకు కర్త లేదు కారయితలేదు, వున్నంతసేపు మూలంలేని యీగుత్తోరిగేశరీరమేకర్త. మూలంలేని యీగుత్తోరిగేశరీరమే చేయిస్తుంది. సమస్తమైన వ్యవహారాలకు మూలం లేని యీగుత్తోరిగేశరీరమే కాని మరివకటిచెయ్యదు చేయించదు.

మొదలు కొనలేనిది రాకడపోకడలేనిది. పుట్టనిచావనిది యెన్నటికి శరీరంలేనిది, సకలదేశాలయందు, సార్వకాలాలయందు, సమస్తమైన వస్తువు లయందు, చలించక తనకుతానే స్వతసిద్ధమై సార్వకాలం వకటీరుగా వున్నది. దాన్నివుండజూచి మూలంలేని యీగుత్తోరిగేశరీరమేమిలేదు అని ధృడంవుంటె చాలు.

పుట్టనిచావనిదే గాక శక్యంగానిది వకవింతవున్నది.
ఆవింతకు మొదలు యేమిలేదు. విచారిస్తె కొనకు యేమిలేదు.
ఆవింత నేను అని తగిలింది.
ఆవింతను వదలించుకున్నవాడు భ్రాంతిలేనివాడు.
ఆవింత మూలంలేని యీగుత్తోరిగేశరీరమేకాని మరివకటికాదు.
సర్వం మూలంలేని యీగుత్తోరిగేశరీరముతోటె వున్నది.
మూలంలేని యీగుత్తోరిగేశరీరంతోటి సర్వం యేమిలేదు.

వున్నది తనకుతానే స్వతసిద్ధమయి వున్నది గనుక ప్రయత్నం యీమత్తులేదు. గురువాక్యంకంటె యెక్కువలేదు శరీరమునేదరవాజ తీసి వెయ్యనిగురువు పనికిరాదు. యిది ఆత్మ ఇది అనాత్మ అని సఘుంనిబద్ధి నఘుంఅబద్ధం అని చెప్పిన ఆయనే దొంగగురువు.

జ్ఞానందొడ్డది దేహాదిపదార్థాలను గుర్తెరిగేవాడవునీవు. అని చెప్పిన ఆయనే అజ్ఞాని. నేను యెరుగుదు నేనుయెరుగ అనెజ్ఞానికే అజ్ఞానం వున్న దిగనక జ్ఞానజ్ఞానంవకటె వుంటె రెండువున్నవి. లేకుంటె రెండులేవు, మూలంలేని యీగుత్తోరిగేశరీరం యెప్పుడులేకుంటె అప్పుడే అచలం స్వతసిద్ధం అయివున్నది.

శ్లో॥ 'నిత్యస్సర్వగతస్థాణురచలోయంసనాతనః' శ్లో॥ 'అయమచలః' శ్లో॥'నిత్యంసర్వగతఃస్థాణుసనాతనః' శ్లో॥అయమిత్యత్ర ఆత్మేతికే చిదిచ్ఛతి

తదసత్ జీవభూత క్షేత్రజ్ఞస్వరూప పరాప్రకృతి స్వరూపత్వాత్ ప్రకృతి శ్చామ కింశరీరమిత్యర్థః॥'

అందుకే గురువాక్యం మూలంలేని యీగుత్తొరిగేశరీరం యేమీ లేదు అని రాద్ధాంతం రాద్ధాంతమే సిద్ధాంతం.

ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే వేదాంత విచారణే
దేహదేహోపాదిద్వైత దోషరహిత ప్రకరణము
సప్తమోధ్యాయః..

శ్రీగురుభ్యోనమః.

౮॥దృగ్దృశ్యోపాదిద్వయ దోషరహితప్రకరణం॥

శ్లో॥ అబీజవృక్ష సంపన్నం। శాఖాపల్లవ వర్జితం।
పుష్పంనాస్తి ఫలంనాస్తి। పరిపూర్ణం వృక్షసంకులం॥

మూలంలేని యీగుత్తొరిగేశరీరం ఏమీలేదు అనే సిద్ధాంతమే సహస్ర సిద్ధాంతం.

యీగుత్తొరిగేశరీరానకు బీజంవుండెనా యీగుత్తొరిగేశరీరం ప్రమాణమే యీగుత్తొరిగేశరీరమునకు బీజంలేకుంటె యింతకంటె అప్ర మాణము వేరేలేదు. యీగుత్తొరిగేశరీరం ఏమిపలికిన అప్రమాణాలె.

శ్రు॥ "అయమలః అజః నిత్యంశాశ్వతః పురాణః
శ్రు॥ అయమచలః అచ్ఛేద్యః అదాహ్య అక్లేద్యః అశోష్యః"

చలించే యీగుత్తొరిగేశరీరానకు చలించక సార్వకాలము వకటి తీరుగా సకలదేశాలయందు, సార్వకాలాలయందు, సమస్తమయిన వస్తు వులయందు, తనకుతానే స్వతసిద్ధమయి వున్నదానికి జ్ఞానకర్మాలులేవు. వక్కటైన వికారములేదు. యీగుత్తొరిగేశరీరము అదికాదు. అది

యీగు తెంరిగే శరీరం కాదు. మూలంలేని యీగు తెంరిగే శరీరం యేమి లేదు. సార్వకాలం వక్కతీరుగానే వున్నది.

శిష్యు॥ రెండువున్నవిగనుక ఒకదానిచేత ఒకదాని సాధించనా.

గురు॥ శరీరములేనిది వక్కటేవున్నది. యీనుపించే శరీరానికి మూలం యేమిలేదు గనుక వున్నట్టువున్నా యేమిలేదు. విచారించి యేమిలేదు. యీగు తెంరిగే శరీరంయొక్క నిర్ణయంఅప్పుతే సమస్తనియాలుఆయె మొదలునిబద్ధిఅయితె అంతనుబద్ధె మొదలు యేమిలేకుంటె కొనవెళ్ల యేమిలేదు. యెప్పటిపరిపూర్ణమే వున్నది. అదిలేదు లేద లేదుఅన్నా వున్నది. మూలంలేని యీగు తెంరిగే శరీరం వున్నదన్నా యేమి లేదు. యిఖ అతకదు. యీదగాకూతలనుంచి యేమిలాభము వున్నది వున్నట్టువిచారించినవారు దొడ్డవారు. లేనిది వున్నది అని వున్నదిలేద అని అంటె యెవరికి భ్రాంతితిరుగక క్లేశపడితె ఆక్లేశం అబద్దాలు ఆడినవారి మరి వఘరికి కాదు.

వారికె వున్నది వున్నదనిచెప్పి లేనిది యేమిలేదనిచెప్పితె యేమి పాయె అందుకే చదువుకున్న పాపాత్ములకంటె వారికేవున్న రాళ్లునయం గుంజలునయం, పశువులునయం కన్నులున్నవాడు, గుడ్డివాడు సమానమాయె, యిద్దరిదివక్కటె గుర్తెరుగుటంగినుక వున్నది వున్నద లేనిది యేమిలేదు. అని చదువుకున్నవాడు యెరుగకపాయె శ్రీగురుసాంప్రదాయం లేని చదువెందుకు యంతవారికి దేహాభిమానం బరువుగావుంచుంది. అందుకే వున్నది వున్నట్టుపడదు మూలంలేని యీగు తెంరిగే శరీరం యేమిలేదు. అని సార్వకాలం అభ్యాసం చేసేవారికి పుట్టనిచావని బట్టబయలు అరచేతిలో వుసరికాయవున్నట్టు వుంచుండి. శీఘ్రంగా భ్రాంతిరహితం అవుచుంది గురువుదగ్గర వున్నకొద్ది ఘట్టి.

శరీరంలేని గురువుకావలె శరీరంలేక యాలాగువున్నదో అని చూచి నేర్చుకోవలెగాని అడిగిచెప్పితె సాధ్యంకాదు. అటువంటివారి సహవాసం చెయ్యవలె యిదియేరహస్యం చూస్తె శరీరంవున్నట్టె వుంచుంది అన్యదృష్టికి స్వదృష్టిచేత లేదు. యేమిలేనివారు శరీరంలేకనే సకలప్రియోజనాలు చేస్తురుగనుక వారే క్రియాశూన్యులు వారికే చేసేటం

శరీరంలేదు, విడిచేటందుకు శరీరంలేదు, యేమిలేదనేటందుకు శరీరంలేదు, సర్వకాలం శరీరం లేకనేవుంటారు. గనక వారే పరిపూర్ణులు, వారే బంధమోక్షరహితులు, వారే జ్ఞానకర్మరహితులు, వారే జన్మ భ్రాంతిలేనివారు, వారే పుట్టనిచావనివారు, వారే రాకడపోకడలేనివారు, వారే మొదలు కొన లేనివారు, వారే సకలదేశాలయందు చలించక యున్నవారు, వారే సార్వకాలాలయందు వక్కటీరుగ వున్నవారు, వారే సమస్తమయిన వస్తువులయందు వున్నారు. వారే సకలవస్తువులను స్పృశించక యున్నవారు, వారే కర్తలుగాక, కారహితులుగాక యున్నవారు. వారికి బదులు యెవరులేరు వారేవారు.

అందరు పరిపూర్ణులేకాని మూలంలేని యీ గుర్తెరిగే శరీరం నేను అని నమ్మియున్నవారు గనుక వారికంటే నీచులు లేరు, వారికంటే పాపాత్ములులేరు, సకలకులాలవారు వక్కటే. పశువులకు, మనుష్యులకు సంభాషణమాత్రమే యెక్కువతక్కువ. పశువులు పవిత్రం. మనుష్యులు చెడిపోతే పంచకవ్యము పుచ్చుకుంటే పవిత్రులు అవుతారని వున్నాది. లోకాచారం పశువులు యేలాగు నడిచిన పాపంలేదు. పశువులు చదువుకోలేదు గనుక చదువుకుంటేగాని యిది విహితం అది అవిహితం అని తెలియదు. తెలిసి నడవకున్నా సరే యింతే. మనుష్యులకు, పశువులకు యెక్కువతక్కువ నడత సమానమే. మూలం యెవ్వరికి యేమిలేదు. అవాంతర దొరతనం.

యీ గుర్తెరిగే శరీరానకు మూలం యేమిలేదు. కొనకు యేమిలేదు. వున్నంతసేపు సకలతిప్పలబడి నానామార్గాల నడిచి నానా భ్రాంతుల బడి కొనకు యేమిలేదు. అదే సత్త కలది ఆయె. వున్నట్టేవుండే యేమిలేక పాయె. పుట్టనిచావని అచలం హోటి పుట్టి చచ్చేది హోటి, అని రెండు యెన్నడులేవు. సార్వకాలం వక్కటేకాని యిది వున్నట్టు భ్రాంతి కద్దు. విచారించనివారికి అత్యంత గురు సాంప్రదాయ రహితులకు.

వున్నట్టు పడకుండ దొంగత్రోవలు మూలంలేని యీ గుర్తెరిగే

శరీరమే చేసిపెట్టింది. వాటి అన్నిటిని తీసివేసి దరువాజ తగులబెట్టి రాజ బాటచేసి గురువు దొరికెనా అప్పుడే వక్కటైన భ్రాంతి వుండక కృత కృత్యుడవుచాడు. యే సిద్ధాంతం నమ్మినా బుగ్గదలో గుంజ వున్నట్టు వుంటాడు. దేహమనే దరవాజదగ్గర కావలివాడు అయ్యివుంటాడు ఆవలికి పోలేడు, తాళం వున్నాదికనక ఆవలికి రాలేడు. కడుపులో యెముడుకవలె గుర్తెరుగుచు వుంటాడు. గురుస్వామిని వెతుక్కోలేడు. అందరు గురువులే అనుకున్నాడు.

జ్ఞానమును బోధించినవాడు గురువుకాడు.
భక్తిని బోధించినవాడు గురువుకాడు.
వైరాగ్యముచు బోధించినవాడు గురువుకాడు.
దేవతాభ్రాంతి బోధించినవాడు గురువుకాడు.
శ్రవణము చేయించినవాడు గురువుకాడు.
మననం చేసినవాడు గురువుకాడు.
ధ్యానము చెయ్యమని చెప్పినవాడు గురువుకాడు.
యెన్ని అని వ్రాతు జన్మభ్రాంతి లేకుండచేసినవాడు గురువు.
వున్నది వున్నట్టు తెలిపినవాడు గురువు.

లేనిది వున్నది అని వున్నది లేదని చెప్పినవాడు వేషదార్లుగాని తమరు దాటలేరు. మరి వఘరిని దాటించల్లేరు. లోకుల చెరుస్తువుంటారు. ఘట్టివాడు యెవడిని నమ్మడు. చూచిచూచి సహవాసం చెయ్యవలె. రాజమార్గం అయింది పిల్లబాట అయింది. చూడవలె చూచి విచారిం చెనా అటుతర్వాత యేది రుచివుండదు.

మొట్టమొదట పుట్టనిచావని జాడ కనుక్కోవలె.
కనుక్కోని యీ దేహపు వర్తమానం అడుగవలె.
యీ రెండేకాని మూడోముచ్చట వద్దు.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం చంచలం. యీ శరీరం దేని యందు వున్నదో అది అచలం. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం అచలాన్ని స్పృశించక యున్నది. ఆ అచలం మూలంలేని యీ గుర్తె

రిగే శరీరాన్ని తగలక వున్నది. దాని ప్రేక్ష్యం దీనికి లేదు. దీని ప్రేక్ష్యం దానికిలేదు. దానికిందిది యిదికాదు, దీనికిందిది అదికాదు. అది శాశ్వి తంగా వుండేది యిది యేమిలేదు. వెనకయేమి లేదు, ముందర యేమిలేదు, వున్నట్టువుండేది వెంటనే యేమిలేదు. విత్తనములేని చెట్టు యింత నమ్మ తగంది యేదిలేదు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరము అనేక అవతా రాలు యెత్తినదట. పుట్టనిచావని అచలం యెన్నటికి పుట్టదు చావదు. యీ బట్టబయలు వున్నదాలేదా.

శి॥ వున్నది.

గు॥ యీ బట్టబయలుకు పుట్టుట చచ్చుట వున్నదాలేదా ?

శి॥ యీ బట్టబయలుకు పుట్టుటలేదు చచ్చుటలేదు.

గు॥ యీ బట్టబయలుకు మొదలు కొన వున్నదా లేదా ?

శి॥ ఆ బట్టబయలుకు మొదలు కొనలేదు.

గు॥ యీ బట్టబయలుకు రాకడపోకడ వున్నదా లేదా ?

శి॥ ఆ బట్టబయలుకు రాకడపోకడలేదు.

గు॥ యీ బట్టబయలుకు శరీరం వున్నదా లేదా ?

శి॥ యీ బట్టబయలుకు శరీరం యెన్నటికి లేదు.

గు॥ యీ బట్టబయలుకు చెయ్యటం చేయించటం వున్నదాలేదా ?

శి॥ యీ బట్టబయలు చెయ్యదు చేయించదు.

గు॥ యీ బట్టబయలుకు వక్కటైన వికారం వున్నదాలేదా ?

శి॥ యీ బట్టబయలుకు వక్క వికారము లేదు.

గు॥ సార్వకాలం వక్కతీరుగావున్నదా మరివకతీరుగా వున్నదా ?

శి॥ సార్వకాలం యేలాగువున్నదో ఆలాగే వుంచుంది.

గు॥ యీ బట్టబయలు సకలదేశాలయందు సమంగ వున్నట్టు వున్నది. యీ శరీరంవలె కాదుగదా ?

శి॥ యీ శరీరాన్ని క్షణమయిన నమ్మరాదు. నమ్మినవారిని చెరిచేది మూలంలేని యీ శరీరం వంటిదగాది యేమిాలేదు. యీ బట్ట బయలు సమస్తదిక్కుల వున్నాది. శరీరాలలోపట లేదు, బయటలేదు,

ఆ బయలు చొ్రచొ్రదు వెళ్ళవెళ్ళదు తనకుతానే చలించక స్వతస్సిద్ధ మయివున్నది. యెన్నటికి వకతీరే ఆకలిలేదు దప్పిలేదు యెన్నటికి భోం చెయ్యదు మాటాడదు తలలేదు కాళ్ళులేవు అందుకే గురువాక్యం మూలంలేని యీ గుర్తెరిగేశరీరం యేమిలేదు అని శిద్ధాంతం. శిద్ధాంతమే రాద్ధాంతం.

ఇతి శ్రీ శివరామదీక్షిత ప్రిభావే వేదాంతవిచారణే
దృగ్దృశ్యోపాది ద్వయదోషరహితప్రకరణము
అష్టమోధ్యాయః

శ్రీగురుభ్యోనమః

౯॥ జ్ఞానజ్ఞానోపాది ద్వయదోషరహిత ప్రకరణము

శ్లో॥ నస్వతఃప్రిత్యభిజ్ఞనా । న్నిరంశత్వాన్నచాన్యతః
నచాశ్రియవినాశాన్మే । వినాశస్యాదనాశ్రయత్॥

మూలంలేని యీ గుర్తెరిగే శరీరము యేమిలేదు అని శిద్ధాంతమే రాద్ధాంతము. రాద్ధాంతమే శిద్ధాంము. యీ మూలంలేని గుర్తెరిగే శరీరము మొదలు యేమిలేదు కొనకు యేమిలేదు. యీ శరీరాన్ని యేలాగునన్నా వక వేళ నమ్మితిమి కలలో యేనుగును యినుపగొలుసులతో కట్టివేసుకొని దాణా పెట్టుకుంచు చెరుకు మోపులు కొనివేసుకుంచూ ధర రానపెనసి కావలి పండితే ధరవచ్చి రూపాయిల సంచులు అడిగినట్టు యిస్తామనే మంచి సమయానకు మేలుకుంటె యాలాగో అలాగే యీ మూలంలేని గుర్తెగే శరీరం. యింతేకాని మనము అమ్ముకున్నట్టు పడేదికాదు. మొదలు అదరువులేదు కొనకు అదరువులేదు. వున్న బట్టబయలుకు యీ శరీరం జోతేపట్టదు.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం అనేక అబద్ధాలు ఆడింది.
నమ్మకపొమ్మోరుఅని శాస్త్రాలు చేసి యింటింటా పెట్టింది.

మూలంలేని యీ గుర్తెరిగేశరీరమే అనేకభాషలు నేర్చుకొని సమస్తమైన భాషలచాత గ్రంథాలు రచించి పాంచాలపువారు కౌతుకం నగలు చేసినట్టుచేసింది విచారిస్తేకందు వెండి యెనమిదోవన్నె యేడోవన్నె బంగారుమాత్రం యిక్కడలేదు.

మూలంలేని యీ గుర్తెరిగేశరీరం యేమిలేదుగనుక యిషువంటి శరీరం చాత పుట్టనిచావని బట్టబయయి సాధ్యం అవుచుంది అనియేలాగు నమ్మి. గురుకటాక్షం తప్ప విడిచి యీశరీరంచాత సాధించుతాననే మూర్ఖం విడిచి గురుకటాక్షం శీఘ్రంగా సంపాదించుకొని భ్రాంతిలేక కాలం గడిపినవాడు ధన్యుడు.

యీ బట్టబయలు వున్నదోలేదో అని అనుమానంలేక వుండ జూచి మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదని క్షణమయినా మరువక కాలం గడిపినవాడు భ్రాంతిలేనివాడు అని రాద్ధాంతం. రాద్ధాంతమే సిద్ధాంతం.

సకల శాస్త్రాలు వోడియబోస్తే యీ అభిప్రాయం బైటపడ్డది. యీ అభిప్రాయంచేతనే అనేకమంది భ్రాంతిలేనివారు అయినారు. యిది గాక మరివకటి నమ్మినా భ్రాంతి అధికమయి సుఖదుఃఖ సముద్రములో బడి మునిగితేలడు.

శరీరంలేని గురుసాంప్రదాయం చూచి శరీరానకు నాకు మూలం యేమి అని అడిగి యీ రెండు వుండజూచుకొని పుట్టనిచావనిది యెక్కడ వున్నది అని అడిగి కొనకు ప్రవేసించేటందుకు స్థానం యేమి అని అడిగి యీ రెండు వుండజూచుకొని పుట్టనిచావనిది యెక్కడవున్నది అని అడిగి నాకు సార్వకాలం వక్కతీరుగా యేలాగు అయ్యా అని అడిగి తెలుసుకోవలె.

శిష్యు॥ క్రియాశూన్యం యేలాగు. జన్మభ్రాంతి యేలాగు. పాశి పోయ్యేని సార్వకాలం శరీరంలేక యేలాగువుండ.

గురు॥ దాందేమి యేమిలేని బట్టబయలులో యేమిలేకవుంటే విచారణకు ఫలం యీ గుర్తెరిగే శరీరంలో కొంచం ఆశపడ్డా వికారం

తప్పదు. యేమిలేనిదానిలో గురువాక్యం చాత యేమిలేకుంటే పరిపూర్ణమే చలించకవున్నది. పట్టువద్దు విడుపునద్దు యేమిలేదని యాలాగంటే ఆలాగు నడువవలె. సార్వకాలం క్రియాశూన్యమె చేసేశరీరం యేమి లేకుంటె చేశేది యేమివున్నది.

శిష్యు॥ గురువాక్యం వినకముందు భ్రాంతివుండె యిపుడు గురువాక్యం మూలంలేని యీ గుర్తెరిగేశరీరం యేమిలేదు అని పరిపూర్ణమైన అచలమే వుండే, మళ్ళా అడిగేటందుకు ఆశలేదు. యీ శరీరం తీసివేసిన తరువాత యేమిటిచాత అడుగ.

గురు॥ యేమిలేని శరీరాన్ని తెచ్చుకున్నదాక యేమి. అడిగెదాక యేమి. మంచి గురువు ఆయనా మాటే ఆడడు. శిష్యుడు మూఢుడు. ఆయనా మంత్రంచెప్పి తంత్రంలో కలిపితె పాయ. లేకుంటే రుద్రాక్షలు ధరించినా సరే. దొంగశిష్యుడు ఆయనా లింగధారణ చేసేది. మరి మోటు ఆయనా చెక్రాంకితం చేసేది. మరి ఘట్టివాడు ఆయనా అగ్ని హోత్రాలు చెయించేది. దేవతార్చన చేసుకోమ్మని చెప్పేది. కాశీ నుంచి జగన్నాధం జగన్నాధం నుంచి రామేశ్వరం శీఘ్రంగా పోయి రమ్మని చెప్పేది. వున్నది వున్నట్టు మొద్దులకు తెలుపకూడదు. బట్టబయలు పుట్టని చావ ది అని అందరికి యదార్థమే. యెవ్వరు యెరుగరు. అందరు యీ బట్టబయలు లోనే వుండి యీ బట్టబయలు యింత దొడ్డదని యెరుగరు. యీ బట్టబయలు అచలంబని యెరుగరు. యీ బట్టబయలులోనే అందరువున్నారు. యీ బట్టబయలు పుట్టనిచావనిదని యెరుగరు. యేమిాలేని మూలంలేని యీ గుర్తెరిగే శరీరం నేను అని జ్ఞానమనే అజ్ఞానంచాత భక్తిఅనే ఆ భక్తిచేత వైరాగ్యమనే రాగంచేత యీ శరీరాన్ని ఘట్టిగా కట్టివేసుకున్నారు. పుస్తకాలనే గుంజలకు యింతేకాని యీ శరీరానికి మూలం యేమిలేదు అని యెరుగరు. కొనకు ప్రవేసించేటందుకు స్థానం యేమిలేదని యెరుగరు. మధ్యవున్నట్టే వుంచుంది. వెంటనే యేమిలేదు అని యెరుగరు, యేమిలేదని అందరికి యెరికె వున్నాది వున్నాగాని నిద్ర అని అబద్ధాలు ఆడుతారు. యేమిలేదుగనుకనే నిద్ర కొంచమున్న కల అనుపించుకొంచుంది. గాఢనిద్రలంటే యేమి లేదు అనుట. మూలంలేని

యీ గుర్తారిగే శరీరం యేమిలేదు అనుట. అభిప్రాయం ఆలాగే సార్వకాలంయీ గుర్తారిగే మూలంలేని శరీరం యేమిలేదు అని నిశ్చయం గలవారు. పరిపూర్ణమనే అచలమే వారు చలించే శరీరం యేమిలేదుగనుక యీ పుట్టనిచావని బయలువలన యీ శరీరం పుట్టలేదుగదా. మరిహోటి మూలం వుండెనా దాన్ని బయటపెడితే తునుకల బడ చిన్నవాండ్లే తీశివేస్తారు.

ఆచార్య స్వాములవారు మూలంలేని యీ గుర్తారిగే శరీరమే శరీరాలకు మూలం అని గుర్తారిగే దానికి వికారాలు లేవు అని.

గుర్తారిగే దానికి కర్మాలు లేవు అని.

గుర్తారిగే దానికి గుణాలు లేవు అని.

గుర్తారిగేదే వక్కటే అని.

గుర్తారిగేది భోంచేయదు అని.

శరీరం వేరే గుర్తారిగేది వేరే అని.

అందరిచాత భంగపడ్డాము.

గుర్తారిగే అన్నం తించుంది అని అన్నారు

అందరు గుర్తారిగే శరీరం అన్నారు.

అందరు గుర్తారిగేదే అన్నం తింటె అన్నం తించుంది అని అన్నారు.

అందరు యీ మూలంలేని గుర్తారిగే శరీరమని అన్నారు.

యీ గుర్తారిగే శరీరం తనకు తానే వచ్చి తనకుతానే యేమిలేదు. యీ పుట్టనిచావని బట్టబయలులో యీ గుర్తారిగే శరీరం వున్నట్టు వుండేది. యేమిలేకపోయ్యేది స్వభావం. దీన్ని నిల్పేవారులేరు తీసివేసేవారు లేరు. యేమిలేని యీ బట్టబయలులో యేమిలేని వింతవున్నట్టు వున్నది.

గురుసాంప్రదాయంవలన విచారిస్తే మూలంలేని యీ గుర్తారిగే శరీరం యేమిలేదు పుట్టనిచావని బట్టబయలే వున్నది. సార్వకాలం వకటే తీరే గురుమూలంగ యీ మూలంలేని గుర్తారిగే శరీరం యేమిలేదు అని వినంగానే అచలం స్వతస్సిద్ధం.

మూలంలేని యీ గుర్తారిగే శరీరం యేమిలేదు అని చెప్పంగానే పుట్టని చావనిది మొదలు కొన లేనిది రాకడపోకడలేనిది సకలదేశాల

యందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు తనకు తానే స్వతస్సిద్ధమై చలించక సార్వకాలం వక్కతీరుగ శరీరం లేకవున్నది.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరంనుంచి సర్వం తోచి యీ శరీరం తోచే అన్నీ పోయినవి. వున్నదానికి తోచలేదు. పోనూలేదు. యీలాగు వున్నదో ఆలాగే వున్నది. గురుసాంప్రదాయం దొడ్డది. ఆయనా భ్రాంతిరహితం అవుచుంది. గురుసాంప్రదాయం లేక తన కల్పన ఆయనా మూలంలేని యీ గుర్తెరిగే శరీరం సకల కర్మాలకు మూలం. మూలం లేని యీ గుర్తెరిగే శరీరమే మహాలింగం. యీ మహాలింగమే నకరా, నారాయణ, అందరు మూలంలేని యీ గుర్తెరిగే శరీరంను మోసు కున్నారు. యెన్నటికైన శీఘ్రంగా శరీరంలేని గురుసాంప్రదాయం కను క్కొని మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యీలాగు వచ్చినదని అడిగి యదార్థంగ చెప్పగా నమ్మి శీఘ్రంగ కనుక్కోవలె. కనుక్కోక శరీరం నిల్పుకోని సాధనచేశెనా కోటి శరీరాలచేతనైన పరిపూర్ణం సాధ్యంకాదు. తనకుతానే స్వతస్సిద్ధమై వున్నదిగనక రెండోది వున్నదంటే రెండో దానికే భ్రాంతి.

యీ శరీరానకు మూలం వున్నది అని అందరు గడ్డితిన్నారు తించున్నారు. శంకరాచార్యులు దేహాది పదార్థాలను గుర్తెరిగే క్షేత్రజ్ఞ స్వరూపమనే పరాప్రకృతిని ఆత్మఅని అబద్దం ఆడి. యీ ఆత్మే పరబ్రహ్మ స్వరూపమని అన్నాడు. అయమాత్మ బ్రహ్మఅనే అబద్ధాల శృతి ముందర పెట్టినాడు. అబద్ధాలనే లెస్స విచారిస్తాము. గుర్తెరిగే క్షేత్రజ్ఞ స్వరూపమే పరబ్రహ్మ అయితే క్షేత్రమెందుకు? పరబ్రహ్మస్వరూపముకాదు. బ్రహ్మ జగత్కారణంగనుక క్షేత్రజ్ఞస్వరూపమయిన ఆత్మకు బ్రహ్మకు వేరుగానట్టే. బ్రహ్మకార్యమయిన క్షేత్రానకు వేరులేదు. సర్వం బ్రహ్మస్వరూపమే. కార్యకారణాలకు యెన్నటికి భేదంలేదు. బ్రహ్మసత్యం. జగత్తువేదనుటు యెందుకు.

౧. సర్వం గుర్తెరిగే బ్రహ్మస్వరూపమే. గుర్తెరిగే చైతన్యమనే జ్ఞానస్వరూపం నిబద్ధి. కర్మాలు అబద్ధం అని యెందుకు మొరగవలె.

౨ గు ర్తెరిగే శరీరం చైతన్యం నిర్గుణం. శరీరాలు సగుణం అని యెందుకు కుయ్యావలె.

3 దేహాదిపదార్థాలను గు ర్తెరిగే బ్రహ్మస్వరూపం శాశ్వితమయింది. దేహాలు అసత్తు యేమిలేదు అని యెందుకు వదురవలే.

౪ రెండోది యేమిలేదు. అవిద్యఅని యెందుకు అనవలె.

౫ ప్రకృతి అంశే పరమేఅని యెందుకు అనవలె.

౬ శు క్తియందు రజితం తోచినట్టు తోచినదని యెందుకు అనవలె.

౭ హాటి వున్నది హాటి లేదుఅని యెందుకు అనవలె.

౮ క్షరోపాది అని యెందుకు అనవలె.

౯ అక్షరోపాది అని యెందుకు అనవలె.

౧౦ జగత్తుకు కారణం వున్నంతసేపు కార్యాలు యెందుకు లేక పోచావి. సరే యీలాగువుండని.

గు ర్తెరిగే పరబ్రహ్మమే శరీరమైయుండే. శరీరాన్ని పుట్టించిండే పరబ్రహ్మ సాన్నిధ్యంబువలన ప్రకృతి కల్పించిందే. గు ర్తెరిగే పరబ్రహ్మకు వికారాలులేవు అన్నావు. వికారాలు యెవ్వరికి అక ర్త అన్నావు, అభోక్త అన్నావు.

రెండో దేమిలేదు అబద్ధం రజ్జువందు సర్పభ్రాంతి తోచినట్టు తోచింది. యెమివున్నది అని భ్రాంతి కలకు మూలం వున్నది అనేవారు కలలో వారే. కలలో అన్నమాటకు పాటిలేదు. శంకరాచార్యుల పాండిత్యమునకు పాటిలేదు. కలలో వచ్చిన పురుషుడు నమ్మవలెగాని మరి వొకరు నమ్మేటందుకు ఆశలేదు.

అందుకే శంకరాచార్యులది హా అవతారంగాని పుట్టనిచావని పరిపూర్ణులని అనుకోరాదు. కృష్ణావతారం రామావతారం ఆలాగే.

పుట్టనిచావని పరిపూర్ణులైతే జగత్తుకు మూలం వున్నదని యీలాగు అని యెవ్వరైన అన్న మధ్యవచ్చి మధ్యనే యేమీలేకపొయ్యే అప్రమాణీకుడే ఆడే. వాక్యాలవలె వున్నాదికాని వున్నది వున్నట్టు పడే యు క్తిగాదు. యిటువంటి అప్రమాణంవలన యేమిలాభమోకానీ బహు

శ్రమపడ్డాడు. దీన్నుంచి ప్రజలకు సుఖంలేకపాయ. తనకు మహాపాపం ఘటించే.

జగత్తుకు కారణం వున్నదని పెద్ద అబద్ధం ఆడి అందరిని అడవిలో కల్పి సంకరుల చేసిరి.

శిష్యు॥ వక్కటే వక్కటే అని గుర్తైరిగే చైతన్యం నిబద్ది అని అందరు వక్కటే అని దేహాలు యేమీలేవు అని సంకర్ల చేశిరి. గుర్తైరిగే శరీరం వక్కటే అని నమ్మినవాండ్లకు నరకం తప్పకపాయ. స్వర్గం యిషు వంటిదే శరీరాలకల్ల వక్కటే. జ్ఞానం నిబద్ది కర్మాలు అబద్దం అనే.

గురు॥ శాభాస్ శంకరాచార్యులవారు జ్ఞానం నిబద్ధి ఖర్మాలు అబద్ధంఅంటే గుర్తైరిగే జ్ఞానం వున్నంతమట్టుకు కర్మాలు వదలనే వదలవు. ఆచార్య స్వాములవారు మహా చదువుకున్న వారేకాని వారి మార్గం అబద్ధాల మార్గం అని చాకలవాడు అయిన వొప్పకపాయ.

ఛీ యీ గుర్తైరిగే జ్ఞానం వున్నంతమట్టుకు కర్మాలు పోనేపోవు అని మంగలివాడు సంతోషపడకపాయె. అమ్మో యెంత వెర్రిమాట అన్నాడు అనే. లేవంగానే గుర్తైరిగే. నేనే మాదిగవాణ్ని అని చెప్పులు ముందరవేసుకొని కుడుచాడు. యీ గుర్తైరిగే శరీరమే మాదిగది. నేను వున్నంతసేపు నా మాదిగతనం పోదు. నేను యీ గుర్తైరిగే జ్ఞానం నేనయ్యా అంటే యెవ్వరు చారనివ్వరు. యీ గుర్తైరిగే చైతన్యం చెప్పులు కుట్టపెట్టి మూటలు మొయ్యు యింతేకాని యీ గుర్తైరిగే జ్ఞానం గవ్వకైన పదికిరాదు. అందుకే రావణాసురుడు సన్యాసివేషం వేసుకొని సీతను దొంగులుకపోయినాడు. మూఢులకు దొడ్డది సీత. భ్రాంతిరహితులకు యేమీలేదు. సీత మూఢురాలుగనుక సన్యాసి అని భక్తిచేత వూరికే వుంటె యెత్తుకపోయినాడు. సన్యాసి మొద్దులకు మొద్దు. సన్యాసిని నమ్మరాదు.

మనిషిని కుక్కనుజేసి రాత్రి దానితోను సంసారంచేసి మళ్లి కుక్కను చేస్తాడట. సర్వాత్మన సన్యాసిని నమ్మరాదు. శరీరాన్నల్ల నమ్మరాదు. సన్యాసిని మరి నమ్మరాదు. తమరు చెడి మందిని చెరిచేవాండ్లు. ఛీ ఛీ సన్యాసుల స్మరించరాదు. జగత్తుకు కారణం వున్నదన్న పాపి

కంటే రెండోవాదులేదు. తమకుతామే వచ్చినవారు మనను యెరుగుదురు. మనము వారిని యెరుగుదుము. వారు రాకున్నా మనము యేమీ లేదు వారు యేమి లేదు. కల రాకమునుపు యేలాగువున్నదో ఆలాగే సార్వ కాలం వచ్చేటందుకు మూలం యేమీలేదుగదా.

శిష్యు॥ యేమీలేదు.

గురు॥ ఉన్నపుడు పాలించేటందుకు యెవ్వరువున్నారు?

శిష్యు॥ అపుడు యేమీలేదు.

గురు॥ కొనకు శరీరంలేకుండ యెవ్వరుచేసిరి?

శిష్యు॥ కొనకు యేమిలేదు.

గురు॥ యిటువంటి శరీరానకు పరబ్రహ్మ కారణమంటే యెవ్వరు నమ్మేరు?

శిష్యు॥ నమ్మి చెడిపొయ్యే మాత్రమే.

గురు॥ యీ గుర్తేరిగే శరీరం వికారాలు లేనిది అంటే యెవ్వరు నమ్మేరు?

శిష్యు॥ యీ గుర్తేరిగే శరీరం వున్నదని అంటే యేలాగు. మొదలు యేమిలేదు. కొనకు యేమీలేదు.

గురు॥ వున్నపుడు యేమైన ఆశ వున్నదేమో?

శిష్యు॥ చూస్తువుండగానే యేమీలేదు.

గురు॥ మాటలు వినుటం చెయ్యబట్టి నిబద్ధి అనిపిస్తుందో యేమో?

శిష్యు॥ మూలంలేని యీ గుర్తేరిగే శరీరాన్ని యేమి ఆదరువు చూచి నమ్మ.

గురు॥ అందుకే యీ మూలంలేని గుర్తేరిగే శరీరం చేసిన వ్యవహారానకు మర్యాదలేదు. పెద్దపులిని చూసి పశువులు వణికినట్లు బలవంతమైన శరీరాన్ని చూసి బలహీనమైన శరీరాలు వణుకుతావి. ఇంతే కాని కేవలం న్యాయంలేదు. శక్తికొద్ది వ్యాపారం. అడవిలో పెద్దపులివలె యెంతవారికి మూలం వున్నదని భ్రాంతి కద్దు. యీ శరీరానికి మూలం పలానిది అని యెవ్వరు గెల్వలేరు.

శిష్యు॥ అబద్ధాలు నమ్మికకు రావు. అందుకే మొట్టమొదలు బట్టబయలు వున్నదా లేదా అని అడుగవలె. గట్టిగా వున్నది అనెనా అప్పుడే భ్రాంతిలేనివాడు అవుతాడు.

గురు॥ అవుతాడుకాని యీ శరీరానకు మూలం యేమయినా వున్నదా లేదా అని అడిగి శ్రమంగా తెలుసుకోవలె. తెలుసుకుంటే మూలం వున్నది అనెనా కర్తసాంప్రదాయం అని గ్రహించేది లేదు అనెనా దృష్టాంతపూర్వకంగా సమాధానం చెప్పండి అనేది. అంటే యిదియంత కడకు మూలం యేమీలేదు. కలలో వచ్చి యెంత ప్రతాపం చూపించినా నిబద్ధిఅని నమ్మరాదు. వెంటనే మేలుకుంటే వారికి మనము యెమీలేదు. మనకు వారు యేమీలేదు. తనకుతానే స్వతస్సిద్ధమయివున్న బట్టబయలు యేలాగువున్నదో ఆలాగే వున్నదానికి రాకడలేదు పోకడలేదు వునికిలేదు యేమిలేకపోవటంలేదు సార్వకాలం వక్కటీరే. యిషువంటి యేమీలేని దానికి యేమీ సాధించినా యేమీలేదు అని చెప్పేనా కలతలేని సాంప్రదాయమని గ్రహించి వారి అనుగ్రహముకు పాత్రుడు ఐతే పుట్టని చావనిది మొదలు కొన లేనిది రాకడపోకడ లేనిది సార్వకాలం శరీరంలేనిది క్రియాశూన్యమైంది తనకుతానే స్వతస్సిద్ధమయి వున్నది. యెన్నటికి చలించనిది సకలదేశాలయందు సర్వకాలాలయందు సమస్తమయిన వస్తువులయందు జ్ఞానకర్మాలు లేక ఖర్మాలకు కారణమనే జ్ఞానం శూన్యమై జగత్తు వున్నది లేనిది యెరుగక, (శ్లో॥ నిత్యః సర్వగతః స్థాణుః। అచలోయం సనాతనః॥) అయింది యీ బట్టబైలేకాని మరి హోటికాదు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు అని ధృడం చేస్తాడు. యిథు సర్వకాలం వక్కటీరే.

పరిపూర్ణం తనకుతానే స్వతస్సిద్ధమై వున్నదిగనుక ప్రయత్నంలేదు. యేది ప్రయత్నం చాయ పోతుందో అదే యేమిలేదు. అందుకే మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు అని రెప్పపాటులో సఘం కాలమయిన మరువక వుండవలె. వుండకపాయనా అందరివంటి భ్రాంతికుడే అవుచాడు. యీ రుచి అభ్యాసధారుఢ్యం వున్నాకొద్ది అనాయాసం.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం ఆవర్ణంవలె వున్నది. గురు వాక్యంచాత సకల భ్రాంతిరహితం అవుచుంది. యీ శరీరం వుంచుకొనెనా నక్కడైన భ్రాంతిపోదు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం చాత సాధిం తామని సాధన చేసెనా యెన్నటికి సాధ్యంకాదు. యీ బట్టబయలు తప్ప విడిచి రెండోది యేమీలేదు. యేమీలేని మూలంలేని యీ గుర్తెరిగే శరీరం మొదలు యేమిలేదు కొనకు యేమిలేదు. వున్నపుడు గురువాక్యం చేత మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు అని అన్నప్పుడు కనుకొనెనా వాడు ధన్యుడు. వున్నపుడు కనుకోకపోయెనా అన్నిటి వంటివాడే. శరీరంలేని గురు సాంప్రిదాయం అరుదు. దాన్నుంచెకాని సకల భ్రాంతిరహితం కాదు.

ఖర్మాలకు మూలం మూలంలేని యీ గుర్తెరిగే శరీరమేకాని మరి పోటికాదు.

యీ శరీరంతో కొంత మంచి అని ఆశపడ్డ అదేవిషయం.

కలలో వచ్చిన యేనుగ యొక్క దంతాలకు ఆశపడితే మేలు కంటే యేమీలేదు. కలలో వచ్చిన శరీరం కొంత వుండి కొంత పోయిందే.

శిష్యు॥ మేలుకంటే యేమీలేదు.

గురు॥ అలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు అని గురువాక్యంచేత మేలుకంటే యెప్పటి బట్టబయలే వున్నది. యీ దేహ భ్రాంతిని నిశ్చయంగ వదలవలె కంటిలో నెరుసువలె బాధ పెడుచుండి అందుకే యీ శరీరం లేని మార్గం కఠినం సులభం.

బుద్ధిమంతులకు సులభం వేషధారులకు కఠినం కోటిమాట్లకు మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదుఅని సంతతం సార్వకాలం యిదే అనుష్టానం.

యింతకంటే తక్కువ గాయత్రిమంత్రం.

పంచదశీ యింతకంటే తక్కువ.

పంచాక్షరీ యింతకంటే తక్కువ.

అష్టాక్షరి యింతకంటే తక్కువ.

యెన్ని అయినా గురువాక్యం కంటే తక్కువ యేది అంటే అదెల్లా గురువాక్యం కాదు.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు. మొదలు ఏమి లేదు కొనకు యేమిలేదు. వున్నవుడు యేమీలేదు. సార్వకాలం యీ బట్టబయలు వక్కటీరుగా వున్నది. యేమీలేని బట్టబయలులో యేమీ లేక వున్నవారు. భ్రాంతిలేనివారు యీబట్టబయలుకు తనకు వేరుగాకుండా యుక్తివుంటే సరి.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరంచాత అదే నేను నేనే అది అని భావనచేస్తే పనికిరాదు. మొదలు కొన లేక కేవలం బట్టబయలే. అది నేను యెన్నడు కాదు. గురువు కలతలేనివాడు అయితే సరి యేలాగంటే ఆలాగు నడిచే గురువు పనికిరాదు. నడిచే శరీరమే అయివున్నాడు. గనుక విడచి గాభరా అయివున్న గురువు పనికిరాడు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరమయివున్న గురువు సార్వకాలం శరీరంచేత సాధన చేసే గురువు పనికి రాడు. యేమీలేని శరీరం నేను అని నమ్మినాడు గనుక.

సార్వకాలం యీ మూలంలేని గుర్తెరిగే శరీరం యేమీలేదు అని నమ్మిక వున్న గురువు కావలె. యిటువంటి గురువుకు శరీరం లేదుగనుక చెయ్యా చెయ్యడు, విడువా విడువడు, పట్టా పట్టడు, శరీరమేలేదు చేశెది దేనితోటి.

శిష్యు॥ అట్లైతే గోడవలె వున్నాడా ?

గురు॥ గోడవల గోడవున్నది.

శిష్యు॥ శరీరంలేక వున్న గురువేడి ?

గురు॥ శరీరంలేక వున్నవారికి యిచ్ఛె వుండదు.

శిష్యు॥ యిచ్ఛె లేకుంటే ?

గురు॥ కేవలం బట్టబయలు వారు.

కేవలం బట్టబయలుకు రాకడాలేదు పోకడలేదు,
లేదులేదు అని నడిచేవారు కొందరు.
వున్నది వున్నది అని నడిచేవారు కొందరు.
అన్ని విడిచినవారు కొందరు.

అన్ని విడిచి గాభరా అయ్యేవారు కొందరు.
అందరికీ యీ గుర్తెరిగే మూలంలేని శరీరమే.

శరీరం వదిలిన గురువు వున్నాడో లేడో వుండేనా వారితోకూడ వుండ చూడవలెను. చూస్తే శరీరం అయివున్నది, శరీరం లేకవున్నది, తెలుస్తుంది. వారు భోంచెయ్యగా కనిపెట్టిచూడవలె. నీళ్ళు త్రాగంగ కనిపెట్టిచూడవలె. దేహమై ప్రవర్తించేది దేహంలేక ప్రవర్తించేది తెలుస్తుంది. శరీరంలేక వుండేవారి సామర్థ్యం చెప్ప శఖ్యంకాదు.

సకల కౌతుకాలు శరీరం అయివున్నవారి దగ్గర కద్దు. వారికంటే మాయకులు వేరే లేరు. ఛీ యిటువంటివారి సాహసం కలలోనయిన కూడదు. సార్వకాలం కలలో వచ్చిన దేహం మేలుకుంటే యేలాగు యేమిలేదో ఆలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే నేను. యీ శరీరం సూన్యస్వరూపం అయినాగాని వున్నది అని కలలో వచ్చిన యేనుగను యినుపగొలుసులతోటి కట్టివేసి కావలి పండుకుంటే మేలుకుంటే యేమిలేదు అని తనకు తాను ధృఢము వున్నట్టు వుండేనా యీ శరీరం మందికి చూడ వున్నటు వుంచుంది. తనకు వున్నదని యెరుకలేదు. సార్వకాలం శరీరంలేక వున్నాడుగనుక శరీరంలేని యీ బట్టబయలుకు శరీరం వున్నదని యెరుక, లేదు అని యెరుక, యేమిలేదు అని యెరుక. యీ మూడు విధాలు యీ గుర్తెరిగే శరీరానిక్కె నా శరీరం నీ శరీరం అని బట్టబయలుకు కాదు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరంకంటే పాప స్వరూపం లేదు. షరాతురోపాధి ద్వయదోష స్వరూపమని ఆచార్య స్వాముల వారు పదిహేనో అధ్యాయం భాష్యంలో అన్నారు. (క్షేత్రక్షేత్రజ్ఞ స్వరూపం అనుట) అభిప్రాయం యింతేకాని ఆత్మనిబద్ధి అనాత్మబద్ధం అనుటంకాదు. ఆత్మ అనాత్మ వేరే వేరే అనుట కాదు. సార్వకాలం మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు అని అభిప్రాయం.

పుట్టనిచావని బట్టబయలేకాని మరిహోటి వున్నదని యెన్నటికి సంశయం వద్దు. యీ శరీరాలకు దిక్కు యేమీలేదు. యీ శరీరాలకు శరీరాలే దిక్కు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరాలకు దేవుడు అయినా దేవత అయినా దిక్కు వున్నది అని కలలోనైన నమ్మనద్దు యిటువంటి

మాయ. యీ ప్రకారాన వున్నట్టే వుండి చూస్తువుండగానే యేమిా లేదు. కలలో ప్రపంచం తనకుతానే వచ్చింది. తనకుతానే వున్నది. తనకు తానే యేమిాలేదు. గురుకటాక్షం గలిగినదనుక తన్ను కుంచు వుంచుంది. త్రప్పున కల మేలుకున్నట్టే మేలుకొనెనో పుట్టనిచావని బట్టబయలే వున్నది.

యేమిాలేని బట్టబయలులోనే మొదలు యేమిాలేదు. కొనకు ప్రివేశించెటందుకు యేమిాలేదు యీగుత్తెరిగే శరీరం వున్నట్టేవుండి వెంటనే యేమిాలేదు. మొదలు కొనలేని యీ బట్టబయలుకు రాకడ లేదు పోకడలేదు. యీ బట్టబయలే అచలంగనుక.

యీ బట్టబయలే సకల దేశాలయందు వున్నది.

సార్వకాలాలయందు వున్నది.

సమస్తమయిన వస్తువులయందు జ్ఞానశూన్యమయియున్నది.

పుట్టిన శరీరాలకే జ్ఞానకర్మాలు యీ బట్టబయలుకు యెరుకలేదు. కర్మాలులేవు కర్మాలకు మూలం యెరుకఅనే జ్ఞానమేకాని మరి యేటి మూలంలేదు. గుత్తెరుగక వక్కటైన కర్మాలు చేయబడదు. గుత్తెరిగే జ్ఞాను వున్నంతసేపు కర్మాలు తప్పవు. గుత్తెరిగే చైతన్యమనే జ్ఞానం నేను అని గుత్తెరుగంగానే కర్మాలు పారిపోవు. జ్ఞానములేని యీ బట్ట బయలు యేమి కర్మాలు చేస్తుంది. గుత్తెరిగే శరీరం పుణ్య పాపాలకు మూలం. శరీరాలకు మూలం. మూలంలేని యీ గుత్తెరిగే శరీరమేకాని పుట్టనిచావని బట్టబయలు యీ శరీరానికి మూలంకాదు. యీ బట్ట బయలుకు యెరుకలేదుగనుక కర్మాలు చెయ్యదు. సకల వినోదాలు మధ్యవచ్చి కాసేపు వున్నట్టు వుండి వెంటనే యేమిలేకపొయ్యేది. మూలం లేని యీ గుత్తెరిగే శరీరంయొక్క ప్రభావమేకాని రాకడ పోకడలేని యీ బట్టబయలుకు సుఖంలేదు దుఃఖంలేదు. మూలంలేని యీ గుత్తెరిగే శరీరం యెన్ని తిప్పలు బడ్డా యీ బట్టబయలు యేమిా అనదు. యీ బట్టబయలులోనే తనకుతానే వచ్చి తనకుతానే వుండి తనకుతానే యేమిా లేదు. గురుకటాక్షంచాత యీ బట్టబైలు సాక్షాత్తు శివుడు అని తెలిసి మూలంలేని యీ గుత్తెరిగే శరీరం యేమిాలేదు అని నిరహేతుక జాయ

మాన కటాక్షం. దాసుడైన నాయందు ప్రసరించెనా నేను బ్రహ్మను అనె ఆఘాత్మ్యంచెడి దాసత్వంవదలి బట్టబయలే వుంచుంది. అద్వైతం నమ్మినా అడవిలో కలసి యమలోకమనే శరీరమందు యముడై వుంటారు. మూలంలేని యీ గుత్తేరిగే శరీరం నేను అని యెన్నాళ్లు నమ్మివున్నా గురు కటాక్షం కలుగదు. దేహం నేను అనే భావనలేకుండా యెవ్వరు చేస్తారో వారేగురువులు.

మూలంలేని యీ గుత్తేరిగే శరీరమే పర్బ్రహ్మ మూలంలేని యీ గుత్తేరిగేశరీరమే దాసుడు బ్రహ్మకు దాసత్వంకద్దు దాసునికి బ్రహ్మత్వంకద్దు రెండుసమానమే మునుపు బ్రాహ్మణుడు. రెండోసారి భిక్షుకుడు బ్రాహ్మణుడు భిక్షం సమానమే వేరే యెక్కువ తక్కువా బ్రహ్మ అయినా సుఖదుఃఖాలు తప్పలేదు. దాసుణ్ణిఅన్నా సుఖదుఃఖాలు తప్పలేదు. రెండు వక్కటేయేడ్పు.

భ్రాంతిరహితం బ్రహ్మత్వంచాతకాదు దాసత్వంచేతకాదు యిద్దరు పరతంత్రులే పుట్టనిచావని బట్టబయలు యెవ్వరుకారు జ్ఞాన కర్మాలులేని బట్టబయలుకు శరీరం యెన్నటికిలేదు.

శిష్యు॥ ఛీ బ్రహ్మత్వంభ్రష్టుడే దాసత్వంభ్రష్టుడే రెండు అహంకారమే మూలంలేని యీగుత్తేరిగే శరీరం యేమీలేదు. యీ వాక్యము చేత అహంకారము మునిగిపోయె పుట్టనిచావని బట్టబయలు బయటపడె. యీలాగు కనుక్కొన్నవాడు భ్రాంతిలేనివాడు. సుఖదుఃఖాలకు మూలం మునిగిపాయె మతంసమ్మతమాయె అన్ని మూలంలేని యీ గుత్తేరిగే శరీరానికే యీమహిమలన్ని అందరికే తెలిసె యీకల నమ్మరాదు వొక్కటే కల మేలుకొంటె పుట్టనిచావని అచలమనే వ్యాపకం అరచేతిలో వైకుంఠమనే పేరుచేత బట్టబయలు అని వున్నది.

గురు॥ ఆబట్టబైలే వైకుంఠం ఆబట్టబయలుచేయదు చేయించదు. ఆబట్టబయలుకు స్వతంత్రంలేదు పరతంత్రంలేదు. యేలాగువున్నదో అలాగే వున్నది. శరీరం ఆగంతుకం వున్నట్టువుండేది వెంటనే యేమీలేదు. మూలంలేని యీగుత్తేరిగే శరీరం మాట్లాడితేభోంచేస్తే యెమోమహత్తు

వున్నది అనిపిస్తుంది. కలలోవచ్చిన శరీరం గుర్తెరుగదా, మాట్లాడదా, భోంచెయ్యదా, మేలుకుంటే యేమిఅయె.

శిష్యు॥ యేమిన్నీ మూలంలేని యీ గుర్తెరిగే శరీరానకు వున్నసామర్థ్యం పుట్టనిచావని బట్టబయలుకు లేదు. సకల సామార్థ్యాలు మూలం లేని యీ గుర్తెరిగే శరీరానకే యీశరీరానికి యితరాపేక్ష లేదు.

గురు॥ స్వతంత్రురాలు యికయేమి

శిష్యు॥ అంటె నమ్మరాదు, ఆదరువులేనిదిగనుక అవాంతర దొరతనం చేసేవారు చేయించేవారు దొర చెయ్యనివారు చేయించనివారు దొర కాడు దొంగకాదు.

గురు॥ యిద్దరికేకద్దు యీకలలోనే దొరవచ్చినాడు దొంగవచ్చినాడు కొనకు యిద్దరు యేమిలేదు. పుట్టనిచావని బట్టబయలు సార్వకాలం వకటే తీరుగానే యున్నది. చదువా చదువదు మరువా మరువదు సార్వకాలం శరీరం లేకవున్నది.

మూలంలేని యీగుర్తెరిగేశరీరం అన్ని పేర్లు పెట్టింది. పుట్టని చావనిది మొదలు కొనలేనిది రాకడ పోకడలేనిది సకల దేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు తనకుతానే స్వతసిద్ధమై చలించక సార్వకాలం వకటేతీరుగా యున్నది. మూలంలేని యీగు ర్తెరిగే శరీరానకు యీ బట్టబయలుకు కొంచమైన సంభంధంలేదు. మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు. యీ బట్టబయలు చలించక తనకుతానే స్వతసిద్ధమైయున్నది. రాకడాలేదు పోకడాలేదు సార్వకాలం వకటేతీరే యీ శరీరంజోలి యీబట్టబెలుకుపట్టదు. బట్టబయలుజోలి మూలం లేని యీ గుర్తెరిగే శరీరానకు అవసరం. యీ శరీరంయొక్క వికారాలు బట్టబయలుకులేవు. సార్వకాలం యీమూలంలేని గుర్తెరిగే శరీరం యేమీలేదు. యీ బట్టబయలు శాశ్వితంగా వకటేతీరుగా వున్నది. వున్నదానికి వకటైన వికారంలేదు. యెన్నాళ్లు యీమూలంలేని యీ గుర్తెరిగే శరీరం నేను అని నమ్ముకున్నా భ్రాంతిపోదు. యథార్థంగా యీబట్టబయలు వున్నది అని ధృడం యీశరీరానకు యేమీ మూలంలేదని నిశ్చయం యీశరీరానకు కొనకు ప్రవేసించేటందుకు స్థానం యేమీ

లేదని నిశ్చయం వున్నంతసేపు యీ శరీరానకు దిక్కు యెవ్వడులేడని ధృడం వెంటనే యేమీలేదు.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరంయొక్క స్వభావం యిటువంటి దని నమ్మి కలలో తనకుతానే వచ్చి తనకుతానేవుండె తనకుతానే అన్ని తినె దాణాతినేవి దాణాతినే అన్నంతినేవి అన్నంతినె గడ్డితినేవి గడ్డితిన పండులుతినేవి పండులుతినె పాలుతాగేవారు పాలుతాగిరి సురతాగేవారు సురాతాగిరి మాంసంతినేవారు మాంసంతినిరి యెవ్వరి స్త్రీలతో కూడ వారువుండి వారి స్త్రీలతోవీరు వీరిస్త్రీలతోవారు సంతోషపడుకుంచు గుర్రాల తోమేవారిభార్య చక్కంది అని దొరచూచి దానితో సహ వాసం చేసేది. గుర్రాలు తోమేవాడు లెస్సవుంటే రాజుభార్య వానిని చూచి వానితో సహవాసం చేసుకుంచూ కాలంగడుపుకుంచు ఆచారం అని అనాచారం అని మందికి తెలుపుకుంచు మేముయెక్కువ మీరేతక్కువ అని అనుకుంచూ మా ఆచారం దొడ్డది మాఆడవాండ్లు నిప్పువంటి వాండ్లు మాయింటివంటియిల్లు యెవరియిల్లూలేదని మా మొగవాండ్లకు సంతోషం అని వచ్చినవారితోటి మా మొగవాండ్లు మహాభోష్టాకారివాండ్లు పగటి వ్యాళ్ల మాతోటి మాట్లాడకుండి మమ్ములను చూడకుండ్రి మాసంగతి చొప్పన మేమెవస్తాము. మీరుమాత్రం సంగతిచొప్పన నడుచుకోండ్రి అని నిభంధనచేసుకొని యీ ప్రకారాన కలకు మర్యాద.

యెరుకలేకుంటెసరి వారికివారే మనకుమనమే మూలంలేని యీ గుర్తెరిగేశరీరం యేమీలేదు గనుక యీయేమీలేనిది తనకుతానే స్వాధీనంకాదు. మంది తనవంటివారేగనుక మందిస్వాధీనంలేదు. వున్నంత సేపు పెట్టితె తినేటందుకు పుట్టిది. సమయంవస్తె యేమీలేదు. పెట్టిపెట్టి చెడిపొయ్యేదేకాని కొనకు యేమీలేదు. మూలంలేని యీగుర్తెరిగేశరీరం తిన్నంతసేపేతిండి లేకుంటె అడ్డంపడె అందుకె మూలంలేని యీ గుర్తెరిగే శరీరం నేను అని నమ్మి వుండరాదు. నమ్మిక యేమిచెయ్య మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు. అని సంతతం సార్వకాలం యెడ తెగక జ్ఞాపకం వుంచుకొని కాలంగడపినవాడె భ్రాంతిలేనివాడు. కలలో

కొంతనిబద్ధి కొంతఅబద్ధం అని దండ్వాలు నమ్మినా అడవిలోకలసి తోవకు మెన్నటికిరాదు.

సార్వకాలం యీమూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు అని నిద్రవచ్చినదాక మరణంవచ్చినదాకా విడువక రెప్పపాటులో సఘం కాలమైన మరువకవున్నవాడే బంధమోక్ష రహితుడు.

వాడే క్రియాశూన్యుడు.

వక్క-శరీరం యేలాగో అన్నిశరీరాలు ఆలాగే.

మూలంని యీ గుర్తెరిగే శరీరంలో కొంచంనిబద్ధి అనుకొన్న వానికి భ్రాంతిపోదు.

తిండి అన్ని శరీరాలకు సమానమే మనిషికి మాటలు యెక్కువ.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరంయేది అభ్యాసంచేస్తె అది కొందరికి లెస్స అభ్యాసంఅవుచుంది. కొందరికి కొంచం అవుచుంది. సూక్ష్మబుద్ధి కొద్ది యింతేకాని యీశరీరంలో శాశ్వతమయినది కొంచమైనా లేదు.

శాశ్వతమైనది. మొదలుకొనలేక రాకడపోకడలేక శరీరం మెన్నటికి లేక తనకుతానే సర్వకాలం వొక్కతీరే వున్నది.

సర్వకాలాలయందు శరీరంలేకనే వున్నది.

సమస్తమయిన వస్తువులయందు ప్రవేసించక తనకుతానే శరీరం లేక వున్నది.

శరీరం లేదుగనుక యెరుకలేదు.

కర్మాలులేవు.

గుర్తెరిగిగాని కర్మాలు చెయ్యదు.

కర్మాలులేకుంటె శరీరాలు లేవు.

యెరుకలేదు కర్మాలులేవు.

కలలో శరీరాలువచ్చినవి ఆశరీరాలు గుర్తెరుగుగనుక సకల కర్మాలు చేసినవి.

గుర్తెరుగకుంటె కర్మాలు పుడుచావె.

జ్ఞానంనుంచే కర్మాలు.

కర్మాలకు మూలం యీ గుర్తెరిగే జ్ఞానమే.

జ్ఞానం నిబద్ధి కర్మాలు అబద్ధమని యీకలలోనే వక్క సన్యాసీ అన్నాడు.

శిష్యు॥ ఆసన్యాసి అప్రమాణీకుడా.

గురు॥ మేలుకుంటె ఆసన్యాసి యేమాయె.

శిష్యు॥ యేమీలేదు.

గురు॥ యీ గుర్తెరిగే జ్ఞానమే మాయ.

శిష్యు॥ యేమీ లేదు.

గురు॥ జ్ఞానం యేలాగునిబద్ధి కర్మాలుయేలాగు అబద్ధం జ్ఞానం వున్నంతసేపు కర్మాలునిబద్ధి జ్ఞానం మునిగితె కర్మాలు మునుగుతావి అంతపర్యంతం కర్మాలు లేకపోవు జ్ఞానభ్రాంతిపోయినా విడువబట్టదు. జ్ఞానభ్రాంతిపుండెనా కర్మాలు విడిచినాపోవు జ్ఞానమే కర్మాలకు మూలం గుర్తెరిగితేకాని కర్మాలు చెయ్యదుగనుక గాఢనిద్రలో మూలం లేని యీ గుర్తెరిగేశరీరం యేమీలేదు. అప్పుడు గుర్తెరిగే జ్ఞానంలేదు. కర్మాలు లేవు. వ్యవహారమేలేదు సరేకదా సార్వకాలం ఆలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు లేకవున్నవారికి వ్యవహారం లేదుకదా.

శిష్యు॥ వ్యవహారం లేనేలేదు.

గురు॥ శరీరంలేకుంటె యేమీలేదు. వుత్తబట్టబైలే యేమీ లేనిదానిలో యేమీలేదు గదా.

శిష్యు॥ యేమిలేదు.

గురు॥ యీ శరీరంతోటె జ్ఞానకర్మాలు శరీరంలేకుంటె జ్ఞానమే లేదుగనుక కర్మాలు పుట్టనేపుట్టవు. అందుకే గురువాక్యంకంటె దొడ్డది యేమీలేదు. యేమీలేదనేటందుకు మూలం యేమీలేదు. వ్యవహారమే లేదుగనుక గురువులు శిష్యులకు యేలాగు తెలుప.

గురుసేవ చెయ్యంగ చెయ్యంగా జాడదొరకదు.

జాడదొరికినా వ్యవహారమేలేదు.

అందరివలెనె వుంటాడు.

మూలంలేని యీగుత్తెరిగే శరీరం యేమీలేదు.

సార్వకాలం శరీరంలేక వున్నవారుగనుక వ్యవహారానకు మూలం యేమీలేదు. అనిదృష్టం వున్నవారికి. వున్నది అని అనేటందుకు మూలం యేమీలేదు.

పుట్టని చావనిది మొదలు కొనలేనిది తనకుతానే స్వతసిద్ధమై చలించక సార్వకాలం వకటీరే వున్నది.

సకల దేశాలయందు, సార్వకాలాలయందు, సమస్తమైన వస్తువులయందు శరీరంలేకనే క్రియాశూన్యమై తానుచెయ్యక చేయించక సార్వకాలం భోగంచెయ్యక వక్కటైన వికారంలేక శాశ్వితంగా వున్నది.

శిష్యు॥ వ్యవహారం లేనిదానిలో వ్యవహారంవున్నట్టు మూలంలేని యీ గుత్తెరిగే శరీరంచేత తోచివుండె యిపుడు గురుకటాక్షంచేత యీ శరీరానకు కలలోవచ్చిన శరీరానకుకూడా మూలం యేమీలేదు అని చెప్పిరి.

గురు॥ దేనికి మూలం యేమీలేదని చెప్పిరి.

శిష్యు॥ కొనకు కలలోవచ్చిన శరీరాలు యెక్కడికి ప్రవేశించినావో అక్కడికే ఈ శరీరాలు పోయెనని చెప్పిరి. చెప్పితె రెండు సమానంవలెనే వుండే మొదలు యేమీలేదని నిశ్చయమాయె వున్నపుడు వున్నవి అని నాకు తోచివుండే ఆతోచటం కలలో వచ్చినవి. వీటివలెనె యదార్థంగా వుండి వ్యవహారంచేసి వెంటనే యేమీలేదాయె.

ఆలాగే యీశరీరాలయొక్క యునికి అని గురుస్వామి తెలిపితే ఆవునికి యీవునికి సమానంగా వున్నట్టెవుంది కొంచమైన యెక్కువ తక్కువ వున్నట్టు తోచదాయె యిఘ యేమిఅంటే అనేక భ్రమలు కద్దు కలలో సమానమని తెలిపితె చులకంగా వున్నట్టువుండెగాని మూలంలేని యీ గుత్తెరిగే శరీరం కలలో శరీరం మేలుకుంటె తనకుతానే యేమీలేదు అని నిశ్చయంవున్నట్టు కావలెనని నాకు భ్రాంతికద్దు.

గురు॥ కలిగితె ఆలాగె అయ్యా యీశరీరానికి మూలంలేదు అని దృఢం వున్నదికదా వున్నపుడు నిబద్ధి అనుకోవటం భ్రాంతియేకదా.

శిష్యు॥ భ్రాంతే.

గురు॥ నిత్యం కలలోవచ్చిన గుర్రాలు, యేనుగులు. లొట్టిపిట్టలు, వున్నావి.

శిష్యు॥ యేమిలేదు.

గురు॥ ఆలాగే మూలంలేని యీ గుతేఁరిగే శరీరం యేమిలేదు అని నిశ్చయంవుంటెచాలు పుట్టనిచావనిది తనకుతానే స్వతసిద్ధమై వున్నది గనుక ప్రయత్న మేమిలేదు.

శిష్యు॥ మూలంలేని యీగుతేఁరిగేశరీరం యేమీలేదు. అని ధృడం వుంటె యేమిటిచేత ప్రయత్నం చెయ్య.

గురు॥ యేప్రయత్నాలకు మూలం యేమీలేదు. సకలకర్మాలకు మూలం మూలంలేని యీ గుతేఁరిగేశరీరమేకాని రెండోది యేమీలేదు.

పుట్టనిచావని బట్టబయలుకు వక్కటైన భ్రాంతిలేదు. భ్రమకు మూలంకల కల కల్పనగాకుంటె శరీరమే లేదుగనుక భ్రాంతిలేదు. యెపుడు శరీరంలేకుంటె అప్పుడే భ్రాంతిలేదు.

గాఢనిద్రలో మూలంలేని యీగుతేఁరిగే శరీరం యేమీలేదు గనుక వ్యవహారమేలేదు.

శరీరం రాగానే కలసిద్ధం.

యీకలలోనే అనేకభ్రాంతులు సిద్ధం.

గుతేఁరుగగానే భ్రమ పుడుచుంది.

భ్రమవలన కర్మాలుచేస్తాడు.

శరీరంవలన గుతేఁరుగుటం కర్మాలు పుడుచావి.

యీ వక్క శరీరంలేకుంటె కర్మాలులేవు జ్ఞానం లేదు.

జ్ఞానానకు కర్మాలకు మూలం శరీరమే.

యీశరీరానకు మూలం యేమీలేదు.

యేమీలేని శరీరం యేమిచేసినా యేమీలేదు.

శరీరంచేసిన కర్మాలునిబద్ధి అయితె గుతేఁరిగేది సార్వకాలం వుండవలె.

సార్వకాలం గుతేఁరిగేదివుంటె కర్మాలువుండవలె.

అందరివలెనె వుంటాడు.

మూలంలేని యీగుతేఃరిగే శరీరం యేమీలేదు.

సార్వకాలం శరీరంలేక వున్నవారుగనుక వ్యవహారానకు యేమీలేదు. అవిదృశ్యం వున్నవారికి. వున్నది అని అనేటందుకు యేమీలేదు.

పుట్టని చావనిది మొదలు కొనలేనిది తనకుతానే స్వతసిద్ధం చక సార్వకాలం వక్కతీరే వున్నది.

సకల దేశాలయందు, సార్వకాలాలయందు, సమస్తమైన యందు శరీరంలేకనే క్రియాశూన్యమై తానుచెయ్యక చేయించక కాలం భోంచెయ్యక వక్కటైన వికారంలేక శాశ్వితంగా వున్నది.

శిష్యు॥ వ్యవహారం లేనిదానిలో వ్యవహారంవున్నట్టు మ యీ గుతేఃరిగే శరీరంచేత తోచివుండె యిపుడు గురుకటాక్షం శరీరానకు కలలోవచ్చిన శరీరానకుకూడా మూలం యేమీలే చెప్పిరి.

గురు॥ దేనికి మూలం యేమీలేదని చెప్పిరి.

శిష్యు॥ కొనకు కలలోవచ్చిన శరీరాలు యెక్కడికి ప్రవేశి అక్కడికే ఈ శరీరాలు పాయెనని చెప్పిరి. చెప్పితె రెండు సమా వుండే మొదలు యేమీలేదని నిశ్చయమాయె వున్నపుడు వున్న నాకు తోచివుండే ఆతోచటం కలలో వచ్చినవి. పీటివలనె యీద వుండి వ్యవహారంచేసి వెంటనే యేమీలేదాయె.

అలాగే యీశరీరాలయొక్క యునికి అని గురుస్వామి చెవునికి యీవునికి సమానంగా వున్నట్టైవుంది కొంచమైన తక్కువ వున్నట్టు తోచదాయె యిఘ యేమిఅంటే అనేక భ్రమ కలలో సమానమని తెలిపితె చులకంగా వున్నట్టువుండెగాని మ యీ గుతేఃరిగే శరీరం కలలో శరీరం మేలుకుంటె తనకుతానే లే అని నిశ్చయంవున్నట్టు కావలెనని నాకు భ్రాంతికద్దు.

గురు॥ కలిగితె అలాగె అయ్యా యీశరీరానికి మూలంచే దృశం వున్నదికదా వున్నపుడు నిబద్ధి అన్యోన్యవటం భ్రాంతియేకద

శిష్యు॥ భ్రాంతే.

గురు॥ నిత్యం కలలోవచ్చిన గుఱ్ఱాలు, యేనుగులు. లొట్టిపిట్టలు, వున్నావి.

శిష్యు॥ యేమిలేదు.

గురు॥ అలాగే మూలంలేని యీ గుత్తేఱిగే శరీరం యేమిలేదు అని నిశ్చయంవుంటెచాలు పుట్టనిచావనిది తనకుతానే స్వతసిద్ధమై వున్నది గనుక ప్రయత్న మేమిలేదు.

శిష్యు॥ మూలంలేని యీగుత్తేఱిగేశరీరం యేమీలేదు. అని ధృఢం వుంటె యేమిటిచేత ప్రయత్నం చెయ్యి.

గురు॥ యేప్రయత్నాలకు మూలం యేమీలేదు. సకలకర్మాలకు మూలం మూలంలేని యీ గుత్తేఱిగేశరీరమేకాని రెండోది యేమీలేదు.

పుట్టనిచావని బట్టబయలుకు వక్కటైన భ్రాంతిలేదు. భ్రమకు మూలంకల కల కల్పనగాకుంటె శరీరమే లేదుగనుక భ్రాంతిలేదు. యెపుడు శరీరంలేకుంటె అప్పుడే భ్రాంతిలేదు.

గాఢనిద్రలో మూలంలేని యీగుత్తేఱిగే శరీరం యేమీలేదు గనుక వ్యవహారమేలేదు.

శరీరం రాగానే కలసిద్ధం.

యీకలలోనే అనేకభ్రాంతులు సిద్ధం.

గుత్తేఱుగగానే భ్రిమ పుడుచుంది.

భ్రమవలన కర్మాలుచేస్తాడు.

శరీరంవలన గుత్తేఱుగుటం కర్మాలు పుడుచావి.

యీ వక్కశరీరంలేకుంటె కర్మాలులేవు జ్ఞానం లేదు.

జ్ఞానానకు కర్మాలకు మూలం శరీరమే.

యీశరీరానకు మూలం యేమీలేదు.

యేమీలేని శరీరం యేమిచేసినా యేమీలేదు.

శరీరంచేసిన కర్మాలునిబద్ధి అయితె గుత్తేఱిగేది సార్వకాలం వుండవలె.

సార్వకాలం గుత్తేఱిగేదివుంటె కర్మాలువుండవలె.

కర్మాలు జ్ఞానం రెండు నిబద్ధి అయితే శరీరం శాశ్వతంగా వుండవలె.

వుండనేవున్నది అంటె కొడుక్కి నొప్పివస్తె తండ్రి మంచంవద్ద కూద్చుండి ఆపదపడవలె తల్లి ముత్తైద అయి వుండవలె.

శిష్యు॥ ఛీ ఛీ అప్రసంగం విడువండి యీశరీరానకు మర్యాదలేదు.

యేమిలేనిదిగనుక యేమీలేని శరీరానకు యేమీలేని శరీరమే మూలము వున్నదని అందరు భంగపడ్డారు.

యీశరీరానకు మూలంవున్నదని అందరు మొరిగేమాత్రమేకాని యెవ్వరిమాట ముందరపడదు.

స్వామి భోంచేస్తాడని నైవేద్యాలు చూపుదురేకాని అవ్వి భోం చెయ్యటమే నిబద్ధి అయితే భోంచేసేదానికి పెట్టక.

బలుపపురాతికి యెందుకుచూపవలె కేవలం నల్లసరపుగుండుకు యెందుకు చూపవలె.

కటెకు యెందుకు చూపవలె

ప్రతిమ నిబద్ధి అయితే ప్రత్యక్షంగా శరీరంవుండగా యెదుటి కర్మాలులేని రాగిప్రతిమకు యెందుకు చూపవలె.

రుద్రాక్షకు యెందుకుచూపవలె.

శరీరంలేనిది మొండిది అని యెవ్వరికి తెలియక శరీరాన్ని గూర్చి జ్ఞానభ్రాంతి కర్మభ్రాంతి తగిలింది.

గురు॥ మూలంలేని యీ గుత్తెరిగే శరీరం యేమీలేదు అని నిశ్చయంగలవారే పరిపూర్ణులు,

మూలంలేని యీ గుత్తెరిగే శరీరం యేమీలేదు అని యీలాగం అలాగేనడిస్తె వారికి శరీరం వున్నది.

అన్నివిడిచినా వున్నది.

అన్నిచేసినా వున్నది.

కొన్నిదొడ్డవి, కొన్నిచెడ్డవి అని మంచివి గ్రహించి చెడ్డవి విడిచినా వారికి మరిఘట్టిగా వున్నది.

శిష్యు॥ అలాగైతె మరి యీలాగునడువ.

గు॥ చడిచేది యేమీ మూలంలేని యీ గుత్తెరిగే శరీరం యేమీ లేదు అని ధృడం వుండవలె.

శి॥ వుంటే.

గు॥ మూలం యేమీలేదుఅని తనకుతానే ధృడం అవుచుంది.

ఇతి శ్రీ శివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే
జ్ఞాన జ్ఞానోపాది ద్వయిదోషరహిత ప్రకరణము
నవమోధ్యాయః

శ్రీగురుభ్యోనమః

౧౦ విక్షేపావరణ ద్వయదోషరహిత ప్రకరణము.

శ్లో॥ బీజశూన్యంమనశూన్యం । శూన్యంవ్యోమాదిపంచమం
కూరాకూరాదిశూన్యంచ । శూన్యాతీతంనిరంతరం॥

గురు॥ మూలంలేని గుత్తెరిగే శరీరం యేమిలేదు అనే సిద్ధాంతమే సిద్ధాంతము.

మూలంలేని యీగుత్తెరిగే శరీరం ఆవరణంవలె నున్నది.

యీ ఆవరణం వేసేవారేకాని తీసేవారులేరు.

లేనివారు అయితే లేకుండా చేస్తారు.

వున్నవారు అయితే మూలంలేని గుత్తెరిగే శరీరానకు దరువాజకు తాళంవేశినట్టు తాళం వేస్తాడు.

నోట్లో మంత్రంవేశి చెతులో మోనిముద్ర చూపుతారు.

యింతేకాని వున్నది వున్నట్టు సూచన చెయ్యరు.

మొద్దులకు ముందరబెట్టితే భోంచేస్తారు. భోంచేశినట్టు అనుభవం.

మూలంలేని యీ గుత్తెరిగే శరీరంచాత అనుభవం కావలెనని అందరికి అభిలాష కద్దు.

మూలంలేని యీ గుత్తెరిగే శరీరంలో కొంచం సత్యమని ఆశ పడా శరీరం యావత్తు వుంచుంది.

యీ శరీరంలో కనుక్కోవలెనని యీ శరీరమే మొరపెట్టింది.

విత్తనం విడువకూడదని కపటవాక్యం నమ్మినవారు భ్రాంతిలేనివారు ఆవుతారా.

శరీరంవలన పుట్టినవి శరీరం వున్నంతసేపు చప్పట్లుకొట్టి అనేక సంకేతాలు చేతులతోటి చూపుతారు తప్పవు.

సార్వకాలం శరీరాన్ని విడిచిలేదు, పట్టుకొనిలేదు. తనకుతానే అనకొయ్యవలె తిరుగుచుండి తనకు స్వాధీనంలేదు. వున్నట్టే వుంచుంది. చూస్తూ వుండగానే యేమీలేదు గనుక నమ్మరాదు. నమ్మక మనము యేమి చేయగలము. అంటే యీ శరీరం మూలంలేనిదిగనుక తెగినగాలి పడిగవలె వున్నది.

మొదలు కొనలేని యీ బట్టబయలువలె శాశ్వతమయిందికాదు

వుండి యేమీలేదు.

యీ శరీరం తనకుతానే తండ్రి అపేక్షలేక పెద్దది అయ్యీ యేనుగు మీద యెక్కి అనేక దండుతోటి తనకుతానే వచ్చి తనకుతానే కొంతసేపు వుండి తనకుతానే యేమిలేదు.

యీలాగే హోప్రకారం తప్పున తనవంటి స్త్రీని జూచి తనకుతాను గుతెకరిగి కూడితే కడుపులోనే శరీరాకారమై పుట్టేది కద్దు.

యీ పుట్టుకకు వొక్కవిధం మర్యాదలేదు.

నానాప్రకారాలు.

మూలంలేనిదిగనుక వక్కవిధంలేదు.

అనేకప్రకాలు.

స్త్రీపురుష సంయోగంవల్లనే అని మర్యాదలేదు.

తనకుతానే వుంటావి.

తనకుతానే యేమీలేదు.

కొనకు గిట్టించేది యేమీలేదు.

శాశ్వితమైంది వక్క బట్టబయలే.

యీ బట్టబైలు వున్నది.

విజాతీయమైన శరీరం ఆ బట్టబైలుకు లేదు.

యీ శరీరమందువున్న భేదాలు ఆ బట్టబైలుకు లేవు.

శరీరం వకటే కాని దీనిలోపటవున్న పేర్లు అనేకాలు.

జ్ఞానం అని.

అజ్ఞానం అని.

యింద్రియాలు అని.

విషయాలు అని.

గుణాలు అని.

అంతఃకరణ అని.

మనస్సు అని.

బుద్ధి అని.

చిత్తం అని.

అహంకారమని.

వేదాలు అని.

శాస్త్రాలు అని.

యెన్ని అన్ని వ్రాతు. యీ శరీరంలో స్వగత భేదాలు అనంతాలు వున్నవి. తీసివేసినాకొద్ది మొలుస్తావి. వున్నవాటికి లెక్కలేదు, పోయిన వాటికి లెక్కలేదు, వ్రాయ శక్యంకాదు.

స్వజాతీయ విజాతీయ స్వగతశూన్యమైంది. యీ బట్టబైలుకు బదులులేదు.

యీ బట్టబయలుకు శరీరంలేదు గనుక స్వగత భేదాలు యెన్నటికి లేవు.

యేమీలేని బట్టబయలులో యేమీలేకవున్నారు పరిపూర్ణులు.

యీ శరీరం వున్నంతసేపు కలేకాని మరిఏమీ కాదు.

అందరు స్వప్నావస్థచేతనే వున్నారు.

జాగ్రిత అయితేనే కల.

జాగ్రత లేకమునుపు ఈ శరీరం యేమీలేదుగనుక వ్యవహారమే లేదు.

వ్యవహారానకు మూలం గుతేంరిగే జ్ఞానమేకాని మరిహోటి లేదు.

గుతేంరిగే జ్ఞానం పుట్టగానే కల సిద్ధం.

యీ కలలోనే అనేక చిత్రవిచిత్రాలు పుడుచావి. వెంటనే యేమీలేదు.

యంతవారు కలకంచూనే వున్నారు. కల రాకమునుపు మూలంలేని యీ గుతేంరిగే శరీరం యేమీలేదుగనుక మొదలు కొనలేని బట్టబయలు తనకుతానే స్వతస్సిద్ధమై చెలించక సార్వకారం శరీరంలేక వున్నదిగనుక వక్కటైన వికారంలేదు.

శరీరం లేకవున్నదే క్రియాసూన్యం. కావున పుణ్యకర్మాలు లేవు.

పాపకర్మాలు లేవు, శరీరంలేని యీ బట్టబయలు చెయ్య చెయ్యదు, చేయించా చేయించదు, సార్వకాలం వక్కతీరే. కోటిమాట్లకు శరీరంలేని గురుసాంప్రియయం కావలే, భ్రాంతి లేకపోవలే.

భ్రాంతికి మూలం. మూలంలేని యీ గుతేంరిగే శరీరమే కాని మరి హోటి భ్రాంతికి మూలంకాదు.

సార్వకాలం శరీరంలేని బట్టబయలుకు వక్కటైన భ్రాంతి వున్నదని యటువంటివాడు అనడు.

మూలంలేని యీ గుతేంరిగే శరీరానకు భ్రాంతిలేదు అంటే యిషు వంటి అవివేకుడు వివేకుడుకూడా వొప్పడు.

లేనిదానికి వున్నదన శక్యం కాదు, వున్నదానికి లేదన శక్యం కాదు.

పుట్టని చావనిది, మొదలు కొన లేనిది, రాకడ పోకడ లేనిది, సార్వకాలం చెలించక వక్కతీరుగా తనకుతానే స్వతస్సిద్ధమైవున్నది. సకల దేశాలయందు, శమ సమైన వస్తువులయందు ప్రవేసించక వెళ్లిపోక యేమీది వున్నదో అదే శాశ్వితమైంది అని నమ్మి కారణంలేక కార్యాలులేక తనకు తానే వచ్చి తనకుతానే వుండి తనకుతానే యేమీలేదు. యిషువంటి మూలంలేని గుతేంరిగే శరీరం నేను అని భ్రమచేత వున్నారుగనుక.

పుట్టని చావనిది వృద్ధిపొందనిది బక్కపడనిది పుష్టిపట్టికైన మూలంలేని యీ గుర్తెరిగే శరీరమనే మాయావరణం వుండంగా యెంత వారికి తనంతతానే తీసివేసుకోనేటందుకు శక్యంకాదుగనుక జ్ఞానమనే భ్రాంతి చేత యిచ్చావిస్తారం వుంచుంది. కొంత కర్మాలు ఆచరిస్తు వుంచారు. యింతేకాని శరీరంలేని గురుసాంప్రదాయం వున్నది అని యెరుగకా అద్వైమతనే అడవిలో పులిని దొరికించుకొన్నట్టు దొరికించుకొని గుర్తెరిగె సచ్చిదానందం నేను అని అనుకుంటూ మునుపటికంటే రాగద్వేషాలు అధికమై అడవిపట్టి శరీరమనే గృహలో పెద్దపులివలె గుర్తెరిగే చైతన్యం నేను అని లెస్స గుర్తెరిగి ఆవులు రాగానే ఆవులని గుర్తెరిగి కదలక మెదలక గుండుకింద నలికి తప్పిన పశువును దొరికించుకొని ఫలహారం చేస్తున్నట్టు యీ శరీరంలో గుర్తెరిగే చైతన్యం నేను అని నిశ్చయంగల వారు ప్రజల క్లేశపెడుచు వుంటారు.

చైతన్యం చేయదు, చేయించదు అనుకుంచు సర్వం గుర్తెరిగి తర్వాత చేస్తువుంటాడు.

మధ్యమధ్య నాకు కర్తృత్వం లేదు అనుకోంచు.

శంకరాచార్యులు వారి సిద్ధాంతం దొడ్డది దొడ్డది అనుకుంచూ నరకం అనే శరీరంలో గుర్తెరిగే చైతన్యం నేనుఅనుకొని నమ్ముకొని పుట్టలో పామువలె వకవేళ పెట్టలో పామువలె హోవేళ్ళ భుస్సభుస్స మనుకుంచూ కాలం గడిపేవారు.

యెవ్వరైన వక పెద్దలు యేమీలేదు. సర్వం వుపాధికర్మం నేను అసంగున్ని కర్మలు మిధ్య లేనేలేవు. అవిద్యా కార్యాలుని హితమైన కర్మాలు విడువరాదు. మనకు కావలె లోకసంగ్రహార్థం నాకు వున్నానరే లేకున్నానరే. చెయ్యకపోతే నలుగురు నెత్తికొడుతారు. అసంన్యారులు కొందరుమాత్రం పనికిరాదు అని అంటారు.

కాశికి పోయినమాత్రమే యెక్కువ.

గోదావరికి పోయినమాత్రమే యెక్కువ.

కృష్ణకు పోయినమాత్రమే యెక్కువ.

రామేశ్వరం పోయినమాత్రమే యెక్కువ.

గోవులది యెంతో దొడ్డ పుట్టుక.

గోవులను మించిన పవిత్ర వస్తువు లేదు.

గోమూత్రం యెంత దొడ్డది వేదాలకంటే, గుర్తెరిగే చైతన్యము కంటే దొడ్డది. యీ గుర్తెరిగేది గోమూత్రం త్రాగితేకాని పవిత్రం కాదు.

బ్రాహ్మణుడు గోవుకంటే తక్కువ.

వీడేమోయి ద్విపాద పశువు. యెంత గుర్తెరిగే చైతన్యం అనుకున్నా గోమూత్రంవలె పనికివస్తుందే? ఛీ గోమూత్రం యెక్కడ బ్రాహ్మణుడు యెక్కడ మూత్రమేకాని పురీషం పనికిరాదు. పంచగవ్యంకంటే పవిత్రం యేదిలేదు గోవుల పురీషం పనికివస్తుంది. తిన్నదల్లా అన్నమే. వెళ్లినదల్లా పురీషమేకాని మనిషిది, భ్రష్టుది, గోవులది, బర్రెది, యెడ్లది, దున్నపోతులది, మేకలది, గొర్లది పనికివస్తుంది. యిందులో గోవులది శ్రేష్టం అని శాస్త్రం (వేద) తినిపించింది, మూత్రపానం చేయించింది. శాయ రానివి యెన్నివున్నవో అన్ని శాస్త్రాలచాత మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే చేసింది.

పుట్టని చావని యీ బట్టబయలు యేమి చెప్పలేదు. యేమి చెయ్యదు. సార్వకాలం వక్కటేరే.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం తోచకముందు కేవలం బట్టబయలే వున్నది. ఆ బట్టబయలు ప్రవేసించదు. వెళ్ళిపోదు. యీ బట్టబయలులోనే అనేక శరీరాలు వస్తావి. తనకుతానే వుంచావి, తనకుతానే యేమీలేదు.

పుట్టని చావని బట్టబయలుకు జ్ఞానంలేదుగనుక కర్మాలు పుట్టాగా పుట్టవు.

జ్ఞానకర్మాలు శరీర జన్యాలు.

క్షేత్రానకు క్షేత్రజ్ఞ స్వరూపానకు భేదం లేదు.

కార్యకారణాలకు భేదం లేనేలేదు.

వచ్చిన శరీరాలు జ్ఞానంతోకూడ వచ్చినవి. జ్ఞానంతోకూడ యేమీ లేదు గనుక జ్ఞానకర్మాలు లేవు.

యీ బట్టబయలుకు రాకడలేదు పోకడ్డాలేదు.

సార్వకాలం వక్కటీరే గనుక యీ బట్టబయలే క్రియాశూన్య మయినది.

యీ బట్టబయలే పుట్టని చావనిది.

యీ బట్టబయలుకు శరీరం వున్నదని తోచాతోచదు.

శరీరం లేదు అని తోచాతోచదు.

చేసేవారికి అన్ని తోస్తావి.

శరీరం నేనుఅని చేసేవారికి తోస్తావి.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదుఅని యాలాగంటే అలాగు చేసేవారికి అన్ని తోస్తావి యదార్ధంగా.

కలలో వచ్చిన యేనుగు మేలుకుంటే యాలాగు యేమిలేదో అలాగే యీ మూలంలేని గుర్తెరిగే శరీరం యేమిలేక వున్నవారికి తోచేటందుకు మూలం యేమిలేదు. వారిది వారికే తెలియవలెగాని యితరులకు శఖ్యంకాదు. వారితో కూడ వుండిచూడవలె. వారి జాడ కనుక్కోవలెగాని లేకుంటే తెలియదు. యిది మహారస్యం. యీలాగు వున్నవారికి యిచ్చకు మూలంలేదు. యే నిర్ణయం చేసేటందుకు మూలం యేమిలేదు. వున్నది వున్నట్టుండే. యిషువంటివారే భ్రాంతికి మూలం లేనివారు.

వుపాధినుంచి అన్ని తోచివుండే.

యీ శరీరోపాధినుండి అన్ని పాయ.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం తోచినప్పటినుండి భ్రాంతి పుట్టింపె.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం కలలో వచ్చిన మనుష్యులు మేలుకుంటే యేలాగులేదో అలాగే శరీరానకు మూలం యేమిలేధు.

వున్నపుడు తన సత్తా తనకుగాని పుట్టని చావని బట్టబయలు యీ శరీరాన్ని పుట్టించిందికాదు. విడువ విడువదు.

యీ శరీరం తనకుతానే మధ్యవచ్చి మధ్యపొయ్యేది.

యీ బట్టబయలు శాశ్వితమయింది.

మొదలు కొన లేదు.

రాడా లేదు పోకడా లేదు.

పుట్టుకా లేదు చావు లేదు.

మెరుక లేదు కర్మాలు లేవు.

వక్కటయినా వికారం లేదు.

యిచ్చ యెన్నటికి లేదు.

శరీరం లేదుగనుక చలించనే చలించదు.

యీ కలలో శరీరం తోచంగానే వెంటనే క్రియాసిద్ధం.

మాటలచేత కుదురదు.

సాధనలచేత కుదురదు.

యిది యేలాగు అంటే కలలో కొన్నికోట్ల ప్రజలు వచ్చినా వున్నా అనేక చిత్రవిచిత్రాలు చేసినా అనేక పుణ్యాలు చేశినా అనేక మహాపాతకాలు చేశినా యెంత భాగ్యవంతులు అయినా దరిద్రులు అయినా యెన్ని యేనుగలు వున్నా యెందరు కొమాళ్లు వున్నా అనేక గోవులున్నా అనేక మొహరీలు మూలను రాసులు వున్నా యెంత చదువుకున్నవాడు అయినా కొత్తగా శాస్త్రాలు చేశేవాడు అయినా వెంటనే మేలుకుంటె యేమీ లేదు అని తనకు తానే యే సాధన చెయ్యకుండే యేలాగు ధృఢం వున్నదో అలాగే మూలం లేని యీ గుర్తెరిగే శరీరం కొంచమయిన లేదు.

సాధన చెయ్యకుండే ధృఢం వుంటెనా వాడే పుట్టని చావని బట్ట బయలు.

వానికి వక్కటైన వుపద్రవం లేదు.

సార్వకాలం వక్కటీరే

యెన్నికోట్ల శరీరాలు వున్నా యీలాగే.

నోట అనేటందుకు యీషత్తు శరీరం లేదుగనుక నోరు యేలాగు వుండె.

యిదే భ్రాంతికి మూలం లేని రాజమార్గం.

సార్వకాలం వక్కటీరే.

షోడశి భావం స్వప్న దృష్టాంతములు.

శిష్యు॥ అవయితే యిటువంటివారు కదలరా మెదలరా భోం చెయ్యరా యేలాగువుంటారు ?

గురు॥ కలవచ్చినమనుష్యులు మేలుకుంటె యేలాగువుంటారుయేమి.

శిష్యు॥ యీపత్తు యేమీలేదు సర్వశూన్యం అరచేతిలో బట్ట బయలు వున్నటువున్నది. ప్రజలు లేనేలేరు గనుక వ్యవహారమేలేదు.

గురు॥ యీవత్తు ఆ శరీరాలు యేలాగు యేమిలేదో అలాగే యీ మూలంలేని గుతేరిగే శరీరం యేమిలేకుండ విచారించు.

విచారిస్తె అది యిది సమమే.

నోట పరిసంగాలు మొదలుపెడితే బడి చదువు చదువుకో.

శాస్త్రాలు చదువుకో.

అనేక యజ్ఞాలు చెయ్యి.

చేయించు.

మహా పెద్దలు అనిపించుకో.

కుక్కలవలె మొరుగు.

గాడిదవలె కుయ్యి.

పందివలే చూచిందల్లా తెగబడి తిను.

ఆవుల వుచ్చ తాగు.

పేడ తిను.

కాశీ రామేశ్వరం పో.

తీర్థాలు చేస్తువుండు.

కొనకు కుక్కకు యేమిగతో నీకు ఆ గతే.

యీ భ్రాంతిలేని రాజమార్గం సాధనలచేత సాధ్యంకానిది.

విచారంచాత అతి సులభం అయింది.

మొద్దు గాడిదకొడుకులకు రెండు మొద్దులు ముందర పెడితే కుంజు కుంచూ వుంచారు.

మొద్దులకు మొద్దులే గతి.

మహా ఆస్తికులకు అతిసూక్ష్మ ప్రజ్ఞావంతులకు దృష్టాంతం యేలాగు

వున్నదో అలాగు తాత్పర్యం చేసుకొని మహాగుహ్యం మహారహస్యం వుత్కృష్టమయిన గుహ్యమని యవ్వరితో ప్రపంచముచ్చట ఆడక పార మార్ధపు ముచ్చట ఆడక మహాయుక్తిచొప్పున కాలం గడిపినవాడు భ్రాంతి లేనివాడు.

యిది అద్వైతంవలె లేదు లేదుఅని యెగబడి చేసే మార్గంకాదు.

గుత్తెరిగే జ్ఞానం నేనుఅని కర్మాలు లేనేలేవు అని యెగబడి చేసే రాక్షస కృత్యం కాదు.

తత్వము దొడ్డదిఅని యిరువది అయిదోది గుత్తెరిగే క్షేత్రజ్ఞ స్వరూపమనే విద్యాస్వరూపము నేను అని చేసేది అవిద్యఅని యెగబడి చేసినట్టు కాదు.

యిరువది ఆరవది యెటువంటిదో అటువంటిదాన్ని కనుకొని శాంతిచేత వున్నవాడే కృతకృత్యుడు.

శ్రద్ధామార్గం కావలశినదానికి గురుకులవాసం చెప్పినట్టు దృష్టాంతం చాత సూచన చేస్తే దార్ష్టాంతికాన్ని వుండజూచుకొని శాంతిచేత వున్నది వున్నట్టూ పడితేసరి.

కలలో వచ్చిన శరీరాలు చూస్తువుండంగానే యేలాగో అలాగే మూలంలేని యీ గుత్తెరిగే శరీరాన్ని తాత్పర్యం చేసుకోవలెను.

అటుతర్వాత తాత్పర్యానకు మూలం వుండదు.

వడ్లు దంచినట్లు దంతామంటె మెద్గదు.

సాధ్యంకాదు.

అగ్నిహోత్రాలవలె మందిచేత మధించినట్టు కాదు.

కాశీనుంచి కావడి మోసుకొని రామేశ్వరం పోయినట్టుకాదు. అప్పు చేసి అన్నం దానంచేసినట్టుకాదు.

వున్నది వున్నట్టు పడే యుక్తి కనుకొని సార్వకాలం శరీరం లేని వారిది జన్మభ్రాంతి లేనిమార్గం.

ఇతి శ్రీ శివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే నిక్షేపావరణ వ్యయచోపరహిత ప్రకరణము దశమోధ్యాయః

శ్రీగురుభ్యోనమః

౧౧॥ క్షేత్రక్షేత్ర ద్వయదోషరహిత ప్రకరణము.

శ్లో॥ జగదాఖ్యమహాస్వప్నే । స్వప్నాత్స్వప్నాంతరంవ్రజేత్
రూపంత్యజతినో శాంత । బ్రహ్మశాంత్రిత్యబృంహితం

గురు॥ మూలంలేని యీ గుత్తెరిగే శరీరం యేమీలేదు అని సిద్ధాంతమే రాద్ధాంతము.

మూలంలేని యీ గుత్తెరిగే శరీరాన్ని తాత్పర్యం చేసుకొని వున్నట్టు పడేయుక్తి కనుక్కొని సర్వకాలం శరీరం లేకవున్నవారికి జన్మ భ్రాంతి లేనిమార్గం యిది. శాస్త్రాలు చదువుకున్నవారు దున్నిన యెద్దు వంటివారు. వేదం చదువుకొన్నవారి నోరు దంచిన రోలు మెదిగినట్టు. మెదిగే మాతమేకాని దృష్టాంతంచొప్పున దార్ష్టాంతంగా వుండచూచుకొనే సామర్థ్యంకాదు.

యీ శరీరం యెన్ని చదువుకొన్నా చదువుకొనిది దొరకదు.

కుక్కలవలె కూసేది నక్కలవలె వదిరేది యింతేకాని కలలో యెన్ని చదువులు చదువుకొన్నా మేలుకుంటే యేమీ చదువు లేదు. ఆలాగే గురుసూచన చెయ్యంగానే దృష్టాంతం తనకుతానే యేమీలేదు అని ధృఢం అయినట్టు అయి ధృఢం యేమిలేకపోయినా యెప్పటి శరీరం లేని యీ బట్టబయలు చెలించక తనకుతానే స్వతస్సిద్ధమై వుంచుంది, యీ బయలేకదా అని చూస్తువుండెనా యెప్పటి కోతిచాష్టలు తప్పవు. మునుపటివలెనే (జీవాఖ్యక్షేత్రోపాధి) అనే దోషరూపం అయివుంటాడు.

శ్లో॥ జీవఃసర్వమలంజ్ఞాత్వా । జ్ఞానద్రష్టాతిముహ్యతి॥
శ్లో॥ క్షేత్రజ్ఞాఖ్యజీవోపాధిః॥

పుట్టనిచావని అచలము తానేనని అవివేకంచాత కట్టుకొని నేను యెరుగుదును అని కర్మాలు చేస్తాను.

శ్లో॥ సంయోజ్యం చవివేకేనజానామీతి । ప్రవర్తతేక్షేత్రజ్ఞాఖ్య ।
శ్లో॥ జీవోపాధివిలయేసతి కేవలోభవతి॥

అదే తత్వాతీతం జగత్తు తత్వస్వరూపమే తత్వాతీతం మహా గుహ్యం । పరమరహస్యం॥ అందుకే ద్వైతాద్వైతరహిత పరమతత్వం అనే సాజ్ఞ.

తత్వాతీతం యిరవై ఆరోది.

అదే శరీరం లేనిది.

అదే పుట్టనిచావనిది.

అదే మొదలు కొన లేనిది.

అదే రాకడపోకడ లేనిది.

తనకుతానే స్వతస్సిద్ధమై చలించకవున్నది.

సార్వకాలం యేకప్రకారమే.

శరీరం లేనిదిగనుకనే సకలదేశాలయందు జ్ఞానకర్మాలయందు భ్రాంతి లేక వక్కతీరుగా వున్నది.

అదే సార్వకాలాలయందు మోక్షభ్రాంతి బంధభ్రాంతి లేక వక్కటైన వికారంలేక ప్రవేసించక వెళ్లిపోక పెద్ద గుట్ట కదలకవున్నట్టు సర్వత్రా దట్టముగా యెడతెగక వున్నది.

అందరికి అది కావలెనని అపేక్ష కద్దు.

దానికి యెవ్వరిమీద అపేక్షలేదు.

అందరూ నాయందే వుండి నన్ను కనుక్కోలేరు. అన్ని సాధనల చాత కట్టుబడి జ్ఞానభ్రాంతిచాత కట్టుపడి కర్మాలు తరంగాలవలె పుట్టినా కొద్ది తీసివేసుకుంచు దేహాభిమానంచాత గురువులనే మాట మాత్రమైన తలవక సమస్తదేశాలయందు శరీరం లేకవున్న గురురూపాన్ని ఛీ అని ఛీ అని ఉపేక్షచేశి చచ్చిన గురువుల పేర్లు చెప్పుకొని లెస్సవండుకొని మా గురువు సమస్తమైన దేశాలయందు పిపీలికాది బ్రహ్మపర్యంతం సకల దేశాలలో వుండి సమస్తం భోంచేస్తాడు. అగ్నిహోత్రం వంటివాడు సమస్తం తింటాడు సకలమయినవి తాగుతాడు. వారికి పాలువక్కటే సురా వక్కటే. వారు సకలశరీరాలలో వున్నారు. వారు గుతేరిగే చైతన్య స్వరూపులు.

యిన్ని తిప్పలు పరబ్రహ్మకే గుతేరిగే చైతన్యం పరబ్రహ్మగనక

గుత్తెరుగక వక్కటైనా తినడు వక్కటైన తాగడు సర్వం గుత్తెరిగే చైతన్యమే. యిషువంటి గురువు మా గురువు. మా గురువు అని వేషదార్లు చెప్పుకుంటారు. మా గురువు మహాదొడ్డవాడు, రామోపాసకుడు, వారి ఆచారం సార్వకాలం మడితోటే వుండేది. సార్వకాలం దంచేవాండ్లు నూకలు బుక్కుచున్నట్లు సార్వకాలం నోరు వూరికే వుండదు. యేదైన ఒక పారాయణ చేస్తుండేది. సార్వకాలం దేవునిమీద చింతే

దీపారాధన యేలాగు గడిచి.

భక్ష్యభోజ్యాలు యేలాగు జరిగి అని చింత.

సంసారం నెత్తికొట్టినారు.

"దేవతాశేషం క్షుదాశాంతి" అయితే సరి.

యేమయినా భక్తి దొడ్డది. జ్ఞానం వున్నది అన్న నేనేజ్ఞానం. లేదు లేదు అన్నా నేనే జ్ఞానం స్వభావికమే భక్తి దొడ్డది అని నెత్తికొట్టినారు. స్వామికి వుత్సవం నడిచితే సరి.

శిష్యు॥ యిషువంటి వేషధార్ల జోలియేమి. యీ కలలోనే అనేక వింతలు తోచిపాయె. యదార్థంగా భ్రాంతిలేని మార్గం సూచన చెయ్యండి.

గురు॥ చేస్తా విను యీ కలలో వక్కమనిషివచ్చె. వచ్చి కొంతసేపు వుండె. వెంటనే చూస్తువుండగానే యేమీలేదు. యిది నీకు దృఢమా అనుమానమా.

శిష్యు॥ దృఢమేకాని కలలో వచ్చినవి అయోనిసంభవులు. ఇప్పుడు యోనిసంభవులు యేలాగుఆయ.

గు॥ కలలోనే స్త్రీపురుషసంయోగము లేదా, పెద్దవారుకారా, వడుగులుకావా, వివాహములుకావా, మళ్ళా కొడుకులు బిడ్డలు పుట్టరా, దొరతనం చెయ్యరా, బిక్షం యెత్తరా.

శిష్యు॥ దానికిమూలం యేమీలేదు.

గురు॥ దీనికి మూలంయేమీలేదు. నీకు యేమైనాయెక్కువతక్కువ తోచేనాచెప్పు. భ్రాంతి మేలుకున్నదాక తప్పదు. వున్నంతసేపు యీ కల నిబద్ధివలె వుంచుంది. వెంటనే గుత్తెరుగుచుండగానే యేమీలేదు.

అది వున్నపుడు అలాగే గర్భితమయింది నీవే గుర్తెరుగుదువు. కొనకు చస్తే యేమీ లేదని నీవే గుర్తెరుగుదువు కలకు దీనికి యెక్కువతక్కువ యేమి.

శిష్యు॥ యేమీ యెక్కువతక్కువ లేదు.

గురు॥ సరేకదా నీకు వొక్క భ్రాంతివున్నది. అది పోకడ పెట్టు కుంటివే నీకంటే అధికులు లేరు.

శిష్యు॥ అది యెటువంటిది సూచనచెయ్యండి.

గురు॥ చేస్తాగాని యెక్కువ ప్రసంగాలు చెయ్యవుగదా.

శిష్యు॥ యింత నీకు భయమేమి? ప్రసంగం పుట్టకుండా సూచన చెయ్యండి.

గురు॥ నేను సూచన చెయ్యంగానే యేమీ నీవు ప్రకనుకోవాలె.

శిష్యు॥ వున్నట్టు చెప్పితే యెటువంటి మొద్దుకూడ వినంగానే తనకు తానే తోస్తుంది.

గురు॥ నీమాట సరేకానీ యీకలలో వచ్చిన శరీరాలు మనకిప్పుడు యిప్పుడు కానుపించే శరీరాలు సమానమా యెక్కువతక్కువా.

శిష్యు॥ యేమీ యెక్కువతక్కువ లేదు యిది వకమాటిదే.

గురు॥ యిది అందరికి యెరుకేకదా.

శిష్యు॥ యెరుకే.

గురు॥ అట్లైతే నీవు యేమి.

శిష్యు॥ నేనా నేను యీ మూలంలేని గుర్తెరిగే శరీరం.

గురు॥ కలలో వచ్చిన శరీరాలకు మూలం యేమీ లేదు.

శిష్యు॥ యెవ్వారిసత్తాచేత వున్నది.

గురు॥ కలలో వచ్చిన శరీరాలు యెవ్వారి సత్తాచేతవున్నవి. వాటికవ్వే వీటి సత్తా యెవ్వారికిలేదు వాటివలె వీటికి యెవ్వారిసత్తాలేదు. వీటికి యివ్వే యీ శరీరాలు యెవ్వరు రమ్మనేవారు లేరు పొమ్మనేవారు లేరు వుండుమనేవారు లేరు విచారించని మహాత్ములు వీటికి మూలం వున్నదని భ్రాంతిచేత వున్నారు. విచారిస్తే అందరికి మూలం లేదని యెరుకే.

శిష్యు॥ అట్లయితే కలలో వచ్చిన శరీరంవంటిదే యీ కానుపించే

శరీరం. కానుపించే శరీరంవంటిదే కలలో వొచ్చిన శరీరం.

గురు॥ యేలాగైనా నాకుంటే కలలో వచ్చిన శరీరంవంటిది అయినా యేమీలేదు. మనకు కానుపించె శరీరాలవంటిది అయినా యేమీలేదు.

శిష్యు॥ అట్లయితే నీకు శరీరం వున్నట్టా లేనట్టా.

గురు॥ నాకా. కలలోవచ్చిన శరీరం మేలుకుంటే వున్నట్టా లేనటా.

శిష్యు॥ మేలుకుంటే యేమీలేదు.

గురు॥ కొంచమైనలేదు యేమీలేదు యీ శరీరం యేమిలేదు.

శిష్యు॥ యిపుడు చస్తేనా.

గురు॥ ఛీ యెపుడు విచారిస్తే అపుడు గురుకటాక్షంచాత యేమి లేదు. నిబద్దేనా ?

శిష్యు॥ నిబద్ధే.

గురు॥ యిందుకు అనుమానమేమి.

శిష్యు॥ కొందరూ చస్తే యేమిలేదంటారు అలాగయితే గురుస్వా యీనుకు విచారణకు ఫలమేమి చచ్చిన తరువాత భ్రాంతిరహితమెవరికి.

గురు॥ ఛీ అదిమాటకాదు. చచ్చేది యేమి మొదలు యేమీలేదు [illegible] యేమీలేదు.

శిష్యు॥ యీలాగు అందరికి సమానమే.

గురు॥ గురుమూలంగా విచారించినవారికి యెపుడు విచారిస్తే అప్పుడు మూలంలేని యీ గుర్తెరిగే శరీరరం యేమీలేదు.

శిష్యు॥ య్యీలాగు సరేసరే. యిందుకు అనుమానం లేదుగాని గురుస్వామీ నాకు రెండబద్ధాలు తోస్తావి.

గురు॥ యేవేవి.

శిష్యు॥ సుషుప్తి అనేమాట మరణం అనేమాట అది యేలాగు ?

గురు॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేకుంటే యేమో.

శిష్యు॥ సరే అది జాడే.

గురు॥ సుషుప్తిమరణము అని మంది కల్పించినారు. యింతేకా

వున్నది వకటే. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వున్నంతసేపు కలే గురుమూలంగా కలలో వచ్చిన శరీరాలు మెరుకతోటి వుండగానే యేమి లేదు అని తనకుతాను యేలాగు దృఢమో అలాగే గురుమూలంగా మూలంలేని యీ గుర్తెరిగే శరీరము యేమిలేదుఅని తాత్పర్యమాయెనా అదే మేలుకొనుట యింతేకాని వకటయినా అవస్థలేదు. స్వప్నావస్థ గురుడు మేలుకొలిపితే అదే జాగ్రత. ఇంతేకాని నాలుగు అవస్థలు లేవు. యీ శరీరం వకటే నాలుగు శరీరాలు అనుట అబద్ధం. మూలంలేని యీ గుర్తెరిగే శరీరము స్వప్నావస్థ గురుకటాక్షంచేత మేలుకుంటే అపుడే జాగ్రత యింతేకాని యెక్కువ ముచ్చట్లు యేమీలేవు.

శిష్యు॥ స్వామీ నాకు చాలు మీరు కష్టపడితిరి శిష్యుడు మొద్దు యేమో అని మహా భయపడితిరి. యిటువంటి ముచ్చట యెవ్వరికి దృఢం కాకపొయ్యేని అని మీరు భయంవిడవండి యెంత మొద్దులయిన అనాయాసంగా తనకుతానే దృఢం అవుచుంది.

గురు॥ ఏమయినా ఆయాసమున్నదే.

శిష్యు॥ అతిసులభం యిటువంటి సులభం యెన్నడు వున్నదని వినలేదు. మహాకఠినం వున్నదని విన్నా. అనేక సాధనలువిన్నా. కొన్ని నేను చేసినా. యిప్పుడు విచారించుకుంటే గట్టుకు మోసిన కట్టెలవలెనుంటే వకటి సాధన అక్కరకు రాకపాయ. సముద్రం కాళ్లచేత నడిచిపోయినట్లు ఆయ.

గురు॥ శాభాసు.

శిష్యు॥ గురువు అంటే యీలాగు వుండవద్దా.

గురు॥ శాభాసు.

శిష్యు॥ అయ్యా సత్యం యెవ్వరూ నమ్మరు. అబద్ధాలు మహానిబద్ధి అనిపిస్తుంది. వారు యెంతోవారు అనిపిస్తుంది. వున్నది వున్నట్టే సాధనలేకుండ అనాయాసంగా చెప్పి సూచన చేసినవారికి ప్రమాణ యిత్తామంటే ఔ వారికి యేమీగావలె. మనకు ఏమిగావలె. మనకు యేమి వున్నది ఎక్కడికక్కడనే అనిపిస్తుంది. యెన్నడైన స్వయంపాకమైన

యిత్తామంటే అనుకూలపడదు. అబద్ధాలు చెప్పినవారి ఖర్మం మంచిది గనుక మనకు బుద్ధి పుట్టింది. వారికే ప్రాప్తివున్నది. బహువిద్యాభ్యాత్ నై అన్నమాట యధార్ధంవలెనున్నది. అదియేమోకాని అధికులకు ప్రయత్నం చేసినా వారికి ముట్టదు. యిదియేమోకాని వారికే ప్రాప్తిలేదో మనకే భాగ్యం లేనో అన్నా యీ వింత్తు తెలియదుస్వామీ నాకు చాలుచాలు

గురు॥ యింకా యేమైన అడగమనే.

శిష్యు॥ యిచ్చలేదు నేను యేమిఅడుగుదు.

శ్రవణం చేసేటందుకు మూలం యేమీలేదు.

మననం చేసేటందుకు మూలం యేమీలేదు.

ధ్యాన్నం చేసేటందుకు శరీరము కొంచమైనా లేకుండ చేశే.

యేది చేసేటందుకు మూలం యేమీలేదు.

వున్నది వున్నట్టే వుండే.

సకల నిర్ణయాలు చేసే శరీరం కొంచమైనా లేకపోయె.

వున్న బట్టబయలుకు యెరుకలేదు కర్మాలు లేవు అని అన్నపుడు అందరికె యెరుకే. శరీరంలేనిదే వుండె గనక యేమీ నిర్ణయం చేసేటందుకు మూలం యేమీలేదు. వున్నట్టు తెలిస్తే చచ్చినట్టు పడివుండవలె అనే మాట కొంచం సూటివలెనున్నది. చస్తే శరీరం యేలాగు యేమీలేదో అలాగే.

గురు॥ గురుమూలంగా విచారిస్తే కలలో వచ్చిన యేనుగ మేలు కుంటే యేలాగు యేమీలేదో ఆలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు. మళ్ళా యేమైన అనేటందుకు కలలో యేనుగ కొంచమైన యేమీలేదు గనుక ఆలాగే యీ శరీరం యేమీలేదు అని సూచన చెయ్యంగానే యెప్పటి పరిపూర్ణమే బట్టబయలు వుండే. తనకు ఆశక్యం యితరులకు యేమీ జాడ వచ్చీ యీలాగు గురుస్వామి మహత్తువున్నది. యిటువంటి గురుసాంప్రదాయం యే భాశ్యంచాత జాడవస్తుంది. చదివి చదివి చచ్చేదేకాని యే చదువు యీలాగు వ్యావహారం శూన్యం అయ్యే టట్టు పడదు.

అందుకు అందరికీ శరీరమనే బ్రహ్మరాక్షసి పట్టి.
విభూతి కొందరికి పూస్తుంది.
తిరుమణి కొందరికి పూస్తుంది.
కొందరికి భాగవతమనే గొడ్డలి పెడుతుంది.
కొందరికి నిప్పులునిండా ముద్రల్లు పెడుతుంది.
కొందరికి యేమిలేకా వుత్త నామట వుంచుచుంది.
కొందరికి కుంకుమ.
కొందరిని బోడవాండ్లు.
కొందరిని బ్రహ్మచార్లు.
కొందరిని సన్యాసుల చేసి.
కొందరిని ఆహితాగ్నులచేసి.
కొందరిని వుపాసకుల.
కొందరిని లింగధారులచేసి అందరిని మూలంలేని యీ గుర్తెరిగే శరీరమనే పరబ్రహ్మ యిన్ని తిప్పలు పెడుచుంది.
గుర్తెరిగే చైతన్యమునకు వక్కటైన వికారంలేదని అనుకుంచూ యిన్ని గుర్తెరిగే చేష్టలు చేసుకుంచూ యిదే బ్రహ్మమనే రాక్షసిని విడిపించేవాడు యెవడైనా వున్నాడో లేదో.
దేహమనే చెట్టుకు శంకరాచార్యులు అనే సన్యాసి గుర్తెరిగే జ్ఞానమనే చైతన్యాన్ని కట్టివేసినాడు.
వేశినమాత్రమేగాని వుంటే వుంచుంది. లేకుంటే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు.
కలలో వచ్చిన శరీరము మేలుకుంటే యేలాగు యేమీలేదో అలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు.
నామరూపమేలేనిది తనకుతానే స్వతస్సిద్ధమై చలించక సార్వకాలం వక్కతీరుగా వున్నది.
స్వాములవారి అద్వైతం స్వాములవారితోటే పోయినది.
ద్వైతాద్వైతరహిత పరమతత్వమే వున్నది.
యిదే మహా అద్వైతం.

దశముఖుడు వేరే శతముఖుడు వేరే అన్నట్టు యెక్కడనంటే అక్కడ బట్టబయలే వున్నది.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేకుంటే యేలాగు వున్నదో ఆలాగే వున్నది.

కాకపోతినని చింతవుండెనా శరీరం వుండనే వున్నది.

కావలెనని యిచ్ఛ వుండెనా శరీరం వుండనే వున్నది.

అయితినని నిశ్చయం వుండెనా మరి ఘట్టిగా వున్నది.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమి లేకపొయ్యేది స్వభావము.

యిటువంటి చంచలమైన శరీరాన్ని సత్యమని నమ్మి మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే నేను అని బ్రహ్మానుభవముచేత సకల అనుభవాలు చేస్తు అనుభవ వేదాంతమని ప్రసిద్ధి చెప్పుకుంటూ అచలం యొక్క జాడ యెరుగక అచలమందే వుండి అచలంలోనే సంచారము చేసుకుంటూ అచలం మాకు యెన్నటికైన జాడ దొరికేనా అని అనుకుంటూ సుఖ దుఃఖము సర్వకాలం అనుభవింపుకునుచూ వేదాంత కాలక్షేపముచేత అనేకమంది క్లేశపడుచూ వున్నారు.

శరీర లేని గురు సాంప్రదాయం కనుక్కొని సుఖదుఃఖ రహితము కావలెనని యెవరికి యిచ్ఛలేదు.

శీఘ్రంగా యేలాగు భ్రాంతిలేకపొయ్యేనని ప్రయత్నం చాయక సాధనలచేత క్లేశపడుచూ వున్నారు.

అత్యంత గురుసేవచేత అత్యంత గురుసాంప్రదాయం గలవారిని చూచి విద్వాంసులయొక్క శిష్య సాంప్రదాయం చూచి యే సిద్ధాంతం చొప్పున తగులక మహాద్వైత సాంప్రదాయం భేదాభేదరహితమైన గురు సాంప్రదాయం చూచి వారి సహవాసం దీర్ఘకాలంచేసి కనుక్కొనిన భ్రాంతి లేనివాడు అయి సర్వకాలం యేకప్రకారంగా యేలాగు వున్నాడో ఆలాగే వుంటాడు.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరముచాత సాధిత్తామంటే యిటువంటివి అనేకకోట్ల శరీరాలు సాధనలు చేసినా పరిపూర్ణం దొరకక

కొనకు కొన్నాళ్లు నేను గుత్తేరిగే జ్ఞానమనే బ్రహ్మామము సేవనుకొని సకల సుఖదుఃఖములు సకల భ్రాంతులు వదలక భంగపడి కొనకు యేమీలేక పోయినారు.

యిటువంటి దగాపనులు మా మార్గంలో లేవు.

మేము లెస్స సమాధానంగా చూచి విచారించుకొని పుట్టని దాన నిది యీ బట్టబయలు అని మేము అన్నాము.

యీ బట్టబయలుకే మొదలు కొన లేదు అన్నాము.

యీ బట్టబయలే అచలమని అన్నాము.

యీ బట్టబయలుకు యెరుక లేదు గనుక కర్మాలు పుట్టనే పుట్టవు అన్నాము యీ బట్టబయలుకు శరీరం లేదుగనుక సార్వకాలం భోంచె య్యదు అన్నాము.

యీ బట్టబయలుకు శరీరం లేదుగనుక క్రియాశూన్యమయింది అన్నాము.

యీ బట్టబయలు తనకుతానే స్వతస్సిద్ధమై సార్వకాలం వక్క తీరుగా సకలదేశాలయందు వున్నది అన్నాము.

యీ బట్టబయలే సార్వకాలాలయందు వక్కతీరుగా వక్కటయినా వికారంలేక వున్నది అన్నాము.

సార్వకాలాలు అంటే శరీరాలు రాకమునుపు యీ బట్టబయలే వున్నది.

మూలంలేని యీ గుత్తేరిగే శరీరము వుండగానూ వున్నది.

మూలంలేని యీ గుత్తేరిగే శరీరం యేమిలేకపోయినా యీ బట్ట బయలు వక్కతీరుగా చలించక సార్వకాలం వక్కతీరుగా వున్నది.

యీ బట్టబయలు గాక మరివకటి వున్నదని యీ బట్టబయలు యెరుగదు.

యీ బట్టబయలును జ్ఞానచక్షువుచేత వుండజూచినవాడు భ్రాంతి రహితుడు అవుచాడు.

శిష్యా॥ యీ బట్టబయలుకు బదులు మరియొక బట్టబయలు లేదు. అని అందరికి నమ్మికె కద్దు మనకుకూడ కద్దు. యెంతదూరంపోయినా

కేగిక అంతట దట్టంగా యెక్కువ తక్కువ లేక మనము లోకమునునే ర ముందర స్వతస్సిద్ధమైయున్నది. యిటువంటి బట్టబయలు వున్నదో అని యెటువంటి మనిషికి సంశయంలేదు.

గురు॥ యీ శరీరాలు బట్టబయలు వలన పుట్టవుగదా కదిలినా నా వ్యవహారమే లేదు. యెటువంటి గడ్డితినే వాడు అయినా యీ సులు వలన పుట్టినదనడు.

శిష్యు॥ అనమగాను యీ శరీరాలు అనేక ప్రకారాలుగా వున్నవి. గు నిర్మాణాలు ఆయె వక శరీరంవలె వక శరీరంలేదు.

యెద్దు వకతీరుగా వున్నది.
యెనుబోతు వకతీరుగా వున్నది.
గుర్రము హాతీరుగా వున్నది.
గాడిద హా తీరుగా ఉన్నది.
యేనుగ హా తీరుగా యున్నది.
లొట్టపిట్ట హా తీరుగా వున్నది.
కుక్క హా తీరుగా వున్నది.
పిల్లి హా తీరుగా వున్నది.
యెలుక హా తీరుగా వున్నది.
పంది హా తీరుగా వున్నది.
పాము హా తీరుగా వున్నది.
తేలు హా తీరుగా వున్నది.
కాకి హా తీరుగా వున్నది.
గద్ద హా తీరుగా వున్నది.

పక్షులు హా తీరుగా వున్నవి. యీ ప్రకారాన అనేక విధాలు శక్యంకాదు. యిన్ని విధాలు యెవ్వరు చేసిరి, యెవ్వరినుంచి యెవ్వరి సత్తాచేత వుండె కొనను యెవ్వరి వలన లయం అయె. యీ ు మానా సమాధానం అయ్యేటట్టు యిందరు స్వానస్థే అని సంతోష వెంటనే భ్రాంతిలేక పొయ్యేటట్టు అన్నీ సాధనలు లేక వక్కసారి కి నా స్వతస్సిద్ధం అయ్యేటట్టు మళ్ళి సంశయం వుట్టక

టందుకు మూలం యేమీలేకుండా సకల భ్రాంతులు తోచకుండా శీఘ్రంగా మాకు సమాధానం అయ్యేటట్లు దయచేసి చెప్పండి. చెప్పు చుండగానే మాకు సమాధానం కావలె మహత్వరలో శ్రవణం చెయ్యండి అనె.

గురు॥ నీకు మహాతీవ్రం.

శిష్యు॥ తీవ్రంఅంటే మీరే అనేకమాట్లు యిదేకలా యిదేకలా అని చెప్పితిరి. గనుక దీన్ని నమ్మరాదు అని తప్పున మీరే మేలుకుంటురో నేనే తప్పున మేలుకుందునో మీ వంటివార్ని యెన్నటికి చూచేము. అను కుంచూ వుంటిమి. తప్పున మీకు మీరే వస్తిరి. గనుక వేగిరం చిక్కు విందామని యిచ్ఛ వున్నది.

గురు॥ సరేకాని నేను మేలుకుంటే నేను యేమీలేదు. నీకు యేమి.

శిష్యు॥ నాకు వినిపించేవారు యేరి.

గురు॥ సరే అందుకా అల్లైతే విను. నీవు యేమి.

శిష్యు॥ నేనా మూలంలేని యీ గుర్తెరిగే శరీరమును నేను.

గురు॥ సరే యీ బట్టబయలుకు వక్కటైన యెరుక వున్నాదీ.

శిష్యు॥ దానికి యేమియెరుక. దానికి యెరుకలేదు.

గురు॥ యిన్ని శరీరాలు రాకమునుపే అది వున్నది. యీ శరీరాలు వచ్చింది యెరుగదు పోయింది యెరుగదు యిది అవాంతర దొరతనం. యీ బట్టబయలువలె శాశ్వతమయినది కాదు. దీనికి వక మూలం వున్నదిగాదు. యీ శరీరం చూచి నప్పటినుంచి అన్ని కండ్లపడుచున్నవి. యీ శరీరం యెప్పుడు యేమీలేదు. అని తనకుతానే యేదితోచదు. యీ శరీరం తనకు తానే లేకపోవలె,

శిష్యు॥ కొనకు చస్తె యేమీలేదు.

గురు॥ ఛీ అలాగు కాదు. చావు లేనేలేదు. యీ శరీరానకు మూలం యేమీలేదు. కొనకు చావు యెక్కడిది. చావుఅనే మాట మాత్రమే.

శిష్యు॥ సుషుప్తి అన్నట్టా.

గురు॥ ఛీ ఛీ ఆమాటలు విడువు. యీ శరీరం యేమిలేదు. లేకుంటె మంది సుషుప్తి అన్నారు. మళ్లా యేమిలేకపోతే మంది మరణం అని అన్నారు. యింతేకాని విచారిస్తె యీశరీరంయొక్క రాకడకు మూలం లేదు. వునికీ మూలంలేదు. పోకడకు మూలం యేమీలేదు. యీశరీము నకు స్వభావం వున్నట్టే వుండేది వెంటనేయేమీలేదు. మరి యిపుడు యెన్ని విధాల శరీరాలు చూస్తావో అపుడు కలలో యిన్నివిధాల శరీరాలు చూస్తావుగదా.

శిష్యు॥ అహ చూడనేచూస్త లెస్స గుర్తెరుగుతా ఆశరీరాలు నేను కొంతసేపు ముచ్చటాడుతాము యింకా వింత వింత అనేక శరీరాలు అనేక చిత్రవిచిత్రాలు లెస్సఅవి మమ్మెల గుతెరుగును మేము వాటిని గుర్తెరుగుదుము మాకు వాటికి కొంచమైన యెక్కువతక్కువలేదు. రెండు సమానమే గుతెరుగుచూ ఉండగానే ఆశరీరాలు గుతెరిగే చైతన్య ముతో కూడా యేమీలేదు ఆశరీరాలు యీశరీరం రాకమునుపే గుతెరిగే చైతన్యమనే జ్ఞానము అనేక చిత్ర విచిత్రమైన కర్మాలతో యీ శరీరం యేమీలేదు. కర్మాలు లేని యాబట్టబయలు యిప్పటివలెనే వున్నది.

గురు॥ యేలాగు వున్నది.

శిష్యు॥ ఆలాగే వున్నది. యీశరీరం ఆశరీరాలు యెన్నితిప్పలుపడ్డా యేమీఅనదు చూడబోతే యీబట్టబయలులోనే ప్రపంచం వున్నట్టు వున్నది.

గురు॥ ప్రపంచానకు యీబట్టబయలుకు యేమీ సంభందం లేదు.

శిష్యు॥ యీబట్టబయలు తాను చెయ్యాచెయ్యదు చెయించా చేయించదు తానేతాను అయివున్నది.

గురు॥ సరేకదా.

శిష్యు॥ సరే.

గు॥ యిపుడు నీకువక్క దృష్టాంతం చెప్పుతాను విను యీకలలో శరీరం వస్తేనే భ్రాంతివచ్చె ఆశరీరాలు యీశరీరంకంటె వేరేనా.

శిష్యు॥ యీశరీరమే అనేకశరీరాలు అయినది.

గురు॥ అయినావే మూలంలేని యీ గుర్తెరిగే శరీరానకు నానావిధ

శరీరాలు యీశరీరంవకటే వేరేతోచినవి యీశరీరంకంటే వేరేవేరేకావు యీశరీరం అనేక చిత్రవిచిత్రాలుకాలేదు. మూలంలేని యీ గుత్తేరిగే శరీరం వున్నంతసేపు చిత్రవిచిత్రపు శరీరాలుతో స్తావి యింతేకాని వచ్చేటందుకు మూలం యేమీలేదు.

శిష్యు॥ మూలంలేని యీ గుత్తేరిగే శరీరానకు కల్పించే సామర్థ్యంలేదు.

యీలాగు అవాంతర పిశాచంవలె నున్నది.

తల్లిగారి పిశాచంకాదు.

తండ్రిగారి సంభంధంవలనవచ్చిన పిశాచంకాదు.

చుట్టాలదీకాదు.

అత్తగారి సంభంధందికాదు.

కాశికిపోంగా తోవలో అడ్డంతగిలిన బ్రహ్మఅనే రాక్షసివలె బ్రహ్మరాక్షసికాదు.

మధ్య యీశలలోనే సన్యాసివచ్చి బ్రహ్మరాక్షసిని పేరుపెట్టి మందికి తగులుపెట్టి పోయినాడు.

వున్న బట్టబయలుకు గుత్తేరిగే జ్ఞానమేలేదు. గనుక నేకర్మాలు లేక పేరూవూరూలేక తనకుతానే స్వతసిద్ధమై చలించక నాత్యకాలం నక్రతీరుగా వున్నది.

యీబట్టబయలుకు శరీరంలేదు గనుక వొక్కటైనా తోచదు.

సకలభ్రమలకు మూలంలేని యీ గుత్తేరిగే శరీరం.

యీశరీరం లేనివారికి యేమితోస్తుంది అనగా

మూలంలేని యీ గుత్తేరిగే శరీరం లేని యీ బట్టబయలుకు యెలాగుతోచదో ఆలాగే దృష్టాంతం యెలాగో ఆలాగే దాష్టాంతికమని సూచనకాగానే పుట్టనిచావని బట్టబయలే వుంచుంది అని అన్నారు.

గురు॥ మూలంలేని యీ గుత్తేరిగే శరీరం లేనివారి సహవాసం చేసిచూడవలెను.

శిష్యు॥ చూస్తె యెలాగుతోస్తుంది.

గురు॥ [illegible]

శిష్యు॥ విచారిస్తె.

గురు॥ దార్ష్టాంతం సూచనచేస్తారు.

శిష్యు॥ చేస్తే.

గురు॥ తాత్పర్యం చేసుకోవలె.

శిష్యు॥ చేసుకుంటే.

గురు॥ మూలంలేని యీ గుత్తెరిగే శరీరం వున్నంతసేపు తోస్తుంది. తోస్తువున్నా కొలది భ్రాంతి విడువదు.

శిష్యు॥ భ్రాంతి విడువకపోతే విచారానకు ఫలమువేమి.

గురు॥ వున్న యీ బట్టబయలు తాను ఫుట్టదు పుటించదు. యీ బట్టబయలుగాక మరిహోటి శాశ్వతమయినది వకటైన వికారంలేనిది మరిహోటిలేదు. యీ శరీరం మధ్యనే తోస్తుంది. మధ్యనే యేమీలేదు. మూలంలేని యీ గుత్తెరిగే శరీరానకు సర్వం తోస్తుంది. యీ శరీరం యెప్పుడు యేమీలేకపోతుందో అప్పుడే యేమీతోచదు. యీశరీరాన్ని కలలో వచ్చిన యేనుగు మేలుకుంటే యేలాగు యెమీలేదో అలాగే యీ శరీరాన్ని చూడవలె అలాగు తాత్పర్యం అత్యంత శూన్యంగా విచారించవలె. విచారించక కలలోవచ్చిన యేనుగను పుణ్యానకు అమ్ము కుంటె పదివేల రూపాయిలు వస్తవని ఆశపడినా మేలుకుంటె యేమీలేదు. మూలంలేని యీ గుత్తెరిగే శరీరం చేత యేమి సాధనచేశినా కలలో యేనగను అశపడితె అమ్ముకునేటందుకు యెంత ఆశవునో ఆ అశవలెనే మేలుకుంటె యేమీలేదు. తనకుతానే దురాశ అని యెరుగు. ఆ దురాశ వంటిదే మూలంలేని యీ గుత్తెరిగే శరీరంచేత సాధిస్తా. పుట్టని చావని బట్టబయలు అన్నిఆశ వ్రారికే కలలో వచ్చినట్టు తోచింది. తానూలేదు వుండనూలేదు. యేమీలేదు. మూలంలేని యీగుత్తెరిగే శరీరానకు మూలం యేమీలేదు. గనుకా వున్నట్టు వున్నది. వున్నాగాని మూలం లేని యీగుత్తెరిగే శరీరము యేమిలేదు. అని కలతోచినది. కలలోనే యేమీలేదు అని కలలోతోచిన శరీరాలు వెంటనే యేమి చింతలేక సర్వ సూన్యమయిపోయెను గనుక అలాగే మూలంలేని యీ గుత్తెరిగే శరీరం కొంచమైనా యేమిలేకుంటె పరమ శాంతం తనకుతానే అవుతుంది.

సాధనలచేతగాదు. కల తోచినట్టు మూలంలేని యీ గుత్తేరిగే శరీరం నేను అని తోచింది.

శిష్యు॥ తోచిన మాత్రమేగాని శరీరం అయినదేను.

గురు॥ సర్వకాలం శరీరంలేని పరిపూర్ణ స్వభావముచేతనే వున్నాడు. యిల్లు యూదెవస్తే నాయిల్లు అని యీ శరీరం పోతుంది పోయి యెప్పుడైన వకవేళ నాకొడుకు అని యాదివస్తుంది. నాబిడ్డ అని యాదివస్తుంది. నా భార్య అని యాదివస్తుంది. సార్వకాలము పుట్టని చావని పరిపూర్ణ స్వభావమే సర్వకాలం యీ మూలంలేని గుత్తేరిగే శరీరమే అయివుంటే సార్వకాలం యెరుకేవ్వుండు సార్వకాలం కర్మలే చేస్తువుండు మధ్య తగులుతుంది మధ్యనే యేమిలేదు. సార్వకాలం మొదలు కొనలేని అచలమే.

శిష్యు॥ కాని మూలంలేని యీ గుత్తేరిగే శరీరం నేనేమో ఆశ పుట్టా ఆశపడితే తాను అనుకున్నట్టు యేది అయింది. తాను వకటి అనుకుంటె వున్నది హోటి రాజమార్గం వుండంగా అడవికిపోడు తోవదలె మూలంలేని యీ గుత్తేరిగే శరీరం నేనేమో అనుకున్నా యిపుడు యెంత వారు అయినా తోవతప్పేదికద్దు. యెవ్వరైన యిది బాటకాదు అని రాజమార్గంలో పడవేస్తె మళ్ళా చిల్లరతోవలు నమ్మనట్టు మూలంలేని యీ గుత్తేరిగే శరీరం యేమీలేదని చెప్పితే పుటని చావనిది మొదలు కొనలేనిది రాకడ పోకడలేనిది తనకుతానే స్వతసిద్ధమై చలించక వున్నది. సర్వకాలం యేక ప్రకారంగా వున్నది. దానికి ప్రతిబంధం మూలంలేని యీ గుత్తేరిగే శరీరమే మరిహోటిలేదు. తనకుతానే కలతోచినట్లు తనకు మూలంలేని యీ గుత్తేరిగే శరీరం తోచింది యీ తెరతీసే గురు సాంప్రదాయం కోట్లలోపల వొక్కరు వున్నారోలేరో.

గురు॥ వారి సహవాసంచేసి చూచేదాక నమ్మరాదు తెరఅయితే గాలికి యెగిరి పొయ్యేది,

శిష్యు॥ సరె సరె,

గురు॥ శరీరాన్ని గట్టిగా రాళ్లగోడవలె నిలిపినవారు కొందరు గోడవలె నిల్పినవారు కొందరు. అందుకే శంకరాచార్యుల సంద

మూసందు. మూలంలేని యీ గుత్తైరిగే శరీరమే బట్టతెరవలె వున్నది గనకా మేము పరమపదమనే వైకుంఠము బట్టతెర తీసినట్లు మూలంలేని యీ గుత్తైరిగే శరీరం లేని ఆచార్య కటాక్షంచేత నిరుహేతుక జాయమాన కటాక్షము గలిగినా యీ బట్టతెరతీస్తె అంతా వైకుంఠమే రెండో ప్రతిమ లేదు.

వైకుంఠంలోనే అనేక ప్రతిమలు వున్నవి.
వైకుంఠమును యెరుగవు.
బట్టతెర వున్నది.
తానుతీసుకోలేడు
తనకుతాను పోదు.
సామాన్యులు తీయలేరు
బట్టతెరవలె మూలంలేని యీ గుత్తైరిగే శరీరం వున్నది.
యీ తెరతీస్తె సకల దేశాలయందు యీశ్వరుడు వున్నడు.
యీశ్వరునకు కుంఠితంగాని వైకుంఠానకు వేరులేదు.
సకల దేశాలయందు వైకుంఠం వున్నది.
యెక్కడనంటె అక్కడనే విష్ణువున్నాడు.
యీ రహస్యం యెవ్వరికి తెలియవు.
విష్ణుమాయా అని ప్రసిద్ధికద్దు.
అరచేతిలో వైకుంఠం మున్నది.

ఆచార్య కటాక్షంగలిగి మూలంలేని యీ గుత్తైరిగే శరీరమనే తెర తీస్తె కుంఠితంగాని వైకుంఠం తనకుతానె స్వతసిద్ధమై చెలించక సార్వకాలం యేక ప్రకారంగ వున్నది.

యేసిద్ధాంతం నమ్మినా మూలంలేని యీ గుత్తైరిగే శరీరంలేని రాజమార్గం లేదు.

మూలంలేని యీ గుత్తైరిగే శరీరంనునిల్పి యేమి చెప్పినా ముసుపటి గాడిద వాలకంపోదు.

యిందుకే మొట్టమొదలు బట్టబయలు వున్నదిగదా అని నిత్య నూరుమాట్లు పదిదినాలు చెప్పవలె గట్టిగావున్నది అని పదకొండోనాడు

అనేనా పీడు ఘుట్టివాడే అని వాడిని దగ్గరవుండు మనవలె వుండి శేవవంచన లేక చేశేనా భ్రాంతిలేని రాజమార్గం సూచనచాయవలె మొద్దు ఆయనా వెగిరం సూచన చాయకూడదు. చేస్తె వ్యర్థం అవుచుంది వెయ్యిమాట్లకి వుపదేశం చెప్పి వుండవలె శరీరంలో కొంచం నిబద్ధి అని చెప్పెనా గురువు పుత్ర మిత్ర కళత్రాదులతోటి నిర్మూలమయి వంశక్షయమయిపోతాడు అని భరద్వాజుడు పలికినాడు యేమి అని అంటె.

స్మృ॥ సమూలోవా ఏషపరిశుష్యతి । యోఽనృతమభివదతి తస్మాన్నార్హామ్యనృతం వక్తుం॥

అని ప్రశ్నోపనిషత్తునందు వున్నది అందుకే చీ అని యెవ్వరికి అబద్ధాలు చెప్పకూడదు. అధికారి అయితే నిబద్ధి సూచనచేసేది. మూలం లేని యీ గుఱ్ఱాలరిగే శరీరానకు సార్వకాలం జగత్తుతోచే స్వభావం తనకుతానే కలతోచింది.

అందులో యెంతమంది సన్యాసులు తోచినారు యెంతమంది అనేకమయినవారు తోచినారు వారు గుఱ్ఱాలరుగే చైతన్య స్వరూపులా మరి హాం స్వరూపులా.

శిష్య॥ అందరు గుఱ్ఱాలరిగేవారే.

గురు॥ వారూ శరీరం సమానమా

శిష్య॥ యెరుకతో వుండంగానే వారు యెక్కడికి పోయిరి. యెక్కడి నుంచి వచ్చినారుగనుక యెక్కడికి పోయిరి అని చెప్పేదు. తనకు తానే తోచింది వెంటనే యేమిలేదు.

గురు॥ తనకుతానే స్వతసిద్ధమయిన బట్టబయలులో తనకుతాను వచ్చిన శరీరం శరీరమే నేను అనుకొనుచున్నది. మూలంలేని యీ గుఱ్ఱాలరిగే శరీరం వుండంగా అనేక శరీరాలు తోస్తువున్నవి. కలలో వచ్చిన శరీరాలవలెనే మూలంలేని యీ గుఱ్ఱాలరిగే శరీరం యేమీలేదు అని మేలుకుంటే యెవ్వరికి తోస్తావి. యీ గుఱ్ఱాలరిగే శరీరం యేమీలేకుంటే యేమీతోచదు. కలలో వచ్చిన శరీరాలు మేలుకుంటే యేమీలేదు అని తనకుతానే ధృఢంవున్నది.

శిష్య॥ యేమీ సాధన చెయ్యకుండానే తనకుతానే మూలంలేని

యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు అని సరిపుచ్చుకోవాలె.

గురు॥ యేమీ యెన్నడయినా కల తోచిన దేహాలు యేలాగు యేమీలేదో అలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు అని సరిపుచ్చుకున్నావు.

శిష్యు॥ సరిపుచ్చుకోలేదు.

గురు॥ యిప్పుడెట్లనా

శిష్యు॥ యీ గుర్తెరిగే శరీరం కల తోచిన శరీరం మేలుకుంటే యేలాగు యేమీలేదో అలాగే యేమీలేదుఅని అనుకున్నా. నాకు స్మారకంవచ్చు. యెవ్వరు అనుకోరయ్యా పూరికే కలవంటిది యీ సంసారం అని అనుకుంటారు.

గురు॥ అప్పటిది అప్పుడేపోయె. యీ సరిపుచ్చుకుంటే వున్న దానికి శరీరం యేమీలేదుగనుక దానికి తోచనేతోచదు. అందుకే మూలంలేని యీ గుర్తెరిగే శరీరంకు తోచిన శరీరాలు వెంటనే ఏమీ లేదు అని దృఢం వున్నట్టు వుంటే చాలు. యిందుకు యేమైన సాధన చెయ్యవలె.

శిష్యు॥ యే సాధనచేస్తే కల దోచిన శరీరాలు యేమీలేదు అని దృఢం అయింది యేమీలేదు. తనకుతానే దృఢం వున్నది. యిక్కడ దృఢంతోకూడా ఏమీలేదు అనుకుంచూ వున్నా వున్నంతసేపు వున్నట్టు వున్నవి వెంటనే యేమీలేదు.

గురు॥ అలాగే గురుముఖంగా యెప్పుడు మేలుకుంటే అప్పుడే కొంచమైన శరీరం లేక కల తోచిన దేహాలవలె వెంటనే యీ గుర్తెరిగే శరీరం యేమిలేక. యీషత్తు ఆశపడ్డా అంతా వుంచుంది. యిది రాజ మార్గం.

ఇతి శ్రీశివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే
క్షేత్రక్షేత్ర ద్వయదోషరహిత ప్రకరణము
ఏకాదశోధ్యాయః

శ్రీగురుభ్యోనమః

౧౨౪॥ ఆత్మానాత్మద్వయదోషహారత ప్రకరణం

శ్లో॥ ఆకాశం నైవమాకాశం । సర్వమస్తినచాస్తిచ
ఇతిస్థితః సమం శాంతం । యస్తస్మోపసంసుష్ఠిపత్॥

గురు॥ మూలంలేని యీ గుత్తెారిగే శరీరం ఏమిలేదు సిద్ధాంతమే సహస్రసిద్ధాంతం.

కల దోచిన దేహాలు యీ దేహాలు చుట్టాలు వీరికి వారికి స్నేహం నిత్యా వీరారు లెన్న వున్నారుగదా అని అన్యోన్య యేకా కద్దు. మీకు యేమి విపత్తులేదుగదా అని కల తోచినవారు మీకు మీరే దిక్కు మాకు మేమే దిక్కు అని వీరు వారు సమ చేసుకుంటారు.

కల॥ సరేకాని మనము చేసిన పుస్తకాలు చూస్తారుగదా.

జా॥ చూస్తారుగాని మనలోనే పోటీలు వున్నవి.

కల॥ అదేమి.

జా॥ వీరువారు సమానమే అని గులగుల పుట్టింది.

కల॥ యిక యీలాగుఅన్నా.

జా॥ మనకు మూలం యేమీలేదు. కొనకు పవేసిం స్థానం యేమీలేదు అని పుట్టింది.

కల॥ అంతా యీ కల తోచిన దేహాలు వెంటనే గదా.

జా॥ అలాగే మూలంలేని యీ గుత్తెారిగే శరీరం అని కొందరు కనుక్కొంచువున్నారు.

కల॥ యేమీ యేమీ అట్లైతే మునిగే వెళ్ళివచ్చినా యీలాగు వున్నది యే సంతోషంలేదు. యింతమర్మం యే మనలో సామి వాక్యాలువున్నారు. అట్లైతే దేవతాభ లేదా

జా॥ మీరు యేమిలేకుంటే మీకు యేమి భ్రాంతి వున్నది.

ఆలాగే మూలంలేని యీ గుణత్రితరిగే శరీరం యేమిలేదు అని సరి పుచ్చుకుంటే భ్రాంతికి మూలం యేమివున్నది.

కల॥ అట్లైతే మనపనికూడా కూడుదువేన్నకు వూడిపోయె. యిప్పటిది ఆలాగే వున్నది.

జా॥ యెంతఅయినా యీ శరీరంలో గ్రహించేనా కదలక మ మంతా వుందును. యీ దర్వాజ తగులబెట్టితే యేకబాట ఆయె.

కల॥ యిది యెవ్వరి తరం.

జా॥ మొదలు కొనలేని యీ బట్టబయలు వెయ్యిమార్లు వు దేశించి చెప్పేది. కల దోచిన శరీరాలు వెంటనే యేలాగు యేమిలేద ఆలాగే మూలంలేని యీ గుణత్రితరిగే శరీరం యేమిలేదు అని తాత్ప మయితే యిప్పటి పరిపూర్ణం తనకుతానే స్వతస్సిద్ధమై వున్నది.

కల॥ మనకు చోటుయేది మొదల శిక్యంకాకుంటా ఆయె. మ చాడీలు చెప్పినట్టు రానూ వెంటనే యేమిలేదు. మమ్ములను చు వాండ్లు మీ జాడ కనుక్కునిరి. మీరు జాగ్రతచాత వుంటారు. మి యేమిదిక్కు మాకు యేమి దిక్కు వెనక యేమిలేదు ముందర యేమి మగడులేని ముత్తైదువతనం యంతకని ఆపశరం. కాని యేలా ఆలాగు మనస్వభావమె లేదు. మనము దేనియందువున్నామో అదే పోదుగదా.

జా॥ అందరికి అదే ఆశ.

గురు॥ యేమిలేనిది యేమిలేదు వున్నదిరాదు పోదుగదా.

శిష్యు॥ సార్వకాలం వక్కతీరే దీన్ని యెంతనమ్మినా యే శీఘ్రంగా యీ బట్టబయలు వున్నదనినమ్మి మూలంలేని యీ గు శరీరం యేమిలేదు అని తాత్పర్యంచేసుకో వలెను.

గురు॥ యీ గుణత్రితరిగే శరీరంచేత లేదు లేదు అంటె ం రమే వుంటుంది కలదోచిన శరీరం కొంతవున్నదా.

శిష్యు॥ యేమిలేదు.

గురు॥ ఆ శరీరాలు యేమయిన అనుకునుచున్నవా.

శిష్యు॥ యేమీలేదు యేమి అనుకుంచావి.

గురు॥ ఆలాగు మూలంలేని యీ గుర్తెరిగే శరీరాన్ని తాత్పర్యం చేసుకుంటే పరిపూర్ణం చెలించక తనకుతానే స్వతస్సిద్ధమై వున్నది. విచారించాతనేకాని సాధనచాతకాదు. అయ్యితే శ్రమమాత్రమే.

శిష్యు॥ అయ్యితే యెందుకు శ్రమపడవలె. పుట్టనిచావని బట్టబయలు తనకుతానే స్వతస్సిద్ధమై చలించకవున్నదిగదా.

గురు॥ యీ బట్టబయలు శాశ్వతంగా వుండనేవున్నది. యిఘు యేమిఅంటే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం అగంతుకం. కల తోచి నట్టు దేహాం తోస్తుంది. యిందుకు యుక్తి.

కల తోచిన దేహాలు వెంటనే యేమిలేదు అని తనకు యేలాగు దృఢమో ఆలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు అని తాత్పర్యం అయితే సరి.

యీ రెండు దేహాలు అగంతుకాలే
కల తోచిన దేహాలు యీ దేహాలు వకటే.
రెంటికి మూలం యేమిలేదు అని తాత్పర్యం అయితే సరి.
మధ్యవచ్చి మధ్యపొయ్యే వాటికి మధ్యనే తోచింది.
మధ్యనే యేమిలేదు.
మూలంలేని యీ గుర్తెరిగే శరరం లేకుంటే యేమితోచదు.
సకల భ్రాంతులకు మూలం మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే.
శరీరంలో కొంత సత్యమని ఆసపడ్డా అంతయెప్పటివలెనే వుంచుండి.
శరీరం పుట్టకమునుపే మొదలుకొనలేని యీ బట్టబయలు తనకుతానే స్వతస్సిద్ధమై యున్నది.
వుండి తాను పుట్టదు.
రెండోదాన్ని పుట్టించనే పుట్టించదు.
సార్వకాలం చెయ్యక చేయించక తనకుతానే జ్ఞానకర్మ సాధన ద్వయంయొక్క అపేక్షలేక జ్ఞానంచేత కర్మాలచాత సాధ్యంకాక వకటే తీరుగా వున్నది.

సాధనసాధ్య పరామర్శరహితమై తనకు తానే స్వతసిద్ధమై వున్నది.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు అని తనకుతానే విచారించాక కలలో వచ్చిన శరీరాలు అటనే తనకుతానే యేమిలేదు, అని ధృఢం అయినట్టు మూలంలేని యీ గుర్తెరిగే శరీరం అలాగుకొంచమైన యేమిలేదు. అని తాత్పర్యం తెస్సలయితే యెప్పటిబట్టబయలే స్వతసిద్ధకు వున్నది.

ఆత్మ అనాత్మలనే అడవిలో వుండెనా నరఅడవితప్పదు.

సకలభ్రాంతులకు మూలం.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే గనుక యిదిద్వైతాద్వైత రహితపరమ తత్వం.

ఇతి శ్రీశివరామ దీక్షితప్రభావేవేదాంత విచారణే
ఆత్మానాత్మ ద్వయదోషరహిత ప్రకరణము.
ద్వా ద శో ధ్యా యః.

శ్రీగురుభ్యోనమః

౧౩॥ ఆత్మబ్రహ్మోపాదిద్వయదోషరహిత ప్రకరణము.

శ్లో॥ దృశ్యదర్శనయోర్లీనం । క్షణక్షణవినాశనోః ।
కేవలేదన్విషరిక్షణం । రూపనామామచేతనం॥

గురుః మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు అనేసిద్ధాంతము రాద్ధాంతము రాద్ధాంతము సిద్ధాంతము.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు అని కలలో వచ్చిన శరీరాలవలెనె యేమిలేదని సాధనలు చెయ్యండె తనకుతానే భ్రాంతి రహితం అయినా పుట్టని చావనిది రానడపోకడలేనిది జ్ఞానకర్మ శూన్యమైంది, బంధమోక్ష శూన్యమయింది భేదాభేద రహితమయింది జ్ఞానభక్తివైరాగ్యాలు శూన్యమైంది శరీరాలలో ప్రవేశించనిది వెళ్లిపోనిది సకల

దేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు తనకు తానే తనంతది రెండోది లేక తనసంభంధం శరీరాలుగాక తనకుతానే ఆ శరీరాలయందు వున్నా అనేకభేదాలుగాక సార్వకాలం భోంచెయ్యకా వుదక పానమైన చెయ్యకా సుఖ దుఃఖాలయొక్క గంధమాత్రమైనలేక మహా ద్వైతమనే నామము ధరించక నామరూపము లేక సార్వకాలం వకటైన వికారంలేక చదువుకోక మరచిపోక లింగత్రయంగాక యీలాగున్నదో ఆలాగే వున్నది యిచ్చాలేదు శరీరంలేదు గనుక.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వకటేకాని రెండోశరీరం లేదు శరీరంవున్నంతశేపు స్వప్నావస్థకాని రెండోఅవస్థలేదు వకటే దేహం వకటేఅవస్థ. నాలుగుదేహాలు నాలుగుఅవస్థలు లేవు. గురు మూలంగా దృష్టాంతంవలె తెలుసుకుంటె అప్పుడే జాగ్రత అంతపర్యంతం లేక భ్రమకు మూలంవకటే అయ్యె రెండోదియేమిలేదు అదియేదిఅంటె మూలంలేని యీ గుర్తెరిగే దేహ అయ్యే.

మూలంలేని యీగుర్తెరిగేశరీరం వున్నంత శేపూ కాశేపూ అయోని సంభవుల గుర్తెరుగుచుంది. వెంటనే మూలంలేని అయోని సంభవులుతోచి యెరుకవుండంగానే యేమిలేదు యోనిసంభవులు ఆలాగే గర్భిణి వద్దినుంచి తోచి నేను గుర్తెరుగంగానే యేమీలేదు కలతోటే అయోని సంభవులు తోచిరి కలతోటే యోని సంభవులుతోచిరి వారు యేమిలేదు వీరు యేమి లేదు. నాకు తనకు తానే దృఢంవున్నది.

శిష్యు॥ గాని నావర్తమానం కల్తగావున్నది.

గురు॥ అదే.

శిష్యు॥ నేను యోనిసంభవున్ను ఆయోనిసంభవున్ను కాశ్శేపు వారు వస్తె వారివలెనేవున్న వీరిని చూస్తె వీరివలెనే వున్న.

గురు॥ అట్టెవిచారిస్తె ఆదేహాలకు మూలం యేమీలేదు. యీ దేహాలకు మూలంయేమీలేదు. రెండూసమానము. అవ్వి శాశ్వతమయిన యీ బట్టబయలుకావు యివ్వి శాశ్వతమైన యీ బట్టబయలు కావు. అవ్వి మొదలుకొన వున్నవే యివ్వి మొదలుకొన వున్నవే.

వాటికిరాకడ పోకడకష్టం. వీటికి రాకడపోకడకష్టములని నాకుతోస్తు వుంది. మంచి అనుకోంగావించున్న.

గు॥ యదార్థంగా విచారిస్తే తోచడం మాత్రమేకాని ఆదేహాలకు మూలం యేమీలేదు. యీ దేహాలకు మూలం యేమీలేదు. రెండు సమానమే ప్రవేశించేటందుకు స్థానంయేమీలేదు. మూలంలేని యీ గుణత్రరిగే శరీరం నేనుఅని అనుకున్నంతసేపు యీ ప్రకారానతోస్తుంది. మూలంలేని యీ గుణత్రరిగే శరీరం యెపుడు యేమీలేకపోతే అప్పుడే యేమీతోచదు.

శిష్యు॥ తోచకుంటె.

గురు॥ సుఖం యేమీలేదు. దుఃఖం యేమీలేదు.

శిష్యు॥ అట్లైతే సర్వశూన్యమా.

గురు॥ అట్లైతే శరీరంలో కొంతవుంచుకొన్నా వుంచుకోవలె.

శిష్యు॥ వుంచుకుంటె.

గురు॥ శరీరంయావత్తు వుంచుంది.

శిష్యు॥ వుంటెయేమి. చల్లలో వెన్నవుంటె బాధయేమి.

గురు॥ అదియేమి. పెరుగుతరిస్తె పెరుగులోనే పుట్టింది.

శిష్యు॥ చైతన్యం దేహంవలన పుట్టింది. అనినేను యెన్నడువిన లేదు.

గురు॥ పెరుగు కవ్వంచాత తరిస్తే వెన్నపుట్టింది అని అందరికి యెరుక. దేహంలోవున్నది గుణత్రరిగే జ్ఞానం దేహంవలన పుట్టుచుంది. త్రిగుణాత్మకం దేహాది పదార్థాలను గుణత్రరిగేజ్ఞానం సత్వగుణంవలన పుడుచుంది.

శ్రు॥ పదార్థవాచజ్ఞానస్య సత్వకార్యత్వాత్
శ్రు॥ సత్వాత్సం జాయతే జ్ఞానం మితిశ్రుతేః
శ్రు॥ జాగ్రదవస్థాయాంచ జ్ఞానాధిక్యాత్॥
శ్రు॥ చిజ్జడం నామయోర్ద్రష్టాః సొచ్చుతః॥

అని శ్రుతివున్నది. నాశరహితమైంది అచ్చుతుడు అనివున్నది.

శిష్యు॥ అట్లైతే.

శ్లో॥ జాతస్య హిధ్రువోమృత్యుః

అని వున్నదిగనుక శరీరంతోకూడా యేమీలేదు.

గురు॥ అబ్బా యిదిఅందరూ అనుకుంటూవున్నారు.

శిష్యు॥ గాఢనిద్రలో మూలంలేని యీగుత్తారిగే శరీరం యేమిలేదు అనిలేస్న ప్రసిద్ధికదు.

గురు॥ శరీరం వున్నంతశేపే.

శిష్యు॥ శరీరం లేకుంటె.

గురు॥ యేగిాదు.

శిష్యు॥ అట్లైతే సర్వశూన్యమా.

గురు॥ తనతానే యేమీలేదు. నన్నేమంచావు.

శిష్యు॥ శరీరానకు మూలం యేమీలేకుంటె దానిబ్రతుకుయేమి.

గురు॥ యిపుడునాకే ఆ జానిసంభవాలు కలలో అనేకశరీరాలు తోచినావి. గురుత్తారిగేజ్ఞానంతోకూడ తోచినవి. వెంటనే. వెంటనే యేమి లేమ మన ఆశచాత శరీరాన్ని కొంతకట్టివేసుకుంటె వుండదలచిందేయేమి.

శిష్యు॥ కాదు అట్లైతే జ్ఞానందొడ్డది అనిప్రసిద్ధి యెందుకువున్నది.

గురు॥ లోకంలో పాపాత్ములు ధర్మంచేస్తే మహాదొడ్డవారు అని ప్రసిద్ధివలె కొంచం సగుణంవుంటే ప్రసిద్ధికద్దు.

శిష్యు॥ అబద్ధానకు జీవనం ప్రసిద్దే.

గురు॥ రాళ్లు దేవతలని ప్రసిద్ధిలేదా పూజలుచెయ్యరా దాందేమి పంచకంతాగరా, పెండతినరా, యీలాగే లోకవాడికే

శిష్యు॥ యీ బట్టబయలు పారిపోచుందా యేమి.

గురు॥ మూలంలేని యీ గుత్తారిగే శరీరంవున్నా యేమిలేదు. శాశ్వతమయినదానికి యేమిలేని యీగుత్తారిగే శరీరానకు యేమిపాటి యేమిలేని యీ గుత్తారిగే శరీరంలో కొంతనిబద్ధి కొంతఅబద్ధం అని కుక్కలవలె మొరెగిందాకాయేమి. దాడిదవలె కూసిందాకాయేమి నక్కల వలె వర్లిందాకాయేమి.

శిష్యు॥ పశువులకు నోరులేదా యేమి.

గురు॥ మనుష్యులు మూలంలేని యీ గుత్తారిగే శరీరాలలో

కొంతనిబద్ధి కొంతఅబద్ధమని అనుకోంగావిని ఛీ వారివలె మనము మాటలు ఆడవద్దుఅని పూరికే వుంచున్నది మనుష్యులు యెంతభ్రాంతులు అని అనుకొనుమాటె అబద్ధమని నోరుమూసుకొని మొదలుకొనలేని దానిలో పడ కుంచావి. అవిపుట్టని చావని దానియందే వున్నావి. దాన్ని యెరుగవు. మూలంలేని యీ గుత్తేరిగే శరీరం యేమిలేదు అని దృఢంగా యెరుగు.

శిష్యు॥ వున్నప్పుడు మనుష్యులతో సర్వసమానం.

గురు॥ సమానమేకాని అబద్ధాలుఆడవు. మూలంలేని యీగుత్తేరిగే శరీరంలో కొంతనిబద్ధి అనేది యెందుకు అనుకున్నావు.

శిష్యు॥ వాదించేటందుకు.

గురు॥ వాదనకు మూలంలేని యీ గుత్తేరిగే శరీరమే మూలం. మూలంలేని యీ గుత్తేరిగే శరీరం యేమిలేదని మేలుకుంటె వాదం యేమి,

శిష్యు॥ వాదం యేమిలేదు.

గురు॥ వున్నపరిపూర్ణం వాదించదుగదా.

శిష్యు॥ వాదించనే వాదించదు.

గురు॥ దానికి యెరుకఅనే జ్ఞానమేలేదు. కర్మాలు యెలాగుపుడు చావి,

శిష్యు॥ జ్ఞానకర్మరహితమైంది పరమతత్వం.

గురు॥ యిదితత్వం వంటిదికాదు లక్ష్యంలేనిబాట.

శిష్యు॥ లక్ష్యంవుంటె.

గురు॥ అన్ని లక్షణాలె లక్ష్యభ్రాంతిచేతనే అన్ని లక్షణాలు తోస్తు వున్నవి. లక్ష్యంలేని యీ బట్టబయలుకు యేమిలక్షణభ్రాంతి వున్నది. లక్ష్యం భ్రాంతికి మూలం.

శిష్యు॥ లక్ష్యంలేకుంటే.

గురు॥ లక్షణాలు అనే స్వరూపానకు మహాకోపం అందుకే లోకం లో గురియనిక్కదు. లక్ష్యంవుండెనా లక్ష్యం తనకుసూటిగా లక్షణంను కల్పిస్తుంది.

శిష్యు॥ లక్ష్యంఅంటె.

గురు॥ స్వరూపం.

శిష్యు॥ లక్షణమంటే.

గురు॥ స్వరూపాన్ని కల్పించేది లక్ష్యంవున్నంతసేపు అనేకలక్షణాలు అనేకస్వరూపాలు తోస్తాయి. అందుకే లక్ష్యంలక్షణాలు వక్కటే కార్య కారణాలకు భేదంలేదు. గనుక భ్రాంతికిమూలం అన్యోన్యం లక్షణమనే స్వరూపంలేకుంటె లక్ష్యంశూన్యమే, లక్ష్యంజ్ఞానం లక్షణంచేసేది కర్మలు జ్ఞానకర్మాలు, మోక్షసాధనాలు అని ప్రసిద్ధికద్దు. లక్ష్యాలక్షణ రహిత మయినది పరిపూర్ణాం లక్షణంక్షేత్రం లక్ష్యంక్షేత్రజ్ఞస్వరూపం లక్షణ జన్యం లక్ష్యం.

శ్రు॥ సత్వాత్సంజాయతేజ్ఞానం.

అనివున్నదిగనుక,

శ్రు॥ లక్షణాపేక్షమూలక్ష్యం.

విషయంవుంటెనే విషయి దేహంవుంటేనేదేహీదృశ్యం వుంటెనే దృక్కు పోని ఆముచ్చటయేమి మూలంలేని యీ గుర్రెరిగే శరీరం వున్నంత సేపు వ్యవహారం. యిప్పుడు యీమూలంలేని గుర్రెరిగే శరీరం యేమిలేదు, అని సరిపుచ్చుకుంటె అప్పుడే పరిపూర్ణం తనకుతానే స్వతసిద్ధమైయున్నది.

ఇతి శ్రీశివరామదీక్షిత ప్రబావవేదాంత విచారణే
ఆత్మబ్రహ్మాపాది ద్వయదోషరహిత ప్రకరణము
త్రయోదశోధ్యాయః.

శ్రీగురుభ్యోనమః

౧౪॥ జీవేశ్వర ద్వయదోషరహిత ప్రకరణము.

శ్లో॥ రూపవస్తోమనోనాశో । యెవమయుక్తోరఘుద్వహ
విదేహముక్తోవాసా । విద్యతేనిష్కళాత్మకః॥

మూలంలేని యీగుఱ్ఱెరిగేశరీరంయేమిలేదు అని రాద్ధాంతమేసహస్ర

సిద్ధాంతము.

మూలంలేని యీ గుఱ్ఱెరిగేశరీరం జీవుడు.

మూలంలేని యీ గుఱ్ఱెరిగేశరీరం యీశ్వరుడు.

మూలంలేని యీ గుఱ్ఱెరిగేశరీరమే ఆత్మబ్రిహ్మ.

మూలంలేని యీ గుఱ్ఱెరిగేశరీరం యేమిలేకుంటె యేమిలేని పరిపూర్ణం తనకుతానే స్వతసిద్ధమైయున్నది.

అదియేమువంటిదియంటె యేమిలేనిపరిపూర్ణం తనకుతానే స్వతసిద్ధమయియున్నది

జ్ఞానకర్మ శూన్యమయింది.

పుటని చావనిది.

రాకడ పోకడలేనిది.

సార్వకాలం వక్కటీరుగానే వున్నది.

మూలంలేని యీ గుఱ్ఱెరిగేశరీరం వున్నదని భ్రాంతి వున్నంతశేపు అనేక శరీరాలు తోస్తువుంటావి.

పరిపూర్ణానకు శరీరంలేదు గనుక యేమితోచదు.

కలతోచినా తనకుతానే యేమిలేదు అనిధృడంవున్నట్టు ధృడం మూలంలేని యీ గుఱ్ఱెరిగే శరీరం యేమిలేదు అని దృఢం సంపాదించి వాటివలె అత్యంత శూన్యంగా మూలంలేని యీశరీరాన్ని తాత్పర్యం చేసుకోవాలె

శిష్యు॥ చేసుకుంటె.

గురు॥ కలతోచినది యేమిఅనుకోక యాలాగు సర్వశూన్యమయిపాయనో ఆలాగే మూలంలేని యీ గుఱ్ఱెరిగే శరీరాన్ని సరిపుచ్చుకోవలె.

తానుయేమిలేకపోవలె.

అదికఠినంకాదు.

మూలంయేమిలేదు.

కలదోచినది మేలుకుంటె యాలాగో ఆలాగేశరీరాన్ని సరిపుచ్చుకోవలె.

శిష్యు॥ సరిపుచ్చుకుంటె.

గురు॥ భ్రాంతియేమిలేదు యీశరీరం కొంచంవుంచుకున్నా అంతా యెప్పటివలనే పరిపూర్ణం యన్నటికి జాడరాదు.

యీశరీరంవున్నట్టు వున్నది యదేబట్టతెరవలెవున్నది దీనికివున్నదని భ్రాంతిదీనికే.

తనకుభ్రాంతి వున్నదనె భ్రాంతి యెన్నటికిలేదు.

శరీరంలోనిది.

పరిపూర్ణంగనుక గ్రహణం పట్టె విడిచె అన్నారు.

పట్టాలేదు విడువాలేదు.

సార్వకాలం వకటీరుగా వున్నది

వున్నదిమరువకుంటె యీశరీరం యేమిలేదు.

యీశరీరం యేమిలేకుంటె వున్నది అదే.

వున్నదాన్ని సార్వకాలం మరువకవుంటావా యీశరీరం యేమీ లేదని సరిపుచ్చుకుంటావా.

శిష్యు॥ నాకు యేమితెలియదు.

గురు॥ యేమిలేని యీశరీరంతోటి సాధ్యంకాదు అదిస్వతసిద్ధమై యున్నది.

శిష్యు॥ గనుక దీనికి యేలాగుయుక్తి.

గురు॥ కలదోచిన శరీరాలుయేమి ఆయె.

శిష్యు॥ యేమిలేదు.

గురు॥ అలాగె మూలంలేని యీగుతెఱిగెశరీరం యేమిలేదు.

శిష్యు॥ యీలాగుఅనుకోనా.

గురు॥ అనుకొంచూవుంటె యీశరీరంవున్నట్టా లేటా.

శిష్యు॥ అనుకొంచువుంటె వున్నట్టె.

గురు॥ కలతోచినశరీరాలు మేలుకుంటే యేమయినా వున్నావి.

యేమిలేదు.

గురు॥ యేమీలేకుంటె యీశరీరాలు యేమనుకుంచావి.

శిష్యు॥ యేమిఅనుకోవు.

గురు॥ యీశరీరం యేమిలేకుంటె యేమిఅనుకోంది అనుకుంచుంది

శిష్యు॥ యేమిలేదు.

గురు॥ యిఘుఅడగకు నాకువ్యాసటవస్తుంది.

శిష్యు॥ సరేకాని నాకు మహాశ్రమతోస్తుంది.

గురు॥ తోస్తె నీవుయెట్టివాడవు.

శిష్యు॥ నేను యేమిమూలంలేని యీ గుత్తెరిగే శరీరం కలతోచిన శరీరంవలెనే సూచనచేస్తిరి.

ఆలాగే శరీరం వెంటనే యేమీలేదు.

గురు॥ కులందేనికి, గోత్రిందేనికి అపుడుయేదివున్నది.

శిష్యు॥ అట్లైతేసరే మరీసులభం వున్నది.

గురు॥ మూలంలేని యీ గుత్తెరిగే శరీరం పుట్టకమునుపు కలతోచలేదు. యీభూమితోచలేదు, తోచేటందుకుమూలం, మూలంలేని యీ గుత్తెరిగే శరీరమే గనుక యీశరీరాలకు శరీరాలే మూలం కనకా వకవేళలేకుంటె తనకుతానే స్వతసిద్ధాలు కలతోచినట్టు వీటికి హో తీరు మర్యాదలేదు. యీజగత్తు అవాంతరం సార్వకాలం తనకుతానే స్వతసిద్ధమై వున్నది. పరిపూర్ణం చెలించక వున్నది. దానికీ యీశరీరాలకు కొంచమైన సంభంధంలేదు. తనకుతానేవచ్చేది తనకుతానే వుండేది, వెంటనే యేమి లేదు. మొట్టమొదలు బట్టబయలువున్నదని ధృడంచేసుకొని మూలంలేని యీ గుత్తెరిగే శరీరం యేమిలేదని తాత్పర్యంచేసుకుంటె కలతోచదు. యీభూమి మొదలైనదితోచదు సార్వకాలం మొదలుకొనలేని యీ బట్ట బయలు వుంచుంది.

శిష్యు॥ యిదిసరే మరీచులకన.

గురు॥ కలతోచినది యేమిలేదు అనితోచినావున్నది. వున్నట్టే తోస్తువుంది, కలతోచేటందుకు మూలం యీశరీరమే కనక యీశరీరం మొదలు యేమిలేదు అని మేలుకుంటెచాలు.

శిష్యు॥ సరేకాని యిన్ని మాకుయెందుకు, మీకుయేమార్గంచాత భ్రాంతిలేకపోయిందో అదేమాకు సూచన చెయ్యండి మీవలెనె మాకు

భ్రాంతిలేకుంటె సరి.

గురు॥ నావలెనిూకునమ్మికవుండవలెగదా.

శిష్యు॥ నిమ్మికగలిగెలాగ సూచనచెయ్యండి.

గురు॥ అల్లైతె మూలంలేని యీ గుత్తారిగే శరీరం యేమిలేదు.

శిష్యు॥ యేమిలేకుంటె యేమిలేదు. సర్వశూన్యమా.

గురు॥ ఆహా మూలంలేని యీ గుర్తారిగే శరీరం యేమీలేకుంటే యాలాగో ఆలాగే యేమిలేదు.

శిష్యు॥ అదేజాడ. యిదివొక్కటైన భ్రాంతికి మూలంలేని రాజ మార్గం యిటువంటివారుశ్రవణం చెయ్యరు, ధ్యానంచెయ్యరు, మననం చెయ్యరు.

గురు॥ అదె.

శిష్యు॥ అంటేవున్నది, వున్నట్టెవున్నది, లేనిదిలేకనేపాయ, యిక యేమిచేసెటందుకు మూలంయేమివున్నదని భ్రమపడ.

గురు॥ యిదేపెద్దలయొక్క విచారం యింతకంటె దొడ్డమార్గం లేదు. అని అనేకమంది శాంతిపొందినారు అందరివలెనే వుంటారు వారి జాడవారికిఅంతవారికేగాని మరివకరికి తెలియదూ.

యేనిస్వాంతమునమ్మినా మూలంలేని యీ గుర్తారిగే శరరమే చేసింది కనక అనేకకోట్లలోపలవిచారిస్తె మూలంలేని యీ గుత్తారిగే శరీరం విచారించకు తనకుతానే స్వతసిద్ధమయి చెలించకవున్నది. యన్నటికి లేకపోదు. యీ శరీరములేకమునుపు తనకుతానే స్వతశిద్ధమై వున్నది వొక్కటైన వికారములేదు పరిపూర్ణమైన యీశ్వరునకు చలనం యన్నటికి లేదు యన్నటికి పుట్టుకచావదు.

అనేక బ్రహ్మాండాలు వచ్చెవుండె వెంటనే యేమిలేదు. యీ మాయవున్నది అంటెయేమిలేదు. లేదుఅంటేసర్వం మూలంలేని యీ గుత్తారిగే శరీరాలు అయ్యిలోస్తుంది. భాగ్యవిశేషంచేత తనకుతానే శరీరంలేని గురుసాంప్రదాయందొరికెనా ధనార్జనంకొరకు శిద్ధిక్రియవేరు త్రవ్వబోయితె ఆచెట్టుక్రిందనే అనేకకోట్ల మొహరీలు భావిదొరికినట్టు.

మొదలుకోవలేనిది, రాకడపోకడలేనిది, పుట్టనిచావనిది, తనకుతానే స్వతసిద్ధమై చలించకవున్నది. సకలదేశాలయందు సార్వకాలలాయందు సమస్తమైన వస్తువులయందు లోపటబైట అనక రెండోది అయినశరీరాన్ని యెరుగక స్మరించక యెందులోప్రవేశించక వెళ్లిపోక యాలాగువున్నదో ఆలాగే శాశ్వితంగ వున్నది.

మూలంలేని యీ గుత్తేరిగేశరీరమే నేను అనిసార్వకాలంయేత్వాలు పీత్వాలు చేస్తువుండేవారికి యెన్నటికిదొరకక మాలవాండ్లవలె మెమే యెక్కువ మాదిగవాండ్లవలె మెమేతక్కువఅనినమ్ముకొని మాదిగవాండ్లవలె చచ్చినగొడ్లదియింతబిక్షంఅడుగుకొని వండితినుకొంచు మాలదాన్ని మాదిగ వాడు అంటుకుంచూ మాదిగదాన్ని మాలవాడు అంటుకొంచు యీకల తోటే కాలంగడిపినవారికి యేదిగతో అదేగతిగాని

యీపుట్టనిచావనిదాని జాడదొరకక ఆలాగే దేహమేనేను అని నమ్మివున్నవారివలె వుండక, శీఘ్రంగా శరీరంలేని గురుసాంప్రదాయం గల వారినిచూచి యీ శరీరానకు మూలంయేమి అనిఅడిగి పుట్టనిచావనిజాడ యదార్థంగా కని దేహభ్రాంతి కొంచమైనలేకుండ దృష్టాంతంచాత నూటి బడచూచుకొని సార్వకాలం శరీరంలేక పరిపూర్ణంవున్నది వున్నట్టుపడితే విచారణకు ఫలం నూటిపడకపాయనా అందరివంటివాడే అయికాలంగడిపెనా అందరుయెక్కడికి పోచారో అక్కడికిపోచాడు.

శిష్యు॥ మీశరీరానకు మూలంయేమిలేదని మీరుఅంటిరి కొనకు ప్రవేసించేటందుకు స్థానంయేమీలేదు అంటిరి వున్నప్పుడు వున్నదియెమొ అని అందరు అనుకుంటె మూలంలేని యీ గుత్తేరిగే శరీరం యేమిలేదు అని మీరేశ్రవణంచేస్తిరి. యీలాగునిర్ణయం అయినవారికి యేమి భయం.

గురు॥ అట్లైతే యీలాగు నీకుధృడమేనా.

శిష్యు॥ వున్నదివున్నట్టెపడె.

గురు॥ యీలాగుధృడంవుంటెనరి యెవ్వరికి యీలాగుధృడంవుంటె

అందరికి పుట్టనిచావనిది తనకుతానె స్వతసిద్ధమై చెలించక వుండనే వున్నది యిందుకు అనుమానంలేదు.

గురుసాంప్రదాయం పుట్టనిచావనిది మొదలుకొనలేనిది రాకడపోకడ లేనిది సార్వకాలం తనకుతానే స్వతసిద్ధమై చెలించకవున్నది సార్వకాలాల యందు సమస్తమైన వస్తువులయందు సకలదేశాలయందు ప్రవేశించంది వెళ్లిపోంది, శరీరాలుకానిది, శరీరాలుపుట్టించంది, శరీరాలు గుత్తేరుగనిది, శరీరాలకు ఆధారముకానిది, శరీరాలు శ్పృశించంది, జగత్తు వున్నదని తోచంది, సార్వకాలంవక్కటీరుగా వున్నదాన్ని కుండను ప్రత్యక్షంగా చూచి నట్టు లెస్నవుండజూచి యీశరీరానకు మూలం యేమిలేదు. అని చెప్పినా యేలాగో దృష్టాంతంఅని అడిగి దృష్టాంతంలెస్నవిని ఆదృష్టాంతంచొప్పున సమాధానంచేసుకొని శాంతి అయ్యేది.

గురుసాంప్రదాయం యింతేకాని మూలంలేని యీ గుత్తెరిగే శరీరంచాత సాధనజేసి సాధింతామంటే కోటిశరీరాలచేతనైనగాని సాధ్యం కాదు.

యీ శరీరం మూలంలేనిది
కొనకు ప్రవేశించేటందుకు స్థానంయేమిలేనిది.
వున్నపుడు వున్నట్టేవుండి వెంటనే యేమీలేనిది.
అనిచూచే ప్రాజలకు అందరికి నిశ్చయముకద్దు.
తనకు వున్నంతసేపేకాని కొనకుయేమీలేదు.
నిశ్చయంతనకు లెనేలేదు.

గురుకృపచేత మూలంలేని యీ గుత్తేరిగే శరీరం వున్నంతసేపు అనేక శరీరాలు తనకుతానే తోచేది. స్వభావం కలతోచినట్టే మేలక వున్నంతసేపు తోస్తాయి. కలతోచేటందుకు మూలంలేని యీ గుత్తెరిగే శరీరం యేమిలేదు అని తాత్పర్యం అయినా యేమితోచదు. తోచేటందుకు మూలం యేమిలేదు గనుక తనకుతానే స్వతసిద్ధమై వున్నది.

వున్నది వున్నట్టేబడితేసరి.
వున్నదివున్నట్టుబడితే వొక్కటయినా యిచ్ఛవుండదు.

వున్నది వున్నట్టుపడ్డందుకు యిదె చూచుకోవాలె.

యిచ్ఛకు మూలంలేని యీగు ర్తెరిగే శరీరమేకాని తనకుతానె స్వతసిద్ధమైనా పరిపూర్ణముకు యిచ్ఛయెన్నటికిలేదు. మీరువిచారించకండి.

శిష్యు॥ యీబట్టబయలుకు యేమియిచ్ఛవున్నది. గురు॥ యీ బట్టబయలుకు యెరుకలేదు. గనుక యిచ్ఛలేదు. యిచ్ఛలేదు గనుక సంసారమనే రతికర్మలేదు. రతికర్మలేదు. గనుకతానుపుట్టలేదు. రెండోదాన్ని పుట్టించాపుట్టించదు.

శిష్యు॥ తానుపుట్టకపాయె, రెండోదాన్ని పుట్టించకపాయె, యీ శరీరం యెక్కడినుంచివచ్చె.

గురు॥ యీబట్టబయలును అడుగుచావ నన్ను అడుగుచావా.

శిష్యు॥ యీబట్టబయలుకు శరీరంలేదుగనుక దాన్నియేలాగు అడుగ అదియేలాగు చెపుచుంది. దానికీవ్యవహారమేలేదు.

గురు॥ సరిగదా యవరిని అడుగుచావు.

శిష్యు॥ నిన్ను.

గురు॥ నేనుయేమి.

శిష్యు॥ నీవుయేమో, మాకు చూచేటందుకు శరీరంవున్నట్టు వున్నది.

గురు॥ వున్నదినాకో నీకు శరీరంవున్నట్టువున్నది.

శిష్యు॥ మీకుశరీరం యేమీలేదు యని సూచనచేస్తు యున్నారు యిది గనుక శరీరంలేకపోవుటం యేలాగో అనిమాకు ఆశ్చర్యంఅవుచుంది. యిది యేమి అసలనిపిస్తుంది.

గురు॥ శరీరంవున్నది అని మీరెకాదు. నన్ను యెదురుచూచేవారి అందరికి శరీరంవున్నది. అనియెరుక చూచినవారికల్లా శరీరపు వర్తమానం శరీరంలేనివారి వర్తమానం తెలిస్తె మూఢులుయేరి, అజ్ఞానులుయేరి, మూర్ఖులుయేరి ప్రత్యక్షప్రమాణమని వాదించేచార్వాకులుయేరి.

శిష్యు॥ అట్లయితె మేముమూఢులమా.

గురు॥ దేహాలకు మూలంయేదో అదిమీకు యథార్థంగ తెలిసినా సరె మీతాతగార్కి తెలిసినాసరే మీముత్తాతగారికి తెలిసినాసరే మీకు

యవరైనా గురువులువుంటె వారికి తెలిసినాసరే యిపుడుమీరు విచారించి చెప్పినాసరే శరీరంపలానిదిఅని తాత్పర్యంచేసుకుంటె నేనుమీరు అందరము మూఢులమే, అందరమజ్ఞానులమే, అజ్ఞానులమే, అందరము సమానులమే, యిది వున్నట్టు తెలయకుంటె చాకలచదువు కోటివిద్యలు కూటికొరకె అని చాకలవాడు అంచువున్నాడు. మళ్లి అందరికి దాసుడై వున్నాడు అందరికి సేవకుడు, గనుక నిత్యులవలెను యెక్కువనుకోడు. మిత్తులవలె మేము తక్కువ అనుకోడు అందుకె.

బ్రహ్మ కమ్మరివాడు.

విష్ణు సాలెవాడు.

మహేశ్వరుడు చదువుకొన్నవానికంటె యెక్కువవాడు.

అందరుసమానమే యెవరికులధర్మంవారు విడువక స్వధర్మాలచేత వున్నారుగనుక అందుకే శరీరంవున్నది అనిధృఢం వున్నది.

అనుమానమావున్నది.

యెపుడుపోవుచుందో అనిఅందరికి ధైర్యంకద్దు. యీ గుతేఃరిగే శరీరాలు యేలాగంటె ఆలాగేవిని వున్నంతసేపు భ్రాంతులతోటెవుండి కొనకు సకలశరీరాలు యేమిలేవు.

యెక్కడనుంచి వచ్చె యెక్కడికిపాయె అనియెవ్వరికి విచారం పుట్టదు.

పుట్టినా అనేకదొంగతోవలె, కాని రాజమార్గం వొకటైనా కాదు.

శిష్యు॥ మాకుయిన్ని యెందుకు యీశరీరం యెందుచాతపుడుచుంది. లోకంలో అనేకమాటలు అనుకుంచారు మీరుమాకు వున్నది వున్నట్టు సూచన వెయ్యంటి.

గురు॥ చేస్తావిను, మీతల్లి తండ్రి నీకుమూలము. నాకు ఆలాగేవారి స్వరూపం మనము యెంతో అంత్తె.

శిష్యు॥ అట్లైతె వారు యక్కడినుంచివచ్చిరి.

గురు॥ యీలాగు వారికివారు వారికిమనము.

శిష్యు॥ అట్లైతే సార్వకాలం యీ ప్రకారానవుండె.

గురు॥ వుంటే యేమి.

శిష్యు॥ యెన్నడు లేకపోయింది.

గురు॥ సార్వకాలం నీశరీరం నాశరీరంవున్నంతసేపు సర్వంవున్నట్టె తోస్తుంది మూలంలేని యీ గుత్తేరిగే శరీరం భోంచేస్తె.

అన్నరసం శుక్లం అవుతుంది.

నీళ్లుతాగితే యీశరీరంలో ప్రవేశించి రక్తంవుడుచుంది.

మూలంలేని యీ గుత్తేరిగే శరీరమునకు యిచ్ఛవుడుతె రతికర్మ చేస్తుంది.

పాలుకాచి తోడుపెట్టితె పెరుగువలె గట్టిపడటుపడి శరీరాకారమై పుట్టి కొంతసేపు యీ మూలంలేని గుత్తేరిగే శరీరం యెరకచేతవున్నంత సేపుకల వెంటనే యేమిలేదు.

యెరుకవున్నంతసేపు అనేక చిత్రవిచిత్రాలు అయోనిసంభవుల గుత్తెరుగువాడు. తనవంటియోనిసంభవుల గుత్తేరుగుచాడు. శాశ్వత మయింది యేదిఅనియ్యెవ్వరిని అడుగడు యీదేహాలకు దేహాలెమూలము స్వామి నిర్మాణము చేస్తాడా.

శిష్యు॥ అయ్యా యీశరీరం వున్నట్టెవుండి వెంటనే అడ్డంపడుచుంది చాలాసేపు యేమీలేదు అపుడు యీ శరీరం యెక్కడికిపోచుంది,

గురు॥ యీశరీరానకు రాణిగానే అయోనిసంభవులు వచ్చినట్టు అవుచుంది. అందులోనే అనేకయేనుగలు గుర్రాలు రథాలు అనేకమంది స్త్రీలు వచ్చిన్నట్టే వుంటారు నాకు యెరుకవుండగానే యేమీలేదు.

అందులోనే అయోని సంభవులు గుత్తేరుగుతారు యీలాగు కొంత్తశేపు వుండగానే వెంటనే యీ గుత్తేరిగే శరీరం యేమితేదు.

యీ శరీరంతోడ పుటుకల యీశరీరం లేకుంటె మంది సుషుప్తి అన్నారు.

లేకుంటెమరణం అని అన్నారు.

యింతేకాని.

మూలంలేని యీ గుత్తెరిగే శరీరానకు మూలం యెరుక.

మూలంలేని యీ గుత్తేరిగే శరీరం ఫలాని దానియందు ప్రవేసిస్తుందని యెవ్వరు యెరుగరు.

యిటువంటి మూలంలేని యీ గుత్తరిగే శరీరం వున్నంతసేపు నానా కూతలు మనము కూస్తాము.

మనతోకూడవచ్చినవారు కూస్తారు.

దీనికి దరియెవ్వరు యెరుగరు.

శిష్యు॥ యెక్కడ వున్నాడో.

గురు॥ అంత అమావాస్య చీకటిలోనే వున్నారు. కాని వొకశరీరం నిర్ణయంఅవుతె అన్నినిర్ణయాలు అవుతయి.

శిష్యు॥ యేలాగుచెప్పండి.

గురు॥ యీబట్టబయలు శరీరంపుట్టకపునుపు వున్నవి.

శిష్యు॥ శరీరంపుట్టగమునుపు శరీరంయెక్కడ వున్నది.

గురు॥ యెక్కడలేదు. యెక్కడనుంచివచ్చె.

శిష్యు॥ యెమో అందరు తల్లిదండ్రి అంటారు కాని నాకు సమాధానంకాదు. వారుపుట్టకమునుపు యెక్కడవుండిరి అనితోస్తుంది. యిది మహాచిక్కువలెవున్నది. యీచిక్కులు అతిసులభంగ తెలుపవలె.

గురు॥ యిది తెలుస్తెకాని మబ్బువిడవదు మరివక ప్రికారంగ సూచనచేస్తావిను.

శిష్యు॥ అయ్యా చెయ్యండి.

గురు॥ యీశరీరం పుట్టకమునుపు యీబట్టబయలు మాత్రిమె వున్నది. యీశరీరం యేమిలేదు.

శిష్యు॥ యిదిసరె.

గు॥ శరీరం పుట్టినతర్వాతవున్నట్టేవుండి సమస్తమైన వ్యవహారాలు చేసి వెంటనే నిద్రపేరుచెప్పి యేమిలేక పోచుంది. యీమూడునాల్గు ఘడియలు వొకవేళ రెండుఝాములు మూలంలేని యీగుత్తెరిగేశరీరం యేమిలేదు ప్రితిదినమందు యీశరీరం యెప్పుడుమేలుకుంటె అప్పుడు కల కొన్నాళ్లు యీలాగు ప్రతిదినమందు సుషుప్తి యేమిలేకపోయినట్టు యేమిలేదు అది మరణంఅన్నారు యీశరీరం పుట్టకమునుపు యేమీలేదు.

కొనకు యేమిలేదు.

శిష్యు॥ యీదేలెస్స యీ బట్టబయలు వుండనె వున్నది.

గురు॥ వున్నప్పుడు యేలాగు యీ రెండు విధాలు నీకు సమాధానమా.

శిష్యు॥ పుట్టకమునుపు శరీరం యేమీలేదు వున్నట్టు తోచినపుడు యేమిలేదు యీ రెండువిధాలు అందరికి దృఢమే.

గురు॥ శరీరం యావత్తు యేమీలేదా కొంచము వున్నదా.

శిష్యు॥ కొంత అంత యేమిలేదు.

గురు॥ పుట్టకమునుపు యేమీ వున్నది.

శిష్యు॥ యీ బట్టబయలు వున్నది. యీ బట్టబయలు తప్పవిడిచి శరీరం యేమీలేదు. మూలంలేని యీగుత్తెరిగే శరీరం పుట్టకమునుపు యేలాగు యేమీలేదో వచ్చినతర్వాత యేలాగు యేమీలేదో ఆలాగే వున్నప్పటికిన్ని మూలంలేని యీగుత్తెరిగేశరీరం యేమిలేదు అని కల తోచిన యీ శరీరాలు యెరుక వుండంగానె యేమీలేదు అని తనకుతానె దృఢం ఆయయిక చాలుచాలు.

ఇతి శ్రీశివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే
జీవేశ్వర ద్వయదోషరహిత ప్రకరణము
చతుర్థోధ్యాయః

శ్రీగురుభ్యోనమః

౧౫॥ క్షరాక్షరోపాధి ద్వయదోషరహిత ప్రకరణము.

శ్లో॥ద్వైతైకత్వం దృశేచిత్తం । తదేవాజ్ఞాన ముచ్యతే ।
యేతమోల్లోక లయోదృష్ట్యా । తద్ధానం సాపరాగతిః॥

మూలంలేని యీ గుత్తెరిగే శరీరం యేమిలేదు అనే సిద్ధాంతమె సిద్ధాంతము కాని యితర సిద్ధాంతములు కలలోవార్తలు మూలంలేని యీ గుత్తెరిగే శరీరంవొచ్చి శరీరం నేను వున్నాను అనే అనంగానె.

గురు॥ చచ్చిన తరువాత శరీరం లేదని తనకుతానే ధృఢమా యేమయిన అనుమానమా.

శిష్యు॥ ఏమీలేదు తనకుతానే యీ శరీరం మొదలు యేమీలేదు కొనకు యీ శరీరం యేమీలేదని ధృఢమె వున్నప్పుడు వున్నదని ఆశకద్దు.

గురు॥ సరే మూలంలేని యీ గుత్తేరిగే శరీరం యెరుకచాత వుండం గానే యేమీలేదు అనేకమంది రధాలు, యేనుగలు, గుర్రాలు, లొట పిట్టలు కలలో వచ్చినట్టు వున్నట్టు ప్రసంగాలు చేసినట్టు వుంచుందిగాని యెరుక వుండగానే యేమీలేదు. యిది తనకుతానే దృఢంకదా.

శిష్యు॥ యిది దృఢమే.

గురు॥ ఆలాగే వున్నప్పటికిన్ని మూలంలేని యీ గుత్తేరిగే శరీరం యేమీలేదు అని సరిపుచ్చుకుంటె వున్నది తనకుతానే వున్నది. యింత కంటె అధికమైన మార్గంలేదు యిదే భ్రాంతిలేని మార్గం భ్రాంతికి మూలం యేమీలేదు. ఈలాగు కనుక్కొన యేమీలేకుంటె దేంచాత కనుక్కుం చావు.

శిష్యు॥ సరే మీదయ.

గురు॥ యింకా నీకు ఏమైన సంశయంవుంటె అడుగు.

శిష్యు॥ అదుకుమన్న దానికి యెరుకే లేదుగనుక సంశయంలేదు.

గురు॥ మూలంలేని యీ గుత్తేరిగే శరీరం యేమీలేనిది గనుక యేమీలేదు. ఏది వున్నదో అదేవున్నది. అదే అంతా అంతా అదే వున్న దానిచాత నిర్ణయంలేదు. గనుక సార్వకాలం వకట్టేతీరే.

యిందుకు విద్యారణ్య స్వాములవారు నిర్ణయం చేసినారు ఈ శరీరం పుట్టకమునుపు నిర్ణయం యేమిలేదు. ఈ శరీరం చచ్చిన తరువాత నిర్ణయం యేమీలేదు వున్నప్పుడు ఈలాగే అన్నాడు అది అంటె

శ్లో॥ నవ్యక్తః పూర్వమస్త్యేవ నపశ్చాచ్చవినాశతః అధావం త్వేది
మూలంనాస్తి వర్తమానోపి తత్తదా॥

అని సిద్ధాంతం చేశినారు.

యిదే భ్రాంతికి మూలంలేని మార్గం అన్నారు.

యిదే బంధభ్రాంతి మోక్షభ్రాంతిలేని మార్గం.

భ్రాంతికి మూలంలేదు.

బంధం యెవ్వరికి.

పుట్టని చావనిది చెలించక తనకుతానే స్వతసిద్ధమైయున్నది.

పుట్టేది చచ్చేది వున్నదానికి యెరుకలేదు.

శిష్యు॥ వున్నదని భ్రాంతి వచ్చివుండె.

గురు॥ ఆభ్రాంతి యెవరికి దేనికి వచ్చివుండె.

శిష్యు॥ అది యేమిలేదు.

గురు॥ యిక భ్రాంతి యెవ్వరికి

శిష్యు॥ వక శరీరం వంటివే అన్ని శరీరాలు,

గురు॥ వక శరీరంతోటి అన్ని శరీరాలు వున్నవి అని తోచినవి వక శరీరం యేమిలేకుంట యేమిలేకుంట నేమిలేదు.

భూమిని యెవడు యెరుగు.

నీళ్లు వున్నది యెవడు యెరుగు.

నిప్పువున్నది యెవడుయెరుగు.

యిది మహారహస్యం.

మహాగుహ్యం.

పరమగుహ్యం.

వున్నట్టు విచారమయితె తనకుతానే సరిపుచ్చుకోవలె.

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమిలేదు.

సార్వకాలం వకటితీరే అని తాత్పర్యమయితె ప్రసంగానికి మూలం యేమిలేదు.

వున్నది అనేది యేమిలేదు.

శిష్యు॥ అనేది యేమి వున్నదిమాటే ఆడదు లేనిది యేమిలేదు. నిర్ణయానికి మూలం యేమిలేదు. సార్వకాలం వకటితీరె.

గురు॥ యీముచ్చట రెండోవానితో అనరాదు.

విచారించనివారే ద్విపాదపశువులు మూలంలేని యీ గుర్తెరిగే

శరీరంతో శివశివ అని అనుకునేవారు. మూలంలేని యీ గుత్తెరిగే శరీరం తోటి యేమి అనుకున్నా వుపాసనే.

గాయత్రిమంత్రం వుపాసన కాదా.
పంచాక్షరి మంత్రం వుపాసన కాదా.
అష్టాక్షరి మంత్రం వుపాసన కాదా.
పాలు తాగినా వుపాసనే.
పంచితం త్రాగినా వుపాసనే.
అన్నంతిన్నా వుపాసనే.
పెండతిన్నా వుపాసనే.
శాస్త్రం పాలు తాగమని చెప్పింది.
సురా తాగమని చెప్పిరి.
మూత్రం తాగమని చెప్పింది.
అన్ని తిప్పలకు మూలం మూలంలేని యీ గుత్తెరిగే శరీరం.
యీ శరీరమే అన్ని చెప్పింది.
అన్ని తిప్పలు బడుచుంది.

మూలంలేని యీ గుత్తెరిగే శరీరం నేను అని భ్రాంతి వున్నంత శేపు తీశివేసినాకొద్ది మొలచినట్టు అనేకాలు పోశావి. అనేకాలు పుడు తావి. చేతులు వున్నంత శేపు శరీరం వున్నంతసేపు యిదే ప్రయోజనం. అందుకే శీఘ్రంగా పుట్టని చావని పరిపూర్ణం మరువక వుంటే చాలు, రెండో దాని జోలేవద్దు వున్నదానికి యెరుకలేదు. కర్మాలను యెరుగనే యెరుగదు.

శిష్యు॥ అది యెట్టువంటిదో నాకు సూచన చెయ్యండి.

గురు॥ అది మహాగుహ్యం మహారహస్యం అనేకకోట్లలో వొక్కరు వున్నరో లేదో యీవాళ్ల దాకా. చెప్పినమార్గం అనేక మంది సాదించి శాంతిచేత వున్నారు. యిపుడు యీ ప్రకారంలో ఆ ప్రకారం సూచన చెయ్యకూడదు. అది ప్రత్యేకం బాటవున్నది. మరీ అతిసూక్ష్మం అది దీన్ని మించిన మార్గం యీశాస్త్రాల వంటిదికాదు. తల్లకిందు మార్గం లేనిదే వున్నది. అని లేనిదానికే తోచింది. కనుక ఆనిర్ణయం తీసివేసేకొరకు ప్రక

రణం అది మొదలు యేలాగు వున్నదో ఆలాగు పట్టితే భ్రాంతిలేని మార్గం.

అది మహానుభావ బుద్ధిమంతులకు మొదలే వున్నదివున్నట్టు పడే మార్గం.

యీ ప్రకరణం మూలంలేని యీ గుత్తేదారిగే శరీరం నేను అని వాదించే వారిని లేకుండాచేసే మార్గం.

ఇతి శ్రీ శివరామదీక్షిత పరిభాషావేదాంత విచారణే
మూలాక్షరోపాధి ద్వయదోషరహిత ప్రకరణం
పంచదశోఽధ్యాయః.

శ్రీగురుభ్యోనమః

౧౬॥ పరాప్రకృతి ద్వయదోషరహిత ప్రకరణము.

శ్లో॥ అధిష్ఠానావశేషోహి । నాశః కల్పితవస్తునః
భావోఽభావహ్యభావత్వం । భావస్యైవహ్యభావతా॥

మూలంలేని యీ గుత్తేదారిగే శరీరం యేమిలేదు అనే సిద్ధాంతమే రాద్ధాంతము రాద్ధాంతమే సహస్ర సిద్ధాంతము. మూలంలేని యీ గుత్తేదారిగే శరీరం నేను అని వాదించేవారిని లేకుండ చేసేమార్గం మూలంలేని యీ గుత్తేదారిగే శరీరం యేమిలేనిది. నేను వున్నాన్ని నేను ఈశ్వరున్ని నేనే ఆత్మను అని ఆఘూర్ణ్యంచాత అన్ని మాయా కూతులుకూనే.

యేమిలేనిది జ్ఞానమనే.
భ్రాంతి భక్తి అనే
భ్రాంతి వైరాగ్యమనే.

భ్రాంతి యీ మూలంలేని గుత్తేదారిగే శరీరానకు తగులు బెడితే వదిలించుకునే నేర్పులేక బహుక్లేశపడి. కుక్కలవలె కూసికూసి అందరిని అడవిలో కలిసినారు.

అనేకమైన భ్రిమలచాత కాళ్లకు బేడీలు వేసుకొని కాళ్లుఆడక ప్రసూతి అయితే చిన్నపిల్లకు చంటిమీద ఆశవున్నది అని తల్లికి ఆశవుండే మాత్రిమే.

మహా వుపద్రవంవస్తె యెవ్వరికి ఆస ముందరపడదు. తల్లికితల్లే పిల్లకుపిల్లే యెవరిచన్నుయిస్తె పిల్లకు వారిమీదఆసే తగులుచుంది. యీలాగే కానీ యేమిలేని దానికి మర్యాద యేమీలేదు.

పుట్టని చావని పరిపూర్ణంను యేమిభ్రాంతిలేదు.

అందుకే దొంగగురువు కాకుండా మాయవేషాలు కాకుండా శరీరం లేని గురుసాంప్రదాయంవిచారించి శరీరంలేని పరిపూర్ణం వున్నది. వున్నట్టే ఆయనా వక్కసైన భ్రాంతిపుట్టదు.

భ్రిమలకు మూలం మూలంలేని యీ గుత్తేరిగే శరీరమే గనుక అందుకే ఆశరీరం పుట్టకమునుపు శరీరం యేమిలేదు. చచ్చిన తరువాత శరీరం యేమీలేదు అని తనకుతానే దృఢంవున్నట్టు వున్నప్పటికిన్ని మూలంలేని యీ గుత్తేరిగే శరీరం యేమిలేదు అని తనకుతానే దృఢం వుండెనా వాడే భ్రాంతిలేనివాడు.

అంతకంటె అధికమైన మార్గంలేదు.

యిది అందరికి సమాధానమే స్త్రీలకు పురుషులకు యిదే భ్రాంతి లేని రాజమార్గం.

వున్నది తనకుతానే స్వతసిద్ధమై చలించకవున్నది గనుక వున్నట్టు పడకుండా ప్రయత్నమే విఘ్నం.

మూలంలేని యీ గుత్తెరిగే శరీరంచాత ప్రియత్నం యేమిచేశినా వున్నట్టు పడకుండా యిదేవిఘ్నం.

మూర్ఖులు నమ్మకపోయిరా భ్రాంతి తొలగదు.

అందరవలెనే ఆశచేత క్లేశపడుతారు.

మూలంలేనియీ గుత్తేరిగే శరీరం లేదులేదు అన్నా సాధనే.

మూలంలేని యీ గుత్తేరిగేశరీరం యిదినిబద్ధి యీ శరీరం అబద్ధం అన్నా సాధనే.

మూలంలేని యీ గుత్తేరిగే శరీరం అంతా అన్నా సాధనే.
సాధనచాత సాధ్యం యెన్నటికిరాదు.

మూలంలేని యీ గుత్తెరిగే శరీరానకు మూలం యేమిాలేదు గనుక కొనకు ప్రవేసించేటందుకు మూలం యేమిలేదు మధ్య తనకుతానే వున్నాను అని భ్రాంతిచాత వున్నది గనుక ఆచార్య కటాక్షంచాత మూలంలేని యీ గుత్తేరిగే శరీరమనే తెరదీసి వైకుంటాన్ని అరచేతిలో చూపినట్టు చూపె గనుక సార్వకాలం సంతతం చెలించక మొదలు కొన లేక రాకడ పోకడలేక తనకుతానే స్వతసిద్ధమై యితరలోకాంతర స్మరణలేక వైకుంఠం మాత్రమేవుండె.

వైకుంఠం దొరకక శివుడు స్వస్వరూపమనే భ్రాంతిచేత మూలంలేని యీ గుత్తేరిగే శరీరమనే దేహభ్రాంతిచాత సమాధిచేస్తూ యిప్పటికి వున్నాడట.

ఆచార్య కటాక్షంకలిగి మూలంలేని యీ గుత్తేరిగే సచ్చిదానందమనే దేహభ్రాంతి తీసివేశి వైకుంఠం అరచేతిలో వున్నట్టు యెవ్వరైన సూచన చేశేరా అని చింతచాత కైలాసమనే లోకాంతర భ్రాంతిచాత వున్నాడు.

యితర లోకాలవారికి వైకుంఠం యొక్క అపేక్షకద్దు.
వైకుంఠం వున్నది వున్నట్టుజాడ సూచన అయితే యీయిచ్ఛ యన్నటికి పుట్టదు.
వైకుంఠం పుట్టనిచావనిది గనుక దానికి బదులులేదు.
దానికి అంతా యింతా అని ప్రమాణంలేదు.
యితర స్థానాలు యెక్కడవుంటె అక్కడనే.
సర్వత్రా తేవు.
యీవైకుంఠం అయితే సకలదేశాలయందు వున్నది.
సార్వ కాలాలయందు వున్నది.
సమస్తమైన వస్తువులకు వైకుంఠం స్థానమే.
యితర స్మరణలేదు.

మూలంలేని యీ గుత్తేంరిగే శరీరం యేమీలేకుండా సూచన ఆయగనుక వైకుంఠం మాత్రమే వుండె.

శ్రు॥ ఆయం వయికుంఠః॥

శ్లో॥ అచ్ఛేద్యోఽ యమదాహ్యోఽయ । మక్లేద్యోఽశోష్యఏవచ
నిత్య సర్వగతస్థాణు । రచలోఽయంసనాతనః॥

అని శ్రీకృష్ణభగవానులు వైకుంఠం యిషువంటిది అని యిది అని చాతచూపి పోయినాడు. యిష్షవంటిది యేలోకముకాదు అందరికి గురు కటాక్షంచాత సూచనలయితె వైకుంఠం మాత్రమేవుండె.

గురుకటాక్షంలేక గుత్తేంరిగే శరీరమనె తెరలయ్యి వున్నారు గనుక అన్ని శరీరాలు వైకుంఠమందే నివశించివున్నది.

వైకుంఠం యెరుగరు వైకుంఠంజాడ సూచనకాకపొంటె అన్ని శరీరాలు సమానమే.

అన్ని శరీరాలు మూలంలేని యీగుత్తేంరిగే శరీరాలేగనుక అందరు గుత్తేంరిగే జ్ఞానస్వరూపులే.

వైకుంఠంలోవున్నా విశేషంచాత అందుకే.

శ్లో॥ పుల్కాహస్తో యధాకశ్చి । ద్రవ్యమాలోక్యతాం త్యజేత్ ।
జ్ఞానేనజ్ఞేయమాలోక్య । పశ్చాత్ జ్ఞానంపరిత్యజేత్ ॥

జ్ఞానానికి ప్రయోజనం వైకుంఠాన్ని చూచి గుత్తేంరిగే జ్ఞానాన్ని పరిత్యజించవలెనని సిద్ధాంతం.

శ్రు॥ "పశ్చాద్జ్ఞానం పరిత్యజేత్"॥ అని ఉత్తరగీతలయందు భగవానులే అన్నారు.

క్షేత్రజ్ఞుడు భగవానులు గనుక అందరు భగవానులే.

పుట్టని చావనిది భగవానులు కారు.

ఆత్మయిన మాయ ఆత్మఅనే పేరుగల మాయచేతను భ్రాంతి రహితంకాక అద్వైతమనే భ్రాంతిచాత అక్షరోపాధి అనే పరబ్రహ్మ భ్రాంతితగిలి బ్రహ్మఅనే దోషస్వరూపంచాత వుండెనా సార్వకాలం దోష స్వరూపుడే.

మూలం లేని యీ గుర్తెరిగే దోషస్వరూపం అందరిలో కానుపించే శరీరం యేలాగు అందరిలోలేదో ఆలాగే మూలంలేని యీ గుర్తెరిగేశరీరం అందరివలెనే స్వచ్ఛంగావున్న నేత్రాలయందుచూస్తె కానుపించే మాత్రమే కాని శరీరం వున్నదని యెరుగదు.

శ్లో॥ "షడ్రాశురోపాది ద్వయదోషేణా స్పృష్టః"॥ అని శంకరాచార్యులవారు అన్నారు.

అందుకే రామానుజాచార్యులవారు సమ్మతపడి అద్వైతం ఖండించి విశిష్టాద్వైతమని యుక్తిచేశినారు.

తనకుతానే స్వతసిద్ధమై వున్నది. పుట్టని చావనిదిగనుక వ్యవహారము లేనిది.

వ్యవహారం కల్పించింది యిదిగనుక చదువుకున్ననే పాండిత్యం అని నేను చదువుకున్నాను గనుక విశిష్టాద్వైతం వున్నదని వారిమీద నాకు తోచింది పండితులజాడ పండితులకే తెలియవలెనని మాచేతనయినంత కల్పించినాను దానిది వున్నంతసేవ్వూ మావిశిష్టం తప్పదు జగత్కారణం చైతన్యమయితే విశిష్టం యేలాగు పుడుచుంది కార్యకారణాలకు భేదం లేదని అందరికియెరుకే "మృత్తేఘటం ఘటమేమృత్తు"॥

గుర్తెరిగే చైతన్యమే సమస్తవస్తువులు.

చైతన్యంవలన తోస్తువున్నవిగనుక చైతన్యమే యీ గుర్తెరిగే జ్ఞానము.

యీ గుర్తెరిగే చైతన్యముకు జగత్తుకు వేరులేదు.

శిలవంటిది,

శరీరంవలన గుర్తెరిగేజ్ఞానము పుట్టింది,

గుర్తెరిగే చైతన్యంవలన శరీరం పుట్టింది.

తనకుతానే స్వతసిద్ధమైవున్నది పుట్టని చావనిదిగనుక అది శరీరం యెన్నటికి కాదు.

విచారించని యెక్కువకులం మాలవాండ్లకు శరీరం వున్నదని భ్రాంతికద్దు.

గురుమూలంగా విచారించని తక్కువకులం అనే మాదిగవాండ్లకు వున్నది అనే నిశ్చయం వున్నది.

శరీరం యెవరివలన పుట్టింది అంటె మూడు లోకాలవారు యెరుగరు.

శంకరాచార్యులవారు వున్నది అన్నాడు లేదు అన్నాడు.

రామానుజాచార్యులు "ప్రవాహరూపేణా" సార్వకాలం వున్నదే అన్నాడు.

శ్రీకృష్ణ భగవానులు.

శ్లో॥ కదాచిత్ నజాయతే నంమ్రియతే॥ అన్నాడు.

పుట్టని చావనిది యెరుగదు,

అచలం అదే.

గుణాలు లేనిది.

శరీరాకారము గానిది.

అదేజ్ఞానకర్మ రహితమైనది.

అదే క్రియాశూన్య మైనది.

అదే సార్వకాలం వక్కతీరుగా వున్నది.

అదే చెయ్యనిది చేయించనిది.

అది సత్యమని గ్రహించదు.

అది అసత్యమని విడువదు.

పుట్టని చావనిది గనుక దానికి తోచనే తోచదు.

యేమితోచినా గ్రంధాలు యెవ్వరు చేశినారో వారికే అన్ని తోస్తావి.

శిష్యు॥ స్వామీ.

శ్లో॥ నవద్వారే పురేదేహే నైవకుర్వన్న కారయేత్॥

అని అన్నాడు ఆచార్య స్వాములవారు.

శ్లో॥ నాస్త్యాత్మనః కర్తృత్వం కారయితృత్వం.

లేనిది క్షేత్రక్షేత్రజ్ఞ స్వరూపం అంటె యెవ్వరికి సమాధానం కాదు.

గురు॥ పుట్టని చావనిది యేదో అది సూచనచేస్తే దానికి సరి పోయ్యేగాని యీ క్షేత్రజ్ఞుడు అభోక్తఅంటె యెవరికి సమాధానం కాదు.

శిష్యు॥ అట్లైతే క్షేత్రజ్ఞుడు లేనందువల్లనె కర్తృత్వం లేదు కారయిత్రృత్వం లేదు.

గు॥ యీ క్షేత్రిం పుట్టనంతసేపు లేకపోదు యీ కలలో క్షేత్రి క్షేత్రజ్ఞుడు లేనిది వచ్చిందిషా.

శిష్యు॥ రెండూకూడా వచ్చినవి.

గురు॥ అలాగే క్షేత్రి క్షేత్రజ్ఞులతోకూడా లేకుండా సూచనచేసే గురుసాంప్రదాయం ఆయెనా యెన్నటికి భ్రాంతిపుట్టదు శూన్యంకాదు జగజ్జీవులు లేనిది తనకుతానే స్వతసిద్ధమైవున్నది. సార్వకాలం వొక్కటిగానే వున్నదానిలో స్త్రీ ఆకారం తోచదు పురుషాకారం తోచదు. శరీరం సార్వకాలం వున్నదానిలో లేనట్టేతోస్తుంది యేమయినా మూలంలేని యీ వ్యాపారంచేత శంకలుతోస్తావి వున్నదానికి నిశ్చయంలేదు. సంశయం లేదు యీశరీరం లేదుగనుక సార్వకాలం శరీరంలేకనే వున్నది. గనుక వొక్కటైన వ్యవహారములేదు అందుకే వికారంలేదు ఆత్మానాత్మల వ్యవహారంలేదు.

శ్లో॥ క్వచిద్వైతం క్వచాద్వైతం । స్త్వమహం స్తితితస్యమే ।
కృపారబ్ధాన కర్మాణి॥

యీ శరీరమే లేదుగనుక వ్యవహారమేలేదు. పుట్టనిది చావనిది వున్నదో లేదోఅని కలతోచిన శరీరాలకు సంశయంకద్దు మేలుకుంటే వున్నదేవున్నది. శరీరం మందికితోచిన తనకుతెలసినలేదు. సార్వకాలం శరీరం లేక వున్నవాడు భ్రాంతిలేకవున్నాడు. కోట్లకొద్ది కలలోవచ్చినా శాశ్వితంగ వుండనే వుండను అలాగే సమస్తమైన వస్తువులు క్షేత్ర క్షేత్రజ్ఞులకేగాని తనకుతానే స్వసిద్ధమై చెలించక వున్నదానికి యేఅవస్తా లేదు సార్వకాలం శరీరంలేకవున్నది యెరుగదు లేనిది యెరుగదు శరీరంలేనిదే తనకుతానే తోచిన తనకుతానే యేమిలేదు.

యీ గురుసాంప్రదాయం అలాగుకాదు శరీరంలేని గురుసాంప్రదాయం మహాగుహ్యం వేదశాస్త్రిలయొక్క నిర్ణయంచెయ్యంది అదే.

అంటే కలతోచకమునుపు వ్యవహారం లేదు.
కలతోచంగానే వారు పుస్తకాలు తెచ్చినారు.
వీరూ పుస్తకాలు తెచ్చినారు.
వారువీరు ప్రసంగాలు చేసినారు.
వేదం స్వస్తి చెప్పినారు.
అనేక దేవాలయాలు చూచినారు.
అనేకమంది అయ్యవార్లు.
అనేకమంది లింగధార్లు.
అనేకమంది స్త్రీలు.
అనేకమంది దిగంబరులు.
అనేకమంది విభూతి పూసుకున్నవారు.
అనేకమంది శ్రీతిరుమణి శ్రీచూర్ణం పెట్టుకున్నవార్లు.
అనేకమంది తురకలు.
అనేకమంది బేగరవాండ్లు.
అనేక గుఱ్ఱాలు.
అనేక యేనుగలు.
అనేక వ్యభిచార్లు.
అనేక బోడివాండ్లు.
అనేక ఫకీర్లు.
అనేక సన్యాసులు.
అనేక సముద్రాల్లు.
అనేక వుపాసకులు.
అనేక అహితాజ్ఞులు.
అనేక చుట్టలు త్రాగేవారు.
అనేకమంది భారిదొంగలు.
అనేకమంది త్రాగేవాండ్లు.
అనేకమంది సూద్రులు.
అనేక కోమట్లు.

అనేక గొల్లవాండ్లు.
అనేక రాజులు.
అనేక కుక్కలు.
అనేక పందులు.
అనేక గొర్లు.
అనేక చదువుకున్న మనుష్యులు.
అనేక గోవులు.
అనేక బర్లు.
అనేక దుకాణాలు.

అనేక మాదిగవాండ్లు వీరు అందరు పుస్తకములు ముందర వేసుకొని యీ శరీరం యేలాగుపుట్టింది అని విచారించు చున్నారు.

అందులో మహాచదువుకున్న చిందువాడు యిదిఅంత ఆడదాని మీద మొగవాడు యెక్కితే అన్ని పుడుచావి అని అనె.

అట్లైతే దేవుడు పుట్టిస్తాడు అని అనుకుంటారు.
దేవుడనేది మరుగుమాట.
దేవుడు తింటాడు యేలాగో ఆలాగే అబద్దం.
తినేవాడు ఆయనే.
పుట్టించేవాడు ఆయనే.
పుట్టించేవాడు దేవుడు.
దేవునికి యేమితిన్న తప్పులేదు.
దేవుడు సంసారం చేసేవాడు.
మరి అన్ని రూపాలు దేవుడే పుట్టించే.
గాడిద దేవుడు.
ఆడగాడిద దేవత.
నపుంసక గాడిద పరబ్రహ్మ.

పితాళ్లు యీలాగే పితృదేవతలు గనుక యీలాగు వుండగా అన్ని దేవతా స్వరూపాలె అన్ని పుట్టిస్తునే వున్నవి. అన్ని బక్షిస్తునే వున్న తినేది పుట్టించేది దేవతాస్వరూపం యింతకంటె వేరే యేమిలేదు.

నమ్మికవుంటె వాండ్లకు దేవునికి వేరు యెన్నటికి లేదు సార్వకాలం తింటారు శరీరాకారమై శరీరాలతోటే దేవతా ప్రయోజనాలు చేస్తారు సార్వకాలం యిదే ప్రయోజనం.

పుట్టని చావనిది వున్నదో లేదో.
సార్వకాలం పుట్టేది చచ్చేది వున్నది.
సర్వం శ్రీ నారాయణ స్వరూపమే.
శరీరానకు శ్రీమన్నారాయణునకు వేరు లేదు యెన్నటికి.
వుంటె ఆరగించేవారు యెవ్వరు.
దేవతాకర్మలు చేశేవారు యెవ్వరు.
శరీరాలకు శ్రీమన్నారాయణునకు వేరు యెన్నటికి లేదు.
శ్రీమన్నారాయణుడు శరీరంకలిసే వున్నది.
అద్వైతంవలె దేహం అబద్ధం దేహినిబద్ధి అన్నట్టూకాదు.
సార్వకాలం దేహానకు దేహికి వేరే యెన్నటికి కాదు.
యీ దేహంలేదు అనేవారు అఘాయిత్యులు.

దేహం యెవ్వరివలన పుట్టిందో వారిని విచారించి వారి బ్రతుకుగని అప్పుడు వున్నట్టు పడవలె యింతేగాని దేహంలేదు అనేది దేహమే. వున్నది అనేది దేహమే. యేమిలేదు అనేదిదేహమే. దేహంలేకుంటె వ్యవహారమునకు మూలంయేమి అని నిర్ణయం చాయ సార్వకాలం యేక ప్రకారమే అవుచుంది.

శరీరం యెవరివలన పుట్టిందో అని నిర్ణయం. మొదలు కలతలేకుండా విచారించవలె.

విచారిస్తే శరీరానకు మూలంయేమి లేకపోయెనా పుట్టని చావనిది తనకుతానే స్వతసిద్ధమై చెలించక సార్వకాలం వకటీరుగానే వున్నది.

వున్నదానికి వున్నదని తోచదు.
లేదు అని తోచదు.
యేమి తోచిన శరీరం వున్నదనే భ్రాంతులకే.
శరీరం లేకుంటె యేమి తోచదు.

చదువు కున్న యెక్కువ కులమైనా మాలవాండ్లకు చదువుకొని తక్కువ కులమైనా మాదిగవాండ్లకు అయినా అనుమానం లేదు.

అందుకే శరీరం సార్వకాలం తీసివేసె గురువు దుర్లభము.

అంతా వున్నట్టే వుండవలె సార్వకాలం క్షేత్ర క్షేత్రజ్ఞులు లేకపోవలె అది గురువు సాంప్రదాయం.

చూస్తె అందరివలెనే వుంటాడు గనుక అనేక కోటిబ్రహ్మాండాలు అరిచేతులోనే వున్నవి.

తనయందు పుట్టుక లేదు చావు లేదు.

సార్వకాలం పుట్టని చావని తానే తాను.

శ్రు॥ క్షరాక్షరోపాది ద్వయదోషేణ స్పృష్టః॥
శ్రు॥ క్షేత్రక్షేత్రజ్ఞ స్వరూపదోషద్వయః॥
శ్రు॥ క్షరాక్షరాభ్యాం విలక్షణః॥
శ్రు॥ క్షరాక్షరాభ్యాం అన్యః॥
శ్రు॥ ఉత్తమ పురుష స్త్వన్యః॥
శ్రు॥ యస్మాత్క్షర మతీతోహం అక్షరాద పిచోత్తమః॥
శ్రు॥ పంచవింశతి ఆత్మాభవతీతిశ్రుతేః॥
శ్రు॥ షడ్వింశః "పురుషోత్తమః" "ఉత్తమః"॥
శ్రు॥ పురుషఏవ పురుషోత్తమః॥
శ్రు॥ క్షేత్రక్షేత్రజ్ఞ రహితః॥
శ్రు॥ క్షరాక్షరోపాది ద్వయదోషరహితః॥
శ్రు॥ పరాప్రకృతి ద్వయదోషరహితః॥
శ్రు॥ జీవేశ్వర ద్వయదోషరహితః॥
శ్రు॥ ఆత్మానాత్మ ద్వయదోషరహితః॥
శ్రు॥ జీవబ్రహ్మోపాది ద్వయదోషరహితః॥
శ్రు॥ సదసద్రూప ద్వయదోషరహితః॥
శ్రు॥ జ్ఞానాజ్ఞానోపాది ద్వయదోషరహితః॥
శ్రు॥ విద్యావిద్యోపాధి ద్వయదోషరహితః॥

శ్రు॥ దృక్దృశ్యోపాధి ద్వయదోషరహితః॥
శ్రు॥ ప్రకృతిపురుషోపాధి ద్వయదోషరహితః॥
శ్రు॥ శివశక్త్యోపాధి ద్వయదోషరహితః॥
శ్రు॥ దేహీ దేహోపాధి ద్వయదోషరహితః॥

లేనివాటికే నిషేధము.

వున్నది గ్రహించదు.

నిషేధించదు.

లేనిక్షేత్రజ్ఞ స్వరూపమే.

వున్నది అంచుంది.

వున్న దానికి వ్యవహారమే లేదు.

శరీరం లేదుగనుక వున్నది శరీరం లేదు అని యెరుగదు.

క్షేత్రంలేని గురుసాంప్రదాయం గనుక క్షేత్రజ్ఞులను చోటులేదు.

వున్నది పుట్టని చావనిది గనుక క్షేత్రజ్ఞ స్వరూపము కాదు.

సార్వకాలం క్షేత్రంలేనిది గనుక యే నిర్ణయం చాయదు.

పుట్టని చావనిదానికి ఆకారం లేదు గనుక.

చూడదు.

వినదు.

గు ర్తెరుగదు.

చెయ్యదు.

చేయించదు.

తినదు.

లి ప్తంగాదు.

యిషువంటి దాన్ని మూలంలేని యీ శరీరం తోచినప్పుడే కనుక్కోవలె.

శ్రు॥ అయంజీ వాఖ్యోపాధి విలయేసతి కేవలోభవతి॥

క్షేత్రం లేకుంటె క్షేత్రజ్ఞుడు లేనేలేదుగనుక గురుకటాక్షం యెప్పుడు అయితె.

శ్రు॥ క్షరాక్షరోపాధి ద్వయదోషరహితః॥

శ్రు॥ "అసృష్టి యితికేచిత్ తదసత్" సృష్టిలేదు అంటె వున్నట్టే వుంచుంది వున్నదేవున్నది వున్నదానియందు వున్నదికాదు. యెపుడు యాలాగువున్నదో ఆలాగే వున్నది. విచారించని గాడ్దులవంటి మనుష్యులకు సంకరంగా వుంచుంది భ్రాంతివిస్తారం అవుచుందిగనుక యింతేగాని యేసిద్ధాంతం తనకుతోచదు.

గురుమూలంగా విచారించినవారికి భ్రాంతి యెన్నటికీలేదు.

విచారించని మూర్ఖులు బురదనీళ్లవలె వుంటారు.

కుక్కలు చచ్చినట్టు చస్తారు.

యింతేకాని మనిషికి, కుక్కలకు, గాడిదెలకు, పందులకు విచారించక పోయితె యెక్కువ తక్కువలేదు.

పుట్టుక భ్రాంతి సమానమేగనుక చదువుకుంటే యేనుగకు ప్రసిద్ధి వున్నట్టు ప్రసిద్ధిమాత్రమే కొనకు రెండూ వకటేయెత్తు.

యెక్కువ విచారించినవాడు సింహమువంటివాడు.

యేనుగలు పర్వాలేవు.

నేను స్వప్నంలోవస్తె యేనుగలుచచ్చె.

నన్నుచూస్తె యేమిబ్రతికిని.

విచారించినవారితో సమానుడు యెవడూలేడు.

విచారించినవారి ముందర మాట్లాడితె తప్పు.

యీదేహం వుండగానే దేహంలేకున్నవారు ధీరులు.

శుద్ధం యీదేహమందు వున్నది అని గురుసాంప్రదాయం వున్నది.

సార్వకాలం దేహంవెతికి చూచినాలేదు.

దేహం పుట్టకమునుపు యాలాగువున్నదో ఆలాగేవున్నది.

దేహంలేకుంటె యేబాధలేదు.

వున్నదానికి సార్వకాలం వక్కతీరే.

దానియందు క్షేత్రమేలేదు.

గనుక క్షేత్రజ్ఞుడు యెక్కడవున్నాడు.

అందుకే వున్నదానికి వక్కటైనా వికారంలేదు.

శ్లో॥ నాస్తి కేవలాత్మః

కర్తృత్వం కారయితృత్వం రెండుఆత్మలు.

శ్లో॥ క్షేత్రజ్ఞాఖ్యజీవాత్మ । కేవలాత్మాచా । తత్రసుషుప్తావయం జీవాఖ్యోపాది విలయేసతి । కేవలోభవతి॥

క్షేత్రంలేకుంటె క్షేత్రజ్ఞుడు లేడుగనుక సార్వకాలం కేవలాత్మే వున్నది అందుకే.

శ్లో॥ "నవద్వారేపురేదేహే నైవకుర్వన్న కారయేత్" అని భగవానులు అన్నారు అందరికి సమాధానమేకాని చేసెవారు చేయించేవారు యెవ్వరుఅంటె చెప్పలేరు.

గురుసాంప్రదాయ రహితుడు క్షేత్రక్షేత్రజ్ఞులు అంటాడు.

క్షేత్రం వున్నదని చెప్పేగురువు సాంప్రదాయకుడు కాడు.

వున్నదానియందు క్షేత్రం మందికి తోస్తుంది.

తనకు తోచనేతోచదు.

కర్తలేనిగురువు ఆయెనా క్షేత్రం లేకుంటా సూచనచేస్తాడు.

శిష్యు॥ క్షేత్రంలేకుండాచేస్తె క్షేత్రజ్ఞుడు యెక్కడవుంటాడు.

గురు॥ గురువు క్షేత్రంలేకుండా సూచనచేసినవాడు కాదుగనుక యీదోషం గురువులదేకాని శిష్యులది యెన్నటికికాదు.

సకలసిద్ధాంతులు విచారించిన తర్వాత యీమూలంలేని గుర్తెరిగే శరీరం యేమిలేదు అని సూచనచేస్తె ప్రపంచభ్రాంతి యెన్నటికి పుట్టదు.

సార్వకాలం శరీరంలేక వున్నది గనుక వికారంలేదు. శరీరంలేక వున్నవారు వున్నదని నిర్ణయంచాయరు లేదని నిర్ణయంచాయరు యీలాగువున్నదో ఆలాగే వుండక వుంటారు. మందికి శరీరంవున్నది అని తోస్తుంది తనకు శరీరంలేదుగనుక యేమితోచదు మొదలు చక్కనైతే కొనవేళ్లు చక్కనే సకలకర్తలు గురువులకేగాని శిష్యులకుముప్పు యేమి కర్త లేదు.

గురువులమని.

నామరూపాలు లేనివానికి.

ఆత్మ అని.

బ్రహ్మ అని.

జ్ఞప్తి అని.

కలతసూచన చేసినారు.

పుట్టనిశరీరాన్ని పుట్టిందిఅని అనుకున్నాడు.

వున్నది పుట్టదు పుట్టించదు సార్వకాలం వక్కటేరుగా నే వున్నది వుండి చెయ్యదు చేయించదు సార్వకాలం వక్కటేనే.

శ్లో॥ "నకరోతి నలిప్యతె। నైవకుర్వన్న కారయేత్"॥ అని భగవానులు అన్నారు.

క్షరమనే అక్షరోపాధి అక్షరమనే క్షేత్రజ్ఞస్వరూపం అక్షరోపాధి యీ శరీరంమందువున్న కేవలాత్మను క్షరాక్షరోపాధి ద్వయదోష స్వరూపము స్పృశించదు అన్నాడు.

అందరికీ యీ శరీరమందు శుద్ధంవున్నది.

యీ శరీరమే క్షరాక్షరోపాధి ద్వయదోష స్వరూపమని అన్నారు

శరీరమందు చెయ్యనిది.

చేయించనిది వున్నది అన్నారు.

యీ శరీరమందే పుట్టనిది పుట్టించనిది వున్నది అన్నారు.

ఆత్మా బ్రహ్మ అనే గుర్తెరిగే చైతన్యాన్ని యెరుగనిది యీ శ మందే శరీరంలేక వున్నది అన్నారు.

యీ అనుభవము ప్రజ్ఞలేనివారు యింతేకాని తాత్పర్యంకాక కావలెను.

యీ శరీరమందు శరీరంలేక వున్నవారికి వికారం యెన్నటికీ పుట్టదు.

యీ సాంప్రదాయం సులభం కఠనం.

శరీరంలేకుంటె శరీరంలేనిది యీలాగువున్నదో అలాగే వున్నది.

వారికి యెన్నటికి వ్యవహారంలేదు.

వారికి శరీరం యెన్నటికి తోచనేతోచదు.

క్షేత్రక్షేత్రజ్ఞ రహితులుగనుక మహారహస్యం.

అది శిష్యులకు చెప్పరు.

సార్వకాలం వక్కతీరుగావుండక చెలించేమూర్ఖులకు సూచన చెయ్యరు.

చేస్తె జగద్భ్రాంతి వుండదు జీవభ్రాంతి వుండదు.

అందుకే జ్ఞానోపదేశమనే కౌతుకంచేత వున్నది.

అనేక ధృడంచేసి సూచనచేస్తె బహుచులకన,

యిందుకే గురుకులవాసం సార్వకాలం వుండవలె.

వుండకపోయెనా యావత్తుమర్మం తెలియదు.

తెలియకపోయెనా జగత్తు తోస్తునేవుంచుంది.

వున్నదానికి తోచదుగనుక.

యేమితోచినా శరీరానికే.

శరీరంజడం కాదు.

అన్నిశరీరాలు గుతేఁరిగే ప్రవర్తిస్తావి.

గుతేఁరిగే శరీరం లేదుగనుక లేనిది యీ శరీరమందే వున్నది.

వున్నది వున్నట్టు మహా ఆస్తికులకయితే మహాసూక్ష్మము.

శిష్య॥ అదే.

గురు॥ వారికి తపస్సు సార్వకాలం శరీరంలేకనే చేస్తారు.

శిష్య॥ గుత్తెరిగే శరీరం.

గురు॥ దానితోటే పోతుంది పుట్టకమునుపు శరీరం లేదుగనుక యెరుకలేదు.

సార్వకాలం వక్కతీరే.

ఆత్మనాత్మవివేకం ఆచార్యస్వాములవారు అద్వైతం కల్పించేటందుకు యుక్తిచేసినారు.

గుత్తెరిగేచైతన్యం బ్రహ్మస్వరూపమని అన్నాడు.

రెండు గుత్తెరుగుటలేవు.

అందుకే యీ గుతేఁరిగే క్షేత్రజ్ఞస్వరూపమనే ఆత్మబ్రహ్మను అని పలికింది.

వేదంచొప్పున వారిసిద్ధాంతం కల్పించినారు.

అద్వైతమంటె తనకుతానే స్వతసిద్ధమయి చెలించక వున్నదాని యందు యేదిలేనిదో అదే అద్వయితం అని భావార్థం వున్నది.

యీ గుర్తెరిగె కారణం వున్నది అన్నారు.

శిష్యు॥ వారు యిషువంటివారో.

గురు॥ యేదివున్నదో అదేవారు.

శిష్యు॥ అంటె.

గురు॥ క్షేత్రంవారు

శిష్యు॥ అంటె క్షేత్రింవారు అనుకోనా.

గురు॥ యీ రెండులేనివారు అయితె వ్యవహారమేలేదు.

యీ రెంటికి మూలంలేదు.

పుట్టనిచావనిది యీశరీరమందే వున్నదికాని యీ శరీరంలేదు.

యీక్షేత్రజ్ఞుడు లేడు.

యీ రెండులేకనే చెలింపకవున్నది.

అందుకే శరీరమందు క్షేత్రిజ్ఞరహితమయింది బ్రతికివున్నపుడు యేలాగువున్నదో ఆలాగే చచ్చినప్పుడు వున్నది.

సర్వకాలం పరిపూర్ణంగనుక చలించకవున్నది.

పుట్టుకలేదు చావులేదు.

శరీరం వున్నదనే గురుసాంప్రిదాయం భ్రాంతి పుట్టకుండా చెయ్యదు.

అందుకే యీ దేహము వుండగానే భ్రాంతిలేకుండా సూచన చెయ్యవలె.

శిష్యు॥ చేస్తె.

గురు॥ సార్వకాలం శరీరంలేకనే వ్యవహారంచేస్తాడు.

శిష్యు॥ వారి వ్యవహారం మందికి మహాబాధ.

గురు॥ వారుచెయ్యరు చేయించరుగనుక వారికి వకటైన బాధలేదు.

పుట్టనిచావనిదిగనుక అత్యంతనిర్మలం అత్యంతస్వచ్ఛం వకటైన రూపంలేదు సార్వకాలం అద్దంవలె స్వచ్ఛంగా వున్నది.

అందులో కానుపించే మాత్రమేకాని.

అందులో చొరలేదు.

వెళ్ళిపోలేదు.

చూస్తే కానుపించేది స్వభావము.

చూచే శరీరము లేకుంటె చూడనిదే వున్నది.

చూడనిదానికి తోచనే తోచదు.

యెక్కడ సకలము తోచిందో అక్కడనే సర్వము లేకపోవలెను.

అందుకే అతీతంగనుక పరబ్రహ్మ స్వరూపం అని అనరాదు.

శ్రు॥ "పంచవింశత్యాత్మా భవతి"॥ అనే శ్రుతివున్నది.

గుఱ్తెఱిగే క్షేత్రజ్ఞస్వరూపము ఆత్మగనుక.

ఆత్మకంటె వేరేపరబ్రహ్మలేదు.

శిష్యు॥ "అయమాత్మబ్రహ్మ" అనేశ్రుతి అబద్ధమాడించింది.

గురు॥ ఛీ ఛీ ఆలాగు అనరాదు వేదవాక్యము మహా ప్రమాణమయినది.

యీ గుఱ్తెఱిగే క్షేత్రస్వరూపమనే పరాప్రకృతి అధిష్టానం గనుక.

యీ గుఱ్తెఱిగే చైతన్యమనే చిత్ప్రకృతిసాక్షిణి మాయకంటె వేరే.

పుట్టని చావనిది తనకుతానే స్వతసిద్ధమై చలించక సర్వకాలం శరీరంలేక వున్నది.

గురువు అనే సాందీపుడు శిష్యుడు అయిన కృష్ణస్వామికి యేప్రకారం వుపదేశం చేసినాడో అప్రకారం శ్రీధరస్వామికేగాని మరివకరికీ యీ రహస్యం తెలియదు.

భగవద్గీతల గుహ్యమయితె జ్ఞానేశ్వరులవారికే తెలుసును.

శ్రీభాగవతముయొక్క రహస్యం శ్రీధరస్వాముల వారికి తెలుసును.

పృథివియందు శ్రీకృష్ణస్వామియొక్క నిజస్వరూపము శ్రీధరస్వామికే గాని మరవకరు యెరుగుదు అనేటందుకు తోచదు.

అందరికీ శంకరాచార్యులు చేసిన అద్వైతమందు ఆశకద్దు.

అద్వైతమే గుత్తేదారిగే సాక్షిణి మహామునిని యెంతవారికీ సూచనగాదు.

ఆచార్య స్వాములవారి జాడ రామానుజాచార్యుల నగాని మరి యెవరికీ తెలియదు.

మహేంద జాతియొక్క ఛాయ యింద జాలికీ తెలియగావలయును గాని రెండవవారికి బేధించదు.

మహా ఆశ కద్దు.
అందరికీ ఆశమాత్రమేకాని.
వున్నది వున్నట్టు పడదు.
అద్వైతం వాదంకొరకేగాని భ్రాంతిరహితంకాదు.
శ్రీధరస్వామి సాందీపునియొక్క భావార్ధము యెరుగు.
భగవానుల యొక్క భావార్ధము యెరుగు.
శ్రీశుకులవారి భావార్ధము యెరుగదు.
శంకరాచార్యుల భావార్ధము యెరుగు.
వ్యాసులవారి భావార్ధము యెరుగు.
రామానుజాచార్యుల భావార్ధము యెరుగు.

అందరి భావార్ధము యెరిగినవారు శ్రీధరస్వాముల వారేగాని మరి వకరు వున్నారని తోచదు.

సార్వకాలం వక్కతీరుగా శ్రీధరస్వామికేగాని మరివకరికి తోచదు.

శ్రీ ధరస్వామివంటివారు శ్రీకృష్ణ భగవానులేకాని మరివకరికి తోచదు.

శ్రీకృష్ణస్వామికి తగ్గగురువు సాందీపుడేగాని మరివకరు లేరు.
సాందీపునకు వశిష్టునకు చాలా యెక్కువ తక్కువ వున్నది.
గురుభావం శ్రీకృష్ణస్వామి అయిన శిష్యుడు యెరుగు
శిష్యునియొక్క ప్రభావం సాందీపుడే ౧౦౦౦ మార్లు యెరుగు.
యిద్దరియొక్క ప్రభావం శ్రీధరస్వామి యెరుగు.

యీ ముగ్గురియొక్క ప్రభావం యీ పుస్తకం వ్రాశినవారు యెరుగు ౧౦౦౦ మార్లు.

యీ పుస్తకంచూచి చదువుకొన్నవారికి యీ నలుగురి ప్రభావం ౧౦౦౦౦ మార్లు తెలుస్తుంది.

శీఘ్రింగా భ్రాంతిలేనివారు అయివుంటారు.

యీ అభిప్రాయం గురుముఖంగా విచారించినవారికి యేసిద్ధాంతం రుచివుండదు.

జ్ఞానకర్మలయొక్క భ్రాంతిపుట్టదు.

౧౦౦౦౦౦ మార్లు విచారించిన యింతకంటె యెక్కువవున్నదని ఆశ పుట్టదు.

యీ శరీరమందు ౧౦౦౦ మార్లు శరీరంలేనిది సూచన ఆయెనా సర్వం శరీరంతో పోయె.

వున్న దానికి యెరుక లేదు.

సార్వకాలం వకటీరే.

శరీరంలేనిది సకలదేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు వకటైనా వికారంలేక గుణాలులేక వకతీరుగానే వున్నది.

ఆత్మఅన్నా బ్రహ్మఅన్నా యిరువై అయిదోవానికి సంజ్ఞ.

గుర్తెరిగేది వకటేగనుక.

ఆత్మఅనే ఆశ.

బ్రహ్మఅనే ఆశ.

రెండు వకటేగనుక.

పుట్టనిచావని దానిజాడ తెలియదు.

జ్ఞానంలేదు.

అందుకే కర్మలులేవు.

శరీరం లేకుంటె యేబాధలేదు.

యీ శరీరమందు వెతికినా శరీరంలేనిది వున్నది.

శరీరం లేకుంటె యెరుకలేదు.

కర్మాలు లేవు.

సార్వకాలం చెయ్యక చేయించక ఆత్మ బ్రహ్మలనే వ్యవహారం లేక వున్నది.

సకల సంశయాలు యెక్కడ తోచినవో అక్కడనే లేకపోవలె.

శిష్యు॥ యీ శరీరమందే నిరాకారం, నిర్గుణం వున్నది, అని సూచన చేశినారు. లోకదిక్కున శాస్త్రార్ధం నిర్ణయమైతే సర్వత్రా రాద్ధాంతమని కద్దు.

గురు॥ జ్ఞానంకంటే వేరే వున్నదని సూచనచేసే గురువు కదాచిత్॥ కద్దు.

ఆత్మ బ్రహ్మలకంటె వేరేలంటే యెవరికి అనుమానంలేదు. గనుక లోక సమనాధానముకాని వున్నది వున్నట్టుగాదు.

లోకులకు లోకంలోవున్న వేదాంత వాక్యాలలో వున్న చొప్పున చూపవలె.

పలుకవలె.

యీ మాయకు సమాధానం కావలె.

కాకుంటే మళ్ళీ పుడుచుంది.

అందుకే కృష్ణస్వామి యీ ఆత్మను యెరుగడు.

బ్రహ్మను యెరుగడు.

యీ ఆత్మ బ్రహ్మకూటస్థులకంటె మునుపే స్వతసిద్ధమై వున్నాడు.

మొదలు కొనలేక చలించక వున్నాడు.

యీ ప్రజలను క్లేశపెట్టే కొరకు దేహములేని తాను దేహమునందు వున్నాడని చెప్పుట,

ఆలాగు కాదు గురుసాంప్రదాయం.

గురుసాంప్రదాయం మహాగుహ్యం.

మహారహస్యం.

మహాగూఢం.

ఆత్మ బ్రహ్మలు లేకుండా.

శరీరాలు లేకుండా సూచన.
మూఢులకు.
మూర్ఖులకు.
శ్రద్ధ లేనివానికి.

జ్ఞానభ్రాంతి కర్మభ్రాంతి వున్నవారికి సూచనచేస్తే ముందరపడదు. గనుక శీఘ్రంగా సూచన చెయ్యరు.

సార్వకాలం దేహమునకు మూలం వున్నదనే భ్రాంతిచాత యీ గుర్తెరిగే క్షేత్రజ్ఞ స్వరూపమయిన ఆత్మచాత బ్రహ్మభ్రాంతి అయినా కర్మభ్రాంతి అయినా ఘట్టిగా నమ్మకొని యీదేహము వున్నది. చచ్చిన దాకా తప్పదు. అనుకుంచూ భ్రాంతిచాత వుంటారుకాని.

సార్వకాలం శరీరం లేనేలేదు.

పుట్టని శరీరం యేలాగు వున్నదని అనుకోండు. అని బిడియంలేక యీ గుర్తెరిగే క్షేత్రజ్ఞ స్వరూపమనే ఆత్మ భ్రాంతిచేత బ్రహ్మ భ్రాంతి చాత సంపాదించుకొని కలతో సమానముగా చూచుకోనేరక గుర్తెరిగే సాక్షిణిమాయ. నేను వక్కటే అనుకొని యీ గుర్తెరిగే సాక్షిణిమాయ శహవాసము విడువలేక యీ కలతోవుండి గురువాక్యంచాత మేలుకోక సర్వకాలం మొగడు విడిచిన ఆడు నాసవలె యధేచ్ఛంగా వుంచుంది.

మొగుణ్ని విడిచిన ఆడది కాదు.
మొగడు విడిచిపెట్టిన ఆడదికాదు.
అవాంతర పిశాచం.

శిష్యు॥ అంటె.
గురు॥ యీ గుర్తెరిగే సాక్షిణి మాయఅనే ఆత్మ.

బ్రహ్మ స్వరూపము గనుక యీ గుర్తెరిగే చైతన్యంచాత సర్వత్ర చైతన్యం వున్నదని నమ్మి యీజ్ఞానం యేలాగువున్నదో అలాగే జ్ఞానాతీతం వున్నదని నమ్మి.

యిది జ్ఞానంవలన పుట్టింది.
యీ దేహంలేకుంటే జ్ఞానం లేనేలేదు.

యీ దుఃఖం యేమిఅని.

సర్వకాలం దేహంలేని యుక్తిచాత అచలమయి వుండెనా సార్వకాలం పుట్టని చావనివాడే.

నానా విధాలయే యుక్తిచాత క్షేత్రక్షేత్రజ్ఞులు లేరు. అనే ఆ యుక్తిసొడదది. అని నమ్మనవారికి.

సర్వకాలాం జాగ్రతలేదు.

స్వప్నంలేదు.

సుషుప్తిలేదు.

తుర్యం అనే ఆత్మలేదు.

బ్రహ్మలేదు.

యేలాగు వున్నదో ఆలాగే వుంటాడు.

వున్నచాంట్లో మునుపు శరీరం పుట్టదు.

వుండదు.

చావదు.

శరీరం వున్నదనే భ్రాంతులకు గురుమూలంగా శరీరంలేదని నిశ్చయమయి సర్వకాలం శరీరం లేదని ధృడంవుండెనో శరీరమేలేదు.

శరీరం లేదుగనుక కన్నులు లేవు.

కన్నులు లేవుగనుక.

కంటిలో పాపగు త్తెరిగే ఆత్మలేదు.

ఆత్మలేకుంటే పరబ్రహ్మ స్వరూపంలేదు.

పరబ్రహ్మ స్వరూపం లేకుంటే బ్రహ్మనుభవంలేదు.

బ్రహ్మనుభవం లేకుంటే యేఅనుభవంలేదు.

యేఅనుభవం లేకుంటే వకక్కైనా వికారంలేదు.

వికారం లేకుంటే గుణాలులేవు.

గుణాలు లేకుంటే శరీరంలేదు.

శరీరం లేకుంటే గు త్తెరిగే జ్ఞానంలేదు.

గు త్తెరిగే చైతన్యమునకు సత్వగుణము కారణము.

శ్లో॥ సత్వాత్సం జాయతేజ్ఞానం.

అని భగవానులే గుర్తెరిగే జ్ఞానానికి సత్వగుణము కారణమన్నార గుణాలు లేకుంటే గుర్తెరిగే జ్ఞానంలేదు.

శరీరంలేదు.
యిప్పటి ప్రపంచం లేనిదే.
యిప్పటి జగత్తు లేనిదే.
యిప్పటి విశ్వము లేనిదే.
సమస్తమైన వ్యవహారములు శరీరంతో పోయాయి.

శ్లో॥ యథాస్వప్నముహూర్తేషు । సంవత్సర శతభ్రమః
తదామాయా విలాసోయం । జాయతే జాగ్రతిభ్రమః

ఇతి శ్రీశివరామదీక్షిత ప్రభావ వేదాంత విచారణే
పరాప్రకృతి ద్వయదోషరహిత ప్రకరణం
షోడషాధ్యాయః.

సంపూర్ణం.

శ్రీ దత్తా ప్రెస్ రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.